Issued on 21-11-1964

7th July, 1964
(Tuesday)

Volume : IX

No. 2

16th Asadha,
1886 S.E.



ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

CONTENTS

The
Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Tenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 7th July, 1964

The House met at half past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

ORAL ANSWERS TO QUESTIONS

CORRESPONDENCE AMONGST GOVT. OFFICERS.

161—

*1 (2941) Q.— *Sri E. Ayyapu Reddy* (*Put by Sri S. Vemayya* (*Buchireddypalem*) :* – Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is a G. O. presenting the form of addressing one another in the Demi-official correspondence amongst Government Officers;

(b) whether according to the G. O., I.A.S. Officers have to be addressed as "Sir" by other officers irrespective of their age or salary; and

(c) whether such procedure existed during the pre-independence days ?

The Chief Minister (*Sri K. Brahmanada Reddy*):— (a) There are instructions in the form of memoranda

(b) Gazetted Members of the State Services may use the form "Dear Sri A" or "Dear Mr. A" in addressing a member of the All India Services who may be their colleagues or

who enjoy the same or similar official status as themselves. In other cases, where they have to address a member of All India Service of a status higher than their own, it would be appropriate for them to use the form "Dear Sir".

(c) The information is not available.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (నత్తైనపల్లి) :— D. O. లో 'Sir' అని వ్రాయవలసిన అవసరం. ఏమి వచ్చిందండి Name తోటి వ్రాస్తాముకదా D. O. లో.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నేను చెప్పాను కదండి, In cases where they have to adress a member of All India Service of status higher than their own, it would be appropriate for them to use the form 'Dear Sir" అని చెప్పాను. "It would be appropriate" అని అన్నాను 'Dear Sir' అనేది use చేయకపోతే, అది పెద్ద తప్పు అని నేను అనను.

SUGAR FACTORY AT HINDUPUR

162—

*950 (4545) Q.— *Sarvasri P. V. Chowdary (Dharmavaram) ; P. Rajagopal Naidu (Tavanampalle) and C. D. Naidu (Chittoor)* :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to start a Sugar Factory at Hindupur ; and

(b) if so, the details thereof ?

Sri K. Brahmanada Reddy : — (a) Yes, Sir.

(b) An application of a private enterpreneur to set up a sugar factory at Hindupur with a cane crushing capacity of 1000 tons per day has been recommended to the Government of India.

శ్రీ డి. కె. నాయుడు:— ఇదిసాధించడానికి ఎంత capital కోరారండి ఆ Private party నుంచి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— వినపడలేదండి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:— Foreign Exchange, component ఎంత ఉన్నదని అడుగుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నాకు ఏమీ idea లేదండి.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాళెం):— Government of India వారికి ఎప్పుడు recommend చేశారు. దానిమీద ఏదైనా reminders ఇచ్చి expedite చేయిస్తున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇది Government of India కు సిఫార్సు చేసి చాలా రోజులు అయిందండి. This is not a new thing. It has been recommended before.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ):— ఈ sugar factories విషయం వచ్చేటప్పటికి, Government policy co-operative sector లోనే ఏర్పాటు చేయాలని గతములో ప్రభుత్వము చెప్పడం జరిగింది, private parties కు encourage చేయమనికూడా చెప్పడం జరిగింది. ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ కు Co-operative Sugar Factoriesకూడా licences కోసం దరఖాస్తులు పెట్టడం జరిగింది. ఇంకా కొన్ని pending లో ఉన్నాయి. ఈ పరిస్థితులలో Co-operative Sugar Factories పెట్టడానికి అవకాశం ఉండగా, private parties ను encourage చేయడంలో ప్రభుత్వంయొక్క policy ఏమైనా మారిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— policy ఏమీ మారలేదండి. Co-operative Sugar Factories ను encourage చేస్తున్నాము. Private వాళ్లు వచ్చినా, వారికీ సహాయం చేస్తూనేఉన్నాము. For instance, Sir, Co-operative Sugar Factories are recommended for Zahirabad, Renigunta, Burgipudi, Kothakota, Mandasa, Gannavaram, Bhimavaram ఇవన్నీ Co-operative sector లో సిఫార్సు చేశాము. ఇప్పుడు Zahirabad Co-operative దానికి ఈ మధ్యనే ఒక వారంరోజులక్రిందనే licence ఇవ్వడం జరిగింది. అవి ప్రభుత్వము consideration లో ఉన్నవి. దీని విషయంలో ఈమధ్య మొన్న conference లో ఈ చర్చజరిగింది. ముఖ్యంగా sugar quota గురించి, Co-operative Sugar Factories గురించి జరిగింది. దేశంలో sugar తక్కువ అని అంటున్నాము. ఆ తక్కువలోకూడా కొంత foreign exchange earn చేసేదానికోరకు export చేస్తున్నాము. ఇక్కడ sucrose content గాని లేక బాగా production of sugarcane గాని బాగాఉన్నది. కాబట్టి ఇక్కడ అవి encourage చేయవలసిందని అప్పుడు సుబ్రహ్మణ్యంగారు మళ్లీ దానిని చూస్తామని అన్నారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్):— దేశంలో sugar production తక్కువ ఉన్నది కాబట్టి, ఆంధ్రప్రదేశ్ Co-operative sectorలో ఎన్ని ఉండాలని, private sector లో public sector లో ఎన్ని ఉండాలనే దానికి ప్రభుత్వానికి ఏమైనా programme ఉన్నదా?

Sri K. Brahmananda Reddy:- మొదట చెప్పానండి. Co-operative sector గురించి చెప్పాను. Applications for setting up sugar factories in the private seotor have been recommeded for Nandyal, Madnapur Chennoor and for Adoni.

శ్రీ వి. గున్నయ్య (కొత్తూరు):— శ్రీకాకుళం జిల్లాలో మండసానిలో కూడా ప్రభుత్వము recommend చేసిందని అంటున్నారు ఈ recommendచేసిన ఆరు factories ఎంతకాలములో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ప్రయత్నము చేస్తున్నాము మాకు ఎక్కువ రావలసియున్నది, on any calculation production బట్టి అయినా, sucrose content బట్టి అయినా, దేశంలో sugar shortage బట్టిఅయినా ఎక్కువ రావాలని మేము press చేస్తూనే ఉన్నాము.

శ్రీ ఎ. సత్యనారాయణ.— బెల్లం ధర పెంచు కావడంచేత sugar factories కు cane సరిగా supply కావడంలేదు. అందువల్ల cane ధర పెరగకూడదని centre కు recommend చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.— Cane sufficient గానే ఉంటుందండి.

శ్రీ వి. విశేశ్వరరావు (మైలవరం):— వుయ్యూరు sugar factory వారు, crush చేసేటటువంటి capacity కి మించి 400 tons పెంచమని application పంపించినారా దానికి foreign exchange కూడా అవసరం లేదని చెప్పారు. అది Central Government కు recommend చేశారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.— నాదగ్గర పేర్లులేవుగాని ఇప్పుడు ఉన్నటువంటి sugar factories కు additional capacities కు కొన్ని recommend చేయడం జరిగింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):— ఇప్పుడు Co-operative-sector లో develop చేయడానికి, ఈ Mills Sugar factories ఇవి Co-operative sector లో తీసుకు రావడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందని చెపుతున్నారు. కాని ఇంకొకవైపు, హిందూపురంలో private sector కు అవకాశం

ఇచ్చింది. అక్కడ Co-operative Sugar Factory ని develop చేయడానికి అవకాశం లేకపోయిందా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— దానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అక్కడికి 15 మైళ్ళలో, మైసూరు State లో Goribidanur అని ఉన్నది. అక్కడ ఇదివరకు Co-operative sugar factory ఉండినది. అది 600 tons per day దానికి 1953లో licence ఇచ్చారండి. దానికి capital లేనందువల్ల అది నిద్ర పోయింది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట):— ఇప్పుడు హిందూపురంలో cane cultivation area ఎంత ఉన్నదండి?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మా లెక్కల ప్రకారం, 3662 acres ఒక ten miles radius లో ఉన్నదని తెలుస్తున్నది.

(శ్రీ సి. డి. నాయుడు:— అధ్యక్షా, information available గా ఉండి చిత్తూరులో Renigunta ప్రాంతంలో ఒక Sugar Factory స్థాపించాలని వేప ర్లలో పడింది. దానిని ప్రభుత్వము అంగీకరించినట్లు తెలుస్తున్నది. అది cooperative సెక్టరా? private సెక్టరా? అది ఎంత మాత్రం సాగుతున్నదండి

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— రేణిగుంటది co-operative. అది recommend చేయడం జరిగింది.

MISAPPROPRIATION OF N.D.F. IN THE HEALTH OFFICE N.M.E.P. UNIT, ONGOLE.

163—

*1131 (2460-J) Q.— *Sri Vavilala Gopalakrishnayya:*— Will hon. the Chief Minister be pleased to state :—

(a) whether it was a fact that the National Defence Fund and material worth about one lakh of rupees was misappropriated in the Health Office, N. M. E. P. Unit, Ongole ; and

(b) if so, what was the action taken in the matter ?

Sri K. Brahmananda Reddy :— No misappropriation of National Defence Fund has come to the notice of the Government. As regards material, it is reported that a quantity of

29,200 lbs of D.D.T. worth about Rs. 31,823/- and a quantity of 10,080 lbs plus 400 kgs of D.D.T. worth about 11,946/- which was issued from the N M.E.P. Unit, Ongole, was not accounted for by the N.M.E.P. Sub-Unit, Ongole. Suitable disciplinary action is being taken against the concerned officers responsible for not accounting the above material properly and for other irregularities committed by them.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గుమస్తాల వద్దే N. D. F. వనూలు చేసి జమకట్టి రశీదులు ఇవ్వక, గవర్న మెంటుకు పంపక, ఉన్నందున రిపోర్టు చేస్తే అక్కడ ఉన్న హెడ్ క్లార్క్‌ను ఇంకొక ఊరు ట్రాన్స్‌ఫర్ చేశారు. అది పెటిషన్ పెట్టారు. గవర్న మెంటు విచారణ చేసింది అయినప్పుడు N. D. F. పోలేదంటే ఏమి చెప్పాలి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మాకు ఆ information లేదు. N. D. F.లో గందరగోళం జరిగినట్లు information లేదు. Materials గురించి enquiry చేసినప్పుడు తక్కువ అయినదని ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—వ్యవహారానికి ఒక పాలసీ ఉన్నట్లు కనబడుతోంది. N. D. F. misappropriate అయినా ఆ లెక్కలు కాకుండా, ఇంకొక దానిలో డిసిప్లెనరీ యాక్షన్ తీసుకొని అతనిపై చర్య తీసుకొనడం, N. D. F. విషయమై మాట్లాడకుండ ఊరుకోవడం జరుగుతోంది. ఇట్లాంటివి రెండు మూడు వచ్చినా action తీసుకోలేదు. కేసులు కూడ పెట్టారు. గుంటూరులో ఒకచోట కేసు పెట్టితే కేసులేదు అన్నారు. అది ఏమైనదంటే—లేదు, అన్నారు. Information ఇవ్వకూడదని ఉద్దేశం ఉన్నదా? ఇది ఏమయినదని? He was cought red-handed and enquiry was made. What happened to it? ఇప్పుడు ఏమీ లేదంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—N. D. F. గురించి ఏదైనా complaint చేస్తే అడుగున పెట్టాలని లేదు. ఇది ఎంక్వైరీ చేశారు.

"The allegations of misappropriation of N. D. F. levelled against Selection Grade Health Inspector N.M. E. P. are false and cannot be believed. In all probability some of the disgruntled persons of the sub unit with the connivance of some outsiders who are ill-disposed towards the Health Inspector took up the N. D. F. as possible to attack and black-mail and sent frivolous allegations against him.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇది చాలా అన్యాయంగా ఉన్నది. మేము ఏమి చెప్పాలి? గవర్నమెంటు పట్టుకొన్నారు. తరువాత allegations వచ్చాయి. మొట్ట మొదట సర్దుకొనుటకు అక్కడ ఉన్న staffను మార్చారు. ఎంక్వైరీ జరిగింది మరి false అంటే ఏమి చేయాలి? మళ్ళీఎంక్వైరీ చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Stress చేస్తే నేను ఏమి మనవి చేసేది? ఒకరు కాదు, ఇద్దరుకాదు, అంతా ఎంక్వైరీ చేసిన విషయమే. బయటకు వచ్చిన విషయం మనవి చేశాను.

శ్రీ యన్. వేమయ్య:—D. D. T. వగైరా పోయినట్లు సెలవిచ్చారు. ఎప్పటినుంచి ఈ leakage జరుగుతోంది. రెండు సంవత్సరాలనుంచి పోతున్నట్లు రిపోర్టు ఉన్నదని అంటున్నారు. ఎవరెవరిమీద charges మోపబడినవి? Finalగా తీసుకొన్న decision ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—1960 నుంచి ఉన్నది. Date of issue, quantity issued, and not accounted for 8-10-60, 4-9-61, 4-11-61, 26-8-63. ఈ concerned Health Officer ను transfer చేశారు? Action తీసుకొంటున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—N. D. F. విషయం గురించి దర్యాప్తు జరిపాము, charges ఋజువు కాలేదు. false అని చెప్పారు. దర్యాప్తు చేసింది ఏ ఆఫీసరు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—P. A. to Director of Public Health.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— N. D. F. Misappropriation జరిగిందని ఎవరు పెటిషన్ పంపించారు? ఆ పెటిషన్ ఎప్పుడు వచ్చింది? దానికి అక్కడ ఒంగోలులో ఉన్న సబ్—కలెక్టర్ ఎందుకు విచారించేటట్లు చేయకూడదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఈ అసెంబ్లీ questionకు పూర్వం శ్రీ కె. కొండయ్య, వంగోలు, గవర్నమెంటుకు రిప్రెజింటేషన్ పంపారు—and a copy to the Local authorities.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ఇంత grave charge అయినప్పుడు ఒంగోలు సబ్—కలెక్టరును ఎందుకు ఎంక్వైరీ చేయమని అడగలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—P. A. to Director of Public Health—పెద్ద ఆఫీసరు. ఆ allegations — D. D. T. and anti-maleria,du l..

supply to the department for free distribution and public use are being sold in the market by the executive staff of the Ongole sub unit and the said staff have made enormous profits out of it.

(2) They have also misappropriated funds collected towards N.D.F. and that they have collected funds for N.D.F.

(3) That the Regional Asst. Director of Public Health having enquired left without enquiry.

(4) That the Health Officer has been utilising the services of Class IV servants at his residence.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఒకే పెటిషన్‌లో N. D. F. గురించి, అక్కడ ఉన్న material గురించి వ్రాశారు. అందువల్ల అక్కడ ఉండే D.D.T. మీద ఎంక్వైరీ—Director of Public Health చేస్తే చేసియుండ వచ్చును. N. D. F. కు సంబంధించిన responsibility అక్కడ ఉండే జిల్లా కలెక్టరుది. అయినప్పుడు N. D. F. Misappropriation చేశారనే serious allegation వచ్చినప్పుడు కలెక్టరుకు ఎందుకు refer చేయలేదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—కలెక్టరుగారు కూడ చూశారు:

"The Collector, Guntur, has reported that the matter has already been enquired into by the Regional Asst. Director of Pnblic Health, Guntur and based on that report the Collector has recommended that no further action is necessary in the matter.

Sri P. Venkateswarlu:- Did the Collector enquire into the matter or did the Collector report on the enquiry made by the P. A. to the Director of Public Health.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—P. A. to Director of Public Health చేస్తే కలెక్టరు ఎందుకు చేయలేదు అంటారు; కలెక్టరు చేస్తే D. D. T. కాబట్టి Public Health Director ఎందుకు చేయలేదు— అంటే సమాధానం చెప్పలేము ఉన్న పాయింటు ఏమంటే—This is one of the other allegation. The main allegation is about the anti-malarial business. Because the Public Health is concerned in the matter, he was deputed to go and enquire.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— N. D. F. Misappropriation అయిన దనేది చాల సీరియస్ అలిగేషన్ పెటిషన్‌లో ఒకటిగా పెట్టారా, రెండుగా పెట్టారా, ఏది main అనేది కాదు ఇది serious allegation, for which the Collector is responsible. The Collector should have conducted the enquiry. Why did not the Collector conduct the enquiry.

Sri K. Brahmananda Reddy:- Sir, I submit that it is not for an hon. Member to say who should conduct the enquiry.

Sri Pillalamarri Venkateswarlu:- As far as the National Defence Fund is concerned, the Collector is responsible. When the Collector is responsible why should the Director of Public Health send his P. A conduct the enquiry? Why did not the Collector take the resposibility of conducting the enquiry.

Mr. Speaker:- I would request the Ministers to do one thing. Unless I call the name of the member, if the members put questions by themselves, the Ministers are not expected to answer them.

(శ్రీ వి. రాజగోపాల నాయుడు: —ఇలా N. D. F. Misappropriation జరిగితే ఎవరు ఎంక్వైరీ చేయాలి?—District level లో?

Sri K. Brahmananda Reddy:- It all depends on the circumstances of the case. There were several cases where the Sub Collectors enquired. Collector may enquire, but the other officers also may enquire.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు:—మంత్రిగారు చెబుతూ P. A. Health Department ఎంక్వైరీ చేశారన్నారు. దీనిలో రెండు charges ఉన్నవి. 1. D.D.T misappropriation, 2. N. D. F. misappropriation చేశారని. బయటా Healthకు సంబంధించి P. A. చేసి ఉండవచ్చును. N.D.F.కు సంబంధించి ఎవరు ఎవరి స్టేటుమెంట్సు రికార్డు చేశారు? మంత్రిగారు చెప్పిన దానిని బట్టి N. D. F misappropriation గురించి విచారించినట్లు తెలియుట లేదు. కాబట్టి ఇది ప్రత్యేకించి మళ్ళీ ప్రభుత్వంవారు విచారణ చేయించడానికి పూనుకుంటారా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అవసరం లేదు. ఆ రెండు allegation enquiry చేయబడినవి.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— ఈ N. D. F. Collections గురించి అనేక ప్రాంతాలనుంచి ఇదివరకు complaints ఇవ్వడం జరిగింది. పోయినసారి సంజీవ రెడ్డిగారు చెబుతూ — సి. ఐ డి.ని కూడ పంపాము, వరంగల్ లో జరిగిన సంఘ టన గురించి అని చెప్పారు. కాని ఇంతవరకు సి ఐ డి. రాలేదు. దాదాపు ఓట్వారీ 4 వేల రూపాయలు misappropriate చేశాడు. ఇంతవరకు ఎంక్వైరీ చేయలేదు. ఇటువంటిది రాష్ట్రంలో ఎన్ని కేసులు ఉన్నవో వాటిని గురించి తీసుకోవలసిన చర్య ఏమిటో ప్రభుత్వం ఏమైన కఠినమైన పాలసీ పెట్టుకొని వసూలు చేయించడానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—వారుచెప్పిన సంగతి వేరే ప్రశ్నపంపితే తెప్పించి సమాధానం చెప్పగలను. దీనిలో పాలసీ ఏమి ఉన్నది ? N. D. F. Collections sacred amount for a sacred purpose. దీనిలో ఏమాత్రం ఏమిజరిగినా legitimate గా enquire చేయవలసిన అవసరం ఉన్నది. Enquiry చేస్తూనే ఉన్నాము. కొన్నిచోట్ల జరుగుతున్నది — a few places. లేదని అనడానికి వీలు లేదు. Enquiry చేస్తునే ఉన్నాము. తగిన చర్య ఎక్కడైతే చెబుతారో అక్కడ చేస్తునే ఉన్నాము.

శ్రీ యస్. వెంకటస్వామి :— D. D. T. పోయినందున ఆఫీసరును transfer చేసినట్లు చెబుతున్నారు. 40 వేల రూపాయల కిమ్మతు గలది పోయింది దానిని realise చేయడానికి ఆలోచిస్తున్నారా ? లేక write off చేసుకోవలసినదేనా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది తరువాత arise అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఎవరి regime లో అయితే అది జరిగిందో, వారే రిజినల్ డైరెక్టర్‌గా ఎపాయింట్ అయినారు. ఎంక్వయిరీ చేసింది వారే. నేరం చేసింది, ఎంక్వయిరీ చేసింది కూడ ఒకరే. కాబట్టి అది పునర్విచారణ చేయిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఎన్. డి. ఎఫ్. కు responsibility జిల్లాలలో కలెక్టర్‌కు పెట్టారు. మిగిలినవాటితోపాటు దీనిని కూడ ఫార్మల్‌గా ఎంక్వయిర్ చేసి ఉండవచ్చును. ఇది ఒక సీరియస్ విషయం అయినపుడు, ఇది కలెక్టర్‌కు సంబంధించినపుడు — It should have been referred to the District Collector concerned and he should have conducted the enquiry. Was it done ? If it was not done, will the Government take steps to have the enquiry conducted by the District Collector ?

Sri K. Brahmananda Reddy :—I have already answered, Sir.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :—అధ్యక్షా, ఎక్కడైనా అవినీతి జరిగితే, దానిపై చాలా సీరియస్ స్టెప్స్ తీసుకోవాలని అక్కడ నందాగారు చెబుతూ అందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ చూస్తే, ఎవరైతే ఎన్. డి. ఎఫ్ ను మిస్ ఎప్రొప్రియేట్ చేశారో, దానిని ఎప్రొప్రియేట్ అథారిటీ చేత కాకుండా ఆ డివార్ట్ మెంట్ కు సంబంధించిన వ్యక్తి చేతనే ఎంక్వయిరీ చేయించామన్నారు. అదే కానివ్వండి. ఆ ఎంక్వయిరీ రిపోర్టు ఏమిటో, దయచేసి దానిని టేబుల్ మీద పెడతారా? ఎవరెవరిని ఎంక్వయిరీ చేశారు? ఆ ఎంక్వయిరీలో ఏమి తేలింది? ఆ ఎంక్వయిరీలో వచ్చిన ఇన్ ఫర్మేషన్ టేబుల్ మీద పెడతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదండి. ఇన్ వెస్టిగేషన్ రిపోర్టు టేబుల్ మీద పెట్టేది లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఆ ఎంక్వయిరీ చేయడము సరిగా లేదని ఇక్కడి సభ్యులయొక్క అభిప్రాయము. కనీసం ఎవరితో ఎంక్వయిరీ చేయించారో, ఆ రిపోర్టు అయినా —— అది ఎన్.డి.ఎఫ్ కు సంబంధించింది — టేబుల్ మీద పెట్టటానికి మంత్రిగారు సంసిద్ధంగా లేమని అంటున్నారు. అది ఆశ్చర్యకరమైన సంగతి. కనీసం ఆ వ్యక్తిమీద ఏమి చర్య తీసుకున్నారో చెబుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇందాక మనవిచేశాను. ఇప్పుడు మళ్లీ మనవి చేస్తున్నాను. The enquiry officer has recommended that the officer concerned may be transferred to a far off place and disciplinary action should be instituted against him under the C. C. A. rules.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఆయనను ట్రాన్స్ ఫర్ చేశారంటే — ఆయన తప్పు చేశారనే అర్థము. ఏదో మిస్ ఎప్రొప్రియేషన్ అయినదనే అర్థము. లేకపోతే ట్రాన్స్ ఫర్ చేయము కదా? లేకపోతే ఎందుకు ట్రాన్స్ ఫర్ చేసినట్లు? ఎంత మిస్ ఎప్రొప్రియేషన్ చేశారో మంత్రిగారు చెబుతారా?

Sri K. Brahmananda Reddy: The enquiry is being done, Sir and after the enquiry is over he will be punished. I can't punish an officer because it is alleged. He has been transferred. Enquiry is being conducted under the C.C.A. rules and as soon as the enquiry is finished suitable punishment will be given to him.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— లేదన్నారు. లేదంటే ఏమిటి? మళ్ళీ ఎంక్వయిరీ చేయము అనా? లేక, అక్కడ డి. హెచ్. ఒ. రీజినల్ డైరెక్టర్ కాలేదనా? ఈ రెండింటిలో వారు ఏది లేదన్నారు? అక్కడ ఉన్నటువంటి డి హెచ్. ఒ. యే తర్వాత రీజినల్ డైరక్టర్‌గా ప్రమోట్ అయి, ఆయనే ఎంక్వయిరీ చేశారు. మొట్టమొదట నేరం జరిగింది ఆయన పైములోనే. విచారణ జరిగింది ఆయన పైములోనే. అది విచారణ చేయిస్తారా అని అడిగితే లేదని అన్నారు. అంటే మొదటిది కాదనా? రెండవది కాదనా?

మిస్టర్ స్పీకర్ :— రెండూ కాదని.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—ఆ డి.హెచ్.ఒ.యే ప్రమోట్ అయినారా?

Sri K. Brahmananda Reddy: No, Sir. At the instance of the Government, the Director of Public Health has deputed his Personal Assistant. That has nothing to do with the regional gentleman. Personal Assistant who enquired into the matters relating to misappropriation of material supplied under the NMEP.

MISAPPROPRIATION OF N.D.F. IN KURUPAM PANCHAYAT SAMITHI.

164—

*526— (3103) Q.— *Sri K. V. Govinda Rao, (Put by Sri P.V. Ramana (Kondakarla)* :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether any representation has been received from two members of the Defence Committee of the Kurupam Panchayat Samithi, Srikakulam District, by registered post in the first week of July 1963, alleging misappropriation of National Defence Fund by certain members of the Defence Committee ; and

(b) if so, the action taken thereon ?

Sri K. Brahmananda Reddy : – (a) The representation was received by the Revenue Divisional Officer, Parvatipur, to whom it was addressed.

(b) During the enquiry, it was established that one member of the Defence Committee of Kurupam Panchayat

Samithi, who was associated with the sale of tickets for a drama staged in aid of the National Defence Fund, has to account for the tickets sold by him. The member was called upon to pay the amount due from him, and he has promised to pay it shortly.

శ్రీ వి. వి. రమణ :– అధ్యక్షా, 63 జూన్ అంటే—సంవత్సరం అయినది. ఆయన తిరిగి పే చేశారా? లేక, ఇంతవరకు పే చేయలేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:– పే చేశారండి.

We received a telegram, Sir, that it has been paid. "500 rupees remitted by the President, Panchayat Samithi, Kurupam, towards N.D.F. collections. Report follows."

శ్రీ వి. గున్నయ్య:– అధ్యక్షా, అక్కడ బి. డి. ఓ గారు తనకు భగవంతుడు కలుగజేసినటువంటి కవితాశక్తిని ఉపయోగించి చైనా గర్వభంగం అనే అద్భుత మైన నాటకమును ప్రారంభించిన సందర్భములో 1116 రు. ప్రజలు ఇచ్చారు. ఆ ప్రదర్శనమును మా జిల్లాలో ప్రజలందరు చూచినందువల్ల లక్ష రు.లు ప్రోగైనవి. అటువంటి నాటకమును ప్రభుత్వం గుర్తించిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :– ఆ నాటకమును గుర్తించారో లేదో నాకు తెలియదు. అది మంచి నాటకమైతే మంచిదే. అయితే ఒక నాటకం వేయించారు. ఆ నాటకం పేరు ఇక్కడలేదు. నెట్ కలక్షన్స్ 5,140 రు. టికెట్స్ అమ్మకంవల్ల వచ్చాయి, దానిలో 3,700 ఖర్చులయినట్లు చూపించారు. కలెక్షన్సులో 25 పర్సెంట్‌కంటె ఖర్చులు మించకూడదు అనేది మా ఇన్‌స్ట్రక్షన్స్. అయితే వారు కలెక్షన్స్ చేసినదాంట్లో 50, 60 పర్సెంట్ ఖర్చుపెట్టారు, అది సబబుకాదు, అందులో వారు రెస్పాన్స్‌బులిటీఅయిన ఎమౌంట్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని కట్టేయమంటే కట్టివేశారు.

శ్రీ వి. రాజగోపాలనాయుడు :– అధ్యక్షా, దానికి ప్రెసిడెంట్ ఎవరు? 500 రు. ఆ పెచ్చు మొత్తంలోనా? 500 రు. వేరే ఉన్నదా? నెట్ ప్రాఫిట్‌లో 500 రు. కట్టారా? మిస్ ఎప్రోప్రియేషన్ అయితే—ఆ పెంపరరీ మిస్ ఎప్రోప్రియేషన్‌పై చర్య ఏమి తీసుకొన్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:– ఎవరైతే రెస్పాన్స్‌బుల్‌గాఉండి కలెక్ట్‌చేసినారో వాళ్లు కలెక్ట్‌చేసిన అమౌంట్స్‌కు వారు రెమిట్ చేసినారు.

శ్రీ కె.యల్. నరసింహారావు:—ఆ కురుపం చైర్మన్‌గారు 500 రు, 600 రు, జమకట్టినట్లు చెలిగ్రామ్ వచ్చింది అన్నారు. వారు తిన్నది ఎంత? వారు కట్టింది ఎంత? వారి పేరేమిటి?

Sri K. Brahmananda Reddy:- ..only non-officials associated with the sale of tickets was the President, Kurupam panchayat samithi, Jogi Naidu. Two non-officials have to account for Rs. 669/- and Rs. 150/- respectively. The President of the Defence Committee has promised to pay the amount of Rs. 669/- by 15-3-1964.

ముందు కొంత కట్టిఉండవచ్చును. కదమ 500 రు. తరువాత కట్టిఉండవచ్చును.

శ్రీ టి. నాగిరెడ్డి:— దాదాపు సంవత్సరకాలం పబ్లిక్ మనీ కట్టకుండా తనవద్దనే వుంచుకొని, తన స్వార్థానికి వాడుకొన్న యీ సందర్భంలో, ఆ డబ్బు తిరిగి వసూలుచేసి కట్టించుకోవటంతప్ప, ప్రభుత్వం దానిపై చర్య తీసుకోడానికి వీలులేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పుడు డబ్బుకూడ కట్టివేయడము జరిగింది.

శ్రీ టి. నాగిరెడ్డి:— అది మొన్ననే కట్టారు. చాలారోజులు కాలేదు.

Sri K. Brahmananda Reddy: If at all, it will come under temporary misappropriation.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అధ్యక్షా, 660 రు. చిల్లర కట్టవలసిఉంటే 500 రు.లే కట్టారు. ఇది చెంపదరీ మిస్ ఎప్రోప్రియేషన్ అయినా, 150 రు లకు, పర్మినెంట్ మిస్ ఎప్రోప్రియేషన్ ఉంది. అందుకు యాక్షన్ ఏమైనా తీసుకొంటారా? లేక దానిని వదలివేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— వదలివేసేది ఏమీ లేదండి.

Whatever is due from him will certainly be collected. I have no information, Sir. Probably, the rest of the amount would have been paid before. Any way, I will get that report.

శ్రీ వి. గున్నయ్య:—నేను ఆ ప్రాంతంవాడినేకదండి. ఈ కలెక్షన్స్‌విషయం నాకు బాగా తెలుసు. గవర్నమెంట్ ఉత్తరువు ఏమిటంటే —అర్జంట్‌గా వసూలు చేయమన్నారు. కాబట్టి రశీదులు ఇవ్వకుండా వసూలుచేసి, తద్వారా రశీదులు ఇచ్చారు. డబ్బుకూడా కట్టారు. చైనా గర్వభంగం అవే వాటకాన్ని ఆప్పుడు

ఉన్నటువంటి బి. డి. ఒ. గారు వ్రాశారు. అది అద్భుతంగా ప్రదర్శించబడింది. అపోజిషన్ మెంబర్స్‌కు అది కష్టంగా ఉంది.....

(శ్రీ టి. నాగిరెడ్డి:— ఇది చిన్న విషయంకదా; పెద్దచర్య తీసుకోవలసిన పని లేదనేమాట మంత్రిగారు అనటం బాగాలేదు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చిన్న విషయమని నేను అనలేదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయినది, అది ఎంక్వయిరీచేయడము, కేసుపెట్టడము, అది విలవక పోవడము, ఊరికే waste of money అవుతుంది, అని నేను అన్నాను. ఎక్. డి. ఎఫ్‌లో ఒకరూపాయి పోయినా, ఎక్కువ శ్రద్ధ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను.

MINIMUM RATES FOR THE SUPPLIERS OF SUGARCANE.

165—

*32 (2325) Q — *Sri Harinarayana* (*Nizamabad*):—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Management of Khandsari Factory is paying the minimum rate fixed by the Central Government to the suppliers of Sugarcane in Nizamabad District ; and

(b) if not, the action proposed to be taken by the Government in this regard ?

Dr. M. Chenna Reddy :— (a) The minimum rates for supply of Sugar-cane fixed by the Government of India apply only to the Vaccum Pan Sugar Factories but not to the Khandsari Units The Khandsari Units are however reported to be paying higher prices than the Vaccum Pan Sugar Factories.

(b) The question does not arise.

(శ్రీ వి రాజగోపాలనాయుడు.— ఖండసారి factoriesకు నిర్బంధంగా చెరకు యివ్వాలనే నియమం ఏమైనా ఉన్నదా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి:— అటువంటిది ఏమీ లేదు.

Sri V. Visweswara Rao : What is the price paid by these Khandsari units ?

Dr. M. Chenna Reddy: As I stated, Sir, there is no regulation or any control. It varies from place to place and from year to year.

ZINC SMELTER PLANT

166—

*823 (3838).Q.— *Sri A. Venkateswara Rao* :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to set up a 'Zinc Smelter Plant' at Visakhapatnam in Public Sector ; and

(b) if so, where and the capacity of the plant, and the cost involved ?

Sri K. Brahmananda Reddy : —(a) Yes, Sir. The Govt. of India have under consideration a proposal to set up a Zinc Smelter Plant in the Country in the Public Sector.

(b) One of the places under consideration is Visakhapatnam. The proposed plant is expected to have a capacity of 30,000 tons of metal per annum initially and designed to be capable of expansion to 60,000 tons per annum. The estimated cost of the project has not been indicated by the Government of India as the proposal is still in a preliminary stage.

శ్రీ ఎ వెంకటేశ్వరరావు:— ఎంత కాలంలో యిది స్థాపింపబడుతుంది?

శ్రీకె. బ్రహ్మానందరెడ్డి:-దీనిలో చాలజరిగినాయి. Land విషయంతీసుకోవడం జరిగింది. Powerకూడ 20మెగవాట్స్‌కావాలంటే supplyచేస్తాంఅన్నాం. Water కూడ 1.5 million gallons కావాలి అన్నారు. అదికూడ supply చేస్తాము అని చెప్పాము Power tariffలో కొంచెం వ్యత్యాసంవస్తే అదికూడ ఈమధ్యనే Just ten days ago I have also written to the Minister for Steel and Power. They are also prepared to give that concessional power; it is under their consideration.

INDUSTRIAL CO-OPERATIVES

167—

*766 (2711) Q.— *Sri V. Visweswara Rao* :— Will the hon. Minister for Finance be pleased to state :—

(a) whether the Government have taken any share or granted any loan to the Federation of Industrial Co-operatives ;

(b) if so, what is the amount involved ; and

(c) what is the profit gained or loss sustained as the case may be by the said Corporation so far ?

Dr. M. Chenna Reddy :— (a) Yes, Sir.

(b) The former Hyderabad Government subscribed to 1250 shares of O.S. Rs. 500/- each (I C. Rs.428-92 nP.) in the Federation of Industrial Cooperatives Ltd., Hyderabad. The total paid up value of the shares is; Rs. 5,35,714-28 nP.

During the year 1960-61, Government gave Rs. 1,00,000 as Working Capital loan and Rs. 4,11,100 as loan for undertaking Unemployment Relief Schemes in the greater Hyderabad.

(c) As per the audited balance sheet of the Federation as on 31-6-59 the net loss sustained by the Federatian was Rs. 1,43,536.01 nP.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— గవర్నమెంటు share capital యిచ్చినదని చెపుతున్నారు Working capital కూడ యిచ్చినది ఇంత loss అవడానికి కారణం ఏమిటి? Properగా business జరగలేదా? Proper management లేదా? Lossకు కారణాలు ఏమిటో మంత్రిగారు పరిశీలించి ప్రభుత్వానికి వచ్చే నష్టాన్ని గురించి ఆలోచిస్తారా?

డా. ఎమ్ చెన్నారెడ్డి:—గౌరవసభ్యులు చెప్పిన కారణాలు అన్నీఉన్నాయి. దానితోపాటు కొంత amelioration యిచ్చి, efficiency ఉన్నా లేకున్నా పనికల్పించాలనే ఉద్దేశ్యంతో చేయడంవల్లకూడ ఈ విధంగా loss జరిగింది. అయినా ప్రభుత్వం దీనిని ప్రత్యేకంగా విచారణ చేయడముకొరకు కమిటీని వీర్పాటు చేసింది. రిపోర్టు నెలరోజులలో వస్తుంది.

శ్రీ విల్లూమజ్జి వెంకటేశ్వర్లు:— Industrial Corporation క్రింద ఏ యే industries run చేస్తున్నారు?

డా. ఎమ్. చెన్నారెడ్డి:— ఇదంతా చిన్నరకమైనవాటికి సంబంధించినది. ఇది corporation కాదు. Federation of Industrial Co-operative Societies differentవి ఉన్నాయి.

Hyderabad Carpentary Society;
Wool Industrial Co-operative Society;
Hyderabad Leather Works Industrial Co-operative Societ
Hyderabad Head wear Manufacturing Society.
Scientific Engineering Co-operativo Works Ltd.
Hand-made Paper Industrial Co-operative Society
Hand-made Paper Industrial Co-oporative Society

నిజానికి యివి tailoring centres, handi craft centresకొన్ని dress makingకు పని కల్పించడం leather goodsకు పని కల్పించడం, చిన్నచిన్న తరహా పనులు కల్పించే ఉద్దేశ్యంతో చేయబడినవి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— పనికల్పించేదానికి చేశారు బాగానేఉన్నది. కాని దీనిలో 59-60 సంవత్సరం Statement యిచ్చారు. ఇది 1964వ సంవత్సరం. ఈ losses యింకా ఎక్కువ ఉన్నాయేమో తెలియదు. ఏమైనప్పటికికూడ ఒక నెలరోజులలో రిపోర్టుయిస్తాము అన్నారు. ఆ కమిటీ సభ్యులు ఎవరు? దీనిని improve చేయడానికి ప్రభుత్వంవారు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? తీసుకుంటే ఆ చర్యలు ఏమిటి?

డా. ఎమ్. చెన్నారెడ్డి:— దానిలో 1959 వరకు audit certificate report వచ్చినది. 30-6-1959కు ఉండేటటువంటి audit certificate report వచ్చినది. దాని తరువాత 1959-60, 1960-61, 1961-62 auditing చేసినారు అని సమాచారం వచ్చినదిగాని యింకా audit certificate departmentకు రాలేదు. ప్రభుత్వానికి రాలేదు కాబట్టి నేను 1959 వరకు వివరాలు యివ్వగలిగినాను. ఈ కమిటీలో ఉండే సభ్యులు యిదివరకు ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులే. తొందరలో పెట్టించాలని ఇదివరకు ఉండే Joint Secretary of Industries Mr. Dharma-reddy, Joint Secretary of Industries Mr. C. B. Rao and Financial Advisor, Mr. Muddu Krishna. ఇంకా వీరితోపాటు, Finance Department యొక్క Joint Secretary సత్యాదల్లీన్‌ను అధ్యక్షుడుగా కమిటి ఏర్పాటుచేసి, నెలరోజులలో రిపోర్టు సమర్పించాలని ఆదేశం యివ్వబడింది.

శ్రీ ఎన్. వేమయ్య:—ఏ యే concerns profitableగా పని చేస్తున్నాయో, ఏవేని నష్టంతో ఉంటున్నాయో దర్యాప్తుచేయించి, వాళ్ళకు యిబ్బందులు ఉంటే

technicalగా గాని, staffను గాని అందించి Government encourage చేసినట్లయితే అవన్నీ profitable గానే రావడానికి వీలు అవుతుంది. ఆ విధంగా ప్రభుత్వం ఏవైనా ప్రయత్నాలు చేస్తున్నారా?

డా. ఎమ్. చెన్నారెడ్డి:- ఇందులో జరిగే పనులు తృప్తికరంగా లేవనే సంగతితో ప్రభుత్వం సంపూర్ణంగా ఏకీభవిస్తూ, విచారణ చేయించి, దీనిని ఏమైనా బాగుచేయడానికి అవకాశాలుఉన్నాయేమో చూడడంకొరకే ఈకమిటీ వేయడం జరిగింది. 1963 Aprilలో కూడ దీనిలో ఉండే పరిస్థితులను గమనించి Establishment expenditure తగ్గించడానికి కూడ పెద్ద ఎత్తున ప్రయత్నం చేయబడ్డది. రు. 7,245లు monthly establishmentఉంటే దానిని రు. 4,857ల వరకు తగ్గించేటటువంటి చర్యకూడ తీసుకోబడ్డది. Non-productive, non-remunerative, infructuous centres ఏవైతే ఉన్నాయో ప్రత్యేకించి handicraft centres ఏవైతే ఉన్నవో వాటిని తగ్గించి మూసివేయడం జరిగింది. ఆ విధంగానే sales depot కొరకు పెట్టినటువంటిదానిలో over head charges sales కన్న అధికం అయిపోతున్నాయి. Salesలో Marginలో కన్నా అధికంగా ఉన్నాయని అవికూడ మూసివేయబడ్డవి. ఇంకోదానిలో staffకూడ తగ్గించబడ్డది. ఇవన్నీ చర్యలు తీసుకుంటున్నారు. రిపోర్టు వచ్చినతరువాత final shape ఏమైనా యివ్వడానికి వీలుఉంటే ఆలోచిస్తాము.

ADULT EDUCATION CENTRES

168—

*63 (1890) Q.— *Sri P. Bapaiah (Tiruvur)*:- Will the hon. Minister for Education be pleased to state:—

whether any proposal is under consideration of the Government to start any additional Adult Education Centres this year in the Krishna District?

Sri K. Brahmananda Reddy:- Yes, Sir.

శ్రీ వి. బాపయ్య:— మంత్రిగారు ఏవైనా క్రొత్తవి ఏర్పాటుచేస్తున్నారా అంటే 'Yes' అన్నారు. ఎక్కడెక్కడ చేస్తున్నారు. ఢిల్లీ ఆ ప్రాంతాలలో వయోజన విద్యాప్రచారానికి క్రొత్త పద్ధతులు ఏర్పాటుచేస్తున్నట్లుగా పత్రికల ద్వారా తెలుస్తున్నది. ఆ విధానాలు ఏమైనా మనరాష్ట్రంలోకూడ adoptచేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— క్రొత్తపద్ధతి ఏమిటో నాకు తెలియదు. నేను కనుక్కొని చెపుతాను.

AIDED ELEMENTARY SCHOOLS IN VIJAYAWADA MUNICIPALITY

169—

*99 (2623) Q.— *Sri G. Rama Rao* (*Gudivada*):- Will the hon. Minister for Education be pleased to state:—

(a) whether it was a fact that all the Aided Elementary Schools lying within the Municipality of Vijayawada were taken over by Government;

(b) whether it was a fact that some Managers of the Aided Elementary Schools in Vijayawada Municipality refused to hand over their schools to Government; and

(c) if so, the number of managers who refused?

Sri K. Brahmananda Reddy:- (a) No Sir.

(b) Yes, Sir.

(c) One.

శ్రీ జి. రామారావు:— ఎందుకని వారు యివ్వలేదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— వారు మొట్టమొదట handvoer చేస్తాం అన్నారు. తర్వాత మళ్ళా వారు withdraw చేసుకున్నారు వారి offer ను. కాబట్టి ఆ question ను drop చేశారు.

REGULARISATION OF TEMPORARY CLERKS IN EDUCATION DEPARTMENT

170—

*21-A (3363) Q.— *Sri V. Srikrishna* (*Put by Sri P. Venkateswarlu*):- Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that a decision was taken at the Conference held by him with the Heads of Departments on 31-5-62 to regularise the services of all persons immediately within one year of the first appointment or promotion;

(b) if so, whether the above orders have been implemented in the Education Department in respect of all temporary Clerks; and

(c) if not, whether immediate steps will be taken to regularise the services of all temporary clerks immediately ?

Sri K. Brahmananda Reddy:– (a) Yes, Sir.

(b) Due to certain administrative grounds, such as framing of Ad hoc Rules, Regularisation of services has not yet been completed, in some of the offices under thc control of the Directorates which areunder the administrative control of this Department.

(c) Yes, steps are being taken.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— ఆ బెనిఫిట్స్ రిట్రాస్ పెక్టివ్‌గా యిప్పిస్తారా, రెగ్యులరైజ్ చేస్తాం అంటున్నారు. ప్రమోషన్స్, పే-ల్సులో తేడా వస్తుందికాబట్టి అది రిట్రాస్ పెక్టివ్‌గా యిప్పిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి,— రూల్సులో ఎట్లా వుంటే అట్లా,

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్‌వల్ల కొన్ని డిపార్టుమెంట్స్‌లో చేయలేదు. అన్నారు. కొన్ని డిపార్టుమెంట్సులో చేసినట్లుగా అర్థం అవుతున్నది. కొన్ని డిపార్టుమెంట్సులో చేసి కొన్ని డిపార్టుమెంట్సులోవున్న difficulties ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నేను మనవి జేశాను. Adhoc rules ఆ డిపార్టుమెంట్స్‌కులేవు. ఇప్పుడు Translator to Government ఆలోచిస్తున్నారు. Commission for Government Exanination లో ఏ కేసూ పెండింగుగా లేదు.

డైరెక్టర్ ఆఫ్ ఆర్కాలజీతో ఏ కేసూ పెండింగుగాలేదు. డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో—They have been regularized and very few are under examination. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్, అండ్ డైరెక్టర్ ఆఫ్ మోటల్ జెల్ ఫేర్—అందరినీ రెగ్యులరైజ్ చేశారు. ఇట్లా several departments లో చాలా action తీసుకోబడింది. ఇంకాకొన్ని పెండింగులో ఉన్నవి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఇవి ప్రాజెక్టులక్రింద వుండే వారికికూడా వర్తిస్తుందా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:-16-10-63 న Government have issued instructions to make temporary posts permanent which are in existence for the last three years or more. Accordingly, a decision was taken by the committee constituted by the Education Department.

Sri Pillalamarri Venkateshrulu:- Sir, my question is not answered.

మిస్టర్ స్పీకర్:— నాగార్జునసాగర్‌లో work చేసేవారికి యిది apply అవుతుందా? అని వారు అడుగుతున్నారు. మీరు సమాధానం చెప్పలేదని వారి complaint.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నేను చెప్పాను కదండి— It may be mentioned that in G. O. Ms. No. 74 Governmegt have issued instructions to make all temporcry posts permanent which are in existence for the last three years and more.

Mr. Speaker:—Whether in Nagarjunasagar—?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- నాగార్జునసాగర్ అంటే, మళ్ళీ workcharged మొదలైనదానికి apply లేదండి.

NATURE CURE CENTRE IN BEGUMPET

171—

*154 (3362) Q.—*Sri R. Narasimha Ramayya (Parkal)*:- Will the hon. Minister for Health and Medical be pleased to state :—

the annual amount of financial aid being given per annum to the Nature Cure Centre in Begumpet, Hyderabad by the State Government and the Central Government respectively?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad):- State Government Rs. 12,000/- per annum.
Central Government ... Rs. 10,000/- per annum.

(శ్రీ కె. రాములు (జనగామ్):- ఈ చికిత్సాలయాల్లో చికిత్స పొందిన రోగులకు నయం కావడంలేదని చెబుతున్నారు. ఎందుచేత నయంకావడంలేదో తెలుసుకున్నారా?

శ్రీ వై. శివరామప్రసాద్:– నయంకాకపోతే–యెందువల్లకాలేదో నేనేమి చెప్పగలను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం):– ఇక్కడ bed strength ఎంత, ఇటువంటి institutions మన Stateలో యింకా ఏమైనా ఉన్నాయా, వాటికి కూడా యిటువంటి ప్రోత్సాహం యివ్వబడుతున్నదా?

శ్రీ వై. శివరామప్రసాద్:— Bed strength కు సంబంధించిన information లేదు. ఇప్పుడు చెప్పలేను కనుక్కుని చెబుతాను. మన రాష్ట్రంలో యింకా మూడు యిటువటి institutions కు గవర్నమెంటు గ్రాంటు యివ్వబడుతున్నది. శ్రీరామకృష్ణ ప్రకృతి ఆశ్రమం, భీమవరం–10 వేలరూపాయలు, నేచర్ క్యూర్ హాస్పిటల్, కడప, 5 వేలరూపాయలు, నేచర్ క్యూర్ ఆష్టాంగ ఆయుర్వేద వైద్యశాల, గుంటూరు, రెండు వేల రూపాయలు.

శ్రీ యన్. వేమయ్య:– రాష్ట్ర ప్రభుత్వం యిచ్చే పదివేలరూపాయలు, కేంద్రంయిచ్చే పదివేల రూపాయలు, మొత్తం యీ యిరవై వేలరూపాయిలు ఏ విధంగా ఖర్చుపెట్టబడుతున్నదో దర్యాప్తు ఏమైనా వున్నదా, లేక ఆ డబ్బు వారికే వదిలి వేయబడుతున్నదా?

శ్రీ వై. శివరామయ్య:– మామూలుగా 12 వేల రూపాయలు యిచ్చేది, ఆ యిన్‌స్టిట్యూట్ ఖర్చులకు ఆదిగాక—రెండు గ్రాంట్లు, 10 వేలరూపాయలు 1959–60 లోను, 1960–61 లోను యిచ్చినది. బేధోలాజికల్ కెమికల్ రీసెర్చి పెట్టడానికి Government of India ప్రతి సంవత్సరము యిచ్చే పది వేలు రిసెర్చి పర్పసెస్ కొరకు యిస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అక్కడకు వెళ్ళిన పేషెంట్స్‌కు, యిక్కడ వారు హోటళ్లలో కాఫీ టిఫెన్ తినడం అలవాటయి, అక్కడకు వెళ్ళినతర్వాత ఆ diet తో udjust కాలేక పారిపోయి వస్తున్నారని, adjust చేసుకుని అక్కడ నిలచివున్నవారికి నయం అవుతున్నదనే విషయం ప్రభుత్వానికి తెలుసా?

మిస్టర్ స్పీకర్:— గోపాలకృష్ణయ్యగారి వంటి వారికే యిది సరిపోతుంది తప్ప తక్కినవారికి సరిపోదన్నమాట! (నవ్వులు)

శ్రీ వై. శివరామప్రసాద్:= వారే చెబుతున్నారు. అక్కడ వుండి ఆ diet adjust చేసుకున్నవారికి నయమవుతున్నదని. తక్కినవారు పారిపోయివస్తే అది వారి ఖర్మ. దానికి మనమేం చేయగలం!

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్):- ఈ ప్రకృతిచికిత్సగురించి ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటి, ప్రకృతి చికిత్సలోవారికి విశ్వాసంవున్నదా, విశ్వాసం వుంటే రాష్ట్రమంతటా యిటువంటి చికిత్సాలయాలు ఏర్పాటుచేస్తారా?

శ్రీ వై. శివరామప్రసాద్:— ప్రకృతి చికిత్సకూడా మంచిదనే ఉద్దేశం తోనే దానికి కావలసిన గ్రాంట్సుయివ్వడం జరుగుతున్నది. రాష్ట్రమంతటా ఏర్పాటు చేసేవిషయం. దానికి తగిన ఆర్థిక స్తోమతు వుంటే అప్పుడు ఆలోచిస్తాం.

శ్రీ వి. గున్నయ్య:- ఈ ప్రకృతి చికిత్సాలయాల్లో శాసన సభ్యులు చేరినప్పుడు వారికయ్యేఖర్చు ప్రభుత్వం యివ్వడానికి ఏర్పాటు వున్నదా?

శ్రీ వై. శివరామప్రసాద్:- ఇంతవరకు ఆడిమాండు రాలేదు. వచ్చినప్పుడు ఆలోచిస్తాం.

శ్రీ ఆర్. నరసింహారామయ్య:- ప్రైవేటుగా నడిపితే ప్రకృతి చికిత్సాలయాలను ప్రభుత్వం తీసుకుని నడిపించే ఆలోచన ఏమైనాఉన్నదా?

శ్రీ వై. శివరామప్రసాద్:— ప్రస్తుతంలేదు.

POST-GRADUATE COURSES IN MEDICAL COLLEGES

172—

*180 (3611) Q.— *Sri E. Ayyapu Reddy* (*Put by Sri S. Vemayya*):- Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether any new courses of study have been opened in the Medical Colleges in the post-graduate Courses in the last 10 years; if so, what are they;

(b) whether Psychiatry is taught in any of the medical Colleges in the State; and

(c) whether any Psychiatrists are working in any of the medical institutions in this State?

Sri Y. Sivarama Prasad:- (a) Yes, Sir. A statement containing details of the new cources of study in the post-Graduate Courses opened in the Medical Colleges during the last 10 years is placed on the Table of the House.

(b) Psychiatry is taught in Medical Colleges in the State as a General subject but not for Post-Graduate Courses.

(c) Psychiatrists are working in the following Institutions :

1. Osmania Medical College, Hyderabad
   Government Mental Hospital, Hyderabad.
2. Andhra Medical College, Visakhapatnam
   Government Mental Hospital, Waltair.
3. Guntur Medical College, Guntur.
4. Kurnool Medical College, Kurnool.

STATEMENT LAID DOWN ON THE TABLE OF THE HOUSE

Andhra Medical College, Visakhapatnam (Government)

M. S. (Opthalmology).
M. S. (E. N. T.).
M. S. (Orthopaedics).
M. D. (Pathology).
M. D. (Bacteriology).
M. D. (Pharmacology).
M. D. (Midwifery).
M. D. (Paediatrict).
M. Sc. (Anatomy).
M. Sc. (Bio-chemistry).
M. Sc. (Physiology).
D. G. M. (Diploma in General Medicine).
D. G. S. (Diploma in General Surgery).
D. D. (Diploma in Dermatology).
D. L. O. (Diploma in larynagology and otology).
D. O. (Diploma in Opthalmology).
D. C. P. (Diploma in Clinical Pathology).
T. D. D. (Diploma in T.B. Diseases).
D. Ch. (Diploma in Diseases of Children).
D. G. O. (Diploma in Gynaecology).

Guntur Medical College, Guntur (Government)

M. D. (General Medicine).
M. S. (General Surgery).
M. S. (Opthopaedics).
M. S. (E. N. T.)
M. D. (Pathology).
M. D. (Bacteriology).
M. D. (Pharmacology).
M. D. (Midwifery).
M. D. (Paediatrics).
M. Sc. (Anatomy).
M. Sc. (Bio-chemistry).
M. Sc. (Physiology),
D. G. M. (Diploma in General Surgery).
D. D. (Diploma in Darmatology).
D. G: O. (Diploma in Gynaecology)
D. L, O, Diploma in larynagology and Otology).
D. O. (Diploma in Opthalmology).
D. Ch. (Diploma in diseases of Children).
M. S. (Opthalmology).
D. G. S. (Diploma in General Surgery).

Kurnool Medical College, Kurnool (Government)

M. D. (General Medicine).
M. S (General Surgery).
M. Sc. (Anatomy).
D. G. O. (Diploma in Gynaecology).
D. O. (Diploma in Opthalmology).
D. L. O. (Diploma in larynagology and otology).
D. Ch. (Diploma in diseases of chuldred).
D. Cp. (Diploma in clinical pathology).

Osmania Medical College, Hyderabad (Government)

M. D. (General Medicine).
M(D. Ob stetrics and Gynaecology).

M. D. (Pharmacology).
M. D. (Pathology).
M. S. (General Surgery).
M. S. (Othalmology).
M. S. (E. N. T.)
M. Sc. (Physiology).
M. Sc. (Anatomy).
M. Sc. (Bio-chemistry).
D. G. O. (Diploma in Gynaecology).
D. O. (Diploma in Opthalmology).
D. C. P. (Diploma in Clinical Pathology).
D. L. O. (Diploma in larynagology and otology).
D. Ch. (Diploma in diseases of children).
D. M. R. (Diploma in Medical Radiology).
D. Ph. (Diploma in Public Health).
D. H. M. (Diploma in History of Medicine).
M. D. (Paediatrics).

TUBERCULOSIS CONTORL PROGRAMME

173—

*201 (3750) Q.— *Sri A. Sarveswara Rao* (*Eluru*) : Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government have received any communication from the Government of India seeking precise indications from the State Government in regard to the number of Centres to be opened in the next two years under U.N.I.C.E.F. aided District Tuberculosis Control Programme ;

(b) how many centres are working with the aid of U.N.I.C.E.F. under this programme in Andhra Pradesh and their location ; and

(c) the centres proposed for the next two years ?

Sri Y. Sivaramaprasad : (a) No, Sir.

(b) Three: (1) Anantapur (2) Warangal (3) Visakhapatnam.

(c) (1) T.B. Clinic . Adilabad. (2) T.B. Clinic, Sangareddy, (3) T.B. Clinic, Machilipatnam (4) T.B. Clinic Karimnagar.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—ఈ UNICEF వారి ప్రోగ్రాం గూర్చి భారత ప్రభుత్వం సలహాలుయిస్తు, వారి సహాయంతోకొన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి, ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే విషయమై కమ్యూనికేషన్ ఏమీ రాలేదా?

శ్రీ వై. శివరామప్రసాద్:— ఏమిరాలేదు. UNICEF వారు యూ హెడ్ క్రింద యూ యూ యిన్‌స్టిట్యూషన్స్‌కి aid యిస్తున్నారని, దానికిగాను బెంగుళూరులోని నేషనల్ టి. బి. యిన్‌స్టిట్యూట్‌లో train కావాలని కండిషన్ పెట్టారు. ఆ కండిషన్ ప్రకారంగా జరుగుతున్నది.

PRODUCTION OF SUPERIOR QUALITY LIQUOR

174—

*951 (4550) Q.— *Sri P.V. Chowdary* :— Will the hon Minister for Excise and Prohibition be pleased to state :

(a) whether it is a fact that licences have been issued to private parties for the production of superior quality liquor in Andhra Pradesh ;

(b) if so, the district-wise number of centres to which licences have been issued ; and

(c) the number of cases of licences yet under examination ?

The Minister for Excise and Prohibition (Sri M. R. Apparao) :— (a) and (b) Only one licence has so far been granted by the Government for the manufacture of foreign liquors not being produced in Government Distilleries, Hyderabad.

(c) Several applications have been received and they are under consideration of the Government.

DAMAGE TO SANGAM AND GAMPA TEMPLES IN SRIKAKULAM DISTRICT.

175—

*533 (3293) Q.— *Sri P. Gunnayya* :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the Sangham temple and Gumpa temple in Srikakulam District have been partly damaged on account of heavy rains during 1958 ;

(b) if so, whether repaires have been made ;

(c) if so the amount of expenditure incurred on the repairs of each of the said temples :

(d) the extent of the land owned by the Sri Gumpa and Sri Sangham temples respectively together with their income;

(e) whether there are Board of trustees for the said temples.

(f) if so, the number of members therein ?

The Minister for Municipal Administration (*Sri A. Venkataramayya*) :—(a) The answer is in the affirmative.

(b) The answer is in the negative.

(c) Does not arise in view of the answer to (b) above.

(d) *Sangham Temple* : Owns Ac. 11-33 cts. of wet and Ac. 4-18 cts dry lands. Annual income for 1372 Fasli was Rs. 4575/- and for 1373 Fasli Rs. 4580//-.

Sri Gumpa Temple : Owns Ac. 36-66 cts. of wet land and Ac. 5-99 cts. of dry land. The annual income for Faslies 1372 and 1373 was Rs. 5638/- and Rs. 3575/-

(e) there is a Board of Trustees for Sri Sangham temple. The temple at Gumpa is in excepted one. So, it is managed by the Hareditary trustee.

(f) there are three members in the Trust Board to the Sangham temple.

బి. లేదు.

సి. పైసమాధానములు దృష్ట్యా ఉత్పన్నముకాదు.

డి. సంఘం దేవాలయమునకు ఎ 11-33 సెంట్ల తరిభూమి, మరియు ఎ. 4-18 సెంట్ల మెట్టభూమి కలదు. 1372 వ ఫసలీలో సాలుసరి ఆదాయం రు 4575. 1373 వ ఫసలీలో రు. 4580. శ్రీ గుంప దేవాలయానికి ఎ. 36-66 సెంట్ల తరి భూమి, మరియు ఎ. 5-99 సెంట్ల మెట్టభూమి గలదు. 1372 వ ఫసలీకి సాలసరి ఆదాయం 5,698 రు. లు. 1373 ఫసలీకి 3,575 రు. లు.

ఇ. సంఘం దేవాలయానికి ధర్మకర్తల మండలి ఒకటి కలదు. గుంపలో గల దేవాలయం మినహాయింపబడిన దేవాలయం అందువల్ల అది వంశ పారం పర్యపు ధర్మకర్తలచే నిర్వహించ బడుతున్నది.

ఎఫ్. సంఘం దేవాలయమునకు ధర్మకర్తల మండలిలో మూడు మంది సభ్యులు గలరు.

శ్రీ వి గున్నయ్య:—గుంప దేవాలయం చాల ప్రాముఖ్యమైనది. అది 58వ సంవత్సరంలో వర్షాలవల్ల పడిపోయింది. ఆ దేవాలయం తిరిగి కట్టడానికి తగిన ఆర్థిక సహాయం చేయమని ప్రభుత్వానికి ఎన్నో అర్జీలు యిచ్చాము, ఇప్పుడు గుంప ధర్మకర్తకే అట్టి హక్కు వున్నదని పూజ్యులు మంత్రిగారు చెబుతువ్నారు. ధర్మకర్తల చ్వారానైనా కట్టించి ఆ దేవుని దర్శనం మా అందరికీ యిప్పిస్తారా?

శ్రీ ఎ. వెంకటరామయ్య:—1958 లో వర్షాలవల్ల పోయినమాట వాస్తవమే. ఆ దేవాలయం ఆదాయము తక్కువగా వున్నది కాబట్టి సెపరేట్‌గా పునరుద్ధరించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవసభ్యులు ఆ కమిటీకి ధనసహాయం పబ్లిక్ నుంచి యిచ్చేటట్లు చేసినట్లయితే ప్రభుత్వం కూడ ఆలోచించడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

THE MADRAS TEMPLE ENTRY AUTHORISATION ACT, 1947

176—

*557 (3762) Q.— *Sri N. Venkata Swamy (Paruchuru)*:— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government have extended the Madras Temple Entry Authorisation Act, 1947 to the Telangana area ; and

(b) if not, the reasons therefor ?

Sri A. Venkataramayya ;— (a) The answer is in the negative.

(b) It has been decided that a Bill to extend the above Act to Telangana Area may be considered after the Emergency.

ఎ. లేదు.

బి అత్యవసర పరిస్థితి తరువాత పై చెప్పబడిన చట్టమును తెలంగాణా ప్రాంతానికి విస్తరింపచేయుటకు సంబంధించిన బిల్లును పరిశీలించుటకు నిర్ణయించడం అయినది.

PROFITS ON FOREST PRODUCE

177—

*13 (2475) Q.— *Sri Ch. Mallikarjuna (Put by Sri Vavilala Gopalakrishnayya)*: — Will the hon. Minister for Socia Welfare be pleased to state :

(a) the amount of the profit made by the Andhra Scheduled Tribes Co-operative Finance and Development Corporation Ltd., (which is started for the economic progress of the tribal people in Agency area and which enjoys the monopoly for purchasing forest minor produce from the tribal people) when it seeks the minor produce purchased from the tribal people ;

(b) whether its acoounts are being audited ;

(c) whether there is any profit for the tribal people ;

(d) if so, how much ;

(e) the particulars of the amounts of income and expenditure pertaining to the business done durirg the last 3 years ; and

(f) why the tribal people have not been appointed in the said Institution, which is claimed to be intended for the economic welfare of the scheduled tribes ?

The Minister for Social Welfare (Smt. T N. Sadalakshmi) :— (a) Profits are calculated on sales and not on purchase. The Corporation determines the sale price taking

into account the cost involved in the transportation, Forest Rentals, Godown rents, incidental charges etc.

(b) & (c) Yes, Sir.

(d) It is not possible to assess the monetary value of the advantages as they relate purely to economic uplift of the tribals.

(e)

Year	Income	Expenditure.
1960-61	Rs. 7,24,742	Rs. 5,48,220
1961-62	Rs. 5,27,641	Rs. 5,42,193
1962-63	Rs. 5,82,784	Rs. ,520,430

These figures are only tantative and subject to verification after audit is completed.

(f) Tribals are being absorbed in the primary Marketing Societies, the Centres of business, in the posts of Kalasis Night Watchman etc.

శ్రీ ఎన్. వేమయ్య:— గత 3 సంవత్సరాలుగా డివిడెండు ఎంత పర్సంటేజ్ ప్రకారం పంచిపెట్టబడిందో చెబుతారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— To a maximem of 5 per cent.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— ఈ ప్రొడ్యూస్ ధర నిర్ణయించేటప్పుడు తక్కువ నిర్ణయించారని, వచ్చే లాభాలు వారికే పంచిపెట్టబడతాయని లోగడ ఒకసారి చెప్పడం జరిగింది. ఇప్పుడు మంత్రిగారిచ్చిన స్టేటుమెంటు ప్రకారం చూస్తే ప్రాఫిట్స్‌కు ఖర్చులకు సరిపోతున్నట్లుగా వుంది. ఓవర్ హెడ్ చార్జెస్ ఎక్కువ అవుతున్నాయేమో — మంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— ఒక్కొక్కప్పుడు తక్కువ అవుతుంది. ఒక్కొక్కప్పుడు ఎక్కువ ప్రాఫిట్స్‌కూడ వస్తాయి.

Sri K. Brahmananda Reddy: I may mention, Sir, this is not a Corporation intended for making profit. This is a Corporation intended te benefit the tribals, Sir.

ఈమధ్యన బాగానే జరుగుతోంది అనుకోండి. కాని, ఒక కంప్లయింట్ వచ్చింది. గౌరవసభ్యులు కొంతమంది కూడ రెయిజ్ చేశారు. సైకిల్స్‌కు ఎంత అమ

కుంటున్నామో—ప్రొడ్యూస్ తీసుకున్నప్పుడు—అంత బెనిఫిట్ రావడంలేదనే మాట వచ్చింది. అందువల్ల, ఆగస్టు మొదటివారంలో మేము వెడుతున్నాము. పైబల్ రిప్రజెంటేటివ్స్‌ను, అధికారులను, ఇంటరెస్టెడ్ ఎం.ఎల్.ఏస్‌ను—అక్కడకు వస్తే—కలిసి డిస్కస్ చేసి పైల్బల్స్‌కు యింకా ఎక్కువ బెనిఫిట్ రావడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

In view of the Representations of the Unions/Associations for increase in the Dearness Allowance due to rise in the cost of living, the Corporation appointed an Ad-hoc Committee on 28-4-1964 to examine the question of revision of rates of Dearness Allowance to the employees of the Corporation and to make recommendations thereon.

The Andhra Pradesh State Road Transport Corporation has submitted proposals in this regard in June 1964 based on the recommendation of the above Committee and they are under consideration of the Government.

Government Bill

The Andhra Pradesh Panchayat Samithies and Zilla Parishads (Amendment) Bill, 1964.

Mr. Deputy-speaker: Now we will take up discussion on the Panchayat Raj Amendment Bill.

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— అయిపోయింది కదా?

Sri Pillalamarri Venkateswarlu: That is true, Sir, but no ruling was given on the point of order raised.

Mr. Deputy Speaker :—Well you have heard the hon. Speaker. You need not press further.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—జరిగినది ఏమిటంటే కొంత బాగా డిస్కషన్ వచ్చి కొంచం రెండు వైపులా వోయినెస్ రైజ్ అయివాయి, adjourned till tomorrow అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానిలో ఇంప్లయిడ్ ఉండె అది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:– మాకు ఆ ఇంప్లికేషన్సు తెలియలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంప్లికేషన్సు తమరే చెబుతారు. స్పీకర్ ఎప్పుడైతే ఇట్లా చెప్పారో మనకు మనంఅంతా ప్రెస్ చేయడం బాగాలేదని తమరు కూడ దానిని.....

శ్రీ తెన్నేటి విశ్వనాథం:– మా ప్రక్కవాళ్ళతో అంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– లేదు...(నవ్వు)

We shall take it now for discussion.....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారుకూడ ఇప్పుడు ప్రెస్ చేయడంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– నేను రూల్సు అవి సీరియస్‌గా చూడ లేదు, చూడకుండాచేశారు అన్నప్పుడు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది మళ్ళీ రిపీట్‌చేయడంకూడ మనకు బాగాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఏదో హడావుడిగా ఎలెక్షన్ జరపాలనిచెప్పి గవర్నమెంటు ఈ ఆర్డినెన్సుతీసుకువచ్చిందని చెప్పారు. కారణం ఏమిటంటే చట్టప్రకారం జూన్ 30వ తారీకు తరువాత ఎలెక్షన్ జరపాలని ఉంది. పంచాయితీ ఎలెక్షన్సుఅన్నీ జూన్ 8వ తారీకులోపలే జరిగిపోయినాయి కాబట్టి జూన్ 30 వ తారీకులోపల జరగవలసినటువంటి ఎలక్షన్సును ఇవి ముందే జరపడానికి అవకాశం తీసుకుంటానికి ఈ ఆర్డినెన్సు తెచ్చారుని మంత్రిగారు చెప్పారు. బాగానేఉంది. కాని అసలు ఈ ఆర్డినెన్సు తెచ్చే ముందు ఒకవిషయం ఆలోచించాలి ప్రభుత్వం. గత మార్చి ఎసెంబ్లీలోనే ఈ పంచాయితీల డిలిమిటేషన్ విషయంకూడ చర్చకువచ్చింది. అప్పుడు ప్రభుత్వం ఈ అర్థికాన్ని. ఓవర్ హెడ్ చార్జెస్‌ని దృష్టిలోకి తీసుకుని మేము ప్లానింగ్ కమిటీని ఒకదానిని వేశాము, ఈ పంచాయితీ సమితీస్ అన్నింటిని నెంబర్ము రెడ్యూస్ చేయాలనిచెప్పారు. అప్పుడు వారు 290 పంచాయితీలు నిర్ణయించారు. తరువాత దానిని కాబినెట్ వారు పరిశీలించి ఇంకా 16 సమితులను పెంచారు. ఈ విషయం ఆరోజు చర్చకువచ్చింది. ఇపుడు ఈ పంచాయితీ సమితులను తీసి

ఏమిటి? వీటికి ఎంత ఏరియా ఉండాలి, ఎంత జనాభా ఉండాలి, ఎలా ఉండాలని ఎన్ని గ్రామాలతో పెట్టినట్లయితే పంచాయితీ సమితిలో ఉండే ప్రజలకు చక్కగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది అనేది చర్చకు వచ్చింది. మేము అనేక సూచనలు చేసినప్పటికికూడ అప్పుడు ప్రభుత్వంవారు వాటిని దృష్టిలోకితీసుకోలేదు ఏదో వారు ఒకదృష్టితో ఈ పంచాయితీ సమితుల వ్యవహారంలో మేము చేసినదే సరైనదిఅని అప్పుడు ఉన్నటువంటి మంత్రిగారు సమాధానంచెప్పి మేము చేసినటువంటి సూచనలు గమనంలోకి తీసుకోలేదు. ఎందుకనో అకస్మాత్తుగా వీటిని అన్నిటికికూడ ప్రభుత్వం ఒక్కసారిగా మళ్ళీ 321 సమితులకు పెంచడమయింది. అసలు ఈ పంచాయితీలను తగ్గించడానికిగాని పెంచడానికిగాని లేకపోతే వారి ఇష్టంవచ్చినవ్యక్తి చేయడానికిగాని, ప్రభుత్వానికి ఉన్నటువంటి అధికారాలు పంచాయితీ సమితి చట్టంలో ఏమైనా ఉన్నాయా, లేదా అనేదికూడ ప్రభుత్వం పరిశీలించవలసినటువంటి అవసరంఉంది. ఈ డిలిమిటేషన్ ఆఫ్ పంచాయితీ సమితీస్ వచ్చేటప్పటికి ప్రభుత్వానికి ఉండవలసినటువంటి అధికారాలు ఎంతవరకు ఉన్నాయి; వాటిని ప్రభుత్వం సక్రమంగావినియోగించిందా, లేదా అని ఆలోచిస్తే వారి కన్వీనియన్స్‌కుబట్టి ఈ పంచాయితీ సమితులను పెంచడం తగ్గించడం అనేది జరుగుతూ ఉన్నదని, రాజకీయపార్టీగా తమఅధికారాన్ని సుస్థిరంచేసుకోవడానికి వీలుగా, ఇతరపార్టీలు అధికారంలోకి రావడానికి అవకాశంలేకుండా చేయడానికి ఈ పంచాయితీ సమితుల విస్తీర్ణం పెంచడం జరుగుతూఉన్నదని చెబితే పెద్ద అతిశయోక్తి ఏమీకాదు. శాసనసభలో చెప్పినప్పుడు మీరు వీటినితగ్గించారు, తగ్గించడం సరైనదికాదని చెప్పినప్పుడు వారు దానిని బలపరిచారు. మరి తిరిగి ఎందుకో వారంతటవారే వీటినన్నిటినికూడ పెంచుతూ ఆర్డర్సు జారీచేశారు. ఇలా చేస్తున్నప్పుడు నేను కృష్ణాజిల్లా విషయం ఒకటి మనవిచేయకతప్పదు. గుడివాడతాలూకా మొత్తం 105 గ్రామాలున్నాయి. 105 పంచాయితీలకు మొత్తం తాలూకాకు ఒకే పంచాయితీ సమితిఅని చెప్పారు. దాని జనాభా చూచినా లేకపోతే ఏరియా తక్కువే అనుకోండి చాల థిక్‌లీ పాప్యులేటెడ్ ఏరియా. గ్రామాలు మాత్రం 105. 105 గ్రామాలకు ఒకే పంచాయితీ సమితి అని చెప్పారు. నిజమే బాక్‌వర్డు ఏరియాస్‌లో ఎక్కువ అభివృద్ధిచేయడానికి అవకాశాలు ఉన్నటువంటి ప్రాంతములో పంచాయితీ సమితులు ఉండవలసినటువంటి అవసరం ఉన్నది. ఏరియాను దృష్టిలోపెట్టుకొని అక్కడ ఏరియా ప్రాతిపదికమీద తక్కువగానూ ఇంతతోనేఉండాలి. కాని ఇని అభివృద్ధి అయినప్పటికికూడ ఇక్కడ వ్యవసాయం ఇంకా అభివృద్ధికి తీసుకొని రావలసినటువంటి అవసరంఉంది.

పంటలను అభివృద్ధికి తీసుకొనిరావలసినటువంటి అవసరం ఉంది. మరి ఇక్కడ ఎందుకనో ఒక పెద్ద పంచాయితీ సమితిని నియమించారో వాకుమాత్రం అర్థం కావడంలేదు. ఏదైనా ఈ క్లాక్సు డివిజన్‌లో నేను ఒకమాట చెప్పాలనుకుంటున్నాను. ప్రభుత్వం ఆ యా ప్రాంతాలయొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా వారికి ఇష్టంవచ్చినట్లుగా వారి అధికారాన్ని నుస్థిరం చేసుకొవడానికి ఈ సమితులయొక్క పంపకం జరుగుతూ వచ్చినదని చెబితే పెద్ద అతిశయోక్తి ఏమీ కాదు. ఇక రెండవవిషయం, ఇప్పుడే చర్చలో వచ్చింది. ఈ పూట పార్టు నోటిస్ క్వశ్చన్ ఇచ్చాము. పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా కన్‌టెస్టు చేయడానికి సిద్ధపడినటువంటివారిని ఎత్తుకుపోయారు. వారికి రక్షణలేకుండా పోతున్నది. గ్రామాలలో పంచాయితీ ప్రెసిడెంటుకాగానే ఆయనను తీసుకొని పోయి దాచివేయడం జరిగింది. వారికికూడ రక్షణ లేకుండా పోతున్నది. మంత్రిగారు ఒక అబ్‌జక్షన్ చెప్పవచ్చు. తనంతట తానుగా వెళ్ళి అక్కడవాళ్ళ కాంప్‌లో ఉంటాడా అనికూడ మంత్రిగారు చెప్పవచ్చు. కాని అక్కడ ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులు, సాంఘిక పరిస్థితులు లేదా ప్రభుత్వంయొక్క జులుము వాటన్నిటిని దృష్టిలోకి తీసుకున్నప్పుడు ఇష్టంలేకపోయినప్పటికికూడ కొంతమందికి కాంప్‌లో ఉండవలసినటువంటి పరిస్థితులు ఏర్పడుతు ఉంటాయిఅని చెబితే అతిశయోక్తి ఏమీ కాదు. ఇటువంటివారికి ప్రభుత్వము రక్షణఇచ్చి చేస్తుందా, చేయుటలేదు. గత శాసనసభ సమావేశములో ప్రభుత్వదృష్టికితెచ్చాము. పంచాయితీ సమితి ఎన్నికలు, పంచాయితీప్రెసిడెంట్సులోనే జరుగటంకారు. పంచాయితీ మెంబర్లుకూడ ఆ ఎన్నికల్లో పాల్గొనేట్లు చూడాలి, ఇంకా wider franchise ఉంటే ఈనాడు జరిగే కరప్షన్, మనుష్యులను దాచివేయడం అనే సమస్యరాదు, అని చెబితే ఆ పరికారం పరిభుత్వంచేయలేదు దానివలితముగా ఈనాడు కరప్షన్ జులుము పెరుగుతున్నాయి. ఈ అవినీతిచర్యలు గ్రామస్థాయివరకు విపరీతంగా పెరిగిపోతున్నాయి అనేకచోట్ల పంచాయితీప్రెసిడెంట్లను కొవడం, దాచివేయడం జరుగుతోంది. ఇటువంటి అవినీతిచర్యలు అపివేయటానికి చట్టంద్వారానే కాక, ప్రభుత్వానికి నైతికబలము లేదా? ఇటువంటిచర్యలద్వారా అధికారంలోకి వచ్చే వారికి అధికారపార్టీ కాంగ్రెసు ముద్రవేయదలచుకుంటే, అధికారమలో ఉన్నంచు కొనడం వారిని పోత్సహించడంకాదా? కొన్నికొన్ని గ్రామాలలో పంచాయితీ ఎలక్షన్సు జరగనిచోట వామినేట్ చేసేటప్పుడు తమ ఇష్టమువచ్చినవారిని వామినేట్ చేశారు. ఉదాహరణకు అనేక గ్రామాల గురించి చెప్పగలను. ఎలక్షన్సు జరుగని గ్రామాలలో గత ప్రెసిడెంట్సునే వామినేట్ చేయాలని ప్రభుత్వం చెప్పి

నప్పటికి అట్లా నామినేట్ చేయకుండా వారికి ఇష్టమైనవారిని నామినేట్ చేశారు. కృష్ణాజిల్లాలో అది సరియైనదికాదు. భద్రాచలం సమితి, కూనవరం సమితులలో స్టే ఆర్డరు ఇవ్వటం, తర్వాత పంచాయితీ ఎలక్షన్స్ జరపకుండా ఆపటం తమ ఇష్టమువచ్చినవారిని నామినేట్ చేసి, ఒకవైపు 12 మంది గెలిస్తే రెండవవైపు 8 మందే గెలిస్తే ఆ 8 మందికి పంచాయితీ ఎలక్షన్సు జరిగినవారిబలమిచ్చి ఇంకొక 5 గురిని ఇచ్చి వారిని, సమితికి ఎన్నుకొనబడేట్లుగా పూనుకున్నదంటే తాము బలహీనముగా ఉన్నచోట బలపరచటానికి ఈ చట్టములో ఉన్న కొద్ది అవకాశాన్ని వినియోగించుకొని ఏవిధంగా చేశారో తెలుస్తున్నది. ఇది సరియైనదికాదు. ఎలక్షన్సులలో కృష్ణాజిల్లా చిట్టపూరుగ్రామంలో పోలీసుకాల్పులుకూడ జరిగినాయి. ఆరుగురు పంచాయితీ ఎలక్షన్సులో పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. ముగ్గురికి పోటీజరిగింది. ఈ ఆరుగురిని తీసుకపోయి దాచివేయటం జరిగింది. వారిని పోలీసువ్యానులో తీసుకవస్తున్నారని ప్రజలు అభిప్రాయపడి, పోటీలేకుండా ఎన్నుకోబడ్డ మా మెంబర్సును వప్పజెప్పమని ప్రజలు కోరారు. అది న్యాయమైన కోరిక. అది విచారించకుండా పోలీసు అధికారులు, ప్రజలు తమ అధికారాన్ని ధిక్కరించారను ఉద్దేశ్యముతో కాల్పులుచేశారు. ఇద్దరు చనిపోయినారు. అది దారుణమైన ఘటన. ఆ కాల్పులు న్యాయమో, కాదో విచారణ చేయాలి. కాల్పులుజరిపి ప్రజలలో బీభత్సంకలుగజేసి దానిఫలితంగా అక్కడినుంచి ఎన్నుకోబడిన ప్రెసిడెంటు ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తీకరించే ప్రెసిడెంటును ఎన్నుకోకుండా చేశారు. దీనికి బాధ్యులెవరు? ప్రభుత్వం విచారించి అధికారులమీద చర్య తీసుకోవలసిన అవసరములేదా? ఇటువంటి వాతావరణములో జరిగిన ఎలక్షన్సు ప్రజాస్వామికానికి ఏవిధంగా దోహదంచేస్తాయి. ఈ సంస్థలు ప్రజాస్వామికానికి పునాదిరాళ్ళని చెప్పటం వీటిద్వారా ప్రజాస్వామ్యాన్ని చక్కబరుస్తామని చెప్పటం కల్లబొల్లి కబుర్లు మాత్రమే అవుతాయని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

ఇప్పుడు తెచ్చిన సవరణలలో కొన్ని సామాన్యమైనవే. కాని పంచాయితీ సమితులకు సంబంధించి ప్రధానమైన సవరణ తీసుకరావలసిన అవసరం ఉన్నది. జిల్లాపరిషత్తులకు, పంచాయితీ సమితులకు ఉన్న సంబంధాలవిషయంలో స్టాండింగ్ కమిటీస్ తీర్మానాలు ఎంతవరకు పంచాయితీ సమితి జనరల్ బాడీస్ పురాలోచించాలి, వాటిపైన Standing Committees పర్యవేక్షణ, ఎంతవరకు పరిశీలించి చర్య తీసుకోవాలనేది పంచాయితీ ఆక్టులో లేదు. ఇవన్నీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని చర్చించి సరియైనరూపములో తెచ్చి చట్టము చేస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ యన్. ప్రసాదరావు (ఖమ్మమ్) :– అధ్యక్షా, ఈ పంచాయతీ సమితుల చట్టానికి మరొకసారి సవరణబిల్లు తీసుకరావలసి వచ్చిందీఅంటే అందులో ముఖ్యంగా ఈ చట్టము 1959 అయిన తర్వాత మధ్యలో ఒ టి రెండు సారులు సవరణలకు గురిచేయబడి ఆ సవరణలుకూడ చాలక మళ్ళీ ఎన్నికలు జరిగేటప్పుడు ఆర్డినెన్సుకూడ ప్రకటించబడవలసివచ్చిన పరిస్థితిలో ఈ బిల్లుఉన్నది. మొత్తంమీద ఈ చట్టానికి ఎన్నిసార్లు సవరణలు చేయవలసిన అవసరము వచ్చిందంటే ఉన్న పరిస్థితులకు ఈ చట్టానికి ఏమీ సంబంధంలేదని తేలిపోతున్నది. ప్రతిసంవత్సరం ప్రతి శాసనసభలోకూడ ఈ చట్టానికి సవరణలుతెస్తేతప్ప ఈ సమితులను పరిపత్తులను నిర్వహించలేమని అనుమానము కలుగుతున్నది. ఈ చట్టాన్ని తొందరపడి తెచ్చారు. పూర్తిగా శాసనసభలోగాని ఇతరత్రాగాని ప్రజాభిప్రాయము తీసుకోలేదు. ఈ చట్టాన్ని ఎన్నిసార్లు సంస్కరించినా పరిస్థితులను బాగుచేయడానికి ఉపయోగపడుటలేదని తేలిపోతోంది. ఈమధ్య ఈ చట్టంవల్ల ఏర్పడిన సమితులు చూస్తే వాటికి ఒక తుదిస్వరూపము లేకుండాపోతోంది. ఒకసారి సమితి ఏర్పడిన తర్వాత ఆ సమితి అదేవిధంగా కొంతకాలం ఉంటుందా ఉండదా, అక్కడ గ్రామాల పరిపాలన సరిగా సాగుతుందా లేదా అనే అనుమానము కలుగుతోంది. ఈమధ్య High Power Committee వేసినతర్వాత కొన్నిసమితులను తగ్గించారు. కొన్ని కొత్తవి వచ్చాయి, కొన్ని పాతవి పోయాయి. మొత్తంమీద సంఖ్య తగ్గింది. ఇప్పుడు జరిగిన ఏర్పాటు అయిన కొంతకాలంపాటు ఉంటుందా లేదా అనేది ఎవరూచెప్పలేరు. ఈ సవరణబిల్లులో అన్నిటికంటే ప్రధానమైనది మూడవ సెక్షన్‌కు తెచ్చిన సవరణ. ఈ సవరణవల్ల ప్రభుత్వం కొన్ని అధికారాలను స్పష్టంగా పొందదలచింది. ఇదివరకు ఈ సవరణలేకుండా Blocks తమ ఇష్టము వచ్చినట్లు మార్చారు, Blocks సంఖ్య తగ్గించడము లేక కొన్ని పద్ధతులలో క్రమబద్ధముచేయటం ఒకవిషయం. అసలు ఉన్న Blocksఉన్నట్లుగా ఉంచితే ఎటు వంటి అనుమానాలకు ఆస్కారములేకుండా ఉంటుందని శాసనసభలో చెప్పాము. కాని తీరా ఎన్నికలు జరుగుతాయనుకుంటున్నప్పుడు ప్రజాభిప్రాయము తెలుసుకొనకుండా సమితులను consult చేయకుండా శాసనసభకు కాకియ్యకుండా ఈ Blocksను పునర్విభజించారు. దీనికి అనుసరించిన రూల్సు ఏమిటి; అసలు రూల్సు ఏమీలేవు. ఒకే ఒక రూలు ఉన్నది. తమపార్టీకి అనుకూలంగా మార్చడమనేది తప్ప ఇందులో ఎక్కడా ఒక రూలుఅనేది కనబడటంలేదు. రాష్ట్రం మొత్తంమీద, ఇంత జనాభాకు ఒక Block అని ఒప్పుకున్నారా అంటే వారు నిర్ణయించినరూల్సుకంటే మినహాయింపులే ఈ Blocks నిర్మాణములో ఎక్కువగా

కనబడుతున్నవి. ఒక Blockలో 1½లక్షలమంది ఉంటే, 20, 30 వేలు జనాభా ఉన్న Blocks కూడ ఉన్నాయి. కొన్ని Blocks, tribalsకు ఏర్పాటుచేశామన్నారు. Tribals అంటే అక్కడ non-tribalకూడ President కావచ్చునని చివరి నిముషములో మార్పు తెచ్చారు. మా జిల్లాలో ట్రయిబల్ బ్లాక్స్ అయినవి. తమ పార్టీ అనుయాయులు, ముఖ్యులు అధికారంలోకి రావటానికి, ట్రయిబల్ పీపుల్ అధికారంలోకి రాకుండా చేయటానికి కొన్ని ట్రయిబల్ బ్లాక్సును నాన్ ట్రయిబల్ బ్లాక్సుగా మార్చారు. చట్టంలో ఏమి సెక్షన్ ఉన్నదో ఎవరికీ తెలియదు. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లుగా వాటిని మార్చటానికి అవకాశం ఉన్నది. ప్రభుత్వం ఇటువంటి అధికారాలు తమ చేతిలో అట్టేపెట్టుకోవటంతప్ప, ఒక క్రమపద్ధతిలో ప్రజాతంత్రంగా నలుగురిని సంప్రదించటం, శాసనసభకు తెలియజేయటం, ప్రజాభిప్రాయం కనుక్కోవటం అన్నది లేనేలేదు. ఈ బ్లాకుల పునర్విభజన సందర్భంలో ప్రభుత్వం ఎటువంటి నియమాలు పాటించలేదని తేలిపోయింది. మన రాష్ట్రంలో ప్రతిపక్షం ఒక్క సమితిలోకూడ అధికారంలోకి రాకుండా ఉండేటట్లు యీ బ్లాక్సు పునర్విభజన తలపెట్టారేతప్ప, ప్రభుత్వానికి యీ విషయంలో మరొక ఆలోచనలేదని తేలిపోయింది. మా ఖమ్మం జిల్లాలో ఏ పద్ధతి ప్రకారం సమితులను విభజించారో తెలియదు. ఖమ్మంతాలూకాలో ఉన్న మూడు సమితులు రెండు సమితులుగా మార్చారు. ఒక సమితిని తీసివేసినపుడు-ఆ సమితిలో కొంత ఆటు, కొంత ఇటు కలిపితే సరిపోతుంది. కాని ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా, అక్కడ పార్టీ బలాబలాలు దృష్టిలో పెట్టుకొని ఆ పంచాయితీలయొక్క స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద కుతంత్రంతో ఆ సమితిని డిస్టర్బ్ చేస్తున్నట్లు మనకు అనుభవంలో కనబడుతున్నది. ఈ బ్లాకుల పునర్విభజనలో కేవలం ఒక్క సమితిలో కూడ ప్రతిపక్షం రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతప్ప మరొకటిలేదు. కావునవే యీ బ్లాకుల విభజన చట్ట ప్రకారం చేయలేదు. బ్లాకు—అన్నడానికి ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనం ఏమిటి? ఇచాళ 10 గ్రామాలతో బ్లాకు అనవచ్చు రేపు 20 గ్రామాలతో బ్లాకు అనవచ్చును. డెఫినిషన్ క్లాజులో ప్రభుత్వానికి ఉన్న యీ అవకాశాన్ని పురస్కరించుకొని ఈ డిలిమిటేషన్ రికాన్స్టిట్యూట్ చేశారు. ఆయితే ఇందులో స్పెసిఫిగా వారికి ఆ అధికారంలేదు. అటువంటి అధికారం లేదని ఆచరణలో తేలిపోయిన తర్వాత ఇప్పుడు ఈ సవరణ బిల్లు తీసుకువచ్చారు. ఇదివరకు ఎటువంటి స్పెసిఫిక్ ప్రొవిజన్ లేకుండానే మొన్నటి ఎన్నికల సందర్భములో డిలిమిటేషన్ సందర్భంలో వారు చేసిన పొరపాటు ఇకముందు ఎప్పుడూ చేయకుండా ఉండేదానికి, స్పష్టంగా

అధికారం పొందేదానికి ఇప్పుడు యీ సవరణ తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని తమ పార్టీకి అనుకూలంగా మార్చటానికి అవకాశం ప్రభుత్వం చేతిలో ఉందికాబట్టి, వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొన్ని రకాల నిర్ణయాలు తీసుకోవటము, వాటివి తరువాత నెమ్మదిగా ఆర్డినెన్సు రూపంలో, సవరణల రూపంలో శాసన సభ్యులకు తెలియజేయటం జరుగుతున్నది. ప్రభుత్వంచేసిన తప్పులకు, చట్ట వ్యతిరేక మైన పనులకు లీగల్ గా ముద్రపొందటానికి చేస్తున్న ప్రయత్నం తప్ప, యీ సవ రణ బిల్లువల్ల పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్‌లకు కలుగబోయే ప్రయో జనం లేదు. ఎలక్షన్స్ సందర్భంలో మన పంచాయితీలలో, పంచాయితీ సమితు లలో ప్రజాస్వామ్యం అన్నదిలేకుండా పోతున్నదనేది మనకందరికీ తెలుసు. అసలు యీ పంచాయితీలను అందులోంచి విడదీయాలని చెబుతున్నాము. సమి తులకు పంచాయితీలకు లింక్ లేకుండా చేయాలని అంటున్నాము. పరిషత్‌లు, సమి తులు, పంచాయితీలు అన్ని జిల్లా క్రింది స్థాయిలో ఉన్న వ్యవస్థ యీ మూడు టయిర్స్‌లో ఉండాలా, లేదా అని ఒక మేజర్ డెసిషన్ గవర్నమెంట్ తీసుకో వలసిన అవసరము ఉన్నది. క్రిందటిసారి నేను యీ విషయం శాసనసభలో చెప్పి నప్పుడు అది ఆలోచించ తగిన విషయమే; దానిని ఆలోచన చేయాలి అని మినిష్టర్ గారు అన్నారు. ఇది ఇతర రాష్ట్రాలలో కూడ ప్రభుత్వ దృష్టిలో ఉంది; కొన్ని రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయని చెప్పారు. జిల్లా పరిపాలన జరగటానికి, పంచా యితీ పరిపాలన జరగటానికి యీ 3 టయిర్స్ అవసరమా అంటే, నేను మాత్రం ఇందులో ఒకటి ఖచ్చితంగా తీసివేయవలసిన అవసరం ఉన్నదని భావిస్తున్నాము. జిల్లాపరిషత్, సమితులలో ఏదో ఒకటి పోతే తప్ప లాభంలేదు. ఇప్పుడు అవసర మైన డూప్లికేషన్ ఆఫ్ వర్క్ జరుగుతున్నది. సమితికి, జిల్లాపరిషత్‌కు అక్కడ జరుగుతున్న పని విభజన ఏమీలేదు. పది వేలరు వర్క్ ఒకరికి, 80 వేల రు.వర్క్ మరొకరికి అనే విభజన తప్ప మరొకటిలేదు. ఒక చైర్‌ను తీసివేయాలి. వీలైతే సమితులను తీసివేయడం చాలా అవసరము. ఇదివరకు బ్రిటిష్ గవర్నమెంట్ తాలూకా బోర్డులుపెట్టి, వాటి ఉపయోగం లేకుండా పోవటంచేత తర్వాత తీసి వేయడం జరిగింది. గతంలో మనం ఆ అనుభవం చూసిన తర్వాతకూడ ఇవాళ సమితులను పెడుతున్నాము. ఈ సమితులవల్ల ప్రయోజనం లేకపోగా కరప్షన్, దౌర్జన్యం—ఇలాంటివి జరగటానికి కారణాలు అవుతున్నవి. ఈ పరిస్థితులు మారు పడాలంటే ఒకటే మార్గం ఉన్నది. మన రాష్ట్రంలో ప్రజాతంత్రంగా, ప్రజల తరఫు పాల్గొనే ఎన్నికలద్వారా తప్ప, వేరే పరోక్షంగా ఎన్నికలు జరిగే పద్ధతి ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని అనుకోవటం చాలా పొరపాటు. అది

రూలింగుపార్టీకి కొంత కాలం ప్రయోజన కరంగా ఉండవచ్చును. లేదా, వారిలో గ్రూపులు ఏర్పడితే, ఒక గ్రూపు ఇంకో గ్రూపును అణచటానికి ఉపయోగపడ వచ్చును, ప్రతిపక్షాన్ని దెబ్బతీయటానికి దానిని ఉపయోగించినందువల్ల తాము తాత్కాలికంగా కొంత లాభం పొందినంతమాత్రమున సమస్య పరిష్కారంకాదు. దానివల్ల తాత్కాలికంగా రూలింగుపార్టీకి లాభంజరిగినా, తర్వాత ఉత్తరోత్రా లాభం కంటె నష్టం హెచ్చుగా కలుగుతుందని మనవిచేస్తున్నాను. రూలింగు పార్టీలో ఒక గ్రూపు ఇంకో గ్రూపును అణచటానికి ఉపయోగపడవచ్చును. మనకు బెజవాడ కో-ఆపరేటివ్ స్టోర్స్ ఉదంతం దానిని రుజువు చేస్తున్నది. కాబట్టి, దీనిని పోగొట్టాలంటే, దీనిని ప్రజాతంత్రము చేయడమొక్కటే మార్గము. ఒక టయర్ తీసివేయాలి. జిల్లాపరిషత్‌కు ఒక కాన్‌స్టిట్యూయన్సీ ఒక డిలిమిటేషన్ ప్రాపర్ పద్ధతిలో జరిపి, మన అసెంబ్లీ, పార్లమెంట్‌లకు జరుగుతున్న పద్ధతిలో ఇది ఫలానా నియోజకవర్గమని-విస్పష్టపాతంగా, ఒక కమీషన్ద్వారా నియోజకవర్గముల పునర్విభజన జరగటం, తద్వారా ప్రతిపక్షంగా ఎన్నుకోబడే ఎన్నికలద్వారానే పరిషత్‌ల ఏర్పాటు జరిగితే—యీవాడు పరిషత్‌లు, సమితుల రూపంలో జరుగు తున్న డబ్బు దుబారా, ఎడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ తగ్గటము, ప్రజాస్వామికంగా గ్రామాలలోని ప్రజలందరు తమ ఇష్టం వచ్చినటువంటి సభ్యులను ఎన్నుకొనే అవ కాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇటువంటి ముఖ్యమైన మార్పు తీసుకు రానంతవరకు, ఇటువంటి సవరణలను మంత్రిగారు ఎన్ని తీసుకువచ్చినా, యెన్ని సవరణబిల్లులు తీసుకువచ్చినా, యీ పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ చట్టాన్ని బాగుచేయడం అసంభవము. జిల్లాపరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు ఏర్పాటుచేసి, మన రాష్ట్రంలో మనం ఆ ఎక్స్‌పరమెంట్ చేయవచ్చును; అనే వా ఉద్దేశ్యము. ఈ పంచాయితీ రాజ్యానికి మన ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉంది అని మనం చాలసార్లు గొప్పలు చెప్పుకొంటున్నాము. ఈ పంచాయితీ రాజ్యసంస్థలను ప్రజా స్వామికయుతంగా చేయటంలో కూడ మనం ఆదర్శవంతంగా ఉంటే, మనకు మంచిపేరు వస్తుంది. మనం యీ పంచాయితీ రాజ్యవ్యవస్థను ప్రజాస్వామికంగా, ప్రజాతంత్రంగా చేయడమే మన ఆదర్శంగా పరిణమిస్తే, ఇక్కడ ఉన్న ప్రతిపక్ష పార్టీలు, మొత్తము శాసనసభ్యులు, ప్రజలంతట సంతోషిస్తారు. దానికి ప్రభుత్వం కార్యత తీసుకొంటుందా అని అడుగుతున్నాము. ప్రభుత్వం దీనిమీద అనేక రకాల ఆలోచనలు చేయటం జరుగుతున్నది. కొన్నిపార్టీలు, సమితి అధ్యక్షుని ఎన్నుకొన టానికి పంచాయితీ బోర్డు మెంబర్స్‌కు అధికారం ఇస్తామన్నారు. కాని, చివరి నిమిషంలో దానిని మార్చుకొన్నామని చెప్పి, మళ్ళీ పాత పద్ధతినే పునరుద్ధరిం

చారు. అనేకసార్లు ఒక అడుగు ముందుకు వేస్తున్నామని చెప్పటము, సెలక్ట్ కమిటీలో ఊరించటము, చివరకు వెనక్కు పోవటము మళ్లీ పాతపద్ధతులనే మరింత చారుణంగా అమలు జరపటానికి ఇటువంటి సవరణ బిల్లులను తీసుకురావటం పరిపాటి అయినది. కాబట్టి ప్రభుత్వం యీ సీటయిర్స్‌లో ఒకటి తీసివేయటానికి ప్రత్యక్ష ఎన్నికలు జరపటానికి పూనుకోవాలి. మద్రాసు మహారాష్ట్రాలలో, ప్రత్యక్ష ఎన్నికలు ప్రవేశపెట్టినట్లు చెప్పిఉన్నారు. ఇతర రాష్ట్రాలు చొరవతీసుకొని అటువంటి పద్ధతి అనుసరించిన తర్వాత మనం దీనిని అనుసరించటానికి ఉన్న అటంకాలు ఏమిటో అర్థం కావటంలేదు. ప్రభుత్వం తాను చేసిన లీగల్ తప్పులను సరిదిద్దుకోటానికి ఇటువంటి ప్రయత్నం చేయడంకంటె, ధైర్యంగా యీ వ్యవస్థలను ప్రజాతంత్రంగా చేయటానికి ముందుకు రావాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— అధ్యక్షా, బిడ్డను కన్నవారు ఒకరు, పెంచేవారు మరొకరుగా ఉన్నారు. ఈ బిల్లుపై వస్తున్న విమర్శలను మంత్రిగారు ఎలా ఎదుర్కొంటారో చూడవలసిఉంది ప్రజాస్వామికంమీద స్వతంత్రపార్టీకి నమ్మకం లేదు. అందువల్ల పంచాయితీ రాజ్యాన్ని ఎదిరిస్తున్నారు; ఆ అంతస్థులమీద వీరో మాట్లాడినారు; వారు దీనిని ఎందుకు ఎదిరించారో నాకు అర్థం కావటంలేదు; అని నిన్న మంత్రిగారు అన్నారు. గ్రామాలన్నీ ఐక్యంగా ఉండాలంటే, ఒకగ్రామం మరొక గ్రామంలో జోక్యం పుచ్చుకోకుండా ఉండే పద్ధతి ఉంటేనే, గ్రామాలలో కలహాలు, కక్షలు కొట్లాటలు లేకుండా ఉండటానికి వీలవుతుంది. ఈ దేశం గ్రామాలకు సంబంధించింది. ఇదిరైతాంగానికి సంబంధించిన దేశమని గాంధీగారు చెప్పారు.

రైతాంగం ఐక్యంగా ఉండాలి. రైతాంగం సుఖంగాఉండాలి. వారందరు కూడ సంతోషంగా ఉండాలి అనుకొనేటట్లయితే ఒకగ్రామంతో మరొకరు గ్రామ కక్షలు పెట్టేదానికి వీలులేకుండా చేయాలి. ఈనాడు three tier system అనేది గ్రామాలలో కక్షలకు ఆలవాలంఅవుతున్నదా, లేదాఅని పరీక్షించి చూచుకోవాలి. ఎన్నడైతే సమితి ప్రెసిడెంట్ కాగోరేవారు పంచాయితీ అధ్యక్షుల ఓటులనుకూడ పొందవలసిఉన్నదో అప్పుడే చిక్కువస్తున్నది. ఎవరైతే పంచాయితీ అధ్యక్షుడు కావాలి అని అనుకుంటాడో అతడు ప్రతిగ్రామంలోను, ప్రతి పంచాయితీలోను అధ్యక్షుడు తనవాడుగాఉండాలని కోరుతాడు. మాగ్రామంలో నేను ప్రెసిడెంట్ కాకూడదు మరొకరికి ఎందుకన్నట్లయితే నేను ఆశనికి ఓటుయివ్వను. అందువల్ల అతడు మా గ్రామంలో కక్షపెట్టితీరవలసిన పరిస్థితులు కలుగుతున్నాయి. ఇది శ్వేసర్వత్రా జరుగుతున్నది. ఒకవేళ ఈ పంచాయితీ అధ్యక్షులు సమితికి ఓటు

యివ్వలేదని అనుకొందామా అప్పుడు నేను పంచాయితీ ప్రెసిడెంటుగా ఎన్నిక అవుతాను. నేను ఎన్నిక అవుతున్నానా లేదా అని యింకెవరూ చూడవలసిన అవసరంలేదు. అది మా గ్రామానికి సంబంధించినది. ఈ మా గ్రామంలో outside pressure అనేది ఉండనే ఉండదు. అలాగ ఉన్నప్పుడు మా గ్రామం ఐక్యంగా ఉండడానికి వీలు అవుతుంది. తాత్కాలికంగా మేము ఏ మాత్రం పోటీపడినా ఏకగ్రీవంగా ఉండడానికి వీలుఅవుతుంది. అలా కానప్పుడు ఈనాడు పంచాయితీ సమితి ప్రెసిడెంటు కాగోరే ఆయన మా గ్రామంలో ఎప్పుడూకూడ పార్టీని maintainచేయాలి. లేకుండా ఉన్నట్లయితే 5 ఏండ్లకు మరల ఆయన నెగ్గేదానికి వీలుకాదు. ఆ విధంగా ఎక్కడోఉన్నవాడు వచ్చి యింకోగ్రామంలో పార్టీ maintain చేయడానికి తప్పనిసరిగా కష్టసాధించే ప్రమాదం యిందులో ఉన్నది. కాబట్టి మేము దీనిని వ్యతిరేకిస్తున్నామని మంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఇది చాల serious matters. సామాన్యంగా నేను చెప్పేది ఒక్కటే– మన అంధ్రదేశం మొత్తంమీదనే కాకుండా యిలాంటి పద్ధతి ఎక్కడెక్కడైతే అనుసరిస్తారో అక్కడ ఈ జనాలు అందరుకూడ పూర్తిగా విక్రయం అయ్యేపరిస్థితి ఉన్నది. ఇంతవరకు పట్టణాలలో autonomisation ఉన్నది. ఒకరికి ఒకరికి సంబంధబాంధవ్యాలు ఏమిలేవు. పట్టణజీవితంలో ఒకరిజీవితంతో మరొకరి జీవితం ముడివడి ఉండలేదు. కాని పల్లెలలో ఉండేవారి జీవితాలు అలాంటివి కావు. అందరూకూడ Community of life lead చేయవలసిఉన్నది. అందరూ ఏకంగా ఉండవలసిఉన్నది. వ్యవసాయంచేయడానికి, యితర కార్యనిర్వహణ చేసుకోడానికి ఒకరిమీద ఒకరు depend కావలసి వస్తున్నది, కాబట్టి వారి dependance అనేది పోయి కక్షలకుఆలవాలమైపోయి అక్కడకూడ autonomisation వచ్చినట్లయితే అగ్రికల్చర్ ప్రొడక్షన్‌గాని, యితరమైనవిగాని తప్పనిసరిగా దెబ్బతింటుందని నేను తెలియచేయాలి అనుకుంటున్నాను అసలు ఎందుకు ఈ పంచాయితీలు, పంచాయితీ సమితులు? దేశంలో అభివృద్ధి సాధించాలని గ్రామాలలో అభివృద్ధి ఎలా సాధించబడుతుంది? గ్రామాలలో రోడ్లువేయాలి అంటారా, గ్రామాలలో అగ్రికల్చర్ production ఎక్కువగా సాధించాలి అంటారా, గ్రామాలలో Village industries పెంపొందింపచేయాలి అంటారా, ఇవన్నీ అందరూ ఏకంగా ఉండకుండా ఎలాగ చేయడానికి వీలుఅవుతుందో మంత్రిగారు చెప్పగలరా? అందువల్ల ఏకత్వాన్ని ఉంచడానికి ఏ పద్ధతిఅయితే అనుసరించాలో దానిని మనం అనుసరించాలి. అలాకాదు అన్నట్లయితే Randam sampling methodప్రకారం జిల్లాలో అక్కడక్కడ కొన్నిగ్రామాలు తీసుకొని ప్రజాభిప్రాయం సేకరించి

మనండి. ఆయనకే తెలుసు. ఆయన నియోజకవర్గంలోగాని యితరభాగాని ఎలాంటి atmosphere develop అయిందో, ఎలాగ కలుషితం అయిందో వారు పరిశీలిస్తే తెలుస్తుంది. వారికికూడ తెలుసును అనుకుంటాను. గవర్నమెంటు policy అలాఉన్నదని బెదిరిపోకుండా policyని మార్చేదానికి ప్రయత్నంచేయాలని వారిని కోరుతున్నాను. పంచాయితీలను స్వతంత్రంగా వదలివేయండి. పంచాయితీ సమితులు అవసరమేలేదు. ఒకవేళ కావాలి అనుకుంటే వాటికి direct election తీసుకురండి. పంచాయితీ సమితులను రద్దుచేసి జిల్లాపరిషత్‌లు పెట్టి, పూర్వం జిల్లాబోర్డులకు ఎలాగైతే Firka-wiseగా adult franchiseమీద ఎన్నిక జరుపుతూ ఉండేవారో అదేవిధంగా జరిపేటట్లయితే చాల వీలుఉంటుంది. అప్పుడు గ్రామంలో రెండుపార్టీలవారు ప్రచారంచేసినా యితరులకోసం ప్రచారంచేస్తారు. Personal conflict అనేది ఉండదు, animosity రాదు. ఏ పక్షం పెరగడానికి వీలుఉండదు, సులభంగా జరిగిపోతుంది. అన్నిపనులు చేసేదానికికూడ వీలు కలుగుతుంది. అందువల్ల three tier system అనేది పూర్తిగా రద్దుచేయాలని పంచాయితీలు స్వతంత్రంగా ఉండాలని, పంచాయితీలకు యింక ఎక్కువ అధికారాలు యిచ్చేదానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. అధికారం అంటే ఆర్థికాధికారం కావాలి. గ్రామాలకు వస్తున్న రెవెన్యూనుంచి పోచ్చుగా గ్రామాలకు అందజేసేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈ పద్ధతి వికేంద్రీకరణ కూడ కాదని నేను మనవిచేయదలచుకొన్నాను. ఇది పంచాయితీ రాజ్యం కాదు, సమితి రాజ్యం, జిల్లాపరిషత్ రాజ్యం అని నేను చెప్పవలసిఉంటుంది. ఈ grants అన్నీ సమితివారు యిస్తారు ఏ ఏ పంచాయితీ ఆయితే, సమితి అధ్యక్షుడికి ఓటు యిస్తుందో ఆ పంచాయితీకి grant వస్తుంది. కనుక సమితి దయాదాక్షిణ్యాల మీద ఈ పంచాయితీ ఆధారపడవలసివస్తుంది. ఏ పంచాయితీ అధ్యక్షుడు అయితే పంచాయితీ సమితి ప్రెసిడెంటుకు వ్యతిరేకంగా ఉన్నాడో ఆ పంచాయితీకి అవసరం grants రానేరావు. ఈ కష్టములతో వచ్చిన పంచాయితీ సమితులలో ఈ grants రావాలనేటట్లయితే సామాన్యమైన కార్యంకాదు కావలసియుంటే రెండుఫ్లాకులు తీసుకొని పరిశీలించమనండి. ఎక్కడైతే oppositionలో ఉండేవారు powerలో ఉన్నారో ఎక్కడైతే వ్యతిరేకంగా ఉన్నారో వాళ్ళకు grants యివ్వబడలేదు అని సులభంగా బుజువు అవుతుంది. మంత్రిగారు ఏ Block అయినా తీసుకొని పరిశీలన చేసుకోవచ్చు. అది సులభంగా బోధపడుతుంది కాబట్టి యిది పంచాయితీ రాజ్యం కాదు. సమితిరాజ్యం. సమితులమీద ఆధారపడాలి. సమితి మరల జిల్లా పరిషత్‌మీద ఆధారపడాలి. అలాగ ఉన్నది. వరికుంటపాడు పంచాయితీ

సమితిలో ఏమి జరిగింది? వరికుంటపాడు పంచాయితీ సమితి ప్రభుత్వ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారిచేతిలో ఉండడంవల్ల అక్కడ teachers ఎవరైనా తప్పు చేస్తే punish చేసేదానికి వీలులేకుండా వారిని జిల్లాపరిషత్‌వారు promote చేయడం యిలాగ జరిగింది. వారికి కావలసిన grant జిల్లాపరిషత్ యివ్వనేలేదు. ఇవ్వకపోతే దానిమీద పెద్ద జగడంజరిగింది. మినిస్టర్ గారికి represent చేసినారు. అసెంబ్లీలో ఆందోళనచేశారు. ఏమిచేసినాకూడ Ruling partyలో ఉన్నవారికే యిచ్చేదానికి వీలుఅవుతుంది. కాంగ్రెసుకు ఓటుయిస్తేనే మీకు ఏమైనా చేస్తాము అని, కాంగ్రెసును గెలిపించండి. కాంగ్రెసును మీరు గెలిపిస్తేనే సహాయం అని మంత్రులే బాహాటంగా చేస్తున్నప్పుడు—అధ్యక్షా, మీకు తెలిసినదే. ఎన్నోమార్లు అలాగ చెప్పకూడదని యిక్కడ వచ్చినది, దానిమీద privilege motion కూడ వచ్చింది. అయినాగాని చెప్పడానికి మంత్రులకు వీలుఉన్నదని కూడ యిక్కడ చెప్పటం జరిగిందికాబట్టి వారు చెప్పలేదని అనడానికి వీలులేదు. అలాంటిపరిస్థితిలో యిది ఎలాగఉన్నదో చూడండి. ఇంత freeగా elections జరిగినాయని అంటున్నారు. పంచాయితీసమితులయొక్క అధ్యక్షులను నిర్ణయించేటప్పుడు కాంగ్రెసు వారు ఏమిచేసినారు. ఆరుగురు మంత్రులను పంపినారు, లేదని మంత్రిగారిని చెప్పమనండి. పంచాయితీ సమితి అధ్యక్షులను నిర్ణయించేటప్పుడు మంత్రులు ఎందుకండి? పంచాయితీ సమితిలలో 1,2 ఓట్లతో గెలువవలసింది, ఓడిపోవలసింది అలాగ ఉన్నప్పుడు మంత్రిగారు వెళ్ళినప్పుడు ఎవరినో ఇద్దరు ముగ్గురిని లాలోచి చేసి ఏవిధంగా అయినాసరే కాంగ్రెసుకు ఓటుయివ్వమని చెప్పేదానికి వీలు కలుగుతుంది. మా జిల్లాలో మంత్రిగారి పర్యటనలో చాల సమితులలో మనుష్యులమ ఎన్నో ఆశలుపెట్టి తమప్రక్కకు తీసుకొనేదానికి వీలుకలిగింది. అలాగే యితరజిల్లాలలోకూడ జరిగిఉంటుంది. మంత్రుల పర్యటనలు ఎందుకు? మంత్రులు ఎందుకుగాను ఈ విధంగా తమ అధికారాన్ని దుర్వినియోగం చేయాలి? ఇదంతా free election అంటే ఏమాత్రంకూడ ఒప్పుకోడానికి వీలుకాకుండా ఉన్నది. ఇదంతా ఎన్నికలకు సంబంధించినది. మరొకటి, పంచాయితీ సమితులు ఏర్పాటు చేశారు. Blocks అన్నీ merge చేసినారుగాని ఈ విషయంలో చాల అసంతృప్తికరంగా ఉన్నదని నేనుచెప్పదలచుకొన్నాను. మరొకఆరోపణ తెలిసే చేస్తున్నాను. ఇది ఒక మంత్రిఅని నేను అనలేదు. ఇద్దరు ముగ్గురు మంత్రులో నలుగురు మంత్రులో చేరుకొని రాష్ట్రం మొత్తంమీద ఈ merger అంతా ఒక scheme ప్రకారం చేశారు. Opposition party వాళ్ళు రావడానికి వీలులేనటువంటి పద్ధతిలో ఈ merger అనేది జరిగింది. లేకున్నట్లయితే దీనికి ఒక principle అనేది ఉండేది.

ఒకపద్ధతి అనేది ఉండేది. ఒక schemeవేశారు. (Interruption) Plan కాదు. Plan అంటే Ruling partyయే తప్పనిసరిగా వచ్చే plan అని వేను చెప్పదలచు కొన్నాను. కాకపోయినట్లయితే యింతయిదిగా జరగదు. చిత్తూరుతాలూకా ఉదాహరణ చెబుతున్నాను. కన్నంవార్ కూడ యిక్కడికి వచ్చినారు కాబట్టి వారికికూడ మనవిచేయాలని నా ఉద్దేశ్యం. చిత్తూరు తాలూకాలో 5 బ్లాకులు ఉండేవి. 5 బ్లాకులు మూడుచేశారు. క్రొత్తగాచేసిన బ్లాక్‌నుగూర్చి చెబుతున్నాను. 80 పంచాయితీలుఉన్నాయి. మరొకదానిలో 75చేశారు. ఒకదానిలో 45 పంచాయితీలు ఉన్నాయి. చిత్తూరు బ్లాక్‌లో ముందు 40 పంచాయితీలు ఉండేవి. వెనుమూరు గంగాధర వెల్లూరు బ్లాక్స్ రెండు merge చేయాలని ఆలోచన వచ్చినది. అందులో 29 పంచాయితీలు తీసివేసి యిక్కడవేశారు. 29+40=69 ఉన్నవి. ఇటువైపు 45 అనుకున్నారు. ఒకఆయన బంగారుపాళెం సమితినుండి వచ్చారు. ఇలాకాదు 11 పంచాయితీలు కలిపినట్లయితే మనపార్టీ గెలిచేదానికి సాధ్యంకాదు. ఆ 11పంచాయితీలు ఆప్రక్కవేస్తేనే సాధ్యంఅవుతుంది అని చెప్పినారు. వెనువెంటనే 11 పంచాయితీలు ఆటువైపు త్రోసివేసినారు. వెనువెంటనే ఎక్కడెక్కడి పంచాయితీలనో ఆటుకలిపి త్రోపివేశారు. దీనితో అక్కడ 80, మరొకప్రక్క 40 అయింది. ఈ విధంగా చేయవలసిన అవసరం ఏమివచ్చింది! ఈ విధంగా యిష్టంవచ్చినట్లుగా చేశారు. ఇంతకుముందు వెల్లూరు జిల్లాలో వరికుంటపాడు రూలింగ్ పార్టీకి వ్యతిరేకంగావున్నది. అక్కడ మూడు భాగాలుచేసి 'నదీనాం సాగరం గతిః' చేసివేశారు. ఇలా ఎన్నో జరిగినవి. శ్రీకాకుళంజిల్లాలో నరసన్నపేట తాలూకాలో నరసన్నపేట బ్లాకునువిడదీశారు. ఒకబ్లాకులో నాలుగుఫిర్కాలు పార్ట్స్‌చేశారు. ఎందువల్ల ఆ విధంగా చేయవలసి వచ్చింది? ఈ విధంగా తమయిష్టంవచ్చినట్లుగా, తమకు అనుకూలమైనవారు రావడానికి వీలుగా, అందులో తమ గ్రూపువారు రావడానికి వీలుగా యీమార్పులన్ని మొత్తంగా జరిగాయి. అలా జరగటంవల్లనే, అసలు, ఎక్కువమంది కోర్టుకు పోవలసివచ్చింది.

ఇదంతా అక్రమమైనది. హైకోర్టువారు చర్చకురుపుతున్నారు. ఇలా జరుగుతున్నప్పుడు వెనువెంటనే, హైకోర్టు తీర్పునుకూడా చెల్లనివిధంగా చేయడానికి మనముందుకు వీనిని తీసుకువచ్చారు. అంటే అర్థంఏమిటి? వారిచేతుల్లో అధికారం వున్నది. అధికారం వున్నదికాబట్టి వారి యిష్టంవచ్చినట్లుగా గీతలు గీసుకున్నారు. ఇది అన్యాయం, దీనిని చూడండి అని హైకోర్టుకువెళ్ళినా, హైకోర్టు అనుకూలంగా తీర్పుయిచ్చినా, అది చెల్లడానికి వీల్లేదుఅన్నట్లుగా యిప్పుడు యీ బిల్లు తీసుకు

వచ్చాగు. ఇది ఎంత అన్యాయమో మీరే ఆలోచించండి ఇంక సామాన్యజనానికి న్యాయం ఎలాకలుగుతుంది? రేపుకూడా హైకోర్టు డెసిషన్ చెల్లదని యింకోబిల్లు తీసుకువస్తారు. హైకోర్టు డెసిషన్‌ను invalid చేయడానికి యీ ప్రభుత్వం పుచ్చుకున్నది. అయినప్పుడు యింక ప్రజాస్వామ్యం ఎక్కడవున్నది? వారి యిష్టం వచ్చినట్లుగా గీతలు గీసుకుని, తమవారిని తీసుకునిరావడానికి ప్రయత్నిస్తే, అది సాధనం కాదని హైకోర్టువారు డెసిషన్ యిస్తే, అది చెల్లనివిధంగా చేసే యీపద్ధతి అక్రమమైనపద్ధతి. ఇలాంటి పద్ధతులద్వారా ప్రభుత్వాన్ని నిలుపుకోడానికి ప్రయత్నిస్తే, దానికి ఎవరూ, ఏమీ చెప్పలేరు. డెమోక్రసీ పేరుతో యీ విధంగా చేయడం అన్యాయం డెమోక్రసీలోనేగనుక నిజంగా నమ్మకంవుంటే యీపద్ధతిని పదలివేయండి. పంచాయితీ కమీషన్‌ను యిండిపెండెంటుగా పెట్టండి. వారిని డిస్‌పారిటీస్ సెటిల్‌చెయ్యమనండి సక్రమంగా ఫండ్సు డిస్ట్రిబ్యూట్ చేయడానికి అవకాశం యివ్వండి. అప్పుడు నిజంగా ప్రజాస్వామ్యం వున్నదని మేము అనుకుంటాము. అధికారంలోవుండి, వారి యిష్టంవచ్చినవిధంగా శాసనాలు తీసుకువచ్చి ప్రవర్తిస్తేమాత్రం ప్రజలకు యీ ప్రభుత్వంపై విశ్వాసంవుండదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:–అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడే టప్పుడు–సరే–అసలు యీ ఆర్డినెన్సు వచ్చింది ఒక వుద్దేశంపైన. కాని, ఆర్డినెన్సును రిప్లేస్ చేసే సందర్భంలో అనేక విషయాలు యిందులో పొందుపరచారు. ఆర్డినెన్స్ రావడానికి ఒక ముఖ్య కారణం–14 Clear days notice యివ్వాలని, పంచాయితీ సమితి ఎన్నికలముందు, జులైలో ఎన్నికలు జరపడానికి సాధ్యం కాదని బహుశ ప్రభుత్వం five clear days notice వుంటే చాలునని, అసలు, ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. ఆ ఆర్డినెన్సును replace చేయడానికి బిల్లు తీసుకొచ్చివున్నట్లయితే, అది five days సరియైనదా, కాదా, 14 Clear days notice కావాలా అనేది వేరేవిషయం–అంతవరకు పరిమితం అయివున్నట్లయితే ప్రభుత్వం యొక్క వుద్దేశాన్ని శంకించడానికి వీలులేని పరిస్థితులు వుండేవి. కాని, ఆర్డినెన్సులో వున్న భాగాన్నే గాకుండా, అధ్యక్షా, చాలా ముఖ్యమైన ఒక విషయాన్ని యీ బిల్లులో చేర్చడం వల్ల యింత వివాదం గురి అవుతున్నది. ఇందులో ముఖ్యమైనది సెక్షన్ 3. ఈ 3వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వానికి అన్ని హక్కులు సహజమించే పద్ధతిలో డ్రాప్టు చేయడం జరిగింది. అయితే ప్రతిపక్షంనుండి వచ్చే వివాదాలు ఎంతవరకు సహేతుకం? అనే విషయం ప్రభుత్వం ఆలోచించకుండా

కేవలం అధికార పార్టీని ఎలా బలపరచు కోవాలి, అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులను ఎలా తీసుకురావాలి, అనే దృష్టిలోనే ఎక్కువగా పనిచేస్తున్నట్లుగా మాకు కనబడుతున్నది. పంచాయితీ కమిటీ చట్టం వచ్చినప్పుడు ఏ విధంగా అయితే అంతకుముందు చేసిన నిర్ణయాల నన్నింటిని వమ్ముజేసి 18–1–64న వున్నవాటి ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని surprising గా ప్రకటన చేశారో, అదేవిధంగా పంచాయితీ సమితి ఎన్నికలు వచ్చేప్పటికి హైపవర్ కమిటీని వేసి, దానిద్వారా బ్లాక్సు సంఖ్యను, financial mattersను సాకుగా చెబుతూ తగ్గించడం జరిగింది పోనీ, మేము యిక్కడ చేసిన విమర్శలు ప్రభుత్వ అధికారం బలపడడానికి వుపయోగపడక పోవచ్చుగాని, హైపవర్ కమిటీ రిపోర్టుని వారు ఎంతవరకు అంగీకరించారు, అనేది ఆలోచించినట్లయితే, దానిలో ఒక్క అక్షరంకూడా వారు పాటించలేదని స్పష్టంగా తెలుస్తుంది. హైపవర్ కమిటీవారు సూచించిన నంబర్ ఆఫ్ బ్లాక్స్ ఎన్ని? 290 బ్లాక్సు కావాలని వారునిఫార్సు చేశారు. కాని వారు చేసింది 320. అదేసందర్భంలో కేంద్ర మంత్రి కె. సి. డేగారు యిక్కడకు వచ్చినప్పుడు విమర్శ చేశారు –యిప్పుడున్న బ్లాక్సును ఎందుకు distrub చేయడం అని. అది మేము పత్రికలలో చూశాము. అయితే, వారిని ఏదోవిధంగా బుజ్జగించి, వారిని తమప్లానుకు ఒప్పించినట్లుగా మనకు స్పష్టంగా కనబడుతున్నది. పోనీ, వారు యిచ్చిన రికమెండేషన్‌ను పాటించినా, పాటించకపోయినా వారు యివ్వని రికమెండేషన్ ప్రకారం. పైలట్ బ్లాక్సు వుండాలని వారు వ్రాశారు దానిని కూడా వీరు పాటించలేదు. వరంగల్లు జిల్లాలో existing blocks 18. వారు 18 రికమెండ్ చేసారు, వీరు 14 బ్లాక్సు చేశారు. ఏ వుద్దేశంతో, ఏ ప్రాతిపదిక పై చెట్టారు? పైలట్ బ్లాక్సు అంటే కొన్నిచోట్ల పైలట్ పీపుల్ లేనిచోట ఏర్పాటుచేశారు. వరంగల్లులో పైలట్ బ్లాకు ఒకటి అన్నారు. అపలులేదు. ఏ వుద్దేశంలో లేకుండా చేశారు? వారేమన్నారు–We suggut the following principle should be borne in mind while delimiting the reorganised blocks. The propulation of a block should more or less be equal. ఆర్థమా, యిప్పుడు వరంగల్లు జిల్లాలో ఒక పంచాయితీ 15 మంది ప్రెసిడెంట్సు అన్నమాట దాని పాపులేషన్ 50 వేలకు మించిలేదు, ఇంకో బ్లాకులో అతడు. వాటియొక్క పంచాయితీ ప్రెసిడెంట్సు 45. ఇది వారి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న పద్ధతి తప్ప యింకొకటి కాదు. 15 పంచాయితీలతో ఒక పంచాయితీ సమితిని అసలు ఎట్లా constitute చేశారు? ఈ మంత్రిగారు కొత్తగా

వచ్చారు. వారికి యీ విషయాలన్ని తెలియకపోవచ్చు. ఏ పద్ధతిలో చేశారు? చేసేముందు ఒక recommendation చేశారు. We also suggest that detailed proposals with regard to the actual demarcation of the reorganized blocks in accordance with the above principles may be called for from the collectors These proposals may, with advantage, be discussed at a special meeting of the zilla parished." అనికూడ వ్రాశారు. కలెక్టరుగారు పంపించిన సమితి మాత్రం గూడూరు సమితికాదు. గూడూరును Headquarters చేసి 15 పంచాయతీలతో ఒక సమితి ఏర్పాటు చేశారు. కలెక్టరు పంపించినది కొత్తగూడెం, పత్రికలలో కూడ చూశాము. కాని ప్రభుత్వ ఆఫీసుకు ఆర్డరు వచ్చినది. గూడూరు అని It is a place situated incorner. Roads లేదు, buildings లేవు. ఏసౌకర్యాలూలేవు. గూడూరు పంచాయితీ సమితి ఎట్లా చేశారండీ– అది కాంగ్రెసు ఎం. ఎల్. సి. గారి గ్రామం అని తప్ప మరొకటికాదు. పంచాయితీ సమితులకు constitute చేసే పద్ధతియిదేనా? Delimitationచేసే పద్ధతి అదా headquarters విషయంలో పద్ధతి యిదా? ఈ విధంగా పరిపాలన చేసే టట్లయితే, ఏ విధంగా వారిపాలనలో విశ్వాసం వుంచాలి, మేము చేసిన విమర్శలకు విలువలేకుండా పోతున్నది. వారు ఏర్పాటు చేసిన కమిటీలకు కూడ విలువ లేకుండా పోతున్నది. కాబట్టి section (3)కు తెచ్చిన amendmentను ఉపసంహరించు కోవాలి. Ordinanceలో అది లేదు కాబట్టి ఆ విధంగా చేయడానికి వీలు లేదు. పంచాయితీ సమితి ఎన్నికలలో–direct elections లేకపోవడం వల్ల ఎన్ని అవకతవకలొచ్చాయో కాంగ్రెసు శాసన సభ్యులు కూడా చాలమంది చెప్పారు. అటువంటివి పోవాలని చెప్పారు. Direct elections కోసం amendment తీసుకురాకుండా delimitation proposals–చేసిన తప్పులన్నీ సరిదిద్దు కోడానికి legalise చేసుకోడానికి యీ Section (3) కి amendment తెచ్చాను తప్ప మరొకటి కాదు ప్రభుత్వం యిప్పుడైనా ఆలోచించాలి. M. L. As. M. L. Cs. H. Ps. కు Centers, చేయడానికి అవకాశం వున్నది. కాని Centres చేసి ఒక వేళ పంచాయితీ సమితి ప్రెసిడెంటు గనో, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గనో ఎన్నికో బడితే 15 రోజులలోగా తనయితల వదవులను వదలాలని యిదివరకు వ్రాయడం జరిగింది. Select Committeeలో కూడ యీ Joint అంగీకరించడం జరిగింది. Sec, 36లో ఎవరెవరు membersగా ఉండాలనేది ఉంది. Clause (8)లో "36 (3) (viii): The following to be elected in the prescribed manner by the members specified in clauses (i) to (vii) from

among the persons residing in the district, at a special meeting convened and presided over by the District Collector."
M L. As గాని, M. L. Cs గాని contest చేయడానికి యిదివరకే Member కాబట్టి Co-option లోనో? యితర పద్ధతులలోనో రావడానికి వీలులేదన్నారు.

"3-A. No person shall be a member in more than one of the categories specified in sub-section (3). A person who is or becomes a member of the Zilla Parishad in more than one such category shall, by notice in writing signed by him and delivered to the Secretary to the Zilla Parishad within fifteen days from the date of commencement of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Act, 1963, or as the case may be, the date or the later of the dates on which he so becomes a member, intimate in which one of the said categories he wishes to serve, and thereupon, he shall cease to be the member in the other category or categories..."
ఒకవేళ పంచాయితీ సమితి ప్రెసిడెంటుగా నుండి, M. L. A గానుండే యిది జరగాలని మొదటి భాగంలో Co-optionలో రావడానికి వీలులేదు. Contest చేయడానికి వీలులేదు అంటున్నారు.

"37. x x x

Provided that the District Collector or a member specified in clause (iii), clause (iv) or clause (v) or clauses (vi) of sub-section (3) of section 36, shall not be elected as Chairman or vice-chairman but the member of either House, of the State Legislature, or of Parliment, who is a member of the Zilla Parishad specified in any of the clauses, other than clause (iii) to (vi) of sub-section (3) of section 36, shall be eligible to be elected as chairman or vice-chairman; he shall however cease to hold such office unless, within fifteen days from the date of election to such office, he ceases to be a member of either House, of the State Legislature or of Parliament by resignation or otherwise."

ఏ పద్ధతిలో కూడ contest చేయడానికి వీలులేదన్న భాగం ముందులో తెచ్చారు. ఇది సెలక్టు కమిటిలో అంగీకరించిన దానికి వ్యతిరేకంగా వున్నది. ఉద్దేశం అదికాక పోవచ్చుగాని draftingలో వచ్చిన పొరపాటు కావచ్చు. అది యీ stageలో అయినా ఆలోచించాలని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు:-(ప్రత్తిపాడు) అధ్యక్షా, పంచాయితి సమితుల చట్టాన్ని సవరణ చేస్తూ, ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎమనుకుంటారో అనేభయం లేకుండా ప్రభుత్వం చాల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని చెప్పక తప్పదు. పంచాయితి సమితులను delimitation చేసినప్పుడు ప్రభుత్వం యిష్టాను సారంగా ఒక సమితిలోని గ్రామాలను యింకొక సమితిలో 2-3 సమితులలోను కొన్ని చోట్ల 3 సమితులలోని గ్రామాలను ఒక సమితిలలోను యిష్టానుసారం కల్పుకొని చేశారు. ఇది వారికి కావలసిన అభ్యర్థులను గెలిపించుకోడానికి వారి పార్టీని బలపర్చు కోడానికి, చేయవచ్చు గాని సమితి headquarters నిర్ణయించడంలో కూడ ఆయా ప్రాంతాలలో నున్న పార్టీ అనుచరుల అభిప్రాయాలకు అనుగుణంగా, జిల్లాకలెక్టరు రిపోర్టులు కూడ తెక్కచేయకుండా- సమితి headquarterను Central placeలో పెట్టడం మాని ఒక మూలలోపెట్టిన ఉదాహరణలు రాష్ట్రంమొత్తం మీద ఎన్నోఉన్నాయి తూర్పు గోదావరి జిల్లాలో పెద్దాపురం, రంగాపురం, శంకవరం ప్రత్తిపాడు సమితి అని 4 సమితు లున్నాయి. వాటిని తాలూకా వైడ్‌గా పెద్దాపురం. తాలూకా సమితి ఒకటి, ప్రత్తిపాడు తాలూకా ఒక సమితి అని మొట్టమొదట High Power Committee సూచించింది. ఆ సూచన ప్రకారం చేస్తామని మంత్రిగారు శాసన సభలలో ప్రకటించారు. అట్లా కాకుండా, రంగం పేట సమితి, పెద్దాపురం సమితి 2 కలిపి ఒకే సమితిగా చేసినట్లయితే రెండు పక్షాల రాజకీయనాయకులకు- ప్రభుత్వాన్ని సమర్థించే 2 groupsకు స్థానం లేకుండా పోతుందనే ఉద్దేశంతో రెండు సమితులకు నిర్ణయం, జనాభా తక్కువ ఉన్నప్పటికీ కూడ, తీసుకున్నారు. శంకవరం, ప్రత్తిపాడు సమితులను ఒకటిగా చేశారు. మళ్లీ ఒకటి గావించారా అంటే అదిలేదు. ప్రత్తిపాడు తాలూకాలో మొత్తం లక్ష 80వేల జనాభా వుండగా ఒకే సమితి అయినప్పుడు మొత్తం గ్రామాలన్నీ అదేవిధంగావించి నప్పటికీ కూడ, గెలవాలన్న అభ్యర్థి గెలపడేమోనన్న భయంతో మార్పుచేశారు. రంగంపేట సమితిలో జనాభా తక్కువ వున్నది. ప్రత్తిపాడు తాలూకాలో గ్రామాలను తీసి రంగంపేటలో కలపాలని నిర్ణయించి ప్రత్తిపాడు

సమితిలో 56 గ్రామాలు మాత్రమే వుంచి, Clection జరిపించారు. మొత్తం 4 సమితులను 8 సమితులు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని సమితులలో లతకు పైబడిన జనాభా ఉన్న సమితులు కూడ వున్నాయి. పెంట్రల్ డెల్టాలో, రామచంద్రాపురం తాలూకాలో కూడ అటా 50 వేల జనాభావున్న సమితులు న్నాయి. ఇట్టి పరిస్థితులలో, వాటి బోలికి పోకుండా, జనాభా ప్రాతిపదిక దృష్టిలో పెట్టుకోకుండా కొన్ని సమితుల మీదనే ప్రభుత్వం దృష్టి యీ విధంగా కేంద్రీక రించడం వల్ల ప్రజానీకం బాధపడుతుంది, హాస్యా స్పదంగాకూడ చెప్పు కొంటుం దని ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను. సమితి హెడ్ క్వార్టర్సు నిర్ణయించడంలో ప్రజాక్షేమం ఆలోచించి నిర్ణయాలు చేయాలి కాని కేవలం వారి పార్టీలోని వారి సలహానే పాటించి నిర్ణయాలు చేస్తే ప్రజల్లోవున్న అసం తృప్తిని తొలగించలేరు. ప్రజల్లో ప్రభుత్వకీర్తి పాడవుతుందని హెచ్చరిక చేస్తు న్నాను. 56 గ్రామాలు శంకవరం పంచాయితి సమితిలో వుండగా Central place ప్రతిపాదుఅని జిల్లాకలెక్టరు రిపోర్టు పంపించారు. అ తరువాత జిల్లా పరిషత్తు చైర్మన్‌గారు కొన్ని కారణాలను మనస్సులో పెట్టుకొని శంకవరంలోవే headquarters వుండాలని వేరే రిపోర్టు పంపినట్లు తెలిసింది. జిల్లా కలెక్టరు గారు ప్రభుత్వ లెవెలులోను జిల్లా స్థాయిలోను పరిపాలనా వ్యవస్థకు అనుగుణంగా ఉండేటట్లు రిపోర్టు పంపడం న్యాయంకాని జిల్లా పరిషత్తు ఛేర్మన్ ఏదో ఒక ప్రాం తానికి అనుకూలంగా పక్షపాతంగా రిపోర్టు పంపడం అవ్యాయం. జిల్లా పరిషత్తు ఛేర్మన్ రిపోర్టును ప్రభుత్వం ఏ విధంగా విలువ ఇచ్చిందని అడుగుతున్నాను. మొత్తం 56 గ్రామాలు శంఖవరం సమితిలో ఉండగా ఎక్కడో ఒక మూలకు తీసుకుపోయి రోడ్లు, హోటల్లు, ఏ convenience లేని చోట సమితి head quarters పెట్టినట్లయితే ప్రజలు ఏ విధంగా బాధపడాలని నిర్ణయించారో అర్థం కావడంలేదు. హైకోర్టులో ఒక Writ పిటిషన్ ఫైల్‌చేసి ఉన్నాము, అ దీర్పు అయినా అనుకూలంగా వస్తుందేమోనని నిన్నటివరకు ఆశించాము, కాని అ మెండుమెంట్సు ప్రభుత్వ ఇష్టానుసారం చేసుకుని సవరణ బిల్లు తీసుకువచ్చి వందు వల్ల హైకోర్టు న్యాయమూర్తులు కూడా ప్రభుత్వానికి లొంగిపోయి న్యాయం చేయరని నిన్నటినుంచి మాకు చాలా భయంగా ఉంది. Headquarters నిర్ణ యం విషయంలో పార్టీ పెద్దలు, పార్టీనిర్ణయం కాకుండా మంత్రులు స్వయంగా వచ్చి కాని బోర్డు మెంబరునుపంపి కాని సెక్రటరీలకు పంపి కాని వ్యాయ విచారణ జరిపించి ఆ పాంతంలో ఉన్న సమితికి head quarters ఎక్కడ పెడితే బాగుం టుందో అనే దానిపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుని స్వయంగా వారుచూచి

నిర్ణయం చేయాలని కోరుతున్నాను. అట్లా చేయకపోతే, headquarters ఎదో ఒకమూలన పెడితే, సమితిలోని మిగతా గ్రామాలలోని రైతులు, ప్రజలు అక్కడకు వెళ్లి గ్రామాలకు కావలసిన మంచి చెడ్డలు చర్చించి, చెప్పుకునే అవకాశం ఉండదు. పంచాయితి బోర్డు ప్రెసిడెంట్లు మీటింగులకు కూడా హాజరు కాలేక పోతారు. ప్రభుత్వం తక్షణమే enquiry చేయించి ఏది న్యాయం—శంఖవరం పంచాయితి సమితి గురించి జిల్లా కలెక్టరుగారి రిపోర్టు న్యాయమా, అప్పట్లో జిల్లా పరిషత్తు ఛేర్మన్‌గారి రిపోర్టు న్యాయమా అనేది ఆలోచించి ప్రభుత్వం వేరే ప్రతినిధిని పంపి అయినా ఎక్కడ పెడితే న్యాయంగా ఉంటుందో ప్రజానీకానికి అందుబాటులో ఉంటుందో, పరిశీలనచేసి న్యాయమైన నిర్ణయంచేసి ప్రజల మెప్పును పొందాలని కోరుతున్నాను, ఈ ఉపన్యాసాలను మా లెటర్సును ప్రభుత్వం లెక్కచేయకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తే ప్రజలముందు రహస్యంగా మరుగులో ఉంచి కన్నుగప్పలేదని మనవి చేస్తున్నాను, ఏ పరిస్థితులలోను ప్రజలను మరచిపోకుండా ప్రజారాజ్యంలో ప్రజలకు న్యాయం చేయాలని ఏ కొద్దిమంది మెప్పుకోసమో లాభంకోసమో చేయకుండా దేశక్షేమం కోసం కృషిచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ బి. వి. రాఘవులు:—చిన్న submission, ఇప్పుడు ఉపన్యాసం చెప్పిన గౌరవసభ్యులు తమ ప్రసంగంలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వానికి లొంగి పోయారనో, లొంగిపోతారనో చెప్పడం హైకోర్టుకు గౌరవప్రదం కాదు; శేరం క్రిందకు కూడా వస్తుంది. దానిని రికార్డుమంచి తొలగించడానికి ఆదేశము ఇవ్వాలని కోరుతున్నాను, హైకోర్టు గౌరవ ప్రపత్తులు కించపరచేటట్లు మాట్లాడడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. వీరరాఘవరావు:— హైకోర్టు న్యాయమూర్తులను కించపరచే ఉద్దేశంతో నేను మాట్లాడలేదు. ప్రస్తుత పరిస్థితులలో ఆమెండుమెంటు తీసుకు రావడంవల్ల హైకోర్టులోని writsలో న్యాయం జరుగదని భయపడుతున్నామని అన్నావే కాని వారిని కించపరచడానికి కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ బి. నాగిరెడ్డి:—వారు చెప్పండి హైకోర్టు చేయదని కాదు; చేయలేని పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తోందని, చట్టంచేసిన తరువాత హైకోర్టు ఏమి చేస్తుంది? హైకోర్టుకు ఉండే అధికారాలు కూడా ప్రభుత్వం తన అధికారాలుగా స్వీకరించదలచుకున్నప్పుడు, ఇలాంటి చట్టం తెచ్చిన తరువాత తమకు జరుగుతున్న అన్యా

యం గురించి వివరించదు కాని హైకోర్టు మీద ఎటువంటి దురభిప్రాయము కలిగించలేదు.

పెంపరరీ ఛైర్మన్:—హైకోర్టును కించపరచేటట్లు మాట్లాడలేదు కాబట్టి మీ point of order——

శ్రీ బి. వి. రాఘవులు:—హైకోర్టువారి ఎదుట నున్నది ఈ బిల్లు కాదు. ఆర్డినెన్సుకు సంబంధించి కొన్ని కేసులున్న మాట యథార్థం. అందువల్ల వారు భయపడుతున్నారని చెప్పడం న్యాయం కాదు, మంచిది కాదు, అదీ కాక pending గా ఉండగా కూడా legislation చేసుకునే హక్కు మనకు ఉంది, అంత మాత్రంచేత మనం చేసిన దానికి వారు భయపడుతున్నారని చెప్పడం వారి గౌరవానికి భంగం కలిగించేది అని నేను అనుకుంటున్నాను.

శ్రీ బి. నాగిరెడ్డి:—ఉన్న హక్కును దుర్వినియోగంచేసి ఆర్డినెన్సును మార్చి దినానికి ఒక చట్టం తెచ్చి మీ రాజకీయాలకు అనుగుణంగా చట్టాలు చేస్తున్నదని ఇది చాలా అన్యాయం అని చెప్పారు కాని వారు హైకోర్టును ఏమీ అనలేదు. అన్నది ప్రభుత్వాన్ని. That is a political Government.

శ్రీ వి. సత్యనారాయణ:—గౌరవసభ్యులు మాట్లాడిన దానిలో హైకోర్టును కించపరచినదేదీ లేదు. ఈ చట్టానికి సంబంధించి హైకోర్టులో ఏమి లేదంటున్నారు రాఘవులుగారు, అది వాస్తవంకాదు. Bifurcation విషయంలో మార్పులు చేర్పులు విషయంలో చాలా writs pending గా ఉన్నాయి. ఈ చట్టంవల్ల రావలసిన న్యాయం రాకుండా పోయే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తీకరించారు కాని హైకోర్టును కించపరచి మాట్లాడలేదు.

శ్రీ వి. శేషావతారం (నర్సాపురం):—రికార్డుచూచి వారు చేసిన ప్రసంగంలో అలాంటి ఆరోపణ ఉందేమో, నింద ఉందేమో చూడండి, పాయింట్లు మీద ఆధారపడి, ఎక్కువ మెజార్టీ అంటున్నారు కాబట్టి ఉన్నది లేకుండా పోదు. శేషు రికార్డురుబట్టి చూడండి.

పెంపరరీ ఛైర్మన్ :—ఆ wording లో insult చేసినట్లులేదు. గవర్నమెంటు ఎట్లా చేస్తున్నారో, హైకోర్టు తీర్పు ఏమి అవుతుందో, ఈ లోపల అమెండుమెంట్లు గురించి చెబుతున్నారు.

శ్రీ వి. శేషావతారం:—Tape-recoder తో certify చేయవచ్చు కదా!

శ్రీ టి. నాగిరెడ్డి:—అటువంటిది ఉంటే రేపు ప్రొద్దుట కూడా తేవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఈ బిల్లును ఏమనాలో తెలియదు. అన్యాయపు బిల్లు అనవచ్చును. మనకు ఇచ్చిన హక్కును వినియోగించుకుని మొదట ఊహించుకున్నవే కాకుండా ఇంకా వచ్చే టప్పటికి ఎప్పటి కప్పుడు అతుకులు వేయడానికి ప్రయత్నం చేసే బిల్లు ఈ బిల్లు ఉద్దేశం ఏమిటంటే— హైకోర్టులో writs— ఉన్నాయి కనుక వాటి విషయమై ఏదో ఒక విధంగా అంటున్నారు కనుక దానిని మార్చడానికి వీలుండేటట్లు ఉండాలి కనుక ఈ బిల్లును తీసుకువచ్చారు. ఇది హైకోర్టును అగౌరవ పరచడం, న్యాయం, ధర్మం నిర్వహించడానికి సర్వస్వేచ్ఛ కలిగిన హైకోర్టునుంచి జడ్జిమెంటు వచ్చే సమయంలో దానిని influence చేయడానికి, ఒకవేళ అవసరమయితే negate చేయడానికి. బిల్లు తీసుకురావడంకంటె న్యాయ విరుద్ధంలేదు. డెమాక్రసీలోని మూడు భాగాలు judiciary. executive, legislature ఉంటే అందులో executive legislation ద్వారా encroach చేయడానికి ప్రయత్నంతప్ప మరొకటి కాదు, దానివల్ల fundamental of democracy బట్టి చూస్తే విఘాతం కలుగుతుందని చెప్పకతప్పదు. సత్తెనపల్లి పంచాయితీ సమితిని రద్దుచేసి దానిని delimit చేసామని మరొక ఆర్డరులో redelimit చేశామని తరువాత, delimitation redlimitation తరువాత మంత్రిగారికి ఎక్కడైనా ఇబ్బందివస్తే, ఆయన అనుకున్న మెంబరు కావడానికి అవకాశంలేకపోతే మరల redelimitation జరిగినవి ఉన్నాయి, వివరంగా ఒక concrete case చెబుతాను సత్తెనపల్లి తాలూకాలో రాజుపాలెం, తాళ్లూరు, ఫిరంగిపురం ఏరియా లున్నాయి. ఫిరంగిపురం ముఖ్యమంత్రిగారి constituency, సత్తెనపల్లి నన్ను ఎన్నుకున్న constituency. సత్తెనపల్లి తాలూకాలోని మూడు గ్రామాలకు మూడు రకాలుగా తీసి ఫిరంగిపురానికి 4 మైళ్ళ దూరంలోఉన్న దానిని 20 మైళ్ళ దూరంలో ఉన్న రాజుపాలెంలో వేసారు. సత్తెనపల్లి పంచాయతీకి ఎన్నికలు ఆపాము అనినాడు చెప్పారు. ముందినిపాలిటీగా నోటిఫికేషన్ ఇచ్చామంటే నిజమే అనుకున్నాము. కాని redelimitation లో సత్తెనపల్లిని తీసుకుపోయి ఫిరంగిపురానికి కలిపారు. ఏమిటి కారణం అనుకుంటే - ఫిరంగిపురంలో ఎవరూ రావాలని అనుకున్నారో ఆయన రావడానికి అవకాశంఉన్న ఎక్కువ ఊళ్లు చేరిస్తే ఎక్కువ మెంబర్లు అవుతారు: 18 వేల జనాభాఉన్న ఒక్కఊరు అయినా ఒక్కడే ప్రెసిడెంటు కాబట్టి హాయిగా ఉంటుంది; అయిదారుగురు ప్రెసిడెంట్లు ఎక్కువగా ఉంచుకుంటే నరిపోతుంది. పాదువల్ల ఫిరంగిపురానికి సత్తెనపల్లి దగ్గిరగాఉంటే పడమరగా ఉండే రాజు అంతెంలో కలిపారు.

సత్తెనపల్లి అనుకున్నటువంటిది కాళ్ళూరులో కలిపారు. దానిమీద హైకోర్టులో వ్యాజ్యంఉంది, Writ petition ఉంది. అది enquiry కి వచ్చింది. జడ్జిమెంటు రిజర్వు చేశారు. చేసినప్పుడు ఆ విషయం వచ్చింది. Contention ఏమిటి? నా నోట్లోనుండి చెప్పడం ఎందుకు? వారే చెప్పారు. Statement of objects and reasons లో clear గా చెప్పారు. వారు బహుశా ఒకటి అనుకోవచ్చు. దీనిలోంచి తీసివేస్తే రేపు కోర్టులో ఆర్గ్యుమెంటు పోతుందని. తమకుకూడా తెలుసును. ఆర్గ్యుమెంటు వచ్చినప్పుడు Statement of objects and reasons లో object చూస్తారు. Basis of the intention of the Bill కూడాఉంది. Intention ఏమిటంటే హైకోర్టుముందు ఉండే contention అది కాదని చెప్పడం. అంత ధైర్యంగా ఉంటే పొరపాటులేదు అనుకుంటే జడ్జిమెంటు ప్రభుత్వానికి అనుకూలముగా వస్తుందని ఎందుకు అనుకోరు, వారు ఎవరైనా జడ్జిస్ వచ్చి చెప్పారా "ఏమయ్యా మీకు వ్యతిరేకంగా జరుగబోతున్నది. ప్రమాదంజరుగుతుంది కాబట్టి ఆర్డు యిప్పుడే పెట్టుకోండి,Retrospective effect ఉంచుకోండి లేకపోతే నష్టంవస్తుంది" అని explain చేశారా? ఆ మాట అంటే హైకోర్టుకి అన్యాయం చేసినట్లవుతుంది. అట్లా చెప్పి ఉండరు. కాని విధిగా తప్పుచేశాము, జారిపోతున్నాం. రక్షించుకోవడం ఎట్లా అంటూ గజేంద్రమోక్షం లోని 'లావొక్కింతయులేని' స్థితిలో తీసుకొనిరావడం జరిగింది. దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారండి 'లావొక్కింతయులేదు' అంటే లావు ఒక్కింతయు లేదనికాదు. Law ఒక్కింతయులేదు అని. అదీ అసలు సమస్య. ఇది తీసుకోవి రావడంలో Law point ఒకటిలేదు. Law ను వమ్ముచేయడానికి ఈ శాసనం తీసికొనివచ్చి తమకు లావులేదుకమక బలంలేదుకనుక Law లేని పరిస్థితికి తీసుకొని రావడం చాల ప్రమాదకరమని చెబుతున్నాను. లావొక్కింతయులేదని చెప్పడం పశుబలాన్ని ఉపయోగించి, పశుబలం అంటే తుమించండి, Physical strength ఉపయోగ పరచడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. ఆ విధముగా Law ని అవ్యాయం చేయడం అవుతుంది. బ్లాకులను ఏవిధముగా విభజించారో ఆలోచిద్దాం. ఉన్నతమైన ఆశయాలు చెప్పారు. నిజమే అనుకున్నాం. ఉన్నతాశయాలు గాలికి పోయాయి. మంత్రిగారి మనస్సులో ఏముందో అది మనస్సులోనే మిగిలిపోయింది. కాని ఒకటి. లక్ష్మీనరసయ్య గారిని అనడానికి ఏమీలేదు. అవకాశంలేదు. పాపం వారు ఆఖరున పాపం మోయడానికి వచ్చారు. కాని పుణ్యం అయనదికాదు. Last days లో తీసుకువచ్చి కట్ట పారేశారు, Defend చేయడానికి, ఏమీచేయాలో అర్థంకాని

స్థితిలోఉన్న ఆయనమీద నాకు చాలా సింపతీగాఉంది. Defend చేస్తున్నారు. కాని నేరంచేసినది ఆయనకాదు. నేరానికి బాధ్యులుకారు కాని బాధ్యత వహించవలసిన పని ఆయనమీద వచ్చింది. బ్లాకుల విభజన ఎవరిద్వారా జరిగిందంటే హైపవరు కమిటీ అన్నారు. High Voltage ఎక్కడ తగులుతుందోనని భయం కలిగింది కాని హైపవరు కమిటీ అన్న ను ఎవరికీ తగలలేదు. ఊరికేపోయింది. కమిటీ వమిచేసింది అంటే చిత్తుకాగితాలు వాయిగా చూస్తున్నాయి. దానికి మంత్రిగారి ఆలోచన వచ్చింది. మంత్రిగారు మంచి ఆలోచనచేశారు. Cabinet ఒప్పుకోలేదు. పంచాయతి ప్రెసిడెంటు ఎలక్షను నాడే సమితి ఎలక్షన్లు పెట్టినట్లయితే జనాన్ని Kidnap చేయడం, abduct చేయడం, యాత్రలు చేయడం మంత్రులు మనవాళ్లేనని చూపించడానికి హైదరాబాదు తీసుకొనిరావడం యివన్నీ తప్పిపోతాయి. కాని మిగత మంత్రులు వ్యతిరేకించారు. ఆరోజున చెన్నారెడ్డి గారిని అభినందించాను. ఈ రోజున అభినందిస్తున్నాను. తరువాత సెంట్రలు గవర్నమెంటు డెఫినిటుగా చెప్పింది. డెవలప్‌మెంటు కమీషనర్సు కాన్ఫరెన్సులో గాని, లేక కమ్యూనిటీ డెవలప్‌మెంటు మినిష్టర్సు కాన్ఫరెన్సులోగాని మార్చవద్దు అని చెప్పింది. వారి పర్మిషను తీసుకున్నాం అన్నారు. ఎట్లా పర్మిషను తీసుకున్నారు? ఎస్. కె. డేగారు అక్కడనుంచి దిగివచ్చారు. ఏదో ప్రమాదం జరుగుతోంది ఏమి చేద్దాంఅంటే మీరు చెప్పిన అభిప్రాయం ఒప్పుకుంటాం అన్నారు. మధ్యలో రాజీ చేశాము అన్నారు. రెండు ఎక్కువ చేశారు. వంద చదరపు మైళ్ళు 60 గ్రామాలు ఏదో మేము పెడుతున్నాం అన్నారు. ఈ 60 గ్రామాలకి criterion గాని basis గాని ఏదయినా ఉందా అని ఆలోచిస్తే ఒకటే basis. రాజుపాలెం basis చెబితే అర్థం అవుతుంది. రాజుపాలెంలో ఒకాయనను ప్రెసిడెంటుగా పెడతామని నిర్ణయించారు. ఆయనను అడిగారు మీకు ఏమి కావాలో చెప్పమన్నారు. పాపం, ఆయన ఊళ్లన్నీ చెప్పారు. చెబితే ఆ ప్రకారం devide చేసి పారేశారు. కలెక్టరు రిపోర్టుకి జిల్లాపరిషత్తు ప్రెసిడెంటు రిపోర్టుకి కేబినెట్టు లెవెలు రిపోర్టుకి ఉన్న తేడా తెలుసుకోవాలంటే రహస్యంగా చూసుకోమనండి. ఎన్ని తేడాలున్నాయో తెలుస్తుంది. తీరాచూస్తే ఆయన కాలేదు. కాంగ్రెసులో తగాదావచ్చింది, నువ్వయితే ఉండవద్దన్నారు. ఎందుకు చేశామని అనుకుంటున్నారు. ఆయనచెబితే ప్రతి శాసన సభ్యుడు నేను పద్దనే చెప్పానండి. ఫలానా ఆయనకోసం ఫలానాఆయన చేశాడని చెబుతున్నారు. పేర్లన్నీ చెబితే, ఇక్కడ ఉన్నవారే బయటవారుకాదు. ఈ పద్ధతిలో జరుగుతున్నప్పుడు మనం ఆలోచించవలసినది ఒకటుంది. మనంకూడ ఎలక్షన్సులో

ఎప్పుడు చేయవచ్చునో తారీఖు తెలియదు. సమితి co-option జరుగుతుంది దానితో to day or tomorrow అంటారు. అంటే ఏమిటి ? ఉదాహరణకు నందిగామ అనే గ్రామం మా ప్రక్కనఉంది. ఫిరంగిపురం కాన్‌స్టిట్యూయన్సీలో. ఆడిటితో పంచాయతి ఎలక్షన్లు ప్రారంభమైనవి. వెంటనే చేయాలికదాండి. వెంటనే ఏమిచేశారంటే ఒక మెంబరు అటాఇటా లాక్కోడానికి ప్రయత్నిస్తే అతను రాలేదు. డబ్బుసంగతి తేల్చుకోవలసి వచ్చింది. తేల్చుకోవడం ఆలస్యం అయినందువల్ల పోలింగు ఆఫీసరు, బి. డి. ఓ. అక్కడ కూర్చుని రానీయండి తొందర ఏమిటన్నారు. వీరు తొందరగా జరపమంటారు. నాకు ఒకటే జ్ఞాపకం వచ్చింది ఆ రోజున. పాతకథ ఒకటి చెప్పారు. గ్రద్ద, నక్క, ఒక్కనకూర్చువి పొద్దు గూకేవరకు ప్రాణం ఉంటుంది అని నక్కచెబితే ఇంకేమందయ్యా బొమ్మని గ్రద్ద చెప్పింది. ఆ పద్ధతి జ్ఞాపకం వస్తుంది. ఇప్పుడే ఎలక్షను జరపాలని వీరంటే కాసేపు ఆగాలని వారు అంటారు. చివరకు ఆమనిషి తేల్చుకున్నారు. గవర్నమెంటుకి అనుకూలమైన గ్రూపుని గెలిపించుకున్నారు. ఆ వ్యవహారం జరిగిపోయింది. అదే అనుమానంవస్తే అప్పుడు ఏమిచేస్తారు. To day or tomorrow అంటే లక్ష్మీనరసయ్యగారు చెప్పారు ఏమిచేస్తాం ఆ రోజుకాకుండా ఉంటే, ఇబ్బంది వస్తుంది అనుకుంటే. ఇబ్బంది అంటే directive వస్తుంది. సమితి ఎలక్షను జరపడానికి ఆలోచించినప్పుడు క్రిందివారు ప్రెసిడెంటు ఎవరు రావాలని వీళ్లు అని నిర్ణయం ఏమీలేదు. నామినేషను జిల్లా కలెక్టరుకి యివ్వాలి. నిన్నచెప్పారు. రెండో మూడో మార్చాము అన్నారు. రెండో మూడో ఎందుకు మార్చవలసి వచ్చింది, ఒకటి రెండు తీసుకు వచ్చినతరువాత మీచేతిలో అధికారంఉంది, అధికారం దుర్వినియోగం చేశారాలేదా ? దానిని ratify చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా? అంతేకాకుండా దానిలో కూడా కొత్తది పంచాయతి సమితిలో Standing Committees లో ఉన్న మెంబర్ మిస్సు అక్కడైతే అసెంబ్లీ మెంబరు సెలెక్టు చేసుకుంటాడో అక్కడ full fledged member అయినప్పుడు అక్కడ Standing Committees లో లేదు. బహుశా ఈ reading correct అయితే ఆక్టులో సెక్షను 8 లో మెంబరు దానిలో full-fledged గా vote చేయవచ్చును. participate చేయవచ్చును. అనుకుంటాను. పొరపాటేమో తెలియదు, మంత్రిగారు చెప్పాలి. దానిలో ఈ విధముగాఉంది. And he shall have the right to speak in and otherwise take part in the proceedings of a meeting of any standing committee of such panchayat samithi but he shall not be entitled to vote at a meeting of such standing committee unless he is also a member of that committee.

అందువల్ల బహుశా మెంబరుగా ఓటు చేయకపోయి నప్పటికీ క్రిందటి తడవ దీనిలో మరచిపోయామను కున్నాం అదే అర్థం అయితే ఉండాలనుకున్నాం, సంతోషం. కాని ఒకటి. అది తీసుకువచ్చిన రోజున మమ్ములను మంత్రిగారు పిలిచి చర్చచేశారు. Staff ఏమవుతుంది? జిల్లా పరిషత్తుల క్రెసిడెంటు ఎలక్షను జరగలేదు. ఒకటో తారీఖుతో cease అయిపోయినాయని చెప్పారు. పంచాయతి సమితులు ఉన్నాయి. ఇంకో నెల్రోజుల వరకు ఉండాలని చెప్పారు. సత్తెనపల్లి పంచాయతి సమితి dissolve అయింది. Staff ని ఎక్కడ వేయాలో తేలలేదు. నెలరోజులు ఉండమన్నారు. జీతాలు ఏమి ఇవ్వాలి. Cadre ఏమి అవుతారు? అందరినీ సెలెక్టుచేస్తే వీరి మరదృష్టం ఏమవుతుంది? ఎక్కడి వారక్కడ బిగుసుకుపోయినారు. Orphans అయిపోతున్నారు. వారి staff సంగతి ఏమి ఆలోచించారు. Retrenchmentచేస్తాంఅన్నారు. Retrenchment అయినవారు ఎక్కడికిపోతారు అంటే శాసనసభలో చెన్నారెడ్డిగారు శలవిచ్చారు. భయపడతారేమిటి? E.O. Extension వున్నాడు. అతనినితీసివేసినప్పటికి స్కూలు మాస్టరుగా పంపిస్తాను అని అన్నారు. 3 సంవత్సరాలు గవర్నమెంటు ఖర్చుతో industrial training ఇప్పించారు. B. Sc. Pass అయినారు. అతనిచేత 3, 4 సంవత్సరాలు పని చేయించారు. అంత సర్వీసువున్న ఆ E. O కి teacher's training ఇప్పించి హైస్కూలులో మేష్టరుగా వేస్తారుట. ఇది తుగ్లక్ రాజ్యముగా వుందా? లేక పిల్లల రాజ్యముగా వుందా? ఇది ఎవరి రాజ్యమువని అనుకోవాలి. ఆఫీసు రికార్డు ఈ బ్లాకునుంచి ఆ బ్లాకుకు మారిస్తే ఏఊరి రికార్డు ఎక్కడ వున్నదో తెలియకపోతే, ఆ రికార్డు విషయము ఎవరికి జవాబు చెప్పుకోవాలో తెలియకపోతే, కొత్తగా వచ్చే ఆఫీసర్సుకు అసలు సంగతి తెలియకపోతే మనకు కావలసిన అవిమాన పాత్రులను ఎక్కడికి పడితే అక్కడకు మార్చడము మొదలుపెడితే వారికి శ్రద్ధలేకుండా వదిలిపెడితే అసలు administration జరగడానికా లేక ఇది paralyse అయిపోవడానికా అని అడుగుతున్నాను. Developmentలో extension వుంది post extension వుంది. Second stage వుంది pre-extension వుంది. Pre-extension stage లో మొన్న ప్రారంభమైన వాటిని post extension వాటిని కలిపితే development ఎవరికి ఇవ్వాలన్నపుడు వీరికి నిర్ణయము లేకుండా అందరికి పంచిపెడతాము అంటే post extension వారికి వోరు వున్నట్లయితే వారు మొత్తము తీసుకొని పోతారు. వారికి వోరు తేకపోతే దమ్మిడీ లేకుండా pre-extension గా వున్నవాటికి వీరికి పోతుంది. Uneven development కి, uneven progress కి ఆధారముచేసే

పద్ధతిలో blocks ని ఏర్పాటు చేయడము, ఎలక్షన్సులో ఎవరికైనా కావాలను కొంటే ఆఖరు నిమిషములో వేర్లు మార్చివేసే పద్ధతివుంటే ఇది ఏమి సిద్ధాంతము అని అనుకోవాలి అని అడుగుతున్నాను. ఎలక్షన్సు అని ఎవరికి తెలియదు ప్రకటన ఎప్పుడు వచ్చింది అంటే సరిగా పంచాయతీ ఎలక్షన్సు అయిపోయినవి. ఇప్పుడు జరుగవు అనుకొంటున్నాము. అమాంతముగా ఎల్లుండి సాయంత్రము ఎలక్షన్సు అని కబురు వచ్చింది. ఎల్లుండి సాయంత్రము ఎలక్షన్సు ఏమిటి. మెంబర్సును సెలక్టు చేసుకొనేది ఎప్పుడు. ఎక్కడనుంచి తెచ్చుకొంటారు ఎందువల్ల definite గా వుండలేక పోతున్నారు అని అడుగుతున్నాను. ఉద్యోగులలో లిస్టులో అడుగునవున్నవారు ఆమాంతము పైకి వస్తున్నారు. కొంతమంది స్వర్గ సోపాన పటంలో పై గడిలో వున్నప్పుడు పాము మ్రింగితే క్రిందకి వచ్చేసినట్లుగా అడుగుకుపోతారు. ఎందువల్ల ఇలా మారుస్తున్నారో తెలియదు ఇది చెప్పుకోవడానికి tribunal వుందా విచారించే అధికారులు ఎవరైన వున్నారా Uncontested elections అన్నారు. గ్రామాలలో లంచాలు వారు ఇస్తూఉంటే uncontested elections అని చెప్పి గవర్నమెంటు లంచాలు ఇస్తున్నది. డబ్బువస్తున్నపుడు ఎందుకు పుచ్చుకొనడం మానుకొనడము. తీసుకొందాముఅని ఏకగ్రీవ ఎన్నికలు జరుపుకొన్నను, కొన్ని గ్రామాలలో ఆడబ్బు రాకపోతే డబ్బు ఇస్తాము అని కొంతమంది వేలంపాట పెట్టడము జరిగింది. వేలంపాట పెట్టి డబ్బు ఇవ్వడము అనేది చాల వేళంవెర్రిగా తయారైనది. పంచాయితీలను ఎక్కడకు తీసుకొని పోతున్నాము. పంచాయతీ రాజ్యము వచ్చినది అంటే చాల సంతోషించాము. పంచాయతీలను గురించి చెబితే చాల ఆనందము వేసినది. పంచాయతీలు అంటే తగాదాలు కాబోలు అనే దురదృష్టస్థితికి వచ్చింది. హైకోర్టుకు వున్న హక్కును తీసివేయడానికి, "లా" లేకుండా చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి వుందని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాము.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి).—అధ్యక్షా, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల సవరణ బిల్లు ప్రవేశ పెట్టబడినది. ఈ సవరణ బిల్లులో అనేక ప్రజాస్వామిక వ్యతిరేక అంశాలున్నవి. ఆ అంశాలను తొలగిస్తూ మంచి అంశాలను చేర్చి ఈ బిల్లును ప్రవేశ పెడితే బాగుండేది. కాని ఆ విధముగా చేయడానికి ప్రభుత్వము పూనుకోవందుకు నా విచారాన్ని తెల్పుకుంటున్నాము. ఈ సందర్భంలో పంచాయతీ సమితి ఎన్నికలు ఎంత అధ్వాన్నముగా, ఎంత దౌర్జన్యయుతముగా ఎంత అసహ్యకరముగా జరిగినవో ప్రత్యేకించి చెప్పవలసిన అవసరము లేదు. ఇవాళ ఉదయము ఒక short notice question కి సమాధానము ముఖ్యమం

త్రిగారు చెబుతూ పంచాయతీ సమితులలో అభ్యర్థిగా నిలబడిన వారిని ఏ విధముగా kidnap చేశారో చాల వివరముగా చెప్పారు. ఇలాంటివి అనేక చోట్ల జరిగినవి. ఇంత అధ్వాన్నముగా పంచాయితీ సమితి ఎన్నికలు జరుగుతున్నపుడు దానిని సవరించడానికి పూనుకోక ఇంకా ప్రజాస్వామిక వ్యతిరేక అంశాలను దీనిలో చేర్చి ఈ విధముగా సవరణ బిల్లును తీసుకొని రావడము చాల విచార కరము. గ్రామ పంచాయతీ ఎన్నికలు మే 29 నుంచి 8 జూన్ వరకు జరిగినవి. దానికి సంబంధించిన సవరణ బిల్లు వచ్చింది. ఈ సందర్భములో దానికి సంబంధించిన వివరాలు చెప్పవలసిన అవసరము లేదు. దీనిపైన పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల బిల్లు ఆధారపడి వుంది. సమితి ఎన్నికలు జూన్ 18, 20, 22, 24 తేదీలలో జరిగినవి. 29మే నుంచి 24 జూన్ వరకు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని సర్పంచ్‌లు అంతా ఒక చోట నిర్బంధింప బడ్డారు. 20 జిల్లాలలో వున్న సర్పంచ్‌లు చాలవరకు ఎన్నికలలో పోటీ చేసి దుడ్డుకర్ర చేతిలో పట్టుకొని, డబ్బుచేత పట్టుకొని, సారా, బ్రాందీసీసాలు, ఇదిఅంతా ఖర్చుపెట్టి అధ్యక్ష పదవిని స్వీకరించాలని చేత పట్టాలని, వీరిని నిర్బంధములో పెట్టి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తిరుపతి మొదలైన ప్రదేశాలకు నెలరోజుల వరకు యాత్రలు చేయిస్తూ సమితి ఎన్నికల రోజున సమితి ఆఫీసుకు తీసుకొని రావడం, ఎన్నికలను జరిపించడం జరిగింది ఈ సందర్భములో సమితి ఎన్నికలు ఎంత అధ్వాన్నముగా జరిగినవో దానికి సంబంధించి విచారణ చేయిస్తారా అంటే Specificగా ఆ విధముగా జరిగినట్లు చెబితే ప్రభుత్వం విచారణ చేస్తుందని ముఖ్యమంత్రి గారు ఈ రోజు ఉదయము ఒక short notice questionకి సమాధానమిస్తూ చెప్పారు. అయితే ఈ సందర్భములో 29 మే నుంచి 24 జూన్ వరకు జరిగిన పంచాయితీ ఎన్నికలు, సమితి ఎన్నికలు ఎంత అధ్వాన్నముగా, దౌర్జన్యయుతముగా జరిగినవో దానికి సంబంధించిన విచారణ ప్రభుత్వము చేయడమే కాదు సాధ్యమైనంత వరకు విప్లవకరమైన అంశాలను ఇందులో చేర్చి, అవినీతికి దారితీసే అంశాలను తొలగిస్తూ ప్రత్యేకమైన సవరణ బిల్లును తీసుకొని రావడం చాల అవసరము. ప్రజాస్వామిక పద్ధతులలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినవని, పోటీ లేకుండా 3 వేల పంచాయతీలు ఏకగ్రీవముగా ఎన్నికయినవని గొప్పలు చెప్పుకొంటున్నారు. ప్రజాస్వామ్యము అనేది ఇంతవరకు కొద్దోగొప్పో వుండేది. పంచాయతీ ఎన్నికలలో సమితి ఎన్నికలలో ఈ ప్రజాస్వామ్య సూత్రాలు ఎగిరి పోతున్నవి. ప్రజాస్వామ్యము వుంటుందని ఆశించే దానికి వీలులేదు. అధికారములో వున్న కాంగ్రెసు పార్టీ దీని తీవ్రతను గుర్తించి, ప్రజాస్వామ్య వ్యతిరేక అంశాలను తొలగించడానికి పూను

కోవడం అవసరము. M.L.As. M.Ps. M.L.Cs. జిల్లా పరిషత్తులలో సభ్యులుగా వుంటారని దీనిలో వుంది. M. L. As. M. Ps. అంటే ఆయా జిల్లాలకు సంబంధించి వుండవచ్చు. M. L. Cs. కూడ సభ్యులుగా వుండవచ్చును అన్నారు. ఆయా జిల్లా నియోజక వర్గము నుంచిగాని, స్థానిక సంస్థలనుంచి గాని, అసెంబ్లీ నియోజక వర్గమునుంచి గాని ఎన్నుకోబడి, ఆ జిల్లాలో ఓటరుగా వుండి, ఆ జిల్లాలో ఇల్లులేక పదో Property వుండి ఆ విధముగా ఆ జిల్లానుంచి M. L.C.గా ఎన్నుకోబడి ఆ జిల్లా పరిషత్తులో వుంటే ఎవరికి ఆక్షేపణలేదు. కాని ఆ విధముగా జరగలేదు. గతసారి నల్గొండ జిల్లా పరిషత్తు ప్రతిపక్ష పార్టీ అయిన కమ్యూనిష్టు పార్టీ చేతులలోకి పోతుందని హైదరాబాదులో పుట్టి, తమ జీవితమంతా హైదరాబాదులోనే గడిపినవానిని తీసుకొనివచ్చి నల్గొండ జిల్లా పరిషత్తులో చేర్చారు. ఉదాహరణకు మాడపాటి హనుమంతరావు గారు వున్నారనుకోండి వారికి నల్గొండ జిల్లాకు ఏమిసంబంధము లేదు. అదేవిధముగా నూకల రామోత్తమ రెడ్డిగారున్నారు వారికి వరంగల్లులో Property వుంది. హైదరాబాదులో బిల్డింగు వుంది. హైదరాబాదు లేక వరంగల్లు జిల్లా పరిషత్తులో మెంబరుగా వుంటామని కోరారు. కాని వారిని నల్గొండ జిల్లా పరిషత్తులో పడవేశారు. భయిజా నీపాబీ గమ్, ఆబూయూసఫ్, సుబ్రహ్మణ్యంనాయుడు మహబూబ్‌నగర్, ఇతరజిల్లాలకు సంబంధించిన ఏడుగురిని తెచ్చి నల్గొండజిల్లా పరిషత్తు కమ్యూనిష్టు పార్టీచేతికి పోకుండా చేయాలనే దురుద్దేశముతో గతసారి ప్రభుత్వమువారు చేశారు. అప్పుడు ఈ శాఖమంత్రిగా వున్న చెన్నా రెడ్డిగారు ప్రజాస్వామిక వ్యతిరేక పద్ధతిని జరగకుండా చేస్తాము అని చెప్పారు. ఆ జిల్లాలో ఓటర్సులిస్టులో వుంటేనే వుండే వీలుంది అనే అంశాన్ని తీసుకొని వచ్చారు. బిల్లులో వుంది. ఈ నెల 29వ జిల్లా పరిషత్తు ఎన్నికలు జరుగబోతున్నవి. నల్గొండ జిల్లాకు సంబంధించి కమ్యూనిష్టు పార్టీకి చెందినవారము 18 మందివున్నాము. మా పార్టీ supportతో గెలిచిన వారు కొంతమంది వున్నారు. మొత్తము 30 మంది వున్నారు. అందుచేత ఇతర జిల్లాలకు సంబంధించిన ఇంకొక 4 గురిని నల్గొండ జిల్లా పరిషత్తు సభ్యులుగా చేర్చాలని. ఆ విధముగా కుతంత్రములో వుందని తెలుస్తున్నది. ఎవరెవరు తమ పేర్లను ఓటర్సులిస్టులో చేర్చుకొన్నారో లేదో వివరాలు నాకు తెలియదు, చట్టంలో జిల్లాలో పార్టిపర్టి, ఓటర్స్‌లిస్ట్‌లో పేరు వుంచేనే చేరాలి అని వున్నప్పటికీ దానిని కాదని జిల్లాలలో పార్టిపర్టి లేకపోయినా, ఓటర్సులిస్టులో పేరు లేకపోయినా చేర్పించి జిల్లా పరిషత్తుకు సభ్యుని చేయటం సహించని విషయం. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు పాపమో పుణ్యమో ఈ మంత్రిగారి మీద పడబోతున్నది.

కనుక దీనిగురించి తీవ్రంగా ఆలోచించి ఇటువంటి అవకతవకలను దూరం చేయా లని చెబుతున్నాను. ఇప్పటికైన మా నల్గొండ జిల్లాలో జిల్లా పరిషత్తును స్వా ధీన పరచుకోవాలని దొడ్డిదారి మార్గాలు చూడకుండా, ఎమ్. ఎల్. ఏ. లను, ఎం. ఎల్. సి. లను చేర్చకుండా చేసే ప్రయత్నాలను అట్లా సాగకుండా ప్రభుత్వం అరికట్టుతుందని ఆశిస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎం. ఎల్. లక్ష్మినరసయ్య:—అధ్యక్షా, మూడు రోజులు చర్చ జరిగిన తరువాత ఇప్పటికైన ఈ బిల్లు వచ్చినందుకు ఇందుకు మీరు తోడ్పడినందుకు తమకు నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. అసలు ఆర్డినెన్స్ తేవటానికి కారణాలు వున్నాయి. దానికి గౌరవసభ్యులు ఇంత అభ్యంతరం తెలుపుతారని నేను అను కోలేదు. మన రాష్ట్రంలో మే 29వ తేది నుండి 6 జూన్ వరకు పంచాయితీ ఎన్ని కలు జరిపి పూర్తి చేసుకొన్నాము. దాని తరువాత సమితి ఎన్నికలు జరుగ వలసివుంది. సమితి ఎన్నికలు ఒరిజినల్ యాక్టు ప్రకారము ఒకటి జులై తరువాత 14 క్లియర్ డేస్ నోటీసు ఇచ్చి జరపాలని వుంది. కాని పంచాయితీ ఎన్నికలలో గ్రామాలలో పెరిగిన టెన్షన్ చూశాము. కనుక ఈ అనుభవం దృష్ట్యా ఈ టెన్షన్ను కొంచెం తగ్గించటానికి ఈ పీరియడ్ను తగ్గిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఆర్డినెన్స్ తీసుకురావటం జరిగింది. ఒకటి జులై కన్నా ముందలు ఎన్నికలు జరుప బడ్డాయి 14 క్లియర్ డేస్ నోటీసును తగ్గించి 5 రోజులు పెట్టటం దీని ఉద్దేశం. దీనికి సభ్యులు ఇంత అభ్యంతరం తెల్పకుండా ఉంటే బాగుండేది. ఇది కేవలం ఒక్క పార్టికే వర్తించేది కాదు. ఒక్క గ్రూపుకు వర్తించేది కాదు. ఇచ్చే పదు పాయం అందరకూ చేకూరుతుందనే వుద్దేశంలో, ఈ టెన్షన్ను పెంచకుండా, వైరాలు పెంచకుండా వుండటానికి చేశాము. ఎన్నికల సమయంలో అభ్యర్థు లను తీసుకువెడుతున్నారు, ప్రచారాలు...అంటూ ఏమో చెప్పారు. అవి మేము చూడలేదు, మాకు తెలియదు. కాని టెన్షన్ను తగ్గించటానికి ఈ పీరియడ్ను తగ్గించామని చెబుతున్నాను. ఇక మిగిలినవి చిన చిన్న ఎమెండ్ మెంట్స్, అభ్యం తరం లేనివి. కాంట్రవర్సి లేనివి. ఆర్డినెన్స్ తెస్తే బాగుండేది. దానితోపాటు కొన్ని చేర్చారని చెప్పారు. ఇప్పుడు లేని వసతులు ఎం. ఎల్. ఎ.లకు, ఎం. ఎల్. సి. లకు కలుగ చేయటానికి చేసిన విషయాలు తప్ప వేరే కావని మనవి చేస్తున్నాను. ఇక, డిలిమిటేషన్ గురించి సెక్షన్ 8లో పెట్టుకొన్నాము. ఆ అధి కారం ప్రభుత్వానికి వుంది. ఆ అధికారం వున్నప్పటికీ కూడా హైకోర్టులో కేసులు నడుస్తున్నాయి కనుక ఇన్ప్లూయన్స్ చేసుకోటానికి, హైకోర్టు

పవర్ ను గుంజుకోటానికి ఇది చేస్తున్నారని సభ్యులు చెప్పారు. అది సెక్షన్ మూడులో క్లియర్ గా చెప్పాము. హైకోర్టులో వున్న కేసులకు సంబంధించి కాని, ఏదో influence చేయటానికి కాని కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆబ్జెక్ట్స్‌లో చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— గోపాలకృష్ణయ్యగారు చెప్పింది నిజమే. ప్రీయస్ గా వున్న దానిలో వుంది.

శ్రీ. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇప్పుడు పబ్లిష్ చేసింది చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇది ఆది కలిపే చదువుతున్నాము. హైకోర్టుకు వెడితే రెండూ వస్తాయి.

శ్రీ యం. ఎన్. లక్ష్మీనర్సయ్య:—ఆది క్లియర్ చేస్తూనే ఈ సెక్షన్‌లో చెప్పాము. ఆ పవర్ ఇదివరకు గవర్నమెంటుకు లేదు. ఇప్పుడు తీసుకొంటున్నామని కాకుండా వున్న దానినే క్లియర్ చేయటానికి ఆ ప్రొవిజన్ తీసుకు వచ్చాము.

ఇక మిగిలిన విషయాలలో విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ బ్లాక్స్ డిలిమిట్ చేస్తూ 448 నుండి 881 చేశారు, దానికి క్రైటీరియా ఏమిటి. తమ ఇష్టం వచ్చినట్లు చేశారు అని చెప్పారు. కొన్ని నిబంధనల ప్రకారం, కొన్ని రూల్స్ ప్రకారం చేశాము. ఏరియా ఇంత వుండాలని పాపులేషన్ ఇంత వుండాలని ఆ ప్రకారం చేశాము. అన్ని బ్లాక్స్ సమానంగా లేవు, ఫారెస్టే ఏరియా వున్నచోట ఎక్కువ కావచ్చు, పాపులేషన్ తిక్కగా వున్నచోట చిన్నవి కావచ్చు. రివర్ పోతుంటే అది బౌండరిగా తీసుకొని, రాకపోకలకు వీలుగా వుండేటట్లు చేయవలసి రావచ్చు, ఇవన్నీ చూసుకొని డిలర్నైజ్ చేశాము. డిలిమిట్ చేశాము ఎక్కడో ఎత్తుకొని పోతున్నారని చెప్పారు. నేను విన్నాము కాని చూడలేదు. పిరియడ్ తక్కువ వుంటేనే ఇట్లా జరుగుతుంటే ఇంకా ఎక్కువ చేస్తే అసలు మనుష్యులు కన్పిస్తారో లేదో.

మిస్టర్ స్పీకర్:—పిరియడ్ తగ్గించటం కొంతవరకు మంచిదే. వెలరోజులు అంటే కాన్‌సన్ట్రేషన్ క్యాంప్స్‌కి ఎక్కువ ఖర్చు అవుతుంది. రోజుకు 500 రూపాయలు అయితే వెలకు 15 వేల రూపాయలు కాన్‌సన్‌ట్రేషన్ క్యాంప్స్‌కే ఖర్చు అవుతుంది. వారం రోజులు పెడితే ఖర్చు కొంతవరకు తగ్గుతుంది. (మిని

ష్టరు గారితో) డాక్టర్ గారూ, మీరు విన్నామంటున్నారు. కాని ఇది అందరకూ తెలిసిన విషయమే. రహస్యం ఏమీ లేదు. పంచాయితి బోర్డు ప్రెసిడెంట్ల ఒప్పు దల మీదే తీసుకు వెడుతున్నారు. ఈ ఉదయం చీఫ్ మినిష్టరుగారు కిడ్నాప్ ఆబ్జెక్ట్ చేశారన్నారు. అటువంటి కేసెస్ రేర్‌గా వుంటాయి.

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—వాస్తవమే, బలవంతంగా ఎత్తుకుపోవటం జరగదు. ఎవరైనా వచ్చి కాన్‌వాప్ చేసుకొంటూ వుంటారు. బలవంతంగా తీసుకు పోవటం పొరబాటు, నాతో రావయ్యా అని తీసుకు వెళ్లినప్పుడు ఆయన ఇష్టంతో వెడితే ఎవరు వద్దంటారు? కాని ఈ విధంగా క్యాంప్స్ పెట్టటం మంచిది కాదు. దానిని కూడా తీసివేయాలి, అందుకు సభ్యులందరు తోడ్పడాలి.

శ్రీ జె. మల్లారెడ్డి:—చాలా క్రైమ్ పెడితే ఎక్కువ ఖర్చు అవుతుంది కదా, ఆ ఖర్చు భరింపలేమని వదిలి పెడతారేమో.

మిస్టర్ స్పీకర్:—వదిలిపెట్టేవారు వుండరు. నెల అయినా రెండు నెలలు అయినా తయారుగానే వుంటారు.

శ్రీ విల్లిమజ్జి వెంకటేశ్వర్లు:—పంచాయితి ఎన్నికలు కాగానే ఈ ఎన్నిక జరిగితే ఈ కాన్‌సన్‌ట్రేషన్ క్యాంప్స్, ఎత్తుకు పోవటాలు వుండవు కదా.

శ్రీ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య:— మళ్లీ ఆలోచిస్తాము

మిస్టర్ స్పీకర్:—ఆ పద్ధతిలో కూడా ఇబ్బందులున్నాయని చీఫ్ మిని ష్టరుగారు చెప్పారు. మెంబర్ అయ్యాక ప్రెసిడెంట్ కావటానికి కాన్‌వాస్‌కు స్కోప్ వుండదు.

శ్రీ విల్లిమజ్జి వెంకటేశ్వర్లు:—అప్పుడే బాగా జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:—ఓటర్స్ అందరూ ఎన్నుకొనే పద్ధతి మంచిదేమో. That is the best solution. All these problems will be solved. That is what I feel. Government may consider this suggestion.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— మనమంతా కూర్చొని ఆలోచిస్తే, అధ్యక్ష మహాశయా, అది మంచి పద్ధతి అయితే—

మిస్టర్ స్పీకర్:– పిల్లందరిని తీసుకొనిపోయి concentration camps లో పెట్టుకోడానికి సాధ్యం కాదు, Voters కొన్ని వేలమంది ఉంటారు, కాబట్టి no question of purchasing also.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మినరసయ్య:– తమరు చెప్పే ప్రకారంగా అయితే, general election ఉన్నది. M. L. A. and Samithi కి ఒక దఫా పెడితే సరిపోతుంది

మిస్టర్ స్పీకర్:– అది అవసరం లేదు. ఎందుకంటె మామూలుగా మీరు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుపుతున్నారు కదా, అది జరిగేటప్పుడు ఈ voters అంతా పార్టిసిపేట్ చేస్తారు. కాబట్టి దానికి ప్రత్యేకంగా ఒక separate election అవసరం లేదు.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మినరసయ్య:– అది general election లెక్క వస్తే.

శ్రీ వి. సత్యనారాయణ:– పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు లాగా ఉంటుంది.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మినరసయ్య:–నేను చెప్పేది అదే. తమరు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. మళ్లీ election అంటే general election రామాయణం ఇదంతా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:–మీరు పంచాయతీ ఎన్నికలు జరుపుతారు కదా...

శ్రీ వి. విశ్వేశ్వరరావు:– ఇప్పుడు ఏలాగూ పంచాయితీ elections జరుగుతూనే ఉన్నాయి. అలాగే చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్:– దానికంటె వేరే మార్గం లేదు.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మినరసయ్య:– సరే, ఇవన్నీ ముందు ఆలోచన చేయవలసి యున్నది. Collector's nomination విషయం చెప్పారు. Collectors ను ఫలానా వారిని nominate చేయమని చెప్పలేదు. Collectors కు powers ఉన్నాయి. nominate చేయడానికి, తరువాత మేము ఆలోచన చేశాము, నేను వచ్చిన తరువాత, ఇదేమీ జాగలేదు. Vague గా ఉన్నవి. రేపు opposition పార్టీ వారు విమర్శించవచ్చు, కలెక్టరు ఇష్టం వచ్చినట్లు ఒకరు కాంగ్రెస్ వారిని nominate చేసినారు. ప్రభుత్వానికి భయపడి చేసినారు అని అనుకొంటారని

collectors కు orders issue చేసినాము. ఇప్పుడు ఉన్న existing పాత సర్పంచ్‌లు ఎవరైతే ఉన్నారో, election stop అయినటుంటి పంచాయితీలలో, వాళ్లను nominate చేయమని చెప్పాము. ఆ ప్రకారంగా orders issue అయిన తరువాత మాత్రము తప్పకుండా అదే విధంగా చేశారు Orders issue చేసే లోపల ఒక దినమేమో ఆగవ్యమైనందువల్ల, అంతలోపల కొంత మంది collectors బహుశా very few, మాత్రం అట్లా nominate చేశారు. That is inevitable Sir... తరువాత విశ్వేశ్వరరావుగారు చెపుతూ, Standing Committee proceedings general body discuss చేయవలెనని. కాని దానిని మార్చడానికి లేదు కాని discuss చేయడానికి ఏమి అభ్యంతరం ఉన్నది! తప్పకుండా చేయవచ్చు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— అది వినడం తప్ప చేసేదేమీ లేదు నాకు తెలిసినంత వరకు నేనుకూడా పరిషత్ standing committees లో ఉన్నాను. హాజరు అవుతున్నాను. అక్కడ వినడం తప్ప చేసేదేమీ లేదు.

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:—అదేదో ఆలోచన చేస్తాము. ఎందుకంటె Standing committee చేసిన దానిని reverse చేయడానికి అభ్యంతరం ఉండవచ్చు. కాని discuss చేయడానికి తప్పకుండా general bodyకి power ఉండాలని చెప్పుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—మీరు చెప్పినట్లుగా ఊరికే వినడం మాత్రమే అయితే, దాని ఉపయోగం ఏమిటి? దానిని చర్చించడానికి అవకాశం ఉండాలి.

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:—తరువాత ప్రసాదరావుగారు మాట్లాడుతూ, ఈ Act వచ్చినప్పటి నుంచి ప్రతి session లోను దీనికి amendments తెస్తున్నారు ఇదేమిటి అని. మనం నూతనంగా ఈ గ్రామ పంచాయితీల సమితులు, జిల్లా పరిషత్తులు పెట్టుకొన్నాము ఇది three tier system. ఈ system పెట్టుకొన్నప్పుడు అప్పుడప్పుడు కొన్ని changes చేసుకోవలసి వస్తుంది. ప్రజలకు కొన్ని సౌకర్యాలు కలిగించడానికి తప్పకుండా చేసుకోవలసి వస్తుంది. ఇప్పుడు కాదు, అవ్వుడేఅవ్వారు ఏమి ఇంకా మీదట చేయరా అని. దానిని నేను guarantee ఇవ్వము. ఇంకా ఏవైనా మనకు సదుపాయాలు కలుగ చేసుకోవాలన్నా, లేక లోపాలు ఉంటే, వాటిని పరిదిద్దు కోవడం కొరకు సవరణలు చేసుకొనడం, ఇదేమి పెద్ద పొరపాటుకాదు అవి చెప్పుతున్నాను. తరువాత ఈ Tribal

blocks విషయం చెప్పారు. కొన్నిటిలో non-tribal peopleకూడా ప్రసిడెంటుగా elect అవుతున్నారు. Tribal blocksలో ఎక్కువ Tribal people ఉంటారు కాబట్టి, అక్కడ tribal వారే సమితి అధ్యక్షులు కావాలని చెప్పినారు కాని ఇందులో ఒకటి ఉన్నది. కొన్ని ఏమో పూర్తిగా tribal blocks గానే ఉన్నాయి కొన్ని blocksలో ఏమో non-tribal people కూడ ఉన్నది. అటువంటి చోట్ల మరి వారి హక్కులకుభంగము కలిగిస్తున్నా మేమో మరి వాళ్లు లేపు Courtకు పోయి ఏమైనా చేస్తారేమో ననే భయం కూడాఉన్నది. అటువంటివి ఏవో 4,5 Blocks మాత్రంఉన్నాయి. తరువాత ఈ ఇమ్మండిల్లాలో grouping ఇష్టం వచ్చి వట్లుచేస్తున్నారని చెప్పారు. అన్నిటిలోకూడా చేశారు. Particularగా ఇమ్మండిలోనే కాదు తరువాత ఈ సమితులు మధ్యలో ఎందుకు, వీటిని తీసిపారేయ రాదు అన్నారు. మనము ఒకటి ఆలోచించాలి గ్రామానికి, జిల్లా పరిషత్తుకు ఎంతదూరము ఉంటుందని. జిల్లా పరిషత్తునుంచి చిన్న గ్రామాలను supervise చేయడానికి వీలుంటుందా అనేటటువంటిది ఆలోచన చేసుకోవాలి. దానికి నే మధ్యగా ఈ సమితిని పెట్టడం న్యాయమని అనుకొన్నాము. దానివల్ల మంచి పని జరుగుతుంది. ఇదివరకు మాత్రం బాగానే జరుగుతున్నదని చెప్పుతున్నాను, తరువాత రాజగోపాలనాయుడు గారు చెప్పారు. ఈ three tier systemను, ఈ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నట్లు కన్పడుతున్నారు వారు ఈ సమితి ప్రసిడెంటు ఒక పార్టీ మీద సమితి ప్రసిడెంటుగా ఉంటే, ఎప్పటికి కూడ అయిదు సంవత్సరాలు పర్యంతము కూడా గ్రామాలలో పోయి groups చెయ్యరుఎందుకంటే ఏ సంవత్సరముల తరువాత కూడా అతను అధ్యక్షుడుగా రావాలని ఇప్పటినుంచే బాగా వారు తయారుచేస్తే మళ్లీ ఏ సంవత్సరాలకు నాకు ఓటు ఇస్తారనేటటువంటిఉద్దేశంతో గ్రామాలలో బాగా groups చెయ్యరాని చెప్పారు మరి వారు కూడా MLAగా వారి constituenecy లో ప్రతి గ్రామానికి పోయి మళ్లీ ఏ సంవత్సరములకు నేనే నిలబడుతాను నాకే ఓటువ్వాలని వారు అడగడం లేదా? కనుక అది ఎలాగైనా చేసేటటువంటి పద్ధతే అధ్యక్ష మహోదయా. కనుక సమితి అధ్యక్షుడు గ్రామాలలోకి పోయి ప్రచారం చేసుకొంటాడు, పనులు చేస్తాడు ఇవన్నీ ఉంటూ ఉన్నాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికలలో ఇదివరకే మనవి వారికి మనవి చేస్తున్నాను. తరువాత ఈ three tier system తీసి పారేయండని అన్నారు. మరి గ్రామాలుకూడా తీసిపారేయమని చెప్పలేదు. పంచాయితీలు మాత్రం బాగా బలపరచండని చెప్పారు. చాలా సంతోషము. గ్రామాలను ఇంక బలపరచాలన్నప్పుడు, మనకు తెలుసు, ఈ సర్పంచ్‌లు ఏ విధంగా

ఉంటారని ప్రత్యేకంగా భారతదేశంలో education తక్కువ అందులో మన రాష్ట్రంలో ఇంకా తక్కువ, ఇటువంటి సమయంలో కేవలం గ్రామ పంచాయితీకి అధికారం ఇచ్చి, ఏ supervision లేకుంటే బాగుండదు అనే ఉద్దేశంతో ఈ three tier system పెట్టినాము బహుళ మన గ్రామాలు బాగా బాగుపడి, మంచి educated people వచ్చినప్పుడు, ఆ విధానానికి తావు ఉంటుందేమోనని చెప్పుతున్నాను. తరువాత వారు ఇంకొకటి చెప్పారు. Ministers అంతా పోయి సమితుల election లో canvass చేశారని, ఆరుగురు Ministers పోయినారు ఒకటే చెప్పు తున్నాను. ఏ మినిష్టరు అయినా అతనికి కూడా ఒక పార్టీ అంటూ ఉంటుంది. మాకు ఆ party afficiation తప్పకుండా ఉంటుంది. కాని మేము అక్కడికి పోయినామంటే, ఏమి చేయడానికి పోయినాము. మా పార్టీలో candidatesను పెట్టడానికి ఎవరు మంచివారని చూచి candidates పెట్టడానికి, అసలు మా పార్టీ వాళ్లందరిని సమకూర్చి అందులో పార్టీ election చేసి వచ్చారు Ministers అంతేగాని మరి అక్కడ ఏదో, Ministersఅంతా పోయి influence చేసిఆ గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్లను ఆవతల ఎదుర్కొడానికి పోయినారని ఆనుకొంటే అది మాత్రం పొరబాటు.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మీ Ministers వెళ్లకపోతే మిగిలిన పార్టీవాడు అది organise చేయలేరా?

(శ్రీ ఎం. ఎఱ్. లక్ష్మినరసయ్య:—మేము కూడా P. C. C. సభ్యులను 20 జిల్లాలకు పంపినాము కదా? Ministers ఆరుగురే పోయారు.

(శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:— ఆ ఆరుగురు తప్ప తక్కినవాళ్లు పనికి రారు.

(శ్రీ ఎం. ఎఱ్. లక్ష్మినరసయ్య:—అవసరం లేదుకనుకనే 6 మంది పోయి నారు మిగతా వాళ్లు P. C. C. membersను పంపారు తరువాత, ఈ delimitation ఏ ప్రకారం ఉన్నాదో అదిఒక పెద్ద schemeగా, కుట్రగాతయారు చేసినారనే ఉద్దేశంతో రాజగోపాలనాయుడు గారు చెప్పారు నేను అప్పుడే చెప్పాను, ఇది scheme కాదు ఇది ఒక programme అని. ఒక programme వేసుకొని ఈ delimitation ఎట్లా చేయాలో నేనుచెప్పినట్లు మొట్ట మొదట కొన్ని eriteria పెట్టుకొని, తయారు చేసిందిగాని ఇందులో ఒక scheme గాని, ఒక కుట్రగాని పెట్టుకొని చేసినది కాదని చెపుతున్నాను. తరువాత వెంక

చేశ్వరరావు గారు. ఒక విషయం చెప్పినారు. దానికి నేను మొదలే చెప్పినాను, ఇంకా కొన్ని తెచ్చినారు మనకు కావలసినటువంటి కొన్ని అనుకూలాలు ఉండడానికని non-controvercial matters ఇప్పుడు మనము M. L. As. M. L. Cs, వేరే blocksలో Members కానివ్వండి, Blocks అన్నిటిలోను పాల్గొనడానికి హక్కు ఉన్నది. ఎక్కడైతే Member అవుతాడో ఆ Blocks standing Committeeలో పాల్గొనడానికి హక్కు లేదు. కనుక అందరికీ అనుకూలంగా ఉండేటట్లు కొన్ని amendments చేసినామని మనవి చేస్తున్నాను. తరువాత ఈ High Power Committee report ఏదైతే ఉన్నదో అది పూర్తిగా neglect చేశారని అన్నారు, neglect చేయలేదు చాలా items తీసుకొన్నాము. కాని వారు ఇచ్చినటువంటి సలహాకంటె కొన్ని Blocks ఎక్కువగా చేయబడినాయి. దానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఇంక కొంత areas తగ్గించి కొంత చిన్న Blocks చేయాలనే ఉద్దేశంతోనే ఒక 26, 27 Blocks re-organisation of Block headquarters విషయం చెప్పారు. ఈ Block ఎక్కువ చేశాము అంతకంటే ఏమీ ఎక్కువ చేయలేదు. వీరరాఘవులు గారు head quarters ఏదో ఇష్టం వచ్చినట్లు పడేశారని చెప్పారు, ఒకటే మనవి చేస్తున్నాను. మనము ఏదైన పెద్దగా re-organisation చేసేటప్పుడు, whole Stateను Blocksగా మార్చేటప్పుడు, అందులో శీఘ్రంగా, elections కాక పూర్వమే ఇవన్నీ చేయాలనే టటువంటి అభిప్రాయం పెట్టుకొని చేసేటప్పుడు ఇట్లాంటివి జరగడం సహజం అని మనవి చేస్తున్నాను. ఒకరు అంటారు ఈ head quarters ఎక్కడో cornerలో ఎందుకు పెట్టాలి, centreలో ఎందుకు పెట్టలేదని. కాని కొన్ని కొన్ని చోట్ల central placeలో తగిన సౌకర్యాలు ఉండవు. building ఉండవు, ఇవన్ని ఎన్నో considerations ఉన్నాయి. కాని ఇప్పుడు పెట్టినవి తాత్కాలికంగానే పెట్టినాము. మనకు ఒక headquarters కావాలి. అక్కడ election జరగాలి అని పెట్టినాను. కాని ఇప్పుడు ఒకటి నిర్ణయం చేశాము. సమయం వచ్చినప్పుడు సమితిలో వాళ్లు ఆలోచనచేసి వాళ్ల Block headquarters సరిగాలేదని, అది ఇంకొక చోటికి మారిస్తే బాగుంటుందని resolution చేసి పంపిస్తే తప్పకుండా దానిని reconsider చేస్తామని మాత్రం చెప్పుతున్నాను. తరువాత గోపాల కృష్ణయ్యగారు ఒక విషయం చెప్పారు. ఈ delimitation of blocks ఇదంత High Court హక్కులు తీసుకోవానికి చేశారని. మనము ఒకటి గమనించాలి మనకు సర్వ హక్కులు ఉన్నాయి. Cases ఉండనీ లేకపోనీ, ఇక్కడ మనము Law చేయడానికి మనకు సర్వహక్కులు ఉన్నాయని. దాని ప్రకారమే మనము చేశాముగాని ఎవరి హక్కులు గుంజు కోవాలని చేయలేదు.

వారు సత్తెనపల్లి Block విషయం చెప్పారు. ఏదో మా సత్తెనపల్లి బ్లాకును అక్కడనుంచి తీసివేశారు. అదిచేశారు. ఇది చేశారు అని చెప్పినారు. ఆ details నాకు తెలియదు. నేనుకొత్తగా వచ్చినాను. ఆ గ్రామాలన్నీ ఎక్కడెక్కడ ఉన్నాయో వాటి సంగతి నేను ఇంకా అవగాహన చేసుకోలేదు. బహుశ 2 మాసాలలో ఆ బ్లాకులో తిరిగితే ఏమైనా బోధపడుతుందేమో. ఏ మైనప్పటికి గోపాల కృష్ణయ్య గారికి ఏదో దెబ్బతీయాలని చేసినటువంటిది కాదు. దాని విషయంలో కొన్ని cases court లో ఉన్నాయి. కొన్ని courtలో ప్రపోసివేశారు. ఇవన్ని ఈ విధంగా జరగడం సహజమని చెప్పుతున్నాను. తరువాత రామచంద్రారెడ్డి ఈ existing staff గురించి చెప్పారు. ఇవన్ని చేస్తే ఈ staff విషయం ఏమి కావాలని. ఆ విషయం మేము ఆలోచిస్తున్నాము జూలై ఆఖరువరకు ఈ staffను ఈ విధంగానే పెట్టమని మా ఆఫీసర్సుకు నేను చెప్పినాను. నేను వచ్చిన తరువాత ఏదో లక్ష్మీనరసయ్య Minister రాగానే ఈ staffను తీసిపారేయండని అన్నాడని అపవాదు నాకు రావద్దు, ఎక్కడైనా ఈ staffను adjust చేయమని parent departmentలోనో, ఇంకెక్కడైనా గాని వారిని adjust చేయవలసిందని చెప్పినాను. ఆ విధంగా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. తరువాత రామచంద్రరెడ్డి గారు ఎన్నికలు సక్రమంగా జరుగలేదని అన్నారు. అందరు ఆ విధంగా మాట్లాడినారు, generalగా తరువాత M.L. Cs. విషయంలో, వాళ్లను ఎక్కడో dump చేస్తున్నారని అన్నారు, Territorial basis మీద ఎన్నికైన వారికైతే ఒక constituency అని ఉంటుంది. M. L. Asనుంచి ఎన్నుకోబడిన వారు M. L. Cs. ఎక్కడికి పోవాలి అనేటటువంటిది ఉన్నదని అందరిని తీసుకొని పోయి ఎక్కడో నల్గొండలోనో ఎక్కడో పెట్టారు. అధికారు విషయం అసలు వాళ్లే ఆడుగుతారు, మేము ఈ districtకు పోతామని ఆ విధంగానే ఇస్తున్నాము. ఇంతకంటె ఎక్కువ విషయాలేమీ లేవు. ఇంతటితో ముగిస్తున్నాను.

(శ్రీ డి. సీతారామయ్య:—అధ్యక్షా, మంత్రిగారు సెలవిస్తూయీ పంచాయతీ బోర్డు పంచాయితీ సమితి ఎన్నికల సందర్భములో ఆరుమంది మంత్రులు వివిధ జిల్లాలకు పోయాము మాపార్టీ తరుపున అని చెప్పారు. ఆ సందర్భంలో మంత్రులు ఆ పర్యటనలకు గవర్నమెంటు దగ్గరనుంచి T. A. Claim చేశారా అని అడుగుతున్నాను.

Mr. Speaker:—How can you say about it? Put a separate question.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— మంత్రులు జిల్లాలకు కేవలం దానికొరకే పోతారా ? —

Mr. Speaker:— After this first reading, we shall refer the Bill to the Regional Committee. After it is received from the Regional Committee, there will be full scope for discussion again. We will refer it to the Regional Committee. Nothing is going to be decided or finalised now.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— Regional Committee నుంచి తిరిగివచ్చిన తరువాత 2½ hours allot చేయడం జరిగింది. కాబట్టి అప్పుడు అవకాశాలు ఉంటాయని అనుకోవడమే.....

మిస్టర్ స్పీకర్:— బహుశా ఆ 2½ hours అంతా మీరే మాట్లాడవచ్చు, వారెవరూ మాట్లాడరేమో ?

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— వారికి అంతా అనుకూలంగా జరిగిపోయింది. కాబట్టి వాళ్లు మాట్లాడవలసిన పనిలేదనా !

మిస్టర్ స్పీకర్:— Time ఉంటే, వాళ్లుకూడా మాట్లాడవచ్చు. కాని Time ఉండదేమో, కాబట్టి ఎక్కువ మంది కావాలంటే మీరే మాట్లాడవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— వారికి ఏవైనా అనుకూలంగా ఉన్నట్లయితే వాటిని మార్పించ దలచుకొన్నప్పుడు, వాటిమీద వారు మాట్లాడుతారు.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 be read a first time".

The motion was adopted.

Sri M. N. Lakshminarsiah : Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964, be referred to the Regional Committee for consideration and report."

Mr. Speaker :— Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964, be referred to the Regiona Committee for consideration and report".

The motion was adopted and the Bill was referred to the Regional Committee for consideration and report

Mr. Speaker: We shall now take up the Andhra Pradesh Municipalities Bill, 1964 (as reported by the Regional Committee).

The Andhra Pradesh Municipalities Bill, 1964.
(As Reported by the Regional Committee)

Mr. Speaker:—I am to announce to the Houss that the latest hour for the Receipt of amendments to the Andhra Pradesh Municipalities Bill 1964, as reported by the Regional Committee, is 11-00 A. M. on 8—7—1964, i. e., tomorrow.

(శ్రీ ఎ. విశ్వేశ్వరరావు:— 390 clauses ఉన్నటువంటి బిల్లు ఇది. వీట న్నింటికి amendments రేపు 11-00 గంటలకు, amendments ఇవ్వాలంటే చాలా కష్టము, కాబట్టి రేపు కొన్ని, తరువాత మళ్లీ కొన్ని ఈ విధంగా తీసు కోంటె బాగుంటుంది. లేకపోతే ఎల్లుండి ఉదయంవరకు మీరు time ఇస్తే బాగుంటుంది. ఒకేసారి రేపే అన్నీ ఇవ్వాలంటే చాలాకష్టము.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— పంచాయితీ సమితి elections జరుగ బోతున్నాయి. Non-transferable votes కు సంబంధించిన rules ఇంతవరకు రాలేదు. ఆ Rules మనకు తెలియకపోతే 18 తారీఖున next month, election జరుపుతున్నారంటె, మరి అవి ఎప్పుడు ఇస్తారని.

మిస్టర్ స్పీకర్:— అది అయిపోయింది. We have now taken Municipalities Bill. You can speak to him about it privately afterwards.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— సరే అది అయిపోయింది. ఇప్పుడు ఈ మునిసిపాలిటీ బిల్లులో, దాదాపు 400 clauses ఉన్నాయి. పార్లమెంటులో ఒక సాంప్రదాయం ఉన్నది. ఈ amendments కొన్ని stages గా కొన్ని instalments గా ఇవ్వవచ్చు కొన్ని మొట్టమొదట ఇచ్చి, మరల next stage వచ్చేటప్పటికి, దానికి కావలసిన amendments ఇవ్వడం, ఈ విధంగాచేసే సాంప్రదాయము అక్కడే పార్లమెంటులో ఉన్నది. కనుక, కనీసం అది precedent గా తీసుకొని దీని విషయంలోకూడా మనము ఆ విధముగా చేయవచ్చును, ఇది పెద్ద bulky volume రేపు సాయంత్రంవరకు చదవడానికే, సరిపోతుంది. కనుక వంద clauses వరకు amendments రేపుఇచ్చి; తరువాత వంద clausesకు ఈవిధంగా తీసుకొంటే బాగుంటుంది.

Mr. Speaker:— Amendments కు time రేపు 11.00 గంటలవరకు అన్నాము. అంతవరకు సరిపోతుందని అనుకొంటాను. If you want some more time we shall extend it upto 5-00 p. m. tomorrow.

Sri K. V. Narayana Reddy:— Just now we received news that the High Court has passed judgment that the Government has no jurisdication to delimit the samithis etc. In view of this, what is going to be the action of the Government ?

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అదివేరు. గవర్నమెంటు ఏమి చర్యతీసుకొంటారో అది వారే చెప్పుతారు. ఇప్పుడు ఈ Municipalities Bill కు సంబంధించినంతవరకు రేపు 11 గంటలకు amendments ఇవ్వాలంటే చాలా కష్టం. రేపు మధ్యాహ్నం sessionఉన్నది. అందువల్ల వాటిని ఎల్లుండి మధ్యాహ్నం fix చేసివట్లయితే, వీలైనా సాధ్యంఅవుతుంది. ఎందుకంటె 400 clausesకు amendments వ్రాయడం చాలా కష్టంగా ఉంటుంది.

Mr. Speaker:— నాకొక practical dilficulty ఉన్నది. ఏమిటంటే, ఈరోజు, రేపు general discussion ఎల్లుండి ఉదయంనుంచి clause by clause discussion కనుక రేపు evening వరకు మీకు amendments కు time ఇస్తే ఎల్లుండికి అవన్ని తయారు చేసేదానికి office కు time ఉండదు.

Anyhow, we will do one thing ; we shall fix it at 5 p.m. tomorrow evening (8-7-1964).

Now the Minister for Municipal Administration will move the motion for Second Reading of the Bill.

Minister for Municipal Administration (Sri A.Venkataramayya) : Sir, I beg to move :

" That the Andhra Pradesh Municipalities Bill, 1964 (as reported by the Regional Committee) be read a second time".

Mr. Speaker: Motion moved.

శ్రీ ఎ. వర్ధోశ్వరరావు:—అధ్యక్షా, ఈ బిల్లు తెలంగాణా రీజియనల్ కమిటీ వారి వద్దకువెళ్ళి వారి పరిశీలనపొంది మళ్ళీ తిరిగివచ్చింది గతసారి ఈ బిల్లుమీద ఇక్కడ చర్చ జరిగిన తరువాత దానిదృష్ట్యా తెలంగాణా రీజియనల్ కమిటీవారు తప్పనిసరిగా కొన్ని ప్రధానమైన మార్పులు చేయడానికి అవకాశం ఉన్నదనే అభిప్రాయం కలిగింది. కాని ఇదిచూస్తే మార్పులు కొన్ని చేశారుగాని, ప్రధాన మార్పులు తేలేదు. అక్కడ వ్యవధికూడ తక్కువగా ఉన్నట్లు కనబడుతోంది. ఇందులో యమ్. యల్ ఏ. లకు సంబంధించి ఒకమార్పు చేశారు. మొదట బిల్లులో ఉన్నది ఏమంటే — యమ్. యల్. ఏ. లు ex-officio members of the council గా ఉన్నపుడు ఆ యా మ్యునిసిపల్ ఎలెక్టొరల్ రోల్సులో వారిపేర్లు ఉంటే వారు ex-officio member గా ఉంటారు. కాని రీజియనల్ కమిటీ సూచించిన ప్రకారం ఒక కౌన్సిల్‌లో మాత్రమే full fledged members గా ఉండి, మిగతా కౌన్సిల్సులో వోటింగ్ లేకుండా ఉంటారు. అంటే ఒక యమ్. యల్ ఏ. వివిధోజక వర్గంలో, ఒకటికంటే ఎక్కువ మ్యునిసిపాలిటీస్ ఉంటే వాటిల్లోకూడ మెంబరు అవుతాడన్నమాట. మిమతులలో ex-officio member అయితే అవవచ్చును; పరిషత్తులో ఉండవచ్చును; మ్యునిసిపాలిటీలో

కూడ ఉండవచ్చును, మొత్తంమీద ఈ సభ్యత్వం చూస్తే రకరకాల స్థాయిల్లో రకరకాలచోట్ల అనేక హోదాలక్రింద తయారు అవుతూవస్తుంది. మొదటి బిల్లులో చాల ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నదనుకున్నప్పుడు ఇప్పుడు అంతకంటె ఇబ్బందికరమైన పరిస్థితి తెచ్చిపెట్టారు. మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలనేది తెలంగాణా రీజియనల్ కమిటీవారు సూచించారు. చాల సంతోషమైన విషయం. కాని at least two seats for women — అన్నారు. ఎందుచేత అంత తక్కువ రిజర్వేషన్ కావాలని కోరారో అర్థం కావడంలేదు. వారి జవాబా రాజకీయాలలో వారి ఆసక్తి, అభిరుచి, చూపినప్పుడు న్యాయంగా ఎక్కువ representation కావలసి యుంటుంది. ఎందుచేతనో బంతిలో తక్కువగాఉంది. 1956 హైదరాబాదు చట్టంలో ఉన్న లేను ప్లానింగు రూల్సు ఈ బిల్లు cover చేయుట లేదు గనుక ఇప్పుడు ఆ రూల్సు మివోయింపు వారు కోరుతున్నారు. అంటే integrated Bill వచ్చినా town planning building rules వారికి అమలు జరిగవని కనిపిస్తోంది. ఆ మేరకు ఈ చట్టం పరిపూర్ణ జరుగుట లేదు. లన్ని క్లాజులు apply అవుతాయిగాని బిల్డింగ్ రూల్సు కావని కన బడుతోంది ఈ బిల్డింగు రూల్సులో క్రమాపకర విషయాలుఉన్నాయి. ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు తిరిగివచ్చినవారు ఆఫీసర్సు, తమ విజ్ఞానాన్ని అక్కడ పెంచుకొని, అదేవిధంగా ఏ లండను మహానగరమో, చికాగో, మరొకటి ఇక్కడ సృష్టించడానికి ఉద్దేశించి పకడ్బందీ రూల్సు పెట్టారు. అవి ఇక్కడ ఆచరణ జరగడంకష్టం అందుచేత ఈ బిల్లుకు సంబంధించి, బిల్డింగ్ రూల్సు జాగ్రత్తగా పరిశీలించి పొందుపరచాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఇంకా కొన్ని సవరణలు సూచించారు. కొంతవరకు అవి యోగ్యముగా ఉన్నా కొన్ని పరిపాలనకు సంబంధించి, నిర్వహణకు సంబంధించిఉన్నవి. వీళ్ళ విషయంలో — ఆనరోరియమ్ చైరమన్‌కు సభ్యులకు ఇచ్చే విషయం సూచించారు. కొన్ని ఇబ్బందికర పరిస్థితులు తొలగించడానికి వీలుగా ఉన్నది. ఆ మేరకు వీటిని ప్రశంసించ వచ్చును. అయితే ఏ పెన్సిలిన్ లాంటిదో ఇచ్చి వారిముందు ఉన్న బిల్లులో లోపాలు తగ్గించడానికి బదులు, పార్టీవారు ఇచ్చిన మార్పియా పని చేయుటవల్ల ప్రధానమైన మార్పులు లేకుండా పోయినవి. అది చాలా అశాభంగం కలిగించింది. మొత్తంమీద చూస్తే ఈ బిల్లు అంతకుముందు ఏ స్థితిలో ఉన్నదో ఇంచుమించు ఆ దే స్థితిలో ఇప్పుడు కూడ కనబడుతోంది. ప్రభుత్వం వీమి అమెండుమెంట్స్ తెస్తుందో తెలియదు. కొంత వరకు మంచి అమెండ్ మెంట్స్ రావడానికి అవకాశం ఉన్నదని భావించవచ్చును.

అయితే ఆక్ట్రాయిపన్ను తీసేసినందుకు, తరువాత ఆనరోరియం గాని, అలవెన్సు గాని, కన్వేయన్సు అలవెన్సు వేరుతో ఒకటిని సృష్టించినందుకు, ఇంకాకొన్ని కొన్నిమార్పులు తెచ్చినందుకు మంత్రిగారిని అభినందించక తప్పదు. ఇంత పెద్ద బృహత్ చట్టాన్ని తీసుకురావడంలో ఆఫీసర్సు చాల శ్రమపడ్డారు, రాత్రిం బవళ్లు నిద్రకూడా లేకుండ పనిచేసి తక్కువ కాలంలో తయారుచేసినందుకు వారిని కూడ అభినందించక తప్పదు. ఇంత చర్చ జరిగిన తరువాత ఇంకా కొన్ని మార్పులు వస్తాయని ఆశించాము. కాని ఏమీ కనబడుటలేదు. ఈ బిల్లుయొక్క objects and reasons లో చెప్పినట్లు ప్రజాస్వామ్యాన్ని, లేక ఈ ప్రజాతంత్ర వికేంద్రీకరణాన్ని, అధికార వికేంద్రీకరణాన్ని ఎంతవరకు అవలంబిస్తున్నాము, ఎంతవరకు ఆచరణలో పెట్టుతున్నాము ?—అనే ప్రధానఅంశం మిగిలిపోయింది. తెలంగాణా రీజయనల్ కమిటీవారి దృష్ట్యా చూసినా, అదిఒక పెద్ద question mark గా ఉన్నది. ఇందులో కొన్ని మార్పులు చేశామన్నప్పుడు — ఇంటి లోపల ఒకచోటనుంచి మరొకచోటకు పంచుకొనుట సరిపోయిందితప్ప — ప్రజా ప్రతినిధులకు ఎక్కువ అధికారాలు దఖలు పర్చడం transferచేయడం జరగలేదు. అది జరిగిననాడు ప్రజాస్వామ్యంగాని స్థానికస్వపరిపాలనగాని మనదేశంలో బాగా వర్ధిల్లుతుంది. అది ఈ బిల్లులో కనబడుటలేదు. ఎక్కువ సెంట్రలైజేషన్ కన బడుతోంది, ఒక ప్రొవిజో పెట్టడం, లేక మరొక తోక తగిలించడం చూస్తే— ఒక చేతితో ఇచ్చినదానిని రెండవ చేతితో లాగుకొన్నట్లున్నది అందుచేత ప్రజాస్వా మిక అధికార వికేంద్రీకరణ ఎక్కడా కనబడుటలేదు పాతకాలంలో పరాయి ప్రభుత్వం ఆ విధంగా చేశారంటే అర్థంఉన్నది. వారు చేసినదానిలో మంచి లక్ష్యాలను అభిప్రాయాలను పొందుపరచిచేశారు. అది 100 సంవత్సరాలైనది; సెంచెనరీ సెలెబ్రేషన్సు చేయాల్సిన అవసరం ఉన్నట్లు కనబడుతుంది. ఈ 100 సంవత్సరాల పరిపాలనా అనుభవంలో మనం ఎంతో నేర్చుకున్నాము, మన ప్రక్క రాష్ట్రాల్లో చట్టాలు ఉన్నవి. వారికి ఎన్నో నివేదికలు ఉన్నవి. అవన్నీ స్టడీచేసి ఆవిజ్ఞానాన్ని ఎంతవరకు ఇందులో పొందుపరచాము అంటే అదిశూన్యం. అనేక experiments జరిగాయి, ఫలితాలు వచ్చాయి. కాని వాటినన్నింటినీ దీనిలో పొందు పరచటానికి, ఇప్పుడు అవకాశంవచ్చినా చేయలేక పోతున్నాము. ఏమైనప్పటికీ ఇంకా మార్పులకు అవకాశంఉన్నదే. ఈ ప్రజాస్వామ్యానికి సంబం ధించినంతవరకు, స్థానిక స్వపరిపాలనా తత్వానికిసంబంధించినంతవరకు, ఈ మ్యూని సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు — వీరు కొంతకాలం ఒక మ్యూనిసిపాలిటీకి చైర్మన్‌గాకూడ ఉన్నారు గనుక — ఆ ప్రతిష్ఠ గొప్పతనం వారికి దక్కాలి.

మంత్రిగారివి ఆంధ్రరిప్పన్ అని పిలిచే అవకాశం కలగాలని నేను అనుకొంటున్నాను. ఇండియాలో రిప్పన్ ఫాదర్ ఆఫ్ ది లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌గా గుర్తింపబడి ఉన్నాడు వారిని ఆంధ్ర రిప్పన్ అని పిలుచుకొనే అవకాశం కాంగ్రెస్ పార్టీ సభ్యులైన, కాంగ్రెస్‌వైన ఉంటుంది. కాని, ఇప్పుడు ఉన్న బిల్లును చూసినట్లయితే వారిని ఆ పేరుపెట్టి పిలవాలనే కుతూహలం ఉన్నప్పటికీ, ఆ అవకాశం కనుపించకుండా పోతున్నది. ప్రభుత్వం తరపున యీ బిల్లులో కొన్ని మార్పులు వస్తాయని నేను అనుకొంటున్నాను. 1880 వరకు యీ స్థానిక సంస్థల మునిసిపల్ కౌన్సిల్స్ చరిత్ర చూసినపుడు వాటిలో ప్రజాప్రతినిధులకు రకరకాల అధికారాలు సంక్రమించినట్లు మనకు తెలుస్తుంది. మొదట్లో శేక పోయినప్పటికీ, తరువాత నామినేషన్స్ తక్కువై, ప్రజాప్రతినిధులసంఖ్య ఎక్కువై, అఫీషియల్‌డమ్ తగ్గి ప్రజలకు కొంతవరకు అధికారాలు దక్కాయి. 1930 వాటికి కొంతవరకు సంతృప్తికరంగా ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా మునిసిపల్ చట్టం తయారైనది. అయితే 30, 33 ప్రాంతంలో మునిసిపల్ చట్టంలో పెద్ద మార్పు వచ్చింది. అది ప్రజాస్వామిక తత్వానికి స్థానిక పరిపాలనా తత్వానికి ఒక పెద్ద ప్రశ్న. ఆనాడు జస్టిస్ పార్టీవారు అధికారంలో ఉండేవారు; వారి ప్రాబల్యము ఎక్కువ. కాంగ్రెస్ పార్టీ చాలా తక్కువ స్థాయిలో ఉండేది. తర్వాత జాతీయ ఉద్యమంవల్ల, ఇతర ప్రజాకార్యక్రమాలవల్ల కాంగ్రెస్ పార్టీవారు హెచ్చుగా ఈనేక మునిసిపాలిటీస్‌లోకి రావటం సంభవించింది. వారు వచ్చిన తర్వాత ఏమి ఆఘాయిత్యాలు చేస్తారో అనే భయంచేత, ఆ మునిసిపల్ చట్టాన్ని కట్టుదిట్టం చేసి—1933 వాటికి కమీషనర్స్‌ను దిగుమతిచేసి అధికారాలన్నీ కమీషనర్‌కు ఇచ్చారు. 1920 చట్టంలో ప్రజా ప్రతినిధులకు అధికారం ఉన్నది. ప్రజా ప్రతినిధులచేత ఎన్నుకోబడిన చైర్‌మన్‌కు సర్వాధికారాలు ఉన్నవి. మునిసిపల్ పరిపాలనా నిర్వహణ, పనుల నిర్వహణకు సంబంధించి చక్కని అధికారాలు చైర్‌మన్‌కు ఇస్తూ ఆ చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నవి. ఈ నాడు, స్వరాజ్యం వచ్చిన తర్వాత, ప్రజాస్వామ్యం వర్థిల్లిన తర్వాత మనం యీ బిల్లులో ప్రొవిజన్స్ పర్వాటుచేసే విషయంలో చాలా వెనక్కుపోవటం విచారించతగ్గ విషయము. ఆ నాడు ఉన్న అధికారాలు యీనాడు చైర్‌మన్‌కుగాని, కౌన్సిల్‌కు కాని లేకుండా పోయాయి. ఈ నాడు కొన్ని మార్పులు తీసుకువచ్చినప్పటికీ, 1920 చట్టానికి మించి మనం చేసిందిలేదు. ఎందుకంటె, సెంట్రలైజ్డ్‌యాక్టు తీసుకు వస్తున్నాము. దానిలో ప్రజా ప్రతినిధులయొక్క అధికారాలను కుచించటం, కుదించటం జరిగింది. ఆ నాడు చైర్‌మన్ సర్వాధికారిగా ఉన్నాడు 33 వ

సంవత్సరం వచ్చేటప్పటికి – కమీషనర్ సర్వాధికారిగా ఉన్నాడు కాని, యీ బిల్లు చూసినపుడు ఇదివరకు మునిసిపల్ కమీషనర్ ఏ అధికారాలు నిర్వహిస్తూవచ్చారో, ఆఅధికారాలలో ఒక్క ఎంక్రోచ్‌మెంట్ విషయం, పన్నుల విషయం మాత్రం వారికి అప్పగించారు. మిగతా అధికారాలు ఎగ్జిక్యూటివ్ కమిటీకి, కౌన్సిల్‌కు అప్పగించారు. ఇది కొత్తగా రాష్ట్రీప్రభుత్వం ప్రజాప్రతినిధులకు దఖలుపరచిన అధికారం మాత్రం కాదు. ఆ ఇంటిలోపల ఒకరి అధికారాలు ఒకరికి సబ్‌మిట్ చేయటం తప్ప, డైరక్ట్‌గా ప్రభుత్వం తనయొక్క అధికారాన్ని లిమిట్ చేసుకోవటంగాని, ఇంకొకరికి దఖలు పరచటంగాని జరగలేదు. అందువల్ల ఇందులో ప్రజాస్వామ్య తత్వం జీర్ణించకుండా ఉన్నదని అనవలసివస్తుంది. ఇందులో గవర్నమెంట్‌కు సర్వాధికారాలు ఉన్నట్లు కనుపిస్తున్నది. ఒక ఏరియాను మునిసిపాలిటీగా డిక్లేర్ చేసే విషయం, వార్డ్స్ సృష్టించే విషయం దగ్గర నుండి పన్నులు విధించే విషయందాకా – ప్రతి అంశములోను కంట్రోలింగ్ అథారిటీ రాష్ట్రీప్రభుత్వం తీసుకొంటున్నది. ఎప్పుడో 80 సంవత్సరాలవాడు కూడ ప్రభుత్వం ఒక భూభాగాన్ని మునిసిపాలిటీగా నోటిఫికేషన్ చేయదలచుకొన్నప్పుడు—ఆ భాగాన్ని మునిసిపాలిటీగా ఏర్పాటు చేయాలా, అక్కరలేదా, అన్న విషయం డైరక్ట్‌గా ప్రజలను అడిగేవారు. బ్రిటీష్ ప్రభుత్వం ఇక్కడ ఉన్న రోజుల్లో అప్పటి అధికారులు స్థానిక ప్రజలను అడిగేవారు. మేము యీ మునిసిపాలిటీని నిర్మించదలచుకొన్నాము, మీ అభిప్రాయం ఏమిటి అని అడిగేవారు. అంతేకాదు, టు థర్డ్ ప్రజలు అంగీకరించినప్పుడే వారు మునిసిపాలిటీస్‌గా చేశారు అని మన చరిత్రకారులు వ్రాశారు. కాని ఇవాళ మొట్టమొదట గవర్నమెంట్ యే డిక్లరేషన్ చేస్తుంది, ఫలానా భాగాన్ని మేము మునిసిపాలిటీగా సృష్టిస్తున్నాము, ఆ పైన మీకు అబ్‌జక్షన్స్ ఉంటే చెప్పుకోండి అని. అబ్‌జక్షన్స్ విన్న తర్వాత ఇంతమంది మొదట వారు అనుకొన్న దానిపై ఫైనలైజ్ చేస్తారు. మునిసిపాలిటీస్‌ను సృష్టించటంలో ప్రధానమైన అధికారం ప్రభుత్వం తీసుకొంది. స్థానిక ప్రజలకు అందులో ప్రమేయంలేదు. ఈ నాడు మునిసిపాలిటీస్ పుట్టీరీపును చాలామంది వ్యతిరేకిస్తున్నారు. దానికి ఒక క్రయిటీరియా లేదు. బేసిస్ లేదు. గ్రామీణ జనులు ఎగ్రికల్చర్ ప్రధానవృత్తిగాగల ప్రజలు ఉన్న ప్రాంతాలను పంచాయితీలుగా ఉంచి, గ్రామీణేతర వృత్తులు, నాన్ ఎగ్రికల్చర్ వృత్తులు ఉన్నవారి జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను మునిసిపాలిటీస్‌గా చేయడం సబబుగా ఉంటుంది. ఈ నాడు మునిసిపాలిటీస్‌లో గ్రామాలస్థితి చూసినప్పుడు యీ పంచాయతీరాజ్యం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రజలకు ఏకరకంగా భావంతో,

ప్రభుత్వం డబ్బు ఇస్తున్నది. అది గ్రాంట్ రూపంలో ఇవ్వవచ్చును. తలకు ఇన్ని రు.ల చొప్పున అని ఇవ్వవచ్చును. నూతుల కొరకు డబ్బు ఇస్తున్నది. అనేక పద్ధతులు గ్రామాలకు చేస్తున్నది. ఆ ప్రాంతాలను కలిపి ఒక పట్టణంగా చేసి మునిసిపాలిటీని ఏర్పాటు చేస్తే, అక్కడి ప్రజలు ఏమి కాపుకొంటారు? మునిసిపాలిటీస్‌కు ప్రభుత్వం ఏమి సహాయం చేస్తున్నది? పూర్వం ఇచ్చే గ్రాంట్సు ఇస్తున్నదా? పూర్వం ఇచ్చే ఆర్థిక సహాయం చేస్తున్నదా? అంటే అదేమీ ఇప్పుడు చేయడంలేదు. అదనంగా పన్నుభారం పెరచడం మాత్రం జరుగుతున్నది. కొన్నికొన్ని గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా చేయదలచుకొన్నప్పుడు, చేయమంటారా, అక్కరలేదా అని అక్కడి ప్రజలను అడగవలసిన బాధ్యత పూర్వంకంటె ఇప్పుడు ప్రభుత్వంపైన ఎక్కువ ఉన్నది. వ్యవసాయ వృత్తులమీద పెచ్చు ప్రజలు ఆధారపడిన ప్రాంతాలలో మునిసిపాలిటీస్ సృష్టించడం అంత మంచిదికాదు. గ్రామీణేతర వృత్తులు కలిగినవారు జనాభాలో నగణ్యంకంటె పెచ్చు ఉన్నప్రాంతాలను పట్టణాలుగా భావించి,అక్కడ మునిసిపాలిటీస్‌ను సృష్టిస్తే బాగుంటుంది. అటువంటి పరిస్థితులు యీ బిల్లులో లేకపోవటంవల్ల ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు ఇష్టమైన గ్రామాలను కలపవచ్చును. తమకు ఇష్టంలేనివి తీసివేయవచ్చును. ఇందులో విచిత్రమైన పరిస్థితి ఉన్నది. కొన్ని కొన్ని గ్రామాలు కలిపి ఒక మునిసిపాలిటీని చేయవచ్చును. అది చేసినందువల్ల ఫలం లేదు. ఒక ప్రాంతానికి అర్బన్ రూపంవచ్చి, గ్రామీణ రూపం తగ్గినపుడు ఆ ప్రాంతాన్ని మునిసిపాలిటీగా చేస్తారు. మునిసిపాలిటీ డెవలప్ అయినకొద్దీ, చుట్టుప్రక్కల గ్రామాల భూభాగంకూడ అందులో కలవటానికి అవకాశం ఉంటుంది. అంతవరకు బాగానేఉంది. అది మొట్టమొదట బిల్లులో పెట్టారు. దీనికి ప్రాస్ అండ్ కాన్స్ తెలుసుకొని డిపార్టుమెంట్‌వారు ఆ గ్రామాలను కలపటానికి ఆ క్లాజు ఏర్పాటు చేశారు. డిపార్టుమెంట్‌వారి అభిప్రాయం సవ్యంగానే ఉంది. తరువాత జరిగింది ఏమిటంటే — ఎప్పుడైతే వారు తమకు తోచినపుడు, అవసరమని భావించినపుడు మునిసిపాలిటీలో ఉన్నటువంటి భాగాలనుకూడ విడగొట్టటానికి అవకాశం యీ బిల్లులో ఏర్పాటు చేశారు. అది ఎంతవరకు మంచిది? సాధారణంగా మునిసిపాలిటీలో గ్రామాలు కలపటానికి అవకాశం ఉందిగాని, మునిసిపాలిటీలను డినోటిఫైచేసే అవకాశం లేదు. పూర్వం చట్టంలో గవర్నమెంట్‌కు కలపటానికి అధికారం ఉంది, విడగొట్టటానికి అధికారం ఉంది. ఆ పాటి పరిస్థితులలో ఆ క్లాజు పెట్టుకొన్నారు. కాని యీ పాటి పరిస్థితి పోయినపుడు, ఆ క్లాజుయొక్క అవసరం ఉండదు. ఎప్పటికైనా

కలపటానికి అవకాశం ఉండాలి తప్ప విడగొట్టటానికి అవకాశం ఉండకూడదు. మునిసిపాలిటీస్ డిసింటిగ్రేట్ చేసే యీ క్లాజు అంత సమంజసంగా లేదు. ఆసవరణ కూడ మనం చేయవలసిఉంది. వార్డుల విభజనఉంది. నేను పాడిందే పాటగా పాడుతున్నావారు వినిందే పినడం జరుగుతున్నదితప్ప ఫలితం మాత్రం కనబడటం లేదు. ఇంత జనాభా ఉండాలని నిమిత్తం లేకుండా మునిలిపాలిటీని నిర్మించే అధికారం గవర్నమెంట్‌కు ఉన్నది. మన పంచాయితీ యాక్టులో కూడ ఇట్లాగే కనబడుతున్నది. 150 వోటర్స్‌తో ఒక పంచాయితీ ఉంది. 800 జనాభా ఉన్న ప్రాంతాన్ని పంచాయితీగా సృష్టించారంటే, ప్రభుత్వం తన అధికారాన్ని ఎంత చక్కగా వినియోగిస్తున్నదో చూడండి. 150 వోటర్స్ ఉన్న పంచాయితీలో ఎంత ఆదాయం వస్తుంది? ఆ భూభాగము ఎంతో ఆలోచించినట్లయితే — అటువంటి అవకాశం యీ బిల్లులో కూడ లేకపోలేదు ఇదే సందర్భంలో వార్డుల విషయం వచ్చినప్పుడు స్పష్టంగా అనేక ఉదాహరణలు చెప్పటంజరిగింది. ఈ నాడు మన మునిసిపల్ శాఖ మంత్రిగారు స్వయంగా చూసినట్లయితే ఏలూరు, రాజమండ్రి, గుంటూరు మొదలైన చోట్ల wards విభజనలో చాల అన్యాయం జరిగినట్లు కవ్పిస్తుంది. అన్యాయంగా జరిగిన విభజనను మేము న్యాయం చేయమా మేము తిరిగి విభజించమా, న్యాయం మాకు తెలియదా అని మంత్రిగారు అనవచ్చును. కాని యింతవరకు ఏమిచేస్తున్నారు అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎప్పుడైతే అన్యాయానికి చట్టములో అవకాశం ఏర్పడుతుందో, అది ఈ ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా పార్టీతత్వం జీర్ణించి ఉన్న ప్రదేశాలలో అవసరం వచ్చి నప్పుడల్లా మొత్తంమీద అనుకూలంగా చేసుకోడానికి అవకాశాలు ఉంటాయి. అందుకోసం అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉన్నప్పుడల్లా దానిని limit చేయకపోయినట్లయితే restraintమనం అయినా పెట్టుకోక పోయినట్లయితే ఎక్కడికక్కడ పోవడానికి అవకాశంఉన్నది. పంచాయితీల విషయంలో చెన్నా రెడ్డిగారు చాల జాగ్రత్త వహించే ఆ గ్రామాలకు కొంత వ్యాయం కలుగ జేశారు. పట్టణాల విషయంలో ఈ మునిసిపల్ పరిపాలన మంత్రిగారికి ఆ దృష్టి ఎందుకులేదో నాకు అర్థం కావడంలేదు. పంచాయితీ చట్టంలో ఒకటి చెప్పారు. ఆ wards ఆన్నిటికి కూడ దృష్టిలో పెట్టుకోవాలి ఆ జనాభా నంతటను దృష్టిలో పెట్టుకోవాలి Wardsను విభజించినప్పుడు జనాభాను దృష్టిలో పెట్టుకొని విభజించి ఒక్కొక్క seat ఒక్కొక్క ward కు కేటాయించాలని clauseలో స్పష్టంగా చక్కగా ఉన్నది. చేదువుకొన్న వాళ్లు ఉండేది. urban area ఉండేది. intelligentia ఉండేది.

ఇక్కడ మాత్రం ఆ చక్కని ఉదాహరణ గాని, ఆ చక్కని అంశంగాని లేకుండా చేసి పారేశారు Wards విభజనలో ఒక Wardలో 1000 మంది ఉండవచ్చు, ఒక wardలో 5 వేలు ఉండవచ్చు. 4 వేలు ఉండవచ్చు దీనివల్ల కష్టంలేదు, యి బ్బందిలేదు. బాధలేదు. మునిసిపల్ కౌన్సిల్‌ను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మునిసిపల్ కౌన్సిల్‌ను వారు రద్దుచేయవచ్చు chairmanను తీసివేయవచ్చు Vice chairmanను తీసివేయవచ్చు Executive Committeeని రద్దుచేయవచ్చు. ఏదైనా ఒక తీర్మానమును మునిసిపాలిటి చేసినట్లయితే ఆ తీర్మానం రద్దు చేయవచ్చు అన్నిటికి కూడ సర్వాధికారాలు దానిలో ఉంటున్నాయి. అయితే ఈ అధికారాలు చెలాయించేటప్పుడు మీ అభిప్రాయం ఏమిటి అని అడగవచ్చు అభిప్రాయం అడగడమే తప్ప substandtialగా దానిలో ఉపయోగం చాల తక్కువ అందువలన ప్రభుత్వం తన అధికారాన్ని కొంత limit చట్టరీత్యా చేసుకోకపోయినట్లయితే సాధారణంగా ఎక్కువ అధికారం చేతిలో ఉన్నప్పుడు ఎక్కువగా corrupt అవడం దానిని మరొక రకంగా ఉపయోగించడానికి అవకాశాలు ఏర్పడతాయి అందుచేత కొంత limit చేసుకోవడం చాలమంచిది అవుతుంది వీరి పైన ప్రభుత్వంతోపాటు జిల్లా కలెక్టరు కూడ ఉంటాడు జిల్లా headquartersలో ఆయన అధికారం అది ఒక miniature government అన్నమాట. వీరితో పాటు వారు కూడ కౌన్సిల్ మీద స్వారీ చేస్తూ ఉంటారు ఎక్కడ చూద్దామన్నా ఏస్థాయిలో చూద్దామన్నా మునిసిపాలిటీలమీద శతకోటిఆఫీసర్లు శతకోటి Inspecting Officers తయారు అవుతున్నాలు. ఇవన్నీ చూసినప్పుడు ఈ ప్రజా స్వామ్యం ఎట్లా అభివృద్ధి చెందుతుందా? ప్రజా ప్రతినిధులు తమ యొక్క అధికారాన్ని గాని తమ యొక్క అభిప్రాయాన్ని ఏ విధంగా exercise చేయగలుగుతారా అనే ప్రశ్న కూడ ఉదయిస్తూ ఉంటుంది M. L. A ల విషయం ఇందాకే మీ దృష్టికి తీసుకువచ్చాను మరొకసారి ఆ విషయన్నే చెప్పదలుచుకొన్నాను. M. L. A.లు తమయొక్క బాధ్యతలు తమయొక్క కార్యకలాపములు తమ నియోజక వర్గంలో చేసుకోడానికి సమయం సరిపోదు ఆటువంటప్పుడు వారికి పరిషత్‌లలోను సమితులలోను యింకా ఆ నియోజక వర్గంలో ఉన్న అన్ని మునిసిపాలిటీలలోను సభ్యత్వం యిచ్చినట్లయితే వారు ఏమీ చేయలేరనేది స్పష్టం ఏదైన తమనియోజక వర్గానికి చేయదలచుకున్నట్లయితే వారు వెళ్లో ఆ మునిసిపాలిటీలను ఆడగవచ్చును. ఆది నిర్వహించుకోవచ్చును గాని వీరందరిని తీసుకు వెళ్లి అక్కడ పెట్టడం న్యాయం కాదు దీనికి కూడ ఒక ఆధారం గాని ఒక basisగాని ఏమీలేదు, ఒక నియోజక వర్గం నుంచి ఎన్నుకోబడ్డ పెద్దమనిషిని

మరొక చోటకు తీసుకువెళ్ళి ఆ నియోజకవర్గం ప్రజలకు యిష్టం లేకపోయినా వీరిని తీసుకువెళ్ళి అక్కడ impose చేయడం అనేది సూత్ర ప్రాయంగా చూసినా కూడ తప్పు. అసెంబ్లీ నియోజక వర్గానికి ఎన్నుకోబడ్డ పెద్దమనిషిని తీసుకువెళ్ళి 1000 మందో 1500 మందో కలిసి ఎన్నుకోడానికి అవకాశం ఉన్న ఒక స్థలంలో వాళ్ళ హక్కు కలిగిన memberతో పాటు ఆయనను super impose చేయడం అనేది సూత్ర రీత్యా కూడ మంచిది కాదు. Alderman విషయం వచ్చినది. ఇది చాల పాత విషయం బాదాపు 30,40 సంవత్సరముల నాటి విషయం ఆనాడు అది ఆవసరము కావచ్చు. ముఖ్యంగా మద్రాసును దృష్టిలో పెట్టుకొని ఆక్కడ Mayors అందరినీ దృష్టిలో పెట్టుకొని ఆ నాడు చేశారు. Councilలో continuity ఉండదు. కొంతమంది పెద్దలు కావలసి వస్తారు కనుక Alderman ఉండాలి అని Chamber of Chairmen రత్నసభాపతి మొదలియార్ రిపోర్టులో చెప్పారు ఆనాడు ఈనాడు కౌన్సిల్‌లో continuity ఉన్నదా లేదా అని మనం పరిశీలించినట్లయితే Council ఎన్నిక జరిగినట్లయితే క్రొత్తవాళ్ళు ఎంత మంది వస్తున్నారు? రాష్ట్రం మొత్తం మీద మునిసిపాలిటీలలో చూసినట్లయితే 1/5th గాని 1/4th గాని క్రొత్తవాళ్ళున్నారు. తనిమా అంతా పాత వాళ్ళే వస్తున్నారు. ప్రజాసేవవల్ల గాని మరో విధంగాగాని వాళ్ళను రాకుండా చేయగలిగిన పరిస్థితి మనకులేదు. వాళ్ళు ప్రజలచేత ఎన్నుకోబడి వస్తున్నారు. అటువంటి చోట continuity అనే ప్రశ్నే లేదు. లేనప్పుడు ఈ Alderman ప్రశ్న ఉదయించడానికి అవకాశం లేదు. Councillersతో పాటు ex-M.L.As.ను తీసుకువచ్చి ex-officeగా పెట్టి ఆ పైన Aldermanను తీసుకు వస్తున్నారు. ఈ Aldermanకు కొన్ని qualifications పెట్టారు. మాజీ ఛైర్మన్, మాజీ వైస్ ఛైర్మన్ మాజీ కౌన్సిలర్ లేకపోతే స్థానిక పరిపాలనలో అనుభవం కలవారు, అన్నట్లయితే ex-Panchayat Board Member కూడ రావచ్చు. వీరితో పాటు retired gazetted officerను కూడ దీనిలో పెట్టారు. ఈ అర్హతలు ఎందుకు అని అడుగుతున్నాను. పెట్టడం తప్పు, ఉండవలసిన అవసరంలేదు. ఊరికే ముంది పెడినట్లయితే కొన్సిల్ పాడు అవుతుంది. గడబిడలు ఎక్కువ అవుతవి. గ్రూపులు ఎక్కువ అవుతవి అల్లరి ఎక్కువ అవుతుంది. పదిమాత్రం పలచబడి పోతుం దనేది వారి contention అయినప్పటికి తీసుకు వచ్చి పెడుతున్నారు, దీనికి basis ఏమిటి? Alderman రావలసిన అవసరం ఏమి ఉన్నదో వారికి యోగ్యతలు కావాలి అంటున్నారు. Retired Gazetted officer అంటే retired తహసీల్‌దార్ అయినా దానిలో ఉండవచ్చు. అధ్యక్షా, ఒక సంగతి మీకు మనవి

చేస్తున్నాను. అసెంబ్లీ సభ్యులుగా గాని, మంత్రులుగా గాని ఎన్నుకో బడడానికి అర్హతలు ఏమిటి? B. Sc. పాస్ అవ్వాలా M. Sc. పాస్ అవ్వాలా లేకపోతే Ph. D. కావాలా ఏమి ఉన్నాయి చెప్పండి. ఇది రాష్ట్రం మొత్తానికి సంబంధించిన అధికారం కలిగినటువంటి పర్సనిఫైడ్ కలిగిన కానసిటీ ఇందుకు మాత్రం ఏమీ అర్హతలు ఉక్కరలేదు. ఒక మునిసిపల్ ఆఫీస్‌లో ఒక ward తరపున మునిసిపల్ విషయాలు చెప్పడానికి, ఆయన retired officer, Gazetted office అనే qualification ఎందుకు రావలసిన అవసరం ఏర్పడింది. ఒకవేళ పెట్టదలచుకున్నట్లయితే మీరు ఆ Councilకు అధికారం యివ్వండి. ఎవరు మంచివారో ఎవరు చెడ్డవారో, అనేక మంది ఉన్నారు, ఎన్నుకుంటారు. వాళ్ళు ఎన్నుకుంటే పోతుంది. ఆది దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఆ హక్కు వాళ్ళకే యివ్వాలిగాని మనం అవలంబించిన విధానం ఏమిటి? ఎక్కడి కక్కడికి కౌన్సిల్‌కు ఉన్న అధికారాలు గాని, ప్రజాప్రతినిధులకు ఉన్న అధికారాలుగాని తగ్గించడమే మన policyగా పెట్టుకోవడంవల్ల యిదిటీలు లేకపోతున్నది. అందుకోసం వాళ్ళను యిందులో లేకుండా చేయడం ప్రధానమైన విషయం. స్త్రీల విషయం వచ్చేటప్పటికి ప్రాతినిధ్యంకూడా తక్కువగా కన్పిస్తుంది. స్త్రీల విషయం వేరే చెప్పనక్కరలేదు. జవాబు చూచినట్లయితే మగవాళ్ళ కన్న ఎక్కువ స్త్రీలు ఉన్నారు. కాని ఒక దురదృష్టకరమైన విషయం ఇది పితృస్వామిక సమాజం అయిపోయింది పరిపాలన అంతా మగవాళ్ళ రాజ్యం అయిపోయింది ఎవరిమటుకు వారు యితరులకు స్థానం లేకుండా చేయడమే దీనిలో పరిపోతుంది. Reservation యిచ్చినప్పుడు వాళ్ళకు reservation ఎక్కువ ఉండాలి. న్యాయంగా కొంతకాలంవరకు ఆ reservation యిక్కడ లేకుండా పోతున్నది. ఈ reservation ఎక్కువ అయినట్లయితే కౌన్సిల్స్‌లో గడబిడ లేకుండా ఉంటుంది. కొంతవరకు సాఫీగా వెళ్ళడానికి అవకాశం ఉంటుంది Litigation లేకుండా పోతుంది. మనమంత్రులు ఉన్నారు. జాతీయోద్యమంలో పనిచేసినవారు ముఖ్యంగా స్త్రీ ఉద్యమాలలో పనిచేసేవారు స్త్రీలంటే అభిమానం గలిగినవారు. ఇంత ఉన్నప్పటికికూడ ఈ reservation విషయం వచ్చేటప్పటికి ఎవరి ప్రార్థాలు వారు చూసుకుంటూ ఇంకాయిది పురుషుల రాజ్యం సుమా అని చెప్పడం తప్ప యింకేమీకాదు. మరొకపారి ఆలోచించి reservation యివ్వాలి, గతంలో చెప్పినదే మరొకపారి చెపుతున్నాము. డబ్బుకు సంబంధించిన విషయాలలో మాత్రం ఏమీ చూడడం లేదు. ఇంతవరకు చట్టం గాని, బిల్లుగాని మనముందుకు వచ్చినప్పుడు అక్కడిది యిక్కడ చెపుతున్నాము. ఇక్కడిది అక్కడ చెపుతున్నాము. డబ్బుకు సంబంధించిన విషయంలోకూడ

ఆలాగే కన్పిస్తున్నది. ప్రజలకు అధికారం యివ్వాలి, ప్రజా ప్రతినిధులకు అధికారం యివ్వాలి అధికార వికేంద్రీకరణ కలిగించాలనే సూత్రం ఎంత గట్టిగా పట్టుకొని ఎంత ఒత్తిడి చేసినప్పటికి అధికారాలు యిచ్చేటప్పుడు మాత్రం శూన్యం కన్పిస్తుంది. మునిసిపాలిటీలు యిబ్బంది పడుతున్నాయి అని చెప్పుతున్నారు. క్షీణ దశలో ఉన్నాయని చెపుతున్నారు Improvements కన్పించడం లేదు అని చెపుతున్నారు. అన్నివిషయాలు ఒప్పుకుంటున్నారు గాని కేటాయింపు ఏదైనా చేయాల్సి వచ్చేటప్పటికి—సవతి తల్లికంటె అన్యాయంగా ప్రభుత్వం వాటిని చూస్తున్నది

ఇదివరకు వాటికేవైనా ఆదాయాలు వుంటే వాటిని తీసివేశారు. కొన్ని మునిసిపాలిటీలు elected corporation వారు పెట్టుకుని దీనివల్ల కొంత ఆదాయం సంపాదించుకుంటూవుంటే ఆ కార్పొరేషన్స్‌ను కూడ నేషనలైజ్ చేయడం వల్ల మునిసిపాలిటీలకు వచ్చే ఆ ఆదాయంకూడా పోయింది. ప్రత్యామ్నాయంగా వారికేమి చూపించలేదు. కాంపెన్‌సేషన్ మాత్రం ఆనాడు యివ్వడం జరిగింది. కాని, ప్రతిసంవత్సరం వచ్చే ఆదాయాన్ని పోగొట్టడం జరిగింది. టోల్స్, వెహికిల్స్‌పైన వచ్చేపన్ను మునిసిపాలిటీలు కొంత వసూలు చేసుకునేవి. అదికూడా గణనీయమైన ఆదాయంగా వుండేది అదికూడా ప్రభుత్వం యీనాడు తీసుకున్నారు. ఏనాడో ఇక్కడకులనాడు, పది, పదిహేను సంవత్సరాలక్రితం మునిసిపాలిటీలకు ఎంత ఆదాయం వస్తున్నదో దానిని దృష్టిలోపెట్టుకుని దీని average ప్రకారం యిస్తున్నారు. ఈవిధంగా మునిసిపాలిటీల ఆదాయ వనరులను ప్రభుత్వం తగ్గించి వేస్తువస్తున్నది. ఒకప్పుడు కొంత కాకపోతే కొంత అయినా రాష్ట్రప్రభుత్వం grants యిచ్చేది. ఈనాడు ఆ grants యిచ్చే పద్ధతిని తీసివేశారు. Loans యిస్తాము అంటున్నారు. ఆ loan యిచ్చే విధానంకూడా తీసివేసి, ఏ L. I. C.కో, మరింకోచోటకువెళ్ళి అప్పులు తెచ్చుకోమంటున్నారు. ఈ విషయం మన మునిసిపల్ శాఖామంత్రిగారు కొంత డెలికేట్‌గా feel అయినప్పటికి, శాసనసభ్యులంతా పూనుకున్నట్లయితే కొంతవరకు పరిస్థితులు మారడానికి అవకాశమున్నదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే— పట్టణాలలో వసూలుచేసే సేల్సుటాక్సు, ఎంటర్‌టైన్‌మెంట్‌టాక్సు, వెహికిల్స్‌టాక్సు వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని అందులో నుండి గణనీయమైన భాగాన్ని ఇవ్వకపోతే మునిసిపాలిటీలు బ్రతికే అవకాశం లేదు. లేకపోతే ఈ మునిసిపాలిటీలు మేము వుండలేము, బయటకు పోతాము అనే పరిస్థితి వస్తుంది. వీరి ఆర్థిక విషయాలలో తగు మార్పులుగనుక తీసుకురాక పోయినట్లయితే చాలా యిబ్బంది ఏర్పడుతుంది. ఆర్థిక పటిష్టత లేకపోతే చాలా

వేలవంగా అయిపోతుంది. ఇదేవిషయాన్ని దృష్టిలో పెట్టుకుని సర్దార్ పటేల్ గారు ఒకసారి అన్నారు. ఆర్థిక విషయాలను దృష్టిలో పెట్టుకోకుండా చట్టాలలో కొన్ని మార్పులు తెచ్చినట్లయితే అది చచ్చిన శరీరాన్ని నైలాన్ చీరలతోను, వోర్స్ లెయిల్ జడలువేసి అలంకరించినట్లవుతుంది. మునిసిపాలిటీలు చక్కగా బ్రతకాలంటే two aspects చూడాలి. పరిపాలనా సంస్కరణలు తీసుకురావాలి, ప్రజా ప్రతినిధులకు అధికారాలు యివ్వాలి; రెండవది—ప్రక్కనే వారికి ఆదాయ వనరులుకూడా స్పష్టంగా చూపించాలి. అపుడే మనం అనుకున్నవిధంగా ఆ సంస్థలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొన్ని మార్పులు చేయడానికిగాను అవసరమైన అమెండుమెంట్సుతో తయారవుతుందని అభిప్రాయపడుతూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి:— అధ్యక్షా, మునిసిపాలిటీలకు విస్తృత మైన పవర్స్ యిచ్చారు. కౌన్సిల్‌కు, చైర్మన్‌కు ఇందులోనున్న ఓటి, రెండు విషయాలపై నా అభిప్రాయాన్ని తమకు మనవిజేస్తాను.

House tax విషయంలో rented building పై ఆ rent income ను బట్టి వేయమన్నారు. Owned building పై present market value ప్రకారంగా వేయమన్నారు. దీనివలన వారు అనుకునేదానికి భిన్నంగా జరుగుతుందని మనవిజేసున్నాను. ఇదివరకు, యిప్పటికి prices లో ఎంతో తేడావున్నది. డిప్రిసియేషన్ యిచ్చి దానిపై వేస్తే కొంతవరకు సబబుగా వుంటుందిగాని, డిప్రిసియేషన్ లేకుండా వేయడం సమంజసంగా లేదని మనవిజేస్తున్నాను ఇందులో కరప్షన్ పెరగడానికికూడా అవకాశమున్నది. వాల్యూయేషన్ ఆఫీసర్స్ వెళ్ళి ఎక్కడవేసినా అది చాలా పెచ్చుగా పడిపోతుంది. తగ్గించాలని వున్నప్పటికి ఆ ఆబ్జెక్టు ఎప్పుడూ ఫుల్‌ఫిల్ కాదు. ఒక ఉదాహరణ యిస్తాను. నేను 88లో బిల్డింగు కట్టాను. అప్పుడు గోదావరి టేక్‌వుడ్ క్యూబిక్ ఫుట్ రూపాయి పదిపేనణాలు. ఈనాడు 15 రూపాయలు వున్నది. ఈవిధంగాచూస్తే చాలాపెచ్చుగా టాక్సు వేయడానికి అవకాశం వున్నది. ఇందువల్ల మన ఆబ్జెక్టు చెడిపోతుంది. అందువల్ల డిప్రిసియేషన్ ఇచ్చివేసినా, లేక అప్పటి material cost ను దృష్టిలో పెట్టుకుని చేసినా బాగుంటుంది. అవిధంగా సవరించాలి.

రెండవది—కమీషనర్స్‌ను తీసివేశాము అన్నారు. Freedom ఎక్కువగా వున్నది. మునిసిపాలిటీలో మెంబర్సుకు, చైర్మన్‌కు విస్తృతమైన పవర్స్ ఇచ్చాము

అన్నారు. ఇచ్చినప్పటికి, చైర్మన్ ఎప్పుడూ మెంబర్సుపైనే డిపెండ్ అయి ఉండాలి మెంబర్స చెప్పినట్లుగా చేయకపోతే చైర్మన్ పరిస్థితేమీ నడవదు. నేను 12 సంవత్సరాలు పాలకొల్లు మునిసిపాలిటీకి చైర్మన్‌గా చేశాను. ఆ అనుభవంతో చెబుతున్నాను. కమీషనర్స్‌ను తీసివేసి, సెక్రెటరీస్‌ను appoint చేశాము. బిల్లులో వున్నప్రకారంగా చూస్తే సెక్రటరీకి హెడ్‌క్లర్క్‌కువుండే పనికంటే ఎక్కువ పని నాకు కనిపించడంలేదు. అలాగే మైనారిటీ పార్టీవారికి కూడా యిబ్బందిలేకుండా చూడాలి వారి కష్టసుఖాలు ఆలోచించాలి ఆ విషయంలో గవర్నమెంటు నోటీసులు పెట్టడానికి మధ్యలో ఇంకొకరు వుండాలి. అప్పుడు అడ్మినిస్ట్రేషన్ బాగా నడుస్తుంది. ఈ విషయాలు ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. House Tax విషయంలో నేను ఇంతకాక చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొనవలసిందిగా కోరుతున్నాను. 25, 30 ఏళ్ళక్రితం కట్టిన buildings పై ఇవ్వాళ వున్న ధరల ప్రకారం వేయడం చాలా అన్యాయమవుతుంది. దీనివల్ల కరప్షన్ కూడా పెరుగుతుంది కాబట్టి యిందులో ఏమీ అన్యాయం జరగకుండా చూడవలసిందిగా మంత్రిగారికి మీ ద్వారా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. డి నాయుడు :—అధ్యక్ష మహోదయా, మన ఆంధ్రప్రదేశ్ కంతటికీ ఒక సమగ్రమైన పురపాలక సంఘాల చట్టమును కొన్ని ముఖ్యమైన మార్పులతో తీసుకురావడం చాలా మంచివిషయం. ఈ బిల్లుపై పురపాలకశాఖా మంత్రిగారు, జాయింట్ సెలెక్టుకమిటీ సభ్యులందరూ సెక్షన్ బై సెక్షన్, క్లాజు బై క్లాజు కూడా సమగ్రంగా పరిశీలించి శాసనసభముందు పెట్టారు. ఇంకా యిందులో చేయవలసిన మార్పులను గమనించి అమెండుమెంట్సు మూలంగా ఆ మార్పులు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. సెలెక్టు కమిటీ స్టేజిలో తెలంగాణా ప్రాంతంలో ఆక్ట్రాయ్ పన్నును తీసివేయడం చాలా సమంజసంగా వున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. పురపాలక సంఘాల గురించి ఆలోచించేటప్పుడు ఎన్నికలు గుర్తుకువస్తాయి ప్రజాప్రతినిధులు యిచ్చేసూచనలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వకుండా డిపార్టుమెంటుద్వారానో, ఎన్నిక ఆఫీసర్‌నో, కమిషనర్‌నో వేసి యీ వార్డుల విభజన క్రమంగా జరిపితే కొంతవరకు న్యాయం జరుగుతుందని నా ఉద్దేశం.

ఈ బిల్లులో చైర్మనుకు అనేక పవర్స్ యిచ్చారు. ప్రజాప్రతినిధులనుకొనే వారికి పురపాలక సంఘాలలో యిటువంటి అధికారాలు యివ్వడం సమంజసమా కాదా అనేవిషయం పదిలిమన గత ముప్పది సంవత్సరాల అనుభవాన్నిబట్టి మార్పుతెచ్చి, అధ్యక్షులకు అధికారాలిచ్చినప్పుడు తగు మార్పులు చేసుకుంటే

బాగుంటుందని నా వుద్దేశం. అధ్యక్షులకు యిన్ని అధికారాలిచ్చినప్పుడు, వారు ప్రభుత్వానికి లోబడి వుండినప్పుడు ఎటువంటి పక్షపాతం లేకుండా, ఒక వర్గానికి సంబంధించినవాడుగా లేకుండా వుండడానికి—అతను పట్టణంలో డైరెక్టుగా ఎలక్ట్ అయితే ఎటువంటి పార్టీకికూడ చెందినవాడుగా లేకుండా కార్యక్రమాలు సక్రమంగా జరుపుతూ, ప్రజలకు సహాయపడేటట్లు చేసే అవకాశం వుంటుందని గుర్తించాలి. సమితులు, జిల్లాపరిషత్తులు వున్నాయి. వీన్ని సంపన్నరాజ్యంగా మనిషిపాలిటీలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి కొన్ని వార్డులకు కార్యక్రమాలు జరగడంలేదు. చైర్మనుకు, వైస్‌చైర్మనుకు సంబంధించిన వార్డులలోనే కార్యక్రమాలు జరిపించితే ప్రజలకు ద్రోహం చేసినవారము అవుతామని అనుకొంటున్నాము. కొన్నిసందర్భాలవల్ల ఎన్నికలలో గెలుస్తాము. కాని, ఎన్నికలలో గెలిచినతరువాత ప్రజలందరకు సంబంధించినవారుగానే వుంటామని గుర్తించేకాలం కస్తేనవ్వు యీ పద్ధతి మంచిదికాదనుకుంటాను. ఒక ఎక్జిక్యూటివ్ కమిటీ స్థాపించారు. బాగానే వుంది. అన్ని అధికారాలు చైర్మనుకు యిచ్చి, ఎక్జిక్యూటివ్ కమిటీకికూడ అధికారాలు యిచ్చినారు. అందువల్ల ఎక్జిక్యూటివ్ కమిటీలోలేని కౌన్సిలర్సుకు ఏ అధికారంకూడ లేదు. మొన్న గుంటూరు జిల్లాలో వైస్-చైర్మన్ అందరూ చేరి కొన్ని విషయాలు చెప్పారు. అన్ని అధికారాలు ఒకేవ్యక్తిలో పెట్టకుండా డివైడ్ చేసి చైర్మనుకు, వైస్-చైర్మనుకు, ఎక్జిక్యూటివ్ కమిటీకికూడ యిస్తే బాగుంటుందనే సూచనలు వచ్చాయి. ప్రభుత్వం అది పరిశీలిస్తుందని, అవిధంగా మార్పుతేవడానికి ప్రయత్నం చేస్తుందని అనుకుంటున్నాము. ఎవరు ఎంత అధికారం చెలాయించడానికి అవకాశం వున్నా, పరిపాలించేవారికి డబ్బు లేకపోతే ఏ కార్యక్రమం జరుగదు, అధికారం సాగించడానికి అవకాశంకూడ వుండదని చెబుతున్నాను. ఇది ప్రభుత్వంకూడ గుర్తిస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాల గురించి మంత్రులకుకూడ తెలుసు. ఎక్జిక్యూటివ్ పవర్స్ చైర్మనుకు యిచ్చినా ఆ చైర్మను పట్టణాభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఫినాన్స్ వుందా లేదా అనే యోచన ప్రభుత్వానికి కనుపించడంలేదు. చట్టములో మార్పులు తెచ్చారు. అధికారాలిచ్చారు కాని డబ్బు మాత్రం యిప్పుడుండే పరిస్థితికంటే మెరుగైన పరిస్థితి యీ బిల్లుద్వారా వచ్చేటట్లు లేదని నా వుద్దేశం. 1981-82లో జస్టిస్ పార్టీవారు పరిపాలించేటప్పుడు బొల్లిని ముసాప్పామివాయుడుగారు మదరాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు టోల్స్ అబాలిష్ చేశారు. 31 నుంచి 64 వరకూ ఆదేరకమైన కాంపెన్సేషను యివ్వడంలో పట్టణాలకు, పురపాలక సంఘాలకు, అన్యాయముండే ప్రజానీకానికి యీ ప్రభుత్వంచేసే అన్యాయం చెప్పరానిదని వేనము

కుంటున్నాను. కాలం మారిపోతున్నదని చెబుతారు, డబ్బు ఎంతో కావలసివుందని, టాక్సేషను విపరీతంగా పెంచేవాదన చేస్తారుగాని అదేవాదన పురపాలక సంఘాల తరఫున ఎందుకు చేయకూడదని నేనడుగుతున్నాను. ప్రభుత్వం తరఫున ఎంటర్ టెయిన్‌మెంటు టాక్సు కలెక్టుచేస్తోంది. పది పర్సంటువరకూ తీసుకుంటోంది. ఖర్చులు 2 పర్సంటు అవుతుంది కాబట్టి 8 పర్సంటు వరకుకూడ వారికి హక్కువున్నదికాబట్టి అది పురపాలక సంఘాలకు యిప్పించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ ప్రభుత్వం తీసుకున్న తరువాత ఇంతకుముందు వచ్చే ఆదాయం పురపాలక సంఘాలకు రావడంలేదు కాబట్టి కాంపెన్సేషను యివ్వాలని— ప్రతి పట్టణంలో కూడ ప్రభుత్వానికి మూడురకాలైన ఆదాయాలువుంటే వాటిలో ముఖ్యమైనది జనరల్ సేల్సుటాక్సువల్ల వచ్చే ఆదాయం. వారు కలెక్షను ఏజెంట్సుగా వుండి వసూలుచేసి ప్రభుత్వానికిస్తున్నారు. పట్టణంలో ఆ డబ్బు కట్టేవారి అభివృద్ధికి ఎంతమాత్రం కాంపెన్సేషను యివ్వకుండా వుండడంవల్ల అన్యాయం అవుతోంది. దీనిని గుర్తించి జనరల్ సేల్సుటాక్సు అక్టువల్ల వసూలయ్యే డబ్బులో కొంతభాగం 25 శాతమైనా పురపాలక సంఘాలకు యివ్వనినాడు ఎంతమాత్రం అభివృద్ధి కావని అభిప్రాయపడుతున్నాను. ఈ మూడు నాలుగు విషయాలు ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలి. పంచవర్ష ప్రణాళికలు గడుస్తున్నాయి కానీ, అనేకవేల కోట్ల రూపాయలు దేశంలో, రాష్ట్రంలో ఖర్చుచేస్తున్నారు...అది మంచిదే. కాని, యీ ఖర్చంతా పల్లెలకు, సమితులకు, జిల్లాపరిషత్తులకు పోతోందిగాని పురపాలక సంఘాల అభివృద్ధికిగాను ప్లానులలో కనుపించడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి యీ ప్లానులోనైనా ఇన్‌క్లూడ్ చేసేటట్లు లేకపోతే అర్బన్ ఏరియాకు సెపరేటుగా ఒకప్లాను తయారుచేయడానికి యీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వమునకు వ్రాసి, గ్రాంట్సు తెప్పించి పురపాలక సంఘాలను అభివృద్ధి చేయాలి. ఆరోగ్యం మహాభాగ్యమని, ధనంపోయినా ఫరవాలేదు కాని ఆరోగ్యం వుండాలనే ఒక సూత్రం గుర్తించి, ప్రతి పట్టణంలో ఆరోగ్యాభివృద్ధికి అవకాశాలు కలుగజేయాలి. పురపాలక సంఘాలకు డబ్బు లేకపోవడంవల్ల ఆరోగ్యాభివృద్ధి క్షీణదశలో వుంటోంది. ఆరోగ్యాభివృద్ధి చేయడానికి డబ్బు సహాయం చేయడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ప్రజలచేత ఎన్నుకోబడినవారు చట్టరీత్యా కొన్ని అధికారాలు కలిగి ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు కలెక్టరో, ప్రభుత్వమో ఇంటర్‌ఫియర్ అయి ఆ కార్యక్రమాలు చేయడంలో ఉత్సాహాన్ని తొలగించడం ఎవరికీ మంచిది కాదని నా అభిప్రాయం. ఎమర్జన్సీపవర్స్ ప్రభుత్వం పెట్టుకొని మిగతా అధికారాలు ఎలక్టెడ్ బాడీలకు యిస్తే కార్యక్రమాలు చేసుకోడానికి

బాగుంటుంది ; నిజంగా, ఎమర్జన్సీ వుందని ప్రభుత్వం భృష్టిపడినవాడు అధికారాలుపయోగించాలి కాని అన్ని విషయాలలోను ఇంటర్ ఫియర్ అయి, వారి అడ్మినిస్ట్రేషను పాడుచేయడానికి ప్రయత్నం చేయడం మంచిదికాదు, ఇటువంటి అమెండుమెంట్సు యీ బిల్లులో తేవాలని కోరుతున్నాను.

ఈ ప్లానింగ్ దినాలలో ప్రతిపట్టణం అభివృద్ధి చెందుతోంది. అనేక కట్టడాలు కట్టుకుంటూ గుడిసెలు వేసుకుంటూ అనేకవిధాల అభివృద్ధి చెందుతున్న విషయం ప్రతిఒక్కరికి తెలుసు. పట్టణాలలో ప్రతిసంవత్సరం జరిగే అభివృద్ధి ఒక ప్లాన్, ఒక ప్రోగ్రామ్ ప్రకారం అభివృద్ధిచేసే విధానం ఎవరాష్ట్రంలో లేదు చిత్తూరులో వివాయకపురం, కార్వాణిపురం, అశోకపురం అని గుట్టప్రాంతాలలో ఇండ్లు కట్టుకుని 14 సంవత్సరాలుగా ఉంటున్నా పట్టాలు లేకుండా, పురపాలక సంఘంనుంచి ఎటువంటి సౌకర్యాలు లేకుండా అక్కడ ఉంటున్నారు మొన్ననే రంగాగారి ఉపఎన్నిక సందర్భంగా లైట్లువేసారు రంగాగారు గెలిచిన తరువాత వారిని చూచినపాపాన ఎవరూ పోలేదు. ఇటువంటి ఇబ్బందులను వ్యతిరేకించవలసి ఉన్నది. ఏసమయానికి కావలసిమాట, ఆసమయంలో మాట్లాడకుండా ప్రజలను గుర్తుంచుకుని అయిదు సంవత్సరాల పరిపాలనలో వారిని సంతృప్తిపరచి తిరిగి వోట్లు అడుగవచ్చును, అంతేకాని ప్రజలను ఏమార్చే పద్ధతి మానుకోవాలని huts వేసుకున్న పేదవారికి ఆస్థలాలు పట్టాలు ఇప్పించి పురపాలక సంఘంవారికి అన్ని సౌకర్యాలు కలిగేటట్లు చూడాలని కోరుతున్నాను. చిత్తూరు ముఖ్యమైన పట్టణం. దానికి ఇంతవరకు డ్రయినేజి సౌకర్యంలేదు. చిత్తూరునకు డ్రయినేజి స్కీము కలిగించాలని మూడు సంవత్సరాలుగా అనేక ప్రశ్నలు, పిటీషన్లు పంపుకున్నా ప్రయోజనం లేకుండాఉంది. శాశ్వతమైన అభ్యుదయం కావాలంటే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలి ప్రజలకు ఉపయోగపడుతుందని గుర్తిస్తే అనేక సంవత్సరాలాక్రితమే చిత్తూరునకు డ్రయినేజి స్కీము ఇవ్వవలసి ఉండెను. ఇటువంటి విషయాలలో అశ్రద్ధ పోగొట్టుకుని ఎటువంటి పక్షపాతం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రయత్నంచేస్తే బాగుంటుంది పురపాలక సంఘచట్టాన్ని మీరందరు పరిశీలించి చట్టం చేసేటప్పుడు ప్రజలను గుర్తుంచుకోవాలి. పురపాలక సంఘాలకు అవసరమైన అధికారాలు, డబ్బు ఉన్నవాడే అభ్యుదయం సాధ్యం అవుతుంది. అందుకు ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి వీరభద్రరావు (రాజమండ్రి) — అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం తీసుకువచ్చినందుకు ఇదివరకే మంత్రివర్యులకు అభినందనలు

తెలపడం జరిగింది. మరొకసారి ఈ బిల్లును తుణంగా జాగ్రత్తగా జాయింటు సెలక్టు కమిటీలో చర్చించి త్వరగా మన శాసనసభ ముందుకు తెచ్చినందుకు మరొకసారి మంత్రిగారికి అభినందనలు చెప్పక తప్పదు. అదే విధంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన సిబ్బందికికూడ వారు చాలా శ్రమకు ఓర్చి దానిని జాగ్రత్తగా తెచ్చినందుకు అభినందనలు తెలుపవలసి ఉన్నది. సభ్యులు మాట్లాడిన వాటిలో ఎక్కువగా విమర్శ చేయడానికి లేని సెక్షన్లు ఉన్నాయని చెప్పాలి ఎవోకొద్ది తేడాలు, చిన్న అభిప్రాయ భేదాలుతప్ప ఈ బిల్లు మునిసిపాలిటీల అభివృద్ధికి ఏ విధంగాను నిరోధకంగా లేదని చెప్పాలి. చాలా విషయాలలో కవున్సిలర్లకు ఈ powers ఇవ్వడం జరిగింది. ఇదివరకు చట్టంచూస్తే ఛేర్మెన్‌కుకాని కవున్సిలుకుకాని డైరక్టుగా ఏ చిన్నపని చేయడానికి అధికారంలేదు. ఈ చట్టంలో Executive Committee ని ఏర్పాటుచేసి ఛేర్మెన్‌కు Executive powers ఇవ్వడం జరిగింది. ఛేర్మెన్ కొన్ని విషయాలలో తానే కొంతవరకు డబ్బు శాన్‌క్షన్‌చేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించడానికి అవకాశం ఉంది. 10 వేల వరకు Executive Committee శాన్‌క్షన్‌చేసి పనులు చేయించడానికి అవకాశంఉంది. కొన్ని సమయాలలో ఛేర్మన్ కవున్సిలు చేసేపనులు executive authority క్రింద చేయించడానికి అవకాశంఉంది. ఈ విధంగా ప్రజాస్వామ్య సూత్రాలు అవలంభించి వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఇందులో పెద్దలు, అనుభవం కలవారు కొన్ని విమర్శలు చేయడం జరిగింది. చిన్న భేదాభిప్రాయంతప్ప ఎక్కువగా బిల్లుకు వ్యతిరేకమైన విషయాలు లేవనే చెప్పాలి. ప్రభుత్వం కవున్సిలుమీద ఛేర్మెన్‌మీద కంట్రోలు ఉంచుకున్నవిషయం. ఒక డిపార్టుమెంటుకుకాని ఒక authority కి కాని కొన్ని powers ఇస్తే తప్పకుండా Controlling authority ఉండితీరాలి ఏ body కి powers ఇచ్చినా అందుకు control ఉండితీరాలి. మన స్టేటు గవర్నమెంటుపై సెంట్రల్ గవర్నమెంటుకు ప్రెసిడెంటునకు కంట్రోలు ఉన్నది. అదే విధంగా ఇక్కడకూడా కంట్రోలువుంటే తప్పుదారిని పోకుండా చేయవచ్చుననే ఉద్దేశంతప్ప వేరేవిధంగా పడిపించాలనే ఉద్దేశంకాదు. కవున్సిలును రద్దు చేయాలంటే మొదటదానిపై రిపోర్టు అయినా రావాలి. గవర్నమెంటు ఏ అధికారాన్ని అయినా దుర్వినియోగంచేసారని తెలుసుకుంటే కవున్సిలును రద్దు చేయవచ్చు, వెంటనే ఎలక్షన్లు జరిపించవచ్చును. సక్రమమైనపద్ధతి లేకపోతే రెండు సంవత్సరాలైన తరువాత నైనా జరిపించవచ్చును. కవున్సిలు విషయంలో అయినట్లే ఛేర్మెన్, Executive Committee విషయంలోను చేయవచ్చును. Political views తో చేస్తారనే

దానికి ఆస్కారం ఉండదని నేను భావిస్తున్నాను. ఎక్కడైనా చిన్న మునిసిపాలిటీలో పద్ధతి వారు ఆరోపించినప్పటికి మనకు తెలిసిన పది పంచవత్సరాలు లోపుగా ఇటువంటి political views తో ఎక్కడా చేసినట్లు కనిపించదనే చెప్పాలి. ఎమ్. ఎల్. ఏలు, ఎమ్. ఎల్. సిలు కవున్సిల్సులో మెంబర్లుగా ఉండకూడదు అని విమర్శచేసారు. నిజంగా మునిసిపాలిటీలనుంచి వచ్చే లెజిస్లేటర్లకు మునిసిపాలిటీలో జరిగే దే ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం చేసేది తక్కువ. మునిసిపాలిటీ లెజిస్లేటర్లు లేకపోవడం ఆనందదాయంగానే కనిపిస్తుంది. ఎమ్. ఎల్. ఏలు, ఎమ్. ఎల్. సీలు కవున్సిల్సులో మెంబర్లుగా ఉంటేవే ఆ విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి కవున్సిలుకు సహాయం చేయటానికి అవకాశం ఉంటుంది. పాలిటిక్సులోదిగి కవున్సిలుకు ఆటంకంగా ప్రవర్తిస్తారని నేను భావించడంలేదు. శాసనసభ్యులు కవున్సిల్సులో ఉంటేనే సక్రమంగా ఒక విశాలభావంతో నడిపించవచ్చుననే అభిప్రాయం కలిగిన వాణ్ని, ఆల్డర్ మెన్ గురించి చెప్పారు. మంత్రిగారికి కాని ఛేర్మెన్‌కుకాని ఇష్టంవచ్చినవారిని పెట్టుకోవాలనే ఉద్దేశంకాదు Retired gazetted officer అయినా, లేక మునిసిపల్ వ్యవహారాలలో అనుభవం కలిగినవారిని అయినా పెట్టుకోవాలనేదే ఉద్దేశం, ఇదివరకు పెద్దలను కమిటీలలో వేసుకోవడమనే ఆచారం ఉంది. అదే చట్టమూలంగా కవున్సిలు select చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దీనిపై విమర్శ చేయడానికి ఆస్కారంలేదనే నేను భావిస్తున్నాను. Taxation విషయంలో నిర్దుష్టంగా ఇదే జరుగుతుందని చెప్పడానికి వీలులేనిది. Annual rental value మీద వేయాలనేది ఒక పద్ధతి, వచ్చే అద్దెనుబట్టి వేయాలనేది, రెండవది capital value మీద వేయాలనేపద్ధతి, howner living houses పైన అద్దె వచ్చేవాటికంటె కొద్దిగా తగ్గించి వేయాలనే ఉద్దేశంతోనే capital value అనేది వచ్చింది. అంతేకాని capital value మీద పన్ను విధించాలనే ఉద్దేశంకాదు. దీనివల్ల లాభం కలుగవచ్చును. అయినప్పటికి ఇది ఏవిధంగా పని చేస్తుందో మంత్రిగారు గమనించవలసిఉంది. తరువాత గ్రాంట్సు గురించి చెప్పాలి. నిజంగా మునిసిపాలిటీలకు యిప్పుడు ఏవిధముగాను గ్రాంట్సు యివ్వడములేదు. అయినప్పటికి ప్రభుత్వ దృష్ట్యా చూస్తే economic గా మునిసిపాలిటీకి డబ్బు యివ్వడం అనేది కష్టమయిన విషయమని ప్రభుత్వం చెబుతున్నది. అయినప్పటికీ చాలా ముఖ్యమైన విషయాలున్నాయి వాటిని సప్లయిస్కీము అండర్ గ్రౌండు డ్రెయినేజీ యిటువంటి విషయాలలో నైనా వాటిని తప్పకుండా ప్రభుత్వం మునిసిపాలిటీలకు గ్రాంటు యివ్వవలసి ఉన్నది. మొత్తం

డబ్బు అంతా కూడా గ్రాంటుగా యివ్వకపోయినప్పటికీ ఎక్కువ అప్పురూపంలో నయినా కొద్దిగా గ్రాంటు అయినాయిస్తే వాటరుసప్లయి అండర్ గ్రౌండ్ డ్రెయినేజి స్కీమ్ను తయారు చేసుకొనడానికి వీలుగా ఉంటుంది. మునిసిపాలిటీ వాటరు సప్లయి అండర్ గ్రౌండు డ్రెయినేజికి కొంత రిసోర్సెస్ వారు ఉంచేటట్లు ఆర్డర్సు పంపితే ఆదాయంలో కొంత శాతము వీటిక్రింద పెట్టి ప్రభుత్వం కొంత గ్రాంట్సు యిస్తే కొంత కాలంలో అండర్ గ్రౌండు డ్రెయినేజి వాటరు సప్లయిని ఇంప్రూవు చేసుకొనడానికి వీలుగా ఉంటుంది. నైట్ సాయిలు తీసేపద్ధతులను గురించి చెప్పాలి. మానవులకు కష్టమైనపని. చేతులతో నైట్ సాయిల్ తినే పద్ధతులను గురించి చెప్పాలి. మానవులకు కష్టమైనదని. చేతులలో నైట్ సాయిల్ తీయడం దుర్భరముగా ఉంటుంది. కొందరు కొన్ని పద్ధతులు చెప్పారు. రిక్షాలో తీసుకొని వెళ్ళినా మోటరులో తీసుకొని వెళ్ళినా unclean గానే ఉంటుంది. వాటిని closed tins లో ఇంటింటికి తీసుకొని వెళ్లితే ఆ పద్ధతి బాగానేఉంటుంది. ఏమయినప్పటికీ అండర్ గ్రౌండు డ్రెయినేజి స్కీమువస్తే ఈ ఇబ్బంది తగ్గుతుంది అని వా మనవి అందులో అండర్ గ్రౌండు డ్రెయినేజి విషయంలో తప్పకుండా మంత్రి గారు శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఏ పట్టణంలో చూసినా unclean గా కనిపిస్తోంది. ఒక పట్టణంలోకూడా అండర్ గ్రౌండు డ్రెయినేజిలేదు. మొట్ట మొదట సెలక్షను గ్రేడు తరువాత స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీలకు ఇది వర్తింప చేసినట్లయితే తరువాతచిన్నచిన్న మునిసిపాలిటీలకు వర్తింపచేయడానికి అవకాశం ఏర్పడుతుంది, ఎప్పిలేట్ కమిటి ఉంది. ఇది ఏ విధముగా పనిచేస్తోందో నేను యిప్పుడు చెప్పలేను గాని దీని గురించి మంత్రిగారు తప్పకుండా watch చేసి వీలుంటే తరువాతనైనా వాటిని సరియైన పద్ధతిలో నడిపిస్తారని ఆశిస్తున్నాను. ఎగ్జిక్యూటివు కమిటీకి పవర్సు యిచ్చారు, అపీల్సు, ఎపాయింటుమెంట్సులో. ఏ విషయంలో కాకుండా ముఖ్యంగా ఎపాయింటుమెంట్సు విషయంలో యిబ్బంది కలుగుతుందని నా ఉద్దేశ్యము. ఇదివరకూ ఎపాయింటుమెంటు కమిటీ ముగ్గురుతోనేఉండేది. ఇప్పుడు పెద్దమునిసిపాలిటీలలో తొమ్మండుగురు ఉంటారు. ఏడుగురు ఏనిమిదిమంది ఉంటారు. వారందరు ఎపాయింటుమెంట్సు విషయంలో పాల్గొనాలంటే వారిలో వారికి అనేకమైన విభేదాలు రావడానికి అవకాశముంది. చెర్మనుకి చాలా యిబ్బంది అవుతుంది. చిన్న ఎపాయింటుమెంటు కమిటీనివేస్తే బాగుంటుంది. అది ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి పట్టణంలో పబ్లికు హెల్తు చాలా ముఖ్యం. ఇంత ముఖ్యమయినప్పటికీ కూడా యీ చట్టంలో పబ్లికు హెల్తు డిపార్టుమెంటుమీద ఎటువంటి కంట్రోలు

మునిసిపల్ అడ్మినిస్ట్రేషనుకిలేదు. అటువంటప్పుడు కోఆప్షన్ ఆఫీసర్ మీద మునిసిపాలిటీకి ఎమయినా కంట్రోలు ఉంటే చాలా బాగుంటుంది. అదే విధముగా ఇంజనీరింగు డిపార్టుమెంటుకూడా. అది అంత మంచిదైనది కాదు గాని ఓట్లకు పెట్టుమీద మంత్రిగారు మునిసిపాలిటీస్ అడ్మినిస్ట్రేషన్ కంట్రోలు ఉండే విధానం ఏదయినా యీ చట్టంలో పెట్టగలిస్తే బాగుంటుందని నా ఉద్దేశం. నేను చెప్పిన విధముగా అప్పీలు కమిటీ చేసేటటువంటి వాటిలో ఎప్పటికప్పుడు ఏ విధముగా పనిచేస్తాయో ఆలోచించాలని నా మనవి. నాకీ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

(శ్రీ బి హెచ్. నాగభూషణరావు (ఎరంగల్):—అధ్యక్షా, స్థానిక పరిపాలన శాఖామాత్యులు మునిసిపాలిటీ బిల్లును ప్రవేశపెట్టినారు. ఈ బిల్లు సెలక్టు కమిటీ లెవెలులో విచారణ చేయబడినది. ఆ రెండవ రివిజనల్ కమిటీవారు ఒక సబ్ కమిటీని వేసి కూడా కొంత విచారణ జరిపారు. బిల్లులో ఎక్కువ అంశాలకు రెండు స్థానాలలో కూడా సవరణలు చేయడమైనది. ప్రధానంగా శాఖామాత్యులు అంగీకరించి నందుకు ధన్యవాదాలు ఇస్తూ ఇంకా కొన్ని సంశయాలు కలుగుతున్న వాటిపైన విచారణ చేసి ప్రభుత్వం దృష్టికి తెస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కి ఒక విస్తారమైన అధికారాన్ని మునిసిపాలిటీలకు యివ్వడమే కాకుండా చైర్మన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ కౌన్సిలు వీటన్నిటికి ప్రజా ప్రభుత్వ ధోరణి ప్రజా ప్రభుత్వ విధానాలను చేర్చడానికి అక్కరకు వస్తుందని చెప్పవచ్చును. శక్రటరీ అనే ఒక క్రొత్తపదాన్ని ఉపయోగించారు. చాల అధికారాలు ఎగ్జిక్యూటివు కమిటీకి యిచ్చారు. నిజంగా ప్రజా ప్రభుత్వానికి అది లక్షణమని చెప్పవచ్చును. నేను రీజియనలు సబ్ కమిటీలో వారితో మనవి చేశాము. అధికారాలు తీసివేశాము బాగానేఉంది కాని శక్రటరీ అనే పదం బాగులేదు అని మనవి చేశాము. దానికంటె ఎగ్జిక్యూటివు ఆఫీసరు అని ఉంచితే మంచిగా ఉంటుంది. అధికారాలు తీసివేశాము పదవి ఎందుకు తీసివేయాలి అని అడిగాను. వారు ఎందుకు నిరాకరించారో తెలియదు. మరొకసారి శక్రటరీ అనేపదం శక్రటేరియటులెవెలులో బాగుండుంటేమో కాని మునిసిపలు కార్పొరేషనులలో శక్రటరీ అనే పదంబాగులేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అనో లేక కమీషనరు అనో పేరు ఉంచితే చాల చక్కగా ఉంటుంది. ఆచరణలో ఉన్న పదం చక్కగా ఉంది. అధికారాలు తీసి వేశాము ఆ పదం కూడా తీసివేయడం బాగు లేదని మరొకసారి విచారణ చేయాలని మనవి చేస్తున్నాము. శాసనసభ్యులను గురించి చాలమంది మాట్లాడారు. ఇప్పుడే శ్రీ వీరభద్ర

రావుగారు చెప్పారు. స్థానిక పరిపాలనలో టవును పిప్పకి చెందిన శాసన సభ్యులకు అధికారాలు లేకపోతే మునిసిపాలిటీలలో విచారణ చేసే అధికారం లేకపోతే తమ నియోజక వర్గంలో ఏ పనులు చేసుకోవడానికి వీలుండదు. ప్రభుత్వాన్ని అడగడానికి వీలుండదు. సమితి లెవెలులో శాసన సభ్యులకు అధికారాలు ఉన్నట్లే పట్టణ నియోజక వర్గంలో నుంచి వచ్చిన శాసనసభ్యులకు పూర్తి అధికారాలు యివ్వాలి. ఇప్పుడు కొన్ని అధికారాలు యిచ్చారు. అవి సరిపోవు. వోటింగు హక్కునో కాన్ఫరెన్సు మోషను పైవోటు చేసే హక్కు పూర్తిగా ఉండాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు దీనిని కూడా విచారణ చేయాలి. Alderman గురించి ఒక క్లాజు పెట్టారు. కొన్ని మునిసిపాలిటీలకు ఇద్దరు ముగ్గురు Aldermenను పెట్టారు. అది అవసరానికి పెట్టుకున్నట్లు కనిపించడంలేదు. ఒకేమనిషిని Aldermanగా పెట్టడం గౌరవంగా ఉంటుంది. ఎక్కువమందిని పెడితే అవసరాన్ని బట్టి Political needs కోసం ఉపయోగించినట్లు కనిపిస్తుంది. అందుచేత grades ప్రకారం అనేది తీసివేసి పెద్ద మునిసిపాలిటీ అయినా చిన్న మునిసిపాలిటీ అయినా ఒకే Alderman ఉండాలని మనవిచేస్తున్నాను. ఒక గౌరవ సభ్యులు చెప్పారు. పన్నులు వేయడం Capital Value మీద వేస్తున్నారు మేము దాదాపు ఈ బిల్లు వచ్చినప్పటి నుంచి ప్రజలతోటి Consult చేశాము. మునిసిపాలిటీలలో Valuation Officerను అడిగి చూశాను. ఎగ్జిక్యూషనులో అనుభవం ఉన్నవారిని అడిగి చూశాను. Rental value మీద వేస్తే ఎంతమంచిగా ఉంటుందో Capital Value మీద వేస్తే అంత మంచిగా ఉండదు ఎన్నో చిక్కులు ఉంటాయి. Rental Value మీద పన్నులు వేస్తే బాగుంటుందని చెప్పారు. కాబట్టి Rential Valueకి ప్రాధాన్యత యిచ్చి Capital Value అనేది తీసివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:-The hon. Member may continue his speech in the evening. The House stands adjourned till 4. P. M.

The House then adjourned for lunch till Four of the clock.

(The House re-assembled at Four of the clock)

The Andhra Pradesh Municipalities Bill, 1964. (as Reported by the Regional Committee)

(*Mr. Deputy Speaker in the Chair*)

(శ్రీ బి. హెచ్. నాగభూషణరావు:—ఉదయము మునిసిపాలిటీ బిల్లుపైన మాట్లాడుతూ వదయితే alderman అనే పదవి ఇచ్చామో అది ప్రతిమునిసిపాలి

టీకి ఒకటే ఒకటి వున్నట్లు వుంటే బాగుంటుందని మనవిచేశాను. ఆ విధముగా మార్పు రావాలని కోరుతున్నాను. బస్తీలు విపరీతముగా పెరిగి పోతున్నవి. మునిసిపాలిటీల వైశాల్యము పెరిగిపోతున్నది. వాటికి వున్న ఆదాయాలు చాలతక్కువ. ఆక్ట్రాయి పన్ను వేయాలని కొంతమంది అంటున్నారు. కాని ఈ బిల్లులో లేకుండానే చేశారు. దానివల్ల ప్రతి మునిసిపాలిటీకి లక్షల ఆదాయము తగ్గిపోతున్నది. ఒక్క హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలు తప్ప తక్కిన పట్టణాలు అన్నీ చాల దురవస్థలో వున్నవి. అభివృద్ధి కాని పరిస్థితులలో వున్నవి. వైశాల్యము పెద్దవి. వరంగల్లు పట్టణము తీసుకోండి, పొడుగు 15 మైళ్లు వుంది. ఒక్క సిమెంటు రోడ్డు కూడ లేదు. Water supply బహు తక్కువగా వుంది. facilities లేకుండా పట్టణాలు పెరిగిపోతున్నవి. అటువంటి పట్టణాలలో ఏ అభివృద్ధి కార్యక్రమము చేయడానికయినా ఆదాయము కన్పించడము లేదు. ఆక్ట్రాయి విధించి నట్లయితే ఒక వరంగల్లు పట్టణానికి ప్రతి సంవత్సరం 20 లక్షలు ఆదాయము వస్తుందని మేము కొంటున్నాము. ఆక్ట్రాయి పన్నును తీసివేసి అంత ఆదాయము వచ్చేమార్గమును ప్రభుత్వము చూపిస్తుందా. లేకపోతే కనీసము బస్తీలు అభివృద్ధి అయ్యే వరకు అయినా ఈ ఆక్ట్రాయి పన్నును వుంచితే బాగుంటుంది. ఒకవేళ బీదప్రజలపైన ఆ పన్ను భారము పడుతుందనే అభిప్రాయము వుంటే బీదవారి నిత్య ఉపయోగానికి పనికి వచ్చే వస్తువుల పైన పన్ను లేకుండా చేసినట్లయితే చాలబాగుంటుంది. అది కూడ ఆలోచించాలని కోరుతున్నాను.

Non-agricultural Lands పైన పన్ను విధిస్తూ ఒక బిల్లును Pass చేశాము. పెద్ద పెద్ద పట్టణాలలో ఎన్నో non-agricultural lands వున్నవి. దానిపైన వచ్చే ఆదాయము రెవెన్యూ డిపార్టుమెంటుకు పోతుంది. వాటిపైన మునిసిపాలిటీ కూడ పన్ను విధిస్తే రెండు రకాలుగాను పన్ను పడుతుంది. అందువల్ల ఈ రెండింటిలో ఒక పన్నును వుంచి రెవెన్యూ నుంచి కొంత మునిసిపాలిటీకి వచ్చేటట్లు చేస్తే బాగుంటుంది.

ఇక Executive Body వుంది. అన్ని అధికారాలు దానికే ఇచ్చాము. గౌరవసభ్యులు చెప్పినట్లు సబ్ కమిటీలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. Executive committee అన్ని పనులు నిర్వహించాలంటే కష్టమనిపిస్తుంది. దానిలో కొన్ని భాగాలు చేసి Appointment Committee అనో ఇంకొక కమిటీ అనో ఈ విధముగా కొన్ని సబ్‌కమిటీలను వేస్తే బాగుంటుందని సూచిస్తున్నాము. తెలంగాణా రీజినల్ సబ్-కమిటీలో ఒక విషయము మనవి చేశాను. Appealing

power ఇదివరకు వున్న మునిసిపల్ చట్టాలలో local courtsకి వుండేది. ఇప్పుడు directగా కోర్టుకు వెళ్లడాన్నికి లేకుండా మధ్యలో ఆటంకము వుంది ఆ పైన పోవచ్చునా లేదా అనేది clearగా చెప్పబడలేదు. Adjudication of disputes between local authorities చెసే విషయములో ఏమి పేర్కొన్నది అంటే The parties cannot go directly but can go to legal action, అనివుంది. Final authority గవర్నమెంటు అనివుంది "ఒకవేళ local bodiesలో ఏమైనా తగాదా వచ్చినపుడు గవర్నమెంటుకు refer చేస్తాము" అన్నివుంది. గవర్నమెంటులో అన్యాయము జరిగింది అనుకొన్నపుడు కోర్టుకు వెళ్లే పరిస్థితి కల్గడము లేదు. అందువల్ల ఈ సెక్షనులో మార్పు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక employeesకి సంబంధించి 100 మంది లోపలవున్నట్లయితే ఆ మునిసిపాలిటీయే employచేసుకోవచ్చును అని క్లాజువుంది కాని అది favouritism నకు పార్టీలను పెంచుకోడానికి స్థానిక కలహాలకు చారితీయవచ్చు Primary School teacherని appoint చేయడములో గాని ఎన్నో గందరగోళములు జరుగుతూవుంటాయి. అందువల్ల దానికి బదులు పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు గాని, లేకపోతే District Employment Exchangesకి గాని అప్పచెప్పి వారి సర్వీసులు గవర్నమెంటు సర్వీసెస్‌గా చేసినట్లయితే బాగుంటుంది. ఒక uniformity మొత్తము సర్వీసులో వస్తుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, Taxes విషయములో కొన్ని కొన్ని బిల్డింగ్సుకు exemption ఇచ్చాము. కొన్ని కార్మిక సంస్థలకు పబ్లిక్ బిల్డింగ్సు వుంటాయి. ఈ విషయము సబ్-కమిటీ లెవెల్‌లో కూడ చెప్పాను. అవికూడ పబ్లిక్ బిల్డింగ్సు అనిపించుకోబడుతాయి. వాటికి యజమాని అంటూవుండరు. ప్రతి సంవత్సరము ప్రెసిడెంటు మారుతూవుంటాడు. ఆదాయము ఎక్కువగా వుండదు. కార్మికుల యూనియన్సు ఏ పక్షానికి చెందినా వాటికి అండగావుండి, ఆ యూనియన్సుకు చెందిన బిల్డింగ్సుకు కూడ exemptions ఇచ్చి వున్నట్లయితే బాగుంటుంది.

ఇక వృత్తిపన్నుకు సంబంధించి రు. 4/-లు మినిమమ్ అని పెట్టాము చాలమంది ఇది ఒక ఆదాయ మార్గముగా పెట్టుకోకుండా కేవలము జీవనము పోవుము మార్గముగా పెట్టు కొన్నవారు వున్నారు మంగలి, చాకలి వాళ్ల మీద ఈ పన్ను వేస్తున్నట్లుగా వుంది అటువంటి వారిపైన ఈ వృత్తి పన్నులవేది తీసివేసి, income tax కట్టేవారు అనో లేక నెలకు రు. 200/-లు ఆదాయము పైన వున్న వారికి వృత్తి పన్ను వుంటుంది ఫై పద్ధతిలో వుంచేబాగుం

టుంది. అంత కంటె తక్కువ అదాయము వచ్చే వారినుంచి పన్ను వసూలుచేసి నట్లయితే ఇదివరకు జుట్టు పన్ను అని వసూలు చేస్తూవుంటే ఎంత ఆశ్చర్యముగా చూసేవారో అదే పద్ధతి అయిపోతుంది అని మనవి చేస్తున్నాను ఈ మునిసిపాలిటీ బిల్లు కొన్ని లోపాలతో తయారు చేయబడింది. పట్టణ అభివృద్ధికి సంబంధించి ఈ బిల్లు కొంతవరకు శుభసూచకంగా వున్నప్పటికీ పన్నులు పెంచి పోవటంవల్ల, టాక్సేషన్ విధానంలో లోపాలు వుండటం వల్ల మునిసిపాలిటీలు అభివృద్ధి రావేమోనని విచారంగా వుంది. కాబట్టి ప్రభుత్వం ఆర్డినెన్స్ విషయాన్ని పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. నేనింతకుముందు మనవి చేసినట్లుగా స్థానిక M. L. Aలకు ఇంకా ఎక్కువ అధికారాలు ఇస్తూ సవరిస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ యన్. వెంకట్రావు (పొన్నూరు):—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అంతటా మునిసిపాలిటీలకు సంబంధించిన శాసనం తీసుకువచ్చినందుకు మంత్రిగారిని, ఉద్యోగ స్థులను, ముఖ్యంగా ఎక్కువ శ్రమనుపడి కొన్ని ఫ్యాక్టరీలకైనా మార్పులు కొన్ని తీసుకువచ్చిన సెలక్టు కమిటీ మెంబర్స్‌ను అభినందిస్తున్నాను ఈ బిల్లు చాలా పరిమితమైన స్వభావంగల బిల్లు కాని ఈ బిల్లులో ఆంధ్రప్రదేశ్‌లో వుండే పుర పాలక సంఘ సమస్యలన్నీ పరిష్కారంఅవుతాయనుకోవటం పొరబాటని అనుకొంటున్నాను. పంచాయితీరాజ్ అంటూ అధికార వికేంద్రీకరణ — స్థానిక స్వపరిపాలనకు సంబంధించినంతవరకు మనం ఎక్కడికక్కడ స్వయం పోషకంగా వుండాలని మాటలు చెబుతున్నాము. కాని ఈ బిల్లులో ప్రజలకుగాని ప్రజాప్రతినిధులకుగాని ఏమైనా అధికారాలు పెరిగాయా అని చూస్తే, పురపాలక సంఘాల ఆదాయం పెరుగుతుందా అనిచూస్తే ఈ రెండు విషయమునే చెప్పాలి ఈ మాత నమైన చట్టంలో కౌన్సిల్‌కు అధికారాలు పెరిగాయి అని చూస్తే నాకు తోచినంతవరకు ఒక్క అధికారంకూడా పెరగలేదు. వున్న అధికారాలలో ఒకటి తగ్గింది. ప్రజాప్రతినిధులకు పేషన్లపై అప్పీలుచేసే అధికారం ఏమిచేతుల్లో వుంచుకొనటానికి శక్తి చాలదేమో అని ఈ బిల్లులో వున్నది దానివల్ల అని పిస్తున్నది కమిషనర్‌కు ఆ అధికారం ఇచ్చి ఆయన చైర్మన్‌ను consult చేసి పరిష్కరించాలనటం వేరుగా కన్పిస్తున్నది. చైర్మన్‌ను కన్‌సల్ట్ చేయాలంటె ప్రతి అప్పీలులో కన్‌సల్ట్ చేస్తారా లేక మామూలు మాటగా చెబుతారో తెలియటంలేదు. ఇక, చైర్మన్ తన అధికారాన్ని తన స్వంతవార్డులో విని యోగించటానికి ప్రయత్నిస్తాడు అనేమాట వింటున్నాము. ఈ విషయం పట్టి

నప్పుడు అసలు మనకు అధికార వికేంద్రీకరణకావాలా, దానికి మనం యోగ్యులమా ఇంతకాలం స్థానిక స్వపరిపాలన అనుభవించిన తరువాత ప్రజలకు ఆశక్తి వున్నదా అనే అనుమానం కలుగుతున్నది. అధికార దుర్వినియోగం ఒక్క మునిసిపాలిటీలలోనేకాదు ఆ వాదు ఇక్కడ మంత్రుల మీదా వుంది. అట్లాగే శాసనసభ్యులమీదవుంది, ఇతరులమీదవుంది. కేవలం పురపాలక సంఘాల అధ్యక్షులు వారివారి వార్డులలో ఖర్చుపెడతారు కాని యింకో వార్డులలో చేయరు అని చెప్పటం – యింకో వార్డులలో ఖర్చుపెట్టినా అది కాదని చెప్పటానికి వేరే మార్గాలు వుంటాయి కనుక ఆది స్థానిక స్వపరిపాలనలో అధికారాలు హెచ్చుగా ఇవ్వటానికి అంతరాయంగా వుండకూడదు. ఇక ఆదాయం విషయంచూస్తే 1925 లో ఈ చట్టం pass అయిన తరువాత కాలాన్నిబట్టి రకరకాల మార్పులు వచ్చాయి. మద్రాసులో వుండగా అనేక రకాల గ్రాంట్స్ రోడ్డువేస్తే half grant, half loan ఇలాఇచ్చేవారు. అనేక స్కీములు ఇచ్చేవారు ఈ నాడు మునిసిపాలిటీలకు ఒక్క గ్రాంటు ఇచ్చే పరిస్థితిలేదు. డెవలప్‌మెంట్ స్కీముల క్రింద పంచాయితీలకు సమితులకు ఇస్తున్నారు తప్ప పురపాలక సంఘాలకు ఇవ్వటంలేదు. ఈ నాడు మునిసిపాలిటీలు తమ plan ను జిల్లా పరిషత్తుకు పంపించవలసివుంది. జిల్లా పరిషత్తులలో మునిసిపాలిటిలపాత్ర ఏమిటో నాకు అర్థం కావటంలేదు. మునిసిపల్ చైర్‌మన్‌ను జిల్లాపరిషత్‌ల సభ్యుని చేయని పరిస్థితివుంది. ఈ చట్టం ఆంధ్రపదేశ్ అంతటకు వర్తించే శాసనంగా తయారైనది. అంతేకాక పురపాలక సంఘాలన్నిటిని చక్కని పద్ధతిలో పరిపాలన చేసేవిధంగా శాసనం వచ్చినా 1981 సంవత్సరంలో కమీషనర్స్‌ను వేశారు. కమీషనర్‌ను వేయటంలో అధ్యక్షుడు కమీషనర్ల ద్వంద్వ పరిపాలన ఏర్పడింది. దానిలోప్రజాప్రతినిధులకు ఎక్కువఅధికారాలు ఇవ్వాలికాబట్టి కమీషనర్లను తొలగించాలనే ప్రతిపాదన వచ్చింది. ఈరోజు మనం కమీషనర్ల స్థానంలో సెక్రటరి అని పెట్టాము. ఎగ్జిక్యూటివ్ కమిటి అంటున్నారు ఎగ్జిక్యూటివ్ కమిటి స్వరూపం చూస్తే కొన్నిచోట్ల ఎప్పిలేట్ పవర్స్ గలదిగను, కొన్నిచోట్ల కార్యనిర్వాహక వర్గంగాను, కొన్నిచోట్ల చైర్‌మన్‌కు, సెక్రటరికి క్రొత్త ఘర్షణకు అవకాశం ఇచ్చే విధంగాను చట్టంలో పొందుపరచబడింది. సెక్రటరి చైర్మన్‌కి లోబడి వుంటే కొంతవరకైనా చట్టం ఉపయోగపడుతుందను కొంటున్నాను. దీనిలో ప్రజలకు ఎలాంటి అధికారాలు ఇవ్వబడలేదు. ఎన్నికలు పాత వార్డుల పద్ధతి మాదిరిగావేవుంది. పంచాయితీలకు పున్నట్లు ఓటర్సును డివైడ్ చేసేపద్ధతికి ఆమోదించబడలేదు. మద్రాసు శాసనసభలో గ్రామ పంచాయితి అధ్యక్షులను

అందరూ ఎన్నుకొనే పద్ధతిని ఒకసారి ప్రవేశపెట్టారు. ఆ విధంగా ఇక్కడ మునిసిపల్ చైర్మన్‌ను ఓటర్లు అందరూ ఎన్నుకొనే టట్లుగాని, అతను తప్పు చేసినప్పుడు అతన్ని తిరిగి పిలిపించుకొనే అధికారంకాని ఈ బిల్లులో కన్పించటం లేదు. చైర్‌మన్‌ను తొలగించటానికి 3/5 మెజారిటి వుండాలన్నారు. ఇదివరకు 6 నెలలకు అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చువని వుంటే ఇప్పుడది ఒక సంవత్సరం చేశారు. మెజారిటీ లేకపోయినా మైనారిటితో పరిపాలనచేసేపద్ధతిగా, ఎక్కువ కాలంలో పదవిలో వుండేటట్లుగా ఈ చట్టం తయారు చేసినట్లుగా కన్పిస్తున్నది. ప్రజాప్రతినిధుల విశ్వాసం వున్నంతకాలమే పదవిలో వుండాలికాని ప్రజావిశ్వాసం పోయినప్పుడు చైర్‌మన్‌గా వుండకూడదనే ప్రజాసూత్రానికి విరుద్ధముగా ఈ బిల్లు రూపొందించబడింది. అయితే లోగడకన్నా చైర్‌మన్‌కు కొన్ని అధికారాలు ఇచ్చారు. అందుకు ధన్యవాదాలు అర్పించవలసివుంది. ఎపాయింట్‌మెంట్స్ ఇవ్వటం, కంటిజెన్సీస్ క్రింద కొంత ఎక్స్‌పెన్‌డిచర్ పెట్టటానికి ఎమర్జన్సీలో కొంత ఎక్స్‌పెన్‌డిచర్ పెట్టటానికి అధికారాలు ఇచ్చారు. అంతకన్నా ఎక్కువ అధికారాలు ఇవ్వలేదని మనవి చేస్తున్నాను, అంతేకాదు. ఈ చట్టం అయిన తరువాత ఇది పురపాలక సంఘ పరిపాలనను సమగ్రంగా చేయడానికి ఉపయోగపడుతుందా? పురపాలక సంఘాలు ఈ ఒక్క చట్టం మీదనే ఆధారపడలేదు. ఇంకా అనేక చట్టాలున్నాయి: టౌను ప్లానింగ్ ఆక్టు ఉంది. ఆ ఆక్టుక్రింద స్కీములు అనేకం అమలుజరపబడడంలేదు. కౌన్సిల్‌ల గవ్వవల్లి అసి ఇవన్నీ కౌన్సిల్‌మీద నెపం పెట్టడం తప్ప నన్ను అడిగితే గవర్నమెంటు డిపార్టుమెంటు టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు యొక్క అలక్ష్యంవల్లే ఈ స్కీములు చాలవరకు ఫలితానికి రాకుండా పోతున్నాయి. అందులో తప్పు కౌన్సిల్‌దికాదు. కౌన్సిల్సు లోపంశేదనిచెప్పి నేను చెబుతున్నాను. గవర్నమెంటులో ఒకేరకమైనటువంటి వన్ వే ట్రాఫిక్‌తప్ప మునిసిపల్ కౌన్సిల్సు ఏమోతప్పు చేస్తున్నాయని ఎత్తి పొడవడానికి తప్ప, ఆ తప్పులు దిద్ది సరియైన పద్ధతిలో పెట్టడానికిగాని తమము అడిగినప్పుడు సకాలంలో సమాధానాలు చెప్పడంకాని అలవాటు ప్రభుత్వానికి లేదు. అది ఏదో ఎన్నోసార్లు ఏమైవానరే ఒక క్లారిఫికేషన్ అడిగినప్పుడు ఆ చైర్మన్‌కు వాళ్లు — అది డిపార్టుమెంటుగా — లేకపోతే అధికారంలో ఉన్న వారికి ఇష్టంలేకపోతే వారుపోయి ఇంకొక 5 సంవత్సరాలు వచ్చిన తరువాతతప్ప వాటికి సరైనటువంటి ఆన్సర్లు రావటువంటి పద్ధతులుకూడ లేకపోలేదు. తరువాత ఏమైనా అధికారాలు, ప్రజాప్రతినిధులకుగల అధికారాలలోపట ప్రభుత్వం ఏమైనా శోక్యం చేసుకోకుండా ఉండేదానికి కనీసం ఏమైనా అవకాశాలు చూపించినా

అంటే ఇదివరకు ఎన్నిఅయితే అధికారాలు ఉన్నాయో ప్రభుత్వానికి జిల్లాకలెక్టర్లకు అన్ని అధికారాలు ఈ రోజున ఇవ్వబడినాయి. ఒక అభిప్రాయంకూడ ఉంది. జిల్లాకలెక్టర్లకు పురపాలక సంఘాలకు ఎటువంటి సంబంధం ఉండవలసిన అవసరం కూడ లేదని కాని దురదృష్టవశాత్తు అవన్నీ ఉన్నాయి. ఈ రోజున ఒక తీర్మానాన్ని ప్రభుత్వం రద్దుచేయడానికి కౌన్సిల్ చేయడానికి అధికారం ఉంది. tనీసం కౌన్సిల్‌ను ఎక్స్‌ప్లనేషన్ అడగవలసిన అవసరంకూడ లేకుండా ఈ రోజుక చేయవచ్చునటువంటి అధికారం ఈ చట్టంలో ఉండిపోయింది. అది ఊరకే నాము మాత్రంగా ఉన్నదితప్ప లేకపోతే దానిని ఉపయోగించేదికాదని అనడానికి వీలులేదు. అనేకసార్లు ప్రభుత్వం దుర్వినియోగం చేసినటువంటి ఘటనలున్నాయి. దానికి ఏమి, దానిలో లేదే, ప్రభుత్వం ఊరికే నామమాత్రంగా మునిసిపల్ పరిపాలనలో ఉండేటటువంటి దుడుకుతనాన్ని చెక్ చేయడానికి ఈ అధికారాన్ని అట్టేపెట్టుకోవడానికి ఈ అధికారాలు అనే ఉద్దేశం అయితే, అనవచ్చునుగాని అమలు చేయడంలో మాత్రం అనేకసార్లు అట్లా జరుగుతూ ఉండడంకూడా కద్దు. అదేకాదు. స్థానిక స్వపరిపాలనా అధికార వికేంద్రీకరణ కావాలనేటటువంటి ప్రభుత్వం ఈ మధ్య ఒక లెటర్ కూడ పంపించింది మునిసిపల్ కౌన్సిల్స్‌కు. ఆ లెటర్‌లోని రెండు వాక్యాలు చదివి వినిపిస్తాను. ఇది 7—2—64 న.

"I am directed to inform you that an instance has come to the notice of the Government wherein a Chairman has reported in the minutes book certain disparaging remarks and allegations against the municipal commissioner. Government consider that no disparaging remarks or allegations should be recorded in the minutes book as it is intended only for recording the minutes of the meeting. Further, such actions do not enhance the dignity of the office of the Chairman. Government trust that Chairmen do not resort to such indecent practices in future."

This is the tone of the Government.

ఛైర్మన్లను ఎడ్రస్ చేసేటప్పుడు-ఒక కమిషనర్ ఉన్నారు-ఆయన ఆ ఆఫీస్ హోదాలో అంచనా తీసుకోవో, లేకపోతే భేదభావంగానో పరిపాలనలో ఏదైనా ఒక అక్షు చేస్తే ఈయన ఇట్లా భేదభావంగా చేశాడని చెప్పి తీర్మానం మూవ్ చేయడానికి గాని ఇది బాగుచేయడానికిగాని, ఆ మూవ్ చేసినటువంటి కౌన్సిలర్ స్వంత బాధ్యతమీద చేసినప్పుడు ఆయనకు ఏదైన పరువు నష్టం ఉంటే కోర్టుకు పోవచ్చు,

ఇంకా ఇతర చర్యలు తీసుకోవచ్చు. ఆ హక్కులు తీసివేయడమేకాకుండా ఇది చాల ఇన్‌డిసెంట్ ప్రాక్టీస్ అవి ఛైర్మన్లకు లక్షమందో, 2 లక్షలమందో చేత ఎన్నుకోబడినటువంటి ఛైర్మన్లకు ఇక్కడనుంచి అన్‌డీసెంట్ ప్రాక్టీస్‌ను మీరు కన్‌టిన్యూ చేయకూడదు అనిచెప్పి, నాను మాత్రానికి అని చెప్పేటటువంటి పద్ధతి ఇది ప్రజాస్వామిక యుగంలో ప్రజాప్రతినిధులకు సలహా ఇవ్వడమా, లేక పోతే ఇది మాది ఒక డిపార్టుమెంటు, మీరు మాత్రం ఏమిచేసినా ఆట్లాగా చేయాలనేటటువంటి ఒక కొరడా తీసుకొని మాట్లాడడం ఇది డెమొక్రాటిక్ ప్రిన్సిపల్సుకు అనుగుణ్యమా? ఇది నాకు అర్థం కావడంలేదు. అంతేకాదు. దురదృష్టవశాత్తు అది సంభవించలేదుకాని ఈ వధ్య బిల్లా జిల్లా పరిషత్తులకు మునిసిపల్ స్కూల్సును కూడా హోండ్ ఓవర్ చేస్తామని ఇక్కడనుంచి వార్తలు పడ్డాయి. ఎవరు హోండ్‌ఓవర్ చేస్తారు? ఎవరి ప్రాపర్టీ,ఎవరి సొత్తు? పురపాలక సంఘంసొత్తు గవర్నమెంటు పురపాలక సంఘాలను కన్‌సల్టు చెయకుండానే అసలు ఆ ముఖ్ రావడంలో ఉండేటటువంటి యథార్థం చూస్తే అసలు పురపాలక సంఘం ఆస్తి గవర్నమెంటు పార్టిసిపేట్‌లో ఒక భాగంఅని ఇవన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్లు అని, ప్రభుత్వం పురపాలకసంఘాలు స్వయంపోషకంగా లోకల్ సెల్ఫ్ గవర్నమెంటులో ఒక భాగం ఇవి ఆనేటటువంటి దృష్టి ప్రభుత్వానికి ఇంకా ఉన్నట్లుగా నాకు తోచడంలేదు. అందువల్ల నేను మనవిచేసేది దృష్టిమారాలి. సరైన పద్ధతిలో ఇవి పురపాలక సంఘాలు అక్కడ ఉన్నటువంటి ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులు తప్పుచేసినప్పుడు ఇది సరైనదికాదు, మీ విధానాలు ఇట్లాఉన్నాయి అని ఎడ్‌వైస్ చేయడానికి ఇక్కడ ఉండేటటువంటి మునిసిపల్ డైరెక్టర్లు వాళ్లు ఉపయోగపడాలికాని, అక్కడ ఏమో తప్పులున్నాయి. ఆ తప్పులను ఎట్లాతీసుకొని వాళ్లను మనకు ఇష్టంలేకపోతే డిసాల్వ్ చేయాలి, సూపర్‌సీడ్ చేయాలి అని ఆలోచించడానికి ఉపయోగించడానికి వీలులేదు. మనం అక్కడ ఉండేటటువంటి వాళ్లకు సలహా ఇచ్చి అసలు అక్కడ మునిసిపల్ ఛైర్మన్‌కు మునిసిపల్ కౌన్సిల్సుకు రెస్‌పాన్సిబిలిటీస్ ఉన్నట్లు కనబడతున్నాయేకాని ఈ మునిసిపల్ ఇన్‌స్టిట్యూషన్సు మీద పెత్తనంచేసే వాళ్లకు మాత్రంఎక్కడా వాళ్లకు రెస్పాన్సిబిలిటీ ఉన్నట్లుగా కనపడడంలేదు. వాళ్లు ఏమిచేసినా, మనమ్మా లోపాలు చేసినా అవి సరిచేయుటలేనే దృష్టిలేదు. ఉదాహరణకు ఒక చట్టం ఉంది. మునిసిపల్ కౌన్సిల్ ఒక తీర్మానంచేస్తే అది అమలు జరిపితీరాలి కమిషనర్ అని చట్టంలో ఉంది. అమలు జరగకుండా ఉండటానికి కూడా బిల్లా కలెక్టరుగాని గవర్నమెంటుగాని ఆ కౌన్సిల్ తీర్మానాన్ని రద్దు చేసివేయుటకు, సస్పెండ్ చేసినప్పుడు మాత్రం తప్ప

అమలు జరపకూడదని ఉంది. తెనాలి మునిసిపాలిటీలో ఇటీవల ఒక తీర్మానం పాస్ అయినది, ఒక స్కూల్‌కు బిల్డింగ్ వేయడంకోసం, పునాదులు వేయడం కోసం ఒక తీర్మానం పాస్ అయినది. ఎస్టిమేట్సు పాస్ చేశారు. కాంట్రాక్టు ఇవ్వబడినది. అధ్యక్షా, ఆ తీర్మానానికి-ఎవరో అది మునిసిపల్ కౌన్సిల్స్‌ద్వారా, మునిసిపల్ కమిషనర్ ద్వారా మునిసిపల్ ఛైర్మన్‌ద్వారా రాకుండా వస్తే హఠాత్తుగా డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ నుంచి ఒక వైర్ రావడం మునిసిపల్ కమిషనర్‌కు అధికారం లేకపోయినా దానిమీద ఏమి చర్య తీసుకోకుండా ఉండడం జరిగింది. ఇది కేవలం ఒక చోట జరిగినదనికాదు. తెనాలి మునిసిపల్ చరిత్రలో ఇటువంటి ఘటనలు అనేకం ఉన్నాయి. దానిలో ఒకటి అర అటువంటిది కాదు. అందువల్ల మామూలుగా మునిసిపల్ కమిషనర్లకు ఇటువంటి అధికారాలు ఇవ్వడం వల్ల ఈ రోజున ఛైర్మన్‌కు లోబడి కమిషనర్ కనుక ఉంటే సెక్రటరీ ఉంటే బ్లేమ్ అంతా, మనం తిట్టినా తేక పొగడినా దానికి బాధ్యత అంతా-ఛైర్మన్‌ను, ఎలెక్టెడ్ కౌన్సిల్‌ను కూడ మనం బ్లేమ్ చేసుకోవడానికి వీలుఉంది. కాని ఈ రోజున అది కాదే. ఈ రోజున కమిషనర్ మీద ఆయన, ఆయనమీద ఈయన చెప్పడానికి కూడ వీలవుతుంది. అసలు కొన్ని చోట్ల మునిసిపల్ కమిషనరు ఫంక్షన్ చేస్తున్నారా, ఇద్దరు వివాదాలకు లోబడి ఫంక్షన్ చేయడం లేదేమో అనే అనుమానం ఇప్పుడు కూడ లేకపోలేదు. తెనాలి మునిసిపాలిటీలో మాకు ఒక పబ్లిక్ లైబ్రరీ ఉంది. ఆ లైబ్రరీ డిస్ట్రిక్టులోకల్ లైబ్రరీ అథారిటీవాళ్లకు కావలసివచ్చింది. ఒక మునిసిపల్ కౌన్సిల్ మీటింగులో నేను ఎవరైన ఆక్రమించుకున్నారా అని అడిగితే నాకు ఏమి తెలియదన్నారు. కమిషనర్ గారు, ఛైర్మన్ గారు, చూస్తే 8 రోజులు ముందే ఆక్రమణ చేసుకున్నారు. అసలు మునిసిపల్ ప్రాపర్టీస్‌ను కూడ గార్డ్ చేయ గలిగిన స్థితిలో కొన్ని చోట్ల మునిసిపల్ కమిషనర్లు లేరు. ఎందువల్లలేరు? అనేటటువంటిది కనుక మనం ఆలోచిస్తే ఈ రకమైనటువంటి ఈ పురపాలక సంఘ ఛైర్మన్లు అక్కడ కౌన్సిల్‌కు లోబడి ఉండడమే కాకుండా ఈ మునిసిపల్ కమిషనర్ ఇంకొక దృష్టితోచూస్తే ఎవరు అధికారంలో ఉన్నారో వారి మనుష్యులు ఎవరో వారు చెప్పినట్లు ఎట్లా వినాలి, లేకపోతే వాకు ఇబ్బందులు అనేటటువంటి పంథాలో రావడానికికూడ వీలవుతుంది కాబట్టి ఇటువంటివి అన్నీ కనీసం నూతన చట్టంలో లేకుండా పురపాలక సంఘాలకు గైడ్ చేయడానికి ఈ మునిసిపల్ డైరెక్టర్లు పనికిరావాలనే కాని వీళ్లు తప్పులు వెదకానికి మాత్రం, తప్పులు వెడికి ఏదో చేయడానికి కూడ పనికిరావడానికి అట్లా వీలులేకుండా ఉండాలనిచెప్పి నేను మనవిచేస్తున్నాను.

తరువాత. నేను ఇందాక మనవిచేశాను. ఈ రోజున ఈ అధికారాలతో పెట్టిన టువంటి బిల్లును పాస్‌చేసిన తరువాత కూడాను టౌన్ ప్లానింగ్ ఆక్టు ఒకటి ఉంది, పబ్లిక్ హెల్తు ఆక్టు ఉంది. ఇప్పుడు చైర్మన్ కౌన్సిల్ చేయగలిగినది ఎమిటి అని నేను అడుగుతున్నాను ఆ పబ్లిక్ హెల్తు ఆక్టు ఉన్నంతవరకు ఆ పరియావరకు చాదాపు మూడవవంతు ఖర్చు అయ్యేటటువంటి ఆ పరియాలో కూడ వాళ్లకు అధికారాలు ఏమీలేవు. అందువల్ల నేను మనవిచేసేది పబ్లిక్ హెల్తు ఆక్టు, టౌన్ ప్లానింగ్ ఆక్టు, అట్లాగే ఏడ్యుకేషన్ ఆక్టు అట్లాగే లోకల్ లైబ్రరీస్ ఆక్టు ఒకటి ఉంది. దీనికోసం బోలెడంత డబ్బు మునిసిపాలిటీలనుంచి వసూలు చేస్తున్నారు. కనీసం నూటికి 50 వంతులు 75 వంతులు అక్కడ ఉండేటటువంటి చైర్మన్‌ము కన్‌సల్టు చేసి అక్కడ ఖర్చు పెట్టడానికి కూడదేనికి అనుమతించరు. వాళ్లు ఎక్కడ ఖర్చు పెడతారో? మళ్లి ఇక్కడి మునిసిపాలిటీలలో ఖర్చు పెట్టక పోతే ఈ మునిసిపల్ పౌరులు ఇబ్బందులు తీర్చుకోవడంకోసం సెపరేట్‌గా రీడింగ్ రూమ్‌లు, లైబ్రరీలు మైన్‌టెన్ చేసుకోవలసినటువంటి అవసరం ఈ మునిసిపాలిటీలపై పడుతున్నది. అందువల్ల రెండు రకాలు—ఒక రకంగా పన్నులు వేయడం, రెండవరకంగా, ఇంకొక రకంగా ఖర్చు కూడ ఉంటుంది. సెకండరీ ఎడ్యుకేషన్ ఉంది. ఈ సమస్యఅంత తేలికైనటువంటి సమస్యకాదు. ఈ వేళ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఆక్టు ఒకటి ఉంది. అది తప్పకుండా ఆలోచించవలసినటువంటి అవసరం ఈ కొత్త చట్టంలో ఎడ్యుకేషన్ ఆఫీసర్ అని ఒక ప్రొవిజన్ ఒకటి ఉంది. అది ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు వర్తిస్తుందో లేకపోతే సెకండరీ ఎడ్యుకేషన్‌కు వర్తిస్తుందో ఆ ఉద్యోగస్థుడు వర్తిస్తాడా అని కూడా మనం ఆలోచించాలి. మునిసిపల్ ఎడ్యుకేషన్ ఫండ్ క్రింద సెకండరీ ఎడ్యుకేషన్‌కోసం అయ్యేటటువంటి ఖర్చును కూడ భరించుకోవలసినటువంటి అవసరం ఉంది. ఎప్పుడో 1920లోనో 1930 లోనో చేసినటువంటి చట్టాన్ని ఆలోచించి ఒక మునిసిపాలిటీని కేవలం ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌తోనే సరిపెట్టుకోవాలి, సెకండరీ ఎడ్యుకేషన్ మరొకరు చూస్తారు, వారు బాధ్యత తీసుకుంటారు అనుకొనేది ఎక్కడా లేదు, సెకండరీ ఎడ్యుకేషన్ ఈ రోజున ఎవరు బాధ్యత తీసుకుంటారు మునిసిపాలిటీలు, పురపాలక సంఘాలు అయినా తీసుకోవాలి, లేక పోతే అక్కడ ఉన్నటువంటి ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్సు ఒకటో రెండో తీసుకోవాలి. లేకపోతే గవర్నమెంటు తీసుకోవాలి. గవర్నమెంటు ఏమో తీసుకోనేటటువంటి పరిస్థితిలో లేదే. ఈ రోజున ఫ్రీ ఎడ్యుకేషన్ అనుకుంటున్నప్పుడు తండోపతండాలుగా జనం అక్కడకు వచ్చి విద్యార్థులు అక్కడకు వస్తే వాళ్లకు సెక్షన్స్ ఓపెన్ చేయడానికి కూడ ప్రై

వేట్ ఇన్‌స్టిట్యూషన్సు ఒప్పుకోవు. మునిసిపాలిటీ ఒప్పుకోవడానికి. మునిసిపాలిటీ దగ్గర ఫండ్సు లేవు. అందువల్ల ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఎమెండ్ చేసి సెకండరీ ఎడ్యుకేషన్ కూడ దానిలోకి తీసుకొనివస్తే ఆ పన్నులు ఆడబ్బు: మనం తెచ్చుకుంటే సెకండరీ ఎడ్యుకేషన్ ఖర్చు మీట్ కావడానికి వీలవుతుంది. అంతే కాకుండా సెకండరీ ఎడ్యుకేషన్‌కూడ గవర్నమెంటు జిల్లా పరిషత్తులకు ఇతరులకు ఎమౌంట్ అంతా ఇస్తూ లాస్ అంతా భరించడానికి గవర్నమెంటు ప్రిపేర్ అయినప్పుడు పురపాలకసంఘాలకు ఆ 3/4 2/3 ఇవ్వవలసిన అవసరం ఉంది. పురపాలకసంఘమంత్రి గారు అక్కడ ఆ డబ్బు అంతా వచ్చేట్లుగా ప్రెస్ చేసి దానికి అనుగుణ్యంగా చేయవలసిన అవసరం ఉంది అని నేను మనవిచేస్తున్నాను.

అంతే కాకుండా ఉద్యోగస్తులు ఉన్నారు. ఇదివరకు Class IV employeesగా declare చేస్తామన్నారు ప్రభుత్వము. ఆ చిన్న చిన్న ఉద్యోగుల స్థితి ఏమిటో తెలియదు. ఒక మునిసిపాలిటీలో ఒక విధంగా జీతము ఇస్తున్నారు ఇంకొక మునిసిపాలిటీలో ఇంకొక విధంగా ఇస్తున్నారు. వాళ్ళకు కనీసం Provident funds ఎంత ఉన్నదని ఆ registers కూడా maintain చేయడంలేదు. ఇంత able administrations ఉండేటటువంటి time లో అసలు వాళ్ళకు Provident fund ఎంత ఉన్నదని ఆ లెక్కలు లేనటువంటి మునిసిపాలిటీలు చాలా ఉన్నవి. అందువల్ల ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని, ఈ చట్టమును ఏదో తొందరగా తీసుకు రావలెననే ఉద్దేశంతో రెండు ప్రాంతాలకు కలిపి ఒక చట్టము చేయడం తప్ప పుర పాలక సంఘ పరిపాలన సరియైనటువంటి పద్ధతులలో జరగాలని అన్ని చట్టములు మన సమగ్రంగా పరిశీలించి చేసిన చట్టము ఇదికాదని దీనికోసం త్వరలోనే మనము ఒక చట్టము చేసుకోవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు నా నమస్కారాలు అర్పిస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు అనేక దశలు దాటి మన ముందుకు వచ్చింది. Joint Select Committee Report మనముందు ఉన్నది. తరువాత Regional committee కొన్ని సిఫార్సులను చేసి, వారి రిపోర్టుకూడ మనకు వచ్చింది. ఇన్ని stages దాటి మనముందు వచ్చినప్పటికీనీ ఇదేమైనా మెరుగైనదా అంటే మేమును కాలేదని ఒక్క మాటలో చెప్పవచ్చు. అయితే చెప్పం గాడాల్లో అటు ఆంధ్రలో ఉండేటటువంటి చట్టాలను, క్రోడీకరించిన ఒక సమగ్రమైన బిల్లును తెస్తామని అనేక పందర్భాలలో మంత్రిగారు చెప్పారు. వాటిని

దృష్టిలో ఉంచుకొని ఒక సమగ్రమైన చట్టమును, ఒక మెరుగైన చట్టమును తెస్తుందని ఆశించాము కాని ఆ ఆశలన్నీ అడి యాశలు అయిపోయినాయి. ఇది ఈవాడు ఈ రూపములో వచ్చింది, 1956 లో హైదరాబాదులో District Municipalities చట్టము కాబడింది. ఆ చట్టాన్ని ఇప్పుడు క్రోడీకరించుకొని ఈ బిల్లునుచూస్తే, ఇందులో చాలా శాశతమ్యాలు ఉన్నాయి. అందులో ఉన్నటు వంటి మంచి అంశాలు ఏ ఒకటి ఇందులో చేర్చలేదు, మరి ఏది basis గా దీన్ని చేశారంటె 1920 లో Madras Municipalities Act లోని అన్ని reactionary clauses sections అన్నీ తీసుకువచ్చి ఇందులో పెట్టారు పోనీ దానిలో ఉండేటటు వంటి మంచి విషయాలు, అదేవిధంగా తెలంగాణా చట్టములో ఉండేటటువంటి మంచి విషయాలు ఇందులో క్రోడీకరించి ఉంటె, చాలా బాగుండేది. కాని ఆ విధంగా జరగలేదు. ఈ విధంగా ఆదరబాదరగా ఇలాంటి బిల్లును తీసుకురావడము ఎమీ బాగుండలేదు. వాకంటె ముందు మాట్లాడినవారు Joint Select Committee కి అభినందనలు తెలియజేస్తూ, ఆ ఒక్క మాట చెప్పి, తరువాత మొదటి నుంచి చివరివరకు దాని defects అన్నీ చూపడం చాలా సంతోషదాయకమైన విషయము. ప్రతిపక్షమువారు చెప్పిన మాటలను వినకుండివా, Treasury Benches లో కూర్చొన్నవారి అభిప్రాయాలనైనా గమనంలోకి తీసుకొని వచ్చే sessionలో నైనా ఒక మంచి బిల్లును తీసుకురావలెనని కోరుచున్నాను ఈ బిల్లులో చాలా సభ్యాధికారాలేకాదు, అవలు నిరంకుశాధికారాలు ప్రభుత్వము తీసుకున్నదని నేను చెప్పుతున్నాను. 1920 Act అది ఎవరు చేశారు, విదేశ పరిపాలకులు చేశారు. అందులో ఏమి ఉన్నవి. Corporation చేసిన resolution ను రద్దు చేయవచ్చుమని అందులో ఏ section అయితే ఉన్నదో, అది దీంట్లో పెట్టినారు ఇప్పుడు మనము ఉన్నది ప్రజాస్వామ్య యుగము. అటువంటప్పుడు 1920 సంవత్సరంలో చేసిన చట్టములోని ఆ section ను ఇక్కడ ఎందుకు పెట్టవలసివచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను అంతేకాదు, ఆ Municipal Chairman ను ప్రభుత్వము తొలగించవచ్చు. వయోజన ఓటింగు పద్ధతిన మునిసిపల్ chairman గా ఎన్నుకోబడిన తరువాత, అతను గనుక Municipal Councillors యొక్క విశ్వాసాన్ని చూరగొనకపోతే, అతనిని డించివేయవచ్చు. మరి ఆ విధంగా కాకుండా, ప్రభుత్వము పద్ధతుకొంటె, ప్రతిపక్షమువారు సంబంధించినవారు గనుక chairman గా ఉంటె, ఎప్పుడు పడితే, అప్పుడు ప్రభుత్వము ఆతనిని రద్దు చేసే వీలున్నది. ఈ విధంగా Municipal Council ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని రద్దు చేయడానికిని, అదే విధంగా chairman ను రద్దు చేయడానికిని ప్రభుత్వము చేతిలో అధికారము తీసు

కొన్నది. అంతేకాకుండా మొత్తం Council నే supersede చేసే అధికారంకూడా ఉన్నది. పోనీ, supersede చేసిన, మరీ 4 నెలల్లో, 6 నెలల్లో తిరిగి ఎన్నికలు జరపాలికదా? అది కాకుండా, రెండు సంవత్సరములవరకు ప్రభుత్వము తనచేతిలో అధికారము పెట్టుకొంటున్నది. రెండు సంవత్సరాలు అక్కడ special officer పరిపాలన చేస్తారు. బెజవాడ, గుంటూరు లాంటి, లక్ష జనాభాగల పట్టణాలలో ఒక special officer 2 సంవత్సరాలివరకు ఏ విధంగా పరిపాలించ గలుగుతారు? నిజంగా ఒక councilసరిగా పనిచేయడంలేదని అనుకొన్నట్లయితే, show cause notice ఇచ్చి, వారియొక్క సమాధానం తీసుకొని, అది సంతృప్తికరంగాలేదని అనుకొన్నప్పుడు దానిని ఆ విధంగా రద్దు చేయవలసిన పరిస్థితులు ఏర్పడినప్పటికీ, 6 మాసాలలో తిరిగి ఎన్నికలు జరుగాలికదా! అది కాదని, 2 సంవత్సరాలవరకు గుత్తాధికారము ప్రభుత్వము తీసుకోవడము అనేది సహించరాని విషయము. ఇది ప్రజాస్వామ్య యుగములో చేయవలసిన పనికాదు. ప్రతిసారి, ప్రజాస్వామ్య యుగమని, సోషలిజంను సాధించాలని పెద్ద తీర్మానాలు భువనేశ్వర్‌లోను, ప్రతిచోట వేదికమీద మాట్లాడుతూ, ఒక్కొక్క ప్రక్కన–ఈ విధంగా మాకు majority ఉన్నదిగదానని ఇటువంటి దానిని pass చేసుకోవడం అంటే, ఆంధ్రప్రదేశ్ అన్న వంద, 2 వందల పట్టణాల ప్రజానీకానికి ఏమి సమాధానం చెప్పుతారని ప్రశ్నిస్తున్నాను కనీసం మీరు అంటున్నదానిని, మీరు చెప్పేదానివి 10 percent అయినా అమలులో పెట్టి చెప్పితే, ప్రజాస్వామ్యవాదులని చెప్పుకోడానికి వీలుంటుంది. కాని మీరు చెప్పేదానికిన్నీ, ఆచరణకున్నూ పొందు కుదరడంలేదు, అదేవిధంగా ward విభజన ఉన్నది, మొన్న చూశాము. గుంటూరు మునిసిపల్ ఎన్నికలు జరిగినాయి. ఆ సందర్భంలో ఒక నియోజకవర్గంలో వెయ్యి, ఇంకొక నియోజకవర్గంలో 2 వేలు, 3 వేలు, 4 వేలు ఈ విధంగా voters ను పెట్టుకొన్నారు. అది సక్రమమైన పద్ధతి కాదు. అనేక సందర్భాలలో అనేక విమర్శలు బయటినుంచి వస్తున్నాయి. విమర్శలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము గత సారి పంచాయితీ చట్టము చేసినప్పుడు, అప్పుడు Planning Minister చెన్నారెడ్డిగారు ఇది సరిఅయినదికాదు గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రతి నియోజకవర్గములోను సమానమైన వోటర్లు ఉండాలని ఈ విధంగా ఆ సిద్ధాంతాన్ని అంగీకరించి చట్టములో తీసుకువచ్చారు. మొత్తము ఒక గ్రామములో 1005 voters ఉంటే, ప్రతి నియోజకవర్గములో ఒక వంద అని, ఆఖరు నియోజకవర్గములో 105 ఇట్లా పెట్టారు. ఆ ప్రకారంగా ఇంచుమించుగా జరిగింది. మరి ఈ సిద్ధాంతాన్ని ప్రభుత్వము గుర్తించి గ్రామపంచాయితీ చట్టములో చేర్చిన తరువాత ఈనాడు వంద, 200 పట్టణాలకు సంబంధించిన బిల్లును

తీసుకువచ్చినప్పుడు, ward విభజనప్పుడు, నియోజకవర్గానికి సంబంధించినంతవరకు సమానంగా ఓటర్లు ఉండాలనే సిద్ధాంతాన్ని మరి అక్కడ గుర్తించినటువంటిది, ఇక్కడ ఎందుకు గుర్తించలేదు ? దీనివల్ల అనేక కష్టాలు వస్తాయి. ఇష్టంవచ్చినట్లు ఈ మునిసిపల్ ఎన్నికలు జరిగినప్పుడు, ఇష్టంవచ్చినట్లు ఒకచోట వంద, ఒకచోట 200, 300, 400 ఈ విధంగా పెట్టడం అనేది ఏమీ న్యాయంగా లేదు, అందుచేత్ల సమాన voters ప్రాతిపదికమీద ప్రతి నియోజకవర్గము ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను అదేవిధంగా ఈ మునిసిపాలిటీలలో ఈ పట్టణ కమిటీలకు ఆదాయ మార్గాలు మాత్రము చూపలేదు. ఇంక non-agricultural lands మీద తీసుకోవలసిందని ఇందులో ఉన్నది. ఇదివరకే ప్రభుత్వము non-agricultural tax వేశారు. ఆ tax వేస్తూ బిల్లు తెచ్చినప్పుడు, ఆ non-agricultural tax ఎంత వస్తుందో ఆ డబ్బులో కనీసం 50 percent అయినా, 40 percent అయినా ఆయా మునిసిపాలిటీలకు, Town Committees కు ఇవ్వాలని ఆనెంబ్లీ వేదికమంచి కోరినప్పటికినీ దానిని ప్రభుత్వము నిరాకరించింది. ఇప్పుడు వరంగల్, గుంటూరు, విజయవాడలాంటి పట్టణాలు ఉన్నాయి. అక్కడ drainage systems లేవు ఉదయంనుంచి సాయంత్రంవరకు అక్కడ దుర్వాసనగా ఉంటుంది. మరి పట్టణాలలో ఉండేటటువంటి ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. అందువల్ల అలాంటి పట్టణాలలో, మునిసిపాలిటీలలో non-agricultural lands మీద విధించేటటువంటి పన్నులో వచ్చినటువంటి దాంట్లో ప్రభుత్వము 5%, 10% తీసుకొని తక్కిన 90% ఆ మునిసిపాలిటీలకు ఇస్తే, వాటి యొక్క ఆదాయం పెరుగుతుంది. దానితో వాళ్లు water schemes గాని, పారిశుధ్యంగాని బాగుచేసుకోవడానికి వీలవుతుంది. కాని ఆ non-agricultural tax ప్రభుత్వము తన ఖజానాలో వేసుకొంటున్నది. అది సరిఅయినదికాదు. దాంట్లో 90% ఆ మునిసిపాలిటీలకు ఇవ్వడం అవసరం అదేవిధంగా sales tax ఉన్నది, దానివల్ల పెద్ద పెద్ద పట్టణాలలో కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వానికి వస్తున్నది ఆ పట్టణాలలో ఉండేటటువంటి వర్తక వ్యాపారస్తులు, ప్రజానీకము ఉదయంనుంచి సాయంత్రం వరకు ఆ sales taxes చెల్లిస్తున్నారు.

అందులోనుంచి అయినా ఒకశాతం ప్రభుత్వం ఇవ్వడంలేదు. ఈ అధిక ఆదాయం 60%, 70% మునిసిపాలిటీకి ఇచ్చి తక్కిన ప్రభుత్వం కొంత తీసుకోవచ్చును. కాబట్టి sales tax మరి octroi ప్రభుత్వంవారు తీసుకొంటున్నారు, non-agricultural tax కూడా తీసుకొనేటటువంటి ఇందులోనే entertainment tax ఉంది. అందులో

90% ఇచ్చి 10% collection చేయడానికి దానికి, ఆవిధంగా తీసుకొంటోంది. అది 5% కు తగ్గించి 95% మునిసిపాలిటీలకు ఇవ్వడం బాగుంటుంది. మోటార్ వెహికిల్స్టాక్స్వల్ల 3 కోట్లు ప్రభుత్వానికి వస్తుంది. ప్రతి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు; తాలూకా హెడ్ క్వార్టర్సులో వందలకార్లు, లారీలు నడుస్తున్నవి. అందులోనుంచి ఒకపైసాకూడా మ్యునిసిపాలిటీకి ఇవ్వడంలేదు. ఆ ఆదాయంలో కనీసం 40%, 50%, అయినా మ్యునిసిపాలిటీస్కు అప్పగిస్తే వారి ఆదాయం ఎక్కువ చేసుకొని పట్టణాభివృద్ధికి పనిచేసే వీలుంటుంది. అదేవిధంగా ట్రాన్స్పోర్టు ఉన్నది. తెలంగాణాలో వరంగల్, ఖమ్మం, అలాంటివితప్ప పెద్దపెద్ద పట్టణాలులేవు. వరంగల్ పట్టణంలో వందల బస్సులు నడుస్తాయి. ప్రైవేటు యజమానులకు ఇస్తారు, వారు చాల సంపాదిస్తారు. మొత్తం భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో మ్యునిసిపాలిటీస్కు అలాంటి హక్కు ఉన్నది; ట్రాన్స్పోర్టుమీద వచ్చే ఆదాయం మ్యునిసిపాలిటీస్కు వప్పజెప్పితే వారి ఆదాయం ఎక్కువఅయ్యే అవకాశం ఉంటుంది అది ఇందులోలేదు. ట్రాన్స్పోర్టుపైన మ్యునిసిపాలిటీకి పూర్తి అధికారం ఉండేట్లు చేయాలి. ఎలెక్ట్రిసిటీవల్ల వచ్చే ఆదాయంకూడ ప్రభుత్వం స్వాధీనపరచుకుంటోంది. బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలో ప్రభుత్వమే ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు, water, Transport — మునిసిపాలిటీస్కు వప్పజెప్పింది. కాని ఈ ఈ బిల్లులో ఇవన్నీ వదిలిపెట్టేశారు. ఇతర రాష్ట్రాలలో ఉన్న పద్ధతులనైనా తీసుకురాలేదు. ఈ బిల్లు జాయింట్ సెలక్టు కమిటీకి పోయింది, రీజియనల్ కమిటీకి పోయింది. మా అభిప్రాయం మీరు తీసుకోకపోయినప్పటికి మీ ట్రెజరీ బెంచెస్లో వారి అభిప్రాయాలనైనా తీసుకొని పూర్తిచేస్తారని ఈ లోపభూయిష్టమైన బిల్లును చక్కపరచటానికి మంత్రిగారు పూనుకుంటారని ఆశిస్తున్నాను. ఈ మంత్రిగారికి ఉన్నది ఈ మ్యునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ పోర్టుఫోలియో ఒక్కటేగనుక, ఎక్కువ శ్రద్ధతీసుకొని ఈ బిల్లును అభ్యుదయకరంగా తయారుచేయాలని కోరుతున్నాను. ఈ కోర్కెలు ఎంతవరకు పూర్తిచేస్తారో భవిష్యత్తే చెబుతుంది.

శ్రీ ని. వెంక. హనుమయ్య (గుంటూరు–2) :— అధ్యక్ష మహాశయా, మ్యునిసిపల్ పరిపాలనా శాఖామాత్యులు పురపాలక సంఘాలకు తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలకు కలిపి సమగ్రంగా, అభివృద్ధికరమైన ఈ బిల్లును తీసుకువచ్చినందుకు హార్దిక అభివందించవలసియున్నది. 1948 నుంచి ఈ రకమైన బిల్లును తయారు చేయాలని కాంగ్రెసు ప్రభుత్వాలు వచ్చినప్పటినుంచి ఆలోచనలో ఉన్నది. కాని ఆ ఆలోచన ఈనాటికి ఈ మినిష్టరుగారి హయాములో సఫలీకృతం చేశారు. ఈ బిల్లులో చాల అభివృద్ధికరమైన మార్పులు చేశారు; ప్రజాప్రతినిధులకు కావల

సిన అధికారాలను ఎక్కువగా సమకూర్చిపెట్టడం జరిగింది, ఒక Executive Committee ని పెట్టి చాల అధికారాలు ఇవ్వడం జరిగింది. చైర్మన్‌కు కూడ ఎక్కువ అధికారాలు కల్పించడం జరిగింది. ఈ బిల్లుమీద కొంతమంది మిత్రులు విమర్శ చేస్తున్నారు. ఏమి చేసినప్పటికీ విమర్శలు ఉంటాయి కాని సెలెక్టు కమిటీలోకూడ ప్రతివిషయంమీద సమగ్రంగా చర్చించడం జరిగింది. ప్రతి విషయం పూర్తిగా తెలుసుకొనడం జరిగింది. అయితే మ్యునిసిపాలిటీసుకు కావలసినటువంటి డబ్బు ఏ రకంగా సమకూర్చవలసి యుంటుందని, డబ్బు లేకుండా బిల్లులు పాస్ చేసుకుంటే ఏమి ఉపయోగం ఉంటుందని కొంతమంది విమర్శించారు. కాని కొంచెం అధికంగా ఆదాయం రావడానికి ప్రత్యేకంగా agricultural lands ను house sites గా మార్చినప్పుడు 1 ఎకరానికి రు. 1200 నుంచి 5 వేలవరకు tax వేయటకు ఒక ప్రొవిజన్ పెట్టారు. ప్రత్యేకంగా పట్టణాలలో ఖాళీగా ఉంటూ ఇప్పటివరకు అగ్రికల్చరల్ లేండుగా ఉండి house-sites గా మారినప్పుడు దానిపైన ఎకరానికి రు. 500 లు వసూలు చేయడానికి ప్రొవిజన్ కలుగ జేశారు. దానివల్ల ఆదాయం రావడానికి అవకాశం ఎక్కువ ఉన్నది. అయితే కావలసినంత ఆదాయం వస్తుందాఅంటే దీని ఒక్కదానిచ్చ్వారానే రాదు; గ్రామ ప్రాంతాలలో పంచాయితీ సమితులకు కావలసినంత లోన్సు, గ్రాంట్సు ఇవ్వడం జరుగుతోంది. మ్యునిసిపాలిటీసుకు మాత్రం ఒక్క నయాపైసకూడ ఇవ్వడం జరగడంలేదు, ప్రత్యేకంగా మ్యునిసిపాలిటీస్‌కు మన బడ్జెటులో చూస్తే "Head" లేదు. మ్యునిసిపాలిటీస్ పేరుతో ఏమి జరుగుతున్నది లేదు. చిల్లర పద్దులలో మ్యునిసిపాలిటీస్‌ని చేరుస్తున్నారు తప్ప ప్రత్యేకంగా మ్యునిసిపాలిటీస్ పేరుతో లేదు. భవిష్యత్తులో మ్యునిసిపాలిటీస్‌కు ప్రాధాన్యత ఇచ్చి Municipalities కు ఒక Head పెట్టి కొన్ని కోట్లరూపాయలు allot చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. మ్యునిసిపాలిటీస్‌లో పౌరులకు కావలసిన సౌకర్యాలు సమకూర్చుటకు ఎక్కువ అవకాశం లేకపోవడానికి డబ్బులేమియే కారణం. వచ్చే ఆదాయంలో 40% వరకు పెాల్ట్ సెక్షనుకు ఖర్చుఅవుతుంది; 40% మిగతావాటికి పోతుంది; 20% ప్రజలకు కావలసిన సౌకర్యాలకు కలుగజేయుటకు మిగులుతుంది. అందువల్ల మ్యునిసిపాలిటీస్ విమర్శకు గురి అవుతున్నాయి. పెద్దలు ఎవరైనా వస్తే మ్యునిసిపాలిటీస్‌ను విమర్శించకుండ పోవడంలేదు. అటువంటి పరిస్థితులు తయారైనవి. వాటికి కావలసిన ఆర్థికసహాయం ప్రభుత్వం చేయాలి. కొంతమంది మిత్రులు చెప్పారు— ఏమి అభివృద్ధి ఉన్నది ఈ బిల్లులో అని ఏవో చిన్న చిన్న వర్ణనలతో పాయింట్సు తీసుకొని, మినిట్సు బుక్‌లు వ్రాయకూడదని గవర్న

మెంటునుంచి వచ్చినటువంటి కొన్నింటిమీద విమర్శలు జరిగాయి. కాని ఒక బిల్లును సమగ్రంగా పరిశీలించి ఈ బిల్లులో అభివృద్ధి ఉన్నదా, లేదా, అభివృద్ధికరమైన అభిప్రాయాలు ఉన్నవా, లేవా చూడాలిగాని పర్సనల్‌గా అది వచ్చింది ఇది వచ్చింది అని ఇక్కడ విమర్శించడానికి ప్రయత్నించకూడదు.

శ్రీ యన్. వెంకయ్య :—అధ్యక్షా, నా ఉపన్యాసంలో చెప్పింది—ప్రభుత్వం నుంచి ఒక కమ్యూనికేషన్ వచ్చిందని అది మ్యూనిసిపల్ చైర్‌మెన్ ఎవరూ ఇండిపెండెంటుగా బిహేవ్ చేయకూడదని రాష్ట్రం మొత్తానికి సంబంధించి వచ్చిన సర్కులర్ అనిచెప్పాను. నేను ఒకపర్సన్‌ను insinuate చేయడానికి మాట్లాడినది కాదని అది మిత్రులు గమనించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ని. హేచ్. హనుమయ్య :—"పర్సనల్‌గా" అని అనడం తప్పే మోగాని, అట్లా అంటే మార్చుకొంటాను. కాని బ్రహ్మాండకరమైన, అభివృద్ధికరమైన బిల్లు తెచ్చి చర్చించేటప్పుడు అటువంటి చిన్న విషయాలమీద బయలుదేరేకన్న, ఈ బిల్లులో ఈ రకమైన మార్పులు తెస్తే బాగుండేది అని చెప్పియుంటే బాగుండేది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— ఇందులోఉన్న బ్రహ్మాండకరమైన మార్పులు ఏమిటో చెబుతారా ?

డెప్యూటీ స్పీకర్ :—గౌ. సభ్యులు మాట్లాడుతున్నప్పుడు disturb చేయడం మంచిదికాదు.

శ్రీ ని. హేచ్. హనుమయ్య :— బిల్లులో బ్రహ్మాండమైన మార్పులు ఉన్నవి అనే మా అభిప్రాయము. నా అభిప్రాయానికి ఒకరు ఎదురు చెప్పటం న్యాయం కాదు. నేను మునిసిపల్ చైర్‌మన్‌గా ఉన్నాను; యీ రోజుకూడ ఉన్నాను. 15, 20 సంవత్సరాలనుండి మునిసిపల్ కౌన్సిలర్‌గా ఉంటున్నాను. ఇదివరకు మునిసిపల్ యాక్టులో ఉన్న అధికారాలకంటె యీ రోజు మనం తీసుకువస్తున్నటువంటి మార్పులు చాలా అభివృద్ధికరంగా ఉన్నవని, ముందడుగు వేసేటట్లుగా ఉన్నవని నేను మరొకసారి తెలియజేస్తున్నాను. మునిసిపాలిటీలలో సక్రమంగా పరిపాలన జరగాలంటే ఒక విషయం చెబుతున్నాను. డవల్పమెంట్

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఉంది. హెల్త్ డిపార్టుమెంట్ ఉంది. మునిసిపాలిటీలో ఉన్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ గవర్నమెంటుకు అప్పగించారు. మా మునిసిపాలిటీలో మాత్రం ఎలక్ట్రిసిటీ వారికి అప్పగించలేదు. కొత్తగా వేసేవాటిని వారి చేత వేయిస్తున్నాము. మిగతావాటిని మేము అప్పజెప్పలేదు. అయితే గవర్నమెంటు డిపార్టుమెంట్సులో ఒకదానికొకటి కో ఆర్డ్ నేషన్ లేకుండా ఉంది. ఒక లైట్ వేయాలంటే మూడు నెలలు పడుతున్నది. రోడ్ మీద ఉన్న ఒక పోల్ మార్చాలంటే, దానికి 500 రు. వారికి కడితే కూడ అది రెండుసంవత్సరాలనుండి కూడ మార్పు చేయని పరిస్థితులు ఉన్నవి. మునిసిపాలిటీలో—యీ డిపార్టుమెంట్ యీ మంత్రిగారికి సంబంధించకుండా ఇంకో మంత్రిగారి క్రింద ఉంటే, అది సాధ్యంకాకుండా ఉంది. వీలైనంతవరకు దానికి ఏమైనా అవకాశం ఉంటే పురపాలకసంఘ మంత్రిగారు ఒక ప్రొవిజన్ యీ బిల్లులో కలుగజేయాలని మనవి చేస్తున్నాను. హైవేస్ డిపార్ట్ మెంటు రోడ్స్—ప్రతి సిటీలో నేషనల్ హైవేస్ అని, మన హైవేస్ అని రెండు ఉన్నవి. ఈ రోడ్స్‌కు సంబంధించినంతవరకు ఎంక్రోచ్ మెంట్సు ఉన్నప్పటికీ దానిలో మునిసిపాలిటీ వారు కదిలించటానికి వీలులేదు. కలెక్టర్‌కు వ్రాసినప్పటికీ "నేమ ఏమి చేసేది, అవతల హైవేస్ డిపార్ట్‌మెంటు ఉన్నది" అని కలెక్టర్ అంటారు. హైవేస్ డిపార్ట్‌మెంటు మాకు స్టాఫ్ లేదు అంటారు. ఈ విధంగా ఎంక్రోచ్‌మెంట్స్ తీయటానికి వీలులేదు. అక్కడి ప్రజానీకానికి రోడ్స్ వేయటానికి వీల్లేకుండా వారు ఉంటారు. ఈ పరిస్థితులలో వారివి కూడ సహకరించేటట్లు చేయాలంటే మునిసిపాలిటీలు 27 న్నర పర్సెంట్ వారికి అక్కడ అయ్యే ఖర్చుమ వే చేయవలసి ఉంటుంది. మిగతా 72 న్నర పర్సెంట్ గవర్నమెంటు ఇస్తారు. కాని, మునిసిపాలిటీ లిమిట్స్‌లో ఉన్న ప్రాంతాన్ని ఆ మునిసిపాలిటీకి అప్పగించి, ఆ 72 న్నర పర్సెంట్ వారు మునిసిపాలిటీవ్‌కు ఇచ్చినట్లయితే అది వక్రమార్గాన సరైన మార్గములో నడుపుకోటానికి అవకాశం ఉంటుంది. ఆ విషయంలో వీరో ఒక మార్గం చూపించాలని ప్రార్థిస్తున్నాను. హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉంది. కమీషనర్‌కు హెల్త్ ఆఫీసర్‌కు మధ్య కో ఆర్డినేషన్ లేదు. ఒకరికొకరికి కుదరదు. ఈయన వ్రాస్తే ఆయన వేయడు. ఈ డైరెక్టర్‌కు ఆ డైరెక్టర్‌కు సంబంధం లేదు. కమీషనర్ పిరివి ట్రాన్స్‌ఫర్ చేయమనిగాని, వీరు ఈ మాట వినట్లులేదనిగాని వ్రాస్తే హెల్త్ డైరెక్టర్ తీసి అవతలవేస్తారు. ఒకరికి ఒకరికి

మధ్య కో ఆర్డినేషన్ లేకుండా డిపార్ట్‌మెంట్ నడవటం కష్టం. మునిసిపాలిటీస్‌లో హెల్త్ ఆఫీసర్స్‌కు సంబంధించినంతవరకు శానిటరీ డిపార్టుమెంట్ చాలా ప్రధానమైనది. ఆ డిపార్టుమెంటును కూడ అవకాశం ఉంటే మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ క్రిందకు తీసుకురావటానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఇదివరకు మునిసిపాలిటీస్‌లో ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ అని ఎవరూ ఉండేవారు కాదు. అది దైవాధీనపరిస్థితిలో మునిసిపాలిటీలలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ నడుస్తూ ఉండేది. ఈ బిల్లులో ప్రత్యేకంగా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అని ఒక ఆఫీసర్‌ను గవర్నమెంటుచేత నియమింపజేసే అవకాశం కలుగజేశారు. ఈ విధంగా అభివృద్ధికరంగా యీ బిల్లుమ తీసుకువచ్చినందుకు మంత్రిగారికి నా హృదయపూర్వక నమస్కారములు తెలుపుకొంటూ, యీ అవకాశం కలుగ చేసినందుకు తమకు నా హృదయపూర్వక నమస్కారములు తెలుపుతున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— అధ్యక్షా. ఈ బిల్లును చక్కగా పరిశీలించినపుడు, ఇందులో పన్నుల విధానం గురించి ప్రధానంగా చెప్పవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. ఈ పన్నుల విధానాన్ని నిర్ణయించేముందు మన రాష్ట్రముయొక్క ఆర్థిక విధానాన్ని మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కొంతభాగం కరువుప్రాంతంగా గుర్తించబడింది. మరి కొంత భాగం చాలా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడింది. కొంత భాగం మాత్రమే ఆర్థికంగా కొంత అభివృద్ధి అయినట్లుగా మనకు అగుపడుతున్నది. ఈ మూడు రకాలైన భూభాగములో కొన్ని మునిసిపాలిటీస్ ఉన్నవి. కరువు ప్రాంతాలలో, చాలా వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నటువంటి సెకండరీగ్రేడ్ తర్డ్‌గ్రేడ్ మునిసిపాలిటీలను మనం ప్రత్యేకంగా చూడవలసి ఉన్నది. స్పెషల్‌గ్రేడ్, సెలక్షన్‌గ్రేడ్, ఫస్ట్‌గ్రేడ్ మునిసిపాలిటీలలో ఏవిధంగా మనం పన్నులు నిర్ణయిస్తున్నామో, అదేవిధంగా యీ సెకండరీగ్రేడ్, థర్డ్‌గ్రేడ్ మునిసిపాలిటీలలో కూడ పన్ను విధించటం చాలా దుర్భరంగా ఉంటుందని నేను తెలియజేస్తున్నాను. ఆ ప్రదేశముయొక్క, ఆ మునిసిపాలిటీయొక్క ఆర్థికాభివృద్ధినిబట్టి పన్ను విధానం మారుతూ ఉండాలి. ఆ విషయాన్ని యీ బిల్లు గుర్తించలేదని నేను మొట్ట మొదట తెలియచేయదలచుకొన్నాను. ఈ బిల్లులో ఉన్న ప్రధానమైన టాక్స్—ప్రాపర్టీ టాక్స్. మొట్టమొదట ప్రాపర్టీ విలువ సెక్రటరీ జమ కడతారు. అతడు పూర్తిగా అన్‌ట్రయిన్డ్ మేన్. ఆస్తిని విలువకట్టటానికి అవసరమైన విజ్ఞానము, ట్రయినింగ్ ఆయనకు లేదు. అటువంటి సెక్రటరీ మొట్టమొదట ప్రాపర్టీ వేల్యూ నిర్ణయిస్తారు. తరువాత రివిజన్ వచ్చినప్పుడు, వేల్యుయేషన్

ఆఫీసర్స్‌ను వేస్తామని యీ బిల్లులో తెలియజేశారు. వేల్యుయేషన్ ఆఫీసర్‌కు మేము ట్రయినింగ్ ఇచ్చాము; ఆ ఖర్చులు కౌన్సిల్ భరించాలి అని ఏదేదో చెప్పారు. వేల్యుయేషన్ ఆఫీసర్ మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పొందిన ఇంజనీర్ అయితే అతడు బిల్డింగ్స్‌యొక్క విలువను లెక్క కట్టగలిగిన నిపుణుడుగా ఉంటాడు. సక్రమంగా జరుగుతుంది. ఇంజనీర్‌ను వేల్యుయేషన్ ఆఫీసర్‌గా వేసే పద్ధతి యీ బిల్లులో చూపించలేదని నేను అనుకొంటున్నాను. ప్రాపర్టీ విలువ కట్టేటప్పుడుగాని, దానిపై పన్ను వేసేటప్పుడుగాని ఆ పన్ను విధించబడే వ్యక్తి యొక్క శక్తిసామర్థ్యములనుబట్టి, ఆర్థిక శక్తినిబట్టి పన్ను వేయాలనే సూత్రం ఇక్కడేమీ పరిగణించబడినట్లు కనుపడదు. ప్రాపర్టీ టాక్స్ ఎసెస్ చేసేటప్పుడు రెండు రకాలుగా చేయబడుతుంది అని తెలియజేశారు. ఓనర్ ఆక్యుపైడ్ హౌస్‌కు కేపిటల్ వేల్యూ ప్రకారం వేయాలి అన్నారు. మార్కెట్ వేల్యూ ననుసరించి కేపిటల్ వేల్యూ నిర్ణయించాలన్నారు. ఈ మార్కెట్ వేల్యూ ప్రతి ఒక ఏరియాకు సమానంగా ఉండదు. ఈ మార్కెట్ వేల్యూ రకరకాలుగా హెచ్చుతగ్గులతో కూడుకొని ఉంటుంది. దానిని ఆధారం చేసుకోవటం అంటే— ఒక ఆరాచకపద్ధతిపైన ఆధారపడి పన్ను నిర్ణయించడం అవుతుందని నేను భావిస్తున్నాను. మార్కెట్ వేల్యూ ప్రతి సంవత్సరం మారుతూ ఉండవచ్చును. కరువు సంవత్సరాలలో మార్కెట్ వేల్యూ తగ్గవచ్చును; ఓడిపోవచ్చును. అటు వంటి సందర్భంలో ఐదు సంవత్సరాలకు ఒక తూరి పన్ను నిర్ణయించడం పోరపాటు అవుతుందని నేను మనవి చేస్తున్నాను.

అందువల్ల యుద్ధానికి పూర్వం 1939 సంవత్సరంలో ఆస్థికి ఎంతవిలువ ఉండేదో, ఆ విలువలను ఆధారం చేసుకోవాలి. ఎప్పుడూ కూడ దేశం యొక్క ఆర్థిక వృద్ధిని మనం అంచనా వేసేటప్పుడు 10 సంవత్సరాలకు, 20 సంవత్సరములకు పూర్వం ఒక సంవత్సరమును ఆధారంగా తీసుకుంటాము. దానిపైన ఎంత ఆర్థిక వృద్ధి వచ్చినదో చూస్తాము అలాగే ఈ Property tax ను assess చేసేటప్పుడు కూడ యుద్ధానికి పూర్వం 1939వ సంవత్సరంలో యిండ్లకు ఆస్థులకు ఏ విలువలు ఉన్నాయో వాటిని ఆధారంగా తీసుకొని, అప్పటినుంచి యిప్పటి వరకు ఎంత పెరిగింది అనేది చూడాలి Rent control Act, Section 4 క్రింద ఏ విధంగా enhanced percentages allow చేశారో ఆ విధంగా చేస్తే యిది కొంత శాస్త్రీయపద్ధతిలో నడచినట్లు ఉంటుందని నేను భావిస్తున్నాను. ఈ బిల్లులో వాకు అటు వంటిది ఏమీ కనబడడంలేదు. మనకు Public works department ఉన్నది. ఆ departmentలో ఉన్న Engineers ప్రభుత్వం యొక్క buildings కు గాని

యిక్కడ includingsకు గాని valueను fix చేసేటప్పుడు కొన్ని standards పెట్టుకున్నారు అది ప్రభుత్వానికే ఎందుకు ఉండాలి ప్రజల యొక్క యిండ్లకు కూడ దానినే ఎందుకు వర్తింప చేయకూడదు అని అడుగుతున్నాను. P. W. D. Engineers ఏ విధంగా ప్రభుత్వ భవనాలకు విలువను జమ కడుతూ ఉంటారో అదేవిధంగా మునిసిపాలిటీలో ఉండే ప్రజల యొక్క యిండ్లకు అస్తికి విలువను జమ కట్టేటట్లుగా ఉంటే అది ఒక శాస్త్రీయమైన పద్ధతిగా ఉంటుంది. దానినైనా కనీసం అంగీకరించాలని కోరుతున్నాను. Joint select committeeలో మంత్రి నరసింహారావు గారు ఈ విషయమై చెప్పారు. ప్రస్తుతం Engineers అనేవారు లేరు Valuation officers non-Engineers. Engineers ఉంటే సక్రమమైన పద్ధతిలో taxation పడేదానికి వీలు ఉంటుంది. Assessment సక్రమంగా జరిగేదానికి వీలు ఉంటుందని కూడ వారు తెలియజేశారు. కనీసం వారియొక్క వైఖరిని అయినా అంగీకరిస్తూ ఈ బిల్లులో మార్పులు తీసుకురావాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు owner occupied house యొక్క విలువ తగ్గుతూ ఉంటుందన్నమాట ఈ దినం కట్టిన యిల్లు యింకా 10 సంవత్సరాలకు దాని విలువ తగ్గిపోతుంది. Depreciation charges ఉంటాయి. ప్రతినెలో, ప్రతి సంవత్సరమో దానికి repair charges ఉంటాయి. వీటన్నిటిని తగ్గించుకోవాలి Capital Valueను నిర్ణయించేటప్పుడు యివన్నీ కూడ లెక్కలోకి తీసుకోవాలి. Capital valueను P. W. D. Standards ప్రకారంగా నైనాచేయాలి లేకపోతే 1939 సంవత్సరమును baseగా తీసుకొని ఈ విలువను జమకడితే శాస్త్రీయమైన పద్ధతిలో ఉంటుంది. కాబట్టి ఆ విధంగా చేయమని మనవి చేస్తున్నాను. ఇల్లు బాడుగకు యిచ్చి ఉంటే ఆతని యొక్క పరిస్థితిని గమనిద్దాము. ఇక్కడ Annual rental value ను పెట్టారు. Annual rental valueను fix చేసి దాని ప్రకారంగా యింటి పన్నును లేక Property taxను వేయాలని తెలియజేశారు. అది fix చేసేటప్పుడు యింటి బాడుగను ప్రధానంగా పెట్టుకోమన్నారు. ఇది చాల అన్యాయంగా ఉంటుంది. ఒక యింటిని బాడుగకు యిస్తే ఆ బాడుగను తీసుకొన్న వ్యక్తి ఆ యింటికి repair ఖర్చులకు కొంతఖర్చు చేయాలి. Depreciation charges కు కొంత తీసి పెట్టుకోవాలి. అంతేకాకుండా యింటితో బాడుగకు ఉన్నవ్యక్తి కట్టేదానికి శక్తి లేకుండా, ధరలు పెరిగి పోతున్నటువంటి ఈ దినములలో చెప్పకుండానే పరారి అయిపోయి బాడుగను ఎగురగొట్టే సందర్భాలు కూడ ఉన్నాయి. ఇటువంటి risk కూడ లెక్కలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. దీనికైన ఇన్సూరెన్సు చేసేవారు చాలమంది ఉన్నారు.

కాము ఒక యింట్లో కాపురము ఉంటూ యింకో యిల్లును కాదుగకుయిచ్చి ఆ యింటిపై వచ్చే కాదుగతో జీవనం చేసేవారు ఉన్నారు. వారి జీవనానికి ఈ పైకం సరిపోతుందా లేదా Capacity to pay the tax అనే సూత్రాన్ని అనుసరించి అటువంటి వారి విషయంలో దీనిని చాలవరకు తగ్గించాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ బిల్లులో ఈ 4 సూత్రాలను లెక్కలోకి తీసుకున్నారా అంటే తీసుకోలేదు depreciation repair charges risk. capacity to pay the tax అని, అతను జీవించే దానికి అవసరమైన పైకం అనే సూత్రాన్ని పిటిని పరిగణనలోకి తీసుకొని annual rental valueను నిర్ణయించాలని ఒక clause పెట్టారా అంటే అదేమీలేదని వాకు తెలుస్తున్నది. దీనికి graded basis పెట్టాలని కోరుతున్నాను. 100 రూపాయలకు లోపుగా ఉంటే ఎంత rate ఉండాలి, 500 రూపాయలకు పెరిగితే యింక కొంచెం ఎక్కువ rate ఉండాలి అనేటటువంటి graded basis పైన rental valueను fix చేస్తే బాగా ఉంటుందని నేను అనుకుంటున్నాను. Rental value ను ఈ విధంగా fix చేసి assessmentను fix చేయాలంటే చాల కష్టమైనపని అని యిదివరకు మంత్రిగారు తెలిపిచ్చారు అదేమి కష్టమైన పని కాదని నేను తెలియజేస్తున్నాను. 1950వ సంవత్సరం Bombay Provincial Municipal Actలో అది క్లియర్‌గా పెట్టారు. వారు Annual Rental Valueను graded bases పైన తీసుకొని ఒక స్కీమును work out చేశారు దాని ప్రకారంగానే assessment చేస్తున్నారు. ఈ వాటికి కూడ వసూలు చేస్తున్నారు. అలాగే Section 165 of Calcutta Municipal Act ప్రకారంగా graded basisను workout చేశారు Annual Rential value ను దానిపైన assessmentను fiix చేసేటప్పుడు graded basis ను కూడ వారు ప్రకటన చేశారు. వారియొక్క చట్టంలో యిది పొందుపరచబడి ఉన్నది Graded basis పైన annual Rental Valueను మన బిల్లులో పెట్టుకోవాలి. అది capital valueకు కొంతవరకు పెట్టుకున్నామని నేను గుర్తిస్తున్నాను. Annual Rental value పైన assessment చేసేటప్పుడు యిది ఎక్కడా కనబడడంలేదు. ఈ graded basesను ఈ విధంగా పెట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Annual Rental valueను fix చేసేటప్పుడు ముఖ్యంగా Rent Control Actను లెక్కలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. Rent Control Act యొక్క Section 4 లో వివరాలు అంతా యిచ్చారు. 1949 సంవత్సరానికి పూర్వం ఉన్న సంవత్సరాలలో ఎంత అయితే యింటి పైన కాదుగ వస్తున్నదో దానిని basesగా తీసుకోవలసిందని ఇప్పటికి అది ఎంతవరకు పెరిగితో

దానికి కొన్ని percentages అని work up చేశాయి అన్నమాట, 5, 7, 10 percent యిట్లా ఆ percentagesను enhancement కొరకు ఉపయోగిస్తే అది సక్రమంగా ఉంటుంది. ఈ దినం కూర్చుని నేను నిర్ణయిస్తాను ఈ rental value ను అంచే అది రకరకాలుగా పోతుంది. Capital valueను నిర్ణయించినప్పే favouritism దానిలో వస్తుంది. Nepotism వస్తుంది రకరకాలైన corrupt methods అన్నీ అందులో ప్రవేశిస్తాయి. అది కాకుండా 1939ని basisగా capital value పెట్టుకొని లేకుంటే 1943 basisగా పెట్టుకొని annual rental value fix చేస్తే, Rent Control Act లోని నిబంధనలను అనుసరించి చేస్తే సక్రమంగా ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని నేను కోరుతున్నాను. అసలు Rent Control Act ఎందుకు తెబడింది? ఆ దినాలలో యింటి బాడుగలు పెరుగుతూ ఉంటే వాటిని ఒక levelలో పెట్టేదాని కొరకై అప్పుడు ఉన్న ప్రభుత్వం ఈ Act ను తీసుకు వచ్చినది. అది ఈనాడు కూడ అమలులో ఉన్నది అటువంటి Act ను మనం తృణీకరిస్తే అది చాల నష్టదాయకంగా ఉంటుంది. కాబట్టి ఆ Act ను తృణీకరించకుండా దానిలో పెట్టిన standards ను, సూత్రాలను మనం లెక్కలోకి తీసుకొని ఆ విధంగా annual rental value ను fix చేయాలని నేను కోరుతున్నాను. ఇక exemptions. Capital Value కు కొన్ని Exemptions, Annual Retnal Value కు కొన్ని Exemptions బిల్లులో చూపించారు. Capital Value కు 400 రూపాయలు చూపించారు. 400 రూపాయలు అంటే యిప్పుడు హరిజనులకుగాని, బీద వారికిగాని ప్రభుత్వం యిండ్లు కట్టుకొనేదానికి జాగా యివ్వాలంటే 5 సెంట్లు యివ్వాలని ఉన్నది, ఒక బీదవాడు 5 సెంట్లు జాగాకన్న తక్కువగా ఉన్న భూమిలో యిల్లు కట్టుకోవలసిన పరిస్థితి వానికి ఉన్నప్పుడు, దానిపైనకూడ మేము పన్ను వేస్తామని ముందుకు రావడం చాల శోచనీయంగా ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను. 400 ఖరీదు చేయగలిగిన యింటి స్థలం. దానిలో ఉండే యిల్లు అంటే గుడిసె అంతాచేరితే ½ సెంటుకూడ ఉండదు. అందువల్ల, యిది చాలా తక్కువగా వున్నది. దీనిని వెయ్యి రూపాయలవరకు పెంచితే బాగుంటుంది. అవలు వీ థర్డ్ గ్రేడు మునిసిపాలిటీలో తీసుకున్నప్పటికి, నూరు చదరపు గజాలకు 480 రూపాయలు అవుతుంది. 50 చదరపు గజాలలో ఇల్లు కట్టుకొని జీవనం చేసుకుంటూ, తను తన భార్యా బిడ్డలు తలదాచుకొనడానికి ఎలా వీలు అవుతుందో ఒక్కసారి యోచించవలసిందిగా కోరుతున్నాను. అందుచేత యీ Capital Value ను వెయ్యిరూపాయలకు పెంచాలని నా కోరిక. ఈ Annual Rental Value కు

Exemptions యివ్వమని చెప్పారు. దీనినిబట్టి ఆ వ్యక్తి తమ స్వంతయింటిని బాడుగకుయిచ్చి తాను వేరే యింటిలో బాడుగకు వుండే పరిస్థితి వున్నది. యీ కన్సెషన్ avail చేసుకోవాలంటే, లేకపోతే, తాను అద్దె యింటిలో వుండి 86 రూపాయలు కట్టమంటే, నెలకు మూడు రూపాయలు పడుతుంది. అంటే అది గుడిశగా వుంటుందన్నమాట. అంతకు పెరిగితే యిదికూడా ఎక్కువ అవుతుంది ఆ గుడిశలో తాను ఒక భాగంలో వుంటూ, ఇంకొక్క భాగం అద్దెకు యివ్వడానికి వీలువుంటుందా ; ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా హైపోథెటికల్. అటువంటివాడే వుండడు. అసలు సులభంగా యిళ్లు దొరుకుతాయా ? అటువంటి గుడిశ అయినా దొరుకుతుందా ? Third Grade Municipality లో వే అయివుంటే యింక First Grade, Second Grade Municipalities లో పరిస్థితి ఎలా వుంటుందో వేరే చెప్పనక్కరలేదు. అందువల్ల యీ 72 రూపాయల Annual Rental Value ను పెంచమని ఒక సలహా. రెండవది, తాము వున్న, కాపురంచేస్తున్న యిల్లుగాక యింకో యిల్లును బాడుగకు యిస్తే ఆ యింటిపై వేస్తున్న అద్దె 86 రూపాయలనుండి 72 రూపాయలకు పెంచమని వేను చెబుతున్నాను.

ఇంక (Tax on Carts and Animals విషయమున్నది. బళ్లపై, జంతువులపై పన్ను విధిస్తూ కొన్ని క్లాజెస్ వున్నవి. రెండవ షెడ్యూలులో రూల్సు, సబ్ రూల్-1 క్రింద Tableలో వున్నది "Two wheeled vehicles with springs on some of the appliances constructed to be drawn by one or more animals" అయి వున్నది. అంటే మట్టిబండికి మాత్రమే ఛార్జి అని యిందులో వస్తున్నది. దీనిని అనుసరించే మదనపల్లిలో యిదివరకు స్పెషల్ ఆఫీసర్‌గా, కమిషనర్‌గా పనిచేసిన ఆఫీసర్ ఏమి చేశాడంటే—జట్కా బండికి మాత్రం పన్ను వేశాడు, గుర్రానికి కాకుండా గుర్రానికి యింకో పన్ను వేశాడు. అంటే జట్కాతోలి మూడు రూపాయలు సంపాదించి కడునికృష్ట జీవనమును గడుపుతున్నవాడు జట్కాబండికి వేరే, గుర్రానికి వేరే పన్ను కట్టాలి అన్నమాట. ఇంకా వీదయినా ప్రొఫెషన్ వుంటే ప్రొఫెషన్ టాక్సుకూడా కట్టాలన్నమాట. ఇన్ని రకాలైన పన్నులుంటే వాడెలా బ్రతుకుతాడు ? ఇంక వాకి మునిసిపాలిటీ ఎందుకు ? ఎవరు యీ మునిసిపాలిటీ తెచ్చినవాడు, ఎవడు యీ మునిసిపాలిటీ యిచ్చినవాడు, అని యిద్దరికీ వ్యతిరేకమై ప్రతిదినం తిడుతూవే వుంటాడు దీవం పెట్టినప్పుడల్లా. అసలు "బండి" అంటే ఏమిటి ? 'Drawn by one or more animals' బండి అంటే బండి వేరని,గుర్రం వేరని కాదు అందుచేత ఆ నిర్వచనాన్ని

సవరించవలసిందిగా కోరుతున్నాను. ఇంకొకటి చెబుతాను. ఒక బస్సుగాని, లారీ గాని వున్నప్పుడు ఇంజనుపై వేరుగాను, బాడీపై వేరుగాను టాక్సు వేస్తున్నారా? లేదే? అలాంటప్పుడు జట్కా బండిపై గుర్రానికి, బండికి వేరువేరుగా పన్ను వేయడం ఏ విధంగా న్యాయం అవుతుందని అడుగుతున్నాను. అంతేగాక గుర్రంపై పన్ను నాలుగు రూపాయలు. ఇతర జంతువులపై పన్ను ఒక రూపాయి వున్నది. ఎందువలన యింత ఎక్కువ, గుర్రం వున్నవాడు బాధపడడానికి తప్ప. తక్కిన జంతువులపైవలెనే దీనిపైకూడా ఒక రూపాయి మాత్రమే విధించాలని కోరుతున్నాను.

ఇంక, ప్రొఫెషన్ టాక్సు విషయంలో కడపటి భాగాన్ని పూర్తిగా ఎత్తి వేయాలి. వెయ్యిన్ని రెండువందలనుండి, రెండువేల నాలుగువందలవరకు అనే ఆ last step ను తీసివేస్తే బాగుంటుంది. సంవత్సరానికి నాలుగు రూపాయలు రెండు మార్లు కట్టవచ్చును. కాని, దానివల్ల కట్టేవానికి, వసూలు చేసేవానికి కూడా చాలా బాధ. ఒక వందరూపాయలు లేనిదే జీవనం చేయడం కష్టమై పోతున్న యీ దినాలలో వందరూపాయలు తెచ్చుకుని భార్య బిడ్డలను పోషించు కోలేని స్థితిలో వున్నవాడిని పన్ను కట్టమనడం సరియైన పద్ధతికాదు. అందువల్ల బీదవారి పరిస్థితిని గమనించి, యీ చివరి item ను తీసివేయవలసిందిగా కోరుతున్నాము.

ఇంక వ్యవసాయ భూములున్నాయి. సమితులలోనున్న వ్యవసాయ భూములకు ఏ సౌకర్యాలు లభిస్తున్నవో,—లేక సబ్సిడీస్, మెన్యూర్స్, అప్పులు మొదలైనవి—అవి ఏవీ మునిసిపాలిటీలలో వున్న వ్యవసాయ భూములకు లభించడం లేదు. అంతేగాక, యిటీవల దీనిపై శిస్తును పెంచు చేసింది ప్రభుత్వం. ఈ పెంచు చేసిన శిస్తునే కట్టలేక చస్తుంటే దానిపై యింకో పన్నును మునిసిపాలిటీవారు విధిస్తున్నారు, ఎటువంటి సౌకర్యాలూ వారికి లేకపోయినప్పటికి ఈ పన్నును తగ్గించివేయాలని నేను తెలియజేస్తున్నాము.

Vacant sites విషయమున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాన్ అగ్రికల్చరల్ లాండ్స్ అసెస్‌మెంట్సు అక్టు చేసినది దాని ప్రకారంగా చదరపు గజానికి యింత అని నిర్ణయం చేసినది. దానిని వసూలు చేసి వారు ఎత్తుకుని పోతున్నారు. దీనిపై యింకో పన్ను వేసి మునిసిపాలిటీ వాళ్ళు తీసుకుపోతున్నారు. ఈ విధంగా Vacantగా వున్న Unproductive గా వున్న స్థలంపై పన్ను వేయడం న్యాయం కాదు. దానిని తగ్గించివేయాలని నేను కోరుతున్నాము. మునిసిపాలిటీ

లకు డబ్బు అవసరం చాలా వున్నది. అయితే, ప్రజలపై యింకా, యింకావేసి మాడిపోయిన ఆవును పిండితే వచ్చేది పాలుకాదు, రక్తం అని మనవి చేస్తున్నాను. నాన్ అగ్రికల్చరల్ లాండ్ అసెస్‌మెంటు వల్ల వస్తున్న మొత్తంలో కనీసం 75% వీరికి యివ్వాలి. Madras లో యిదేవిధంగా యిస్తున్నారు మనమంత్రులు మాత్రం వారికేమైనా తీసిపోయిన వారా ; లేక అభివృద్ధిని కాంక్షించని వారా ; ఒకపారి యోచించవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ఏ మునిసిపాలిటీలో, నాన్ అగ్రికల్చరల్ లాండ్ అసెస్‌మెంటు చట్టంక్రింద. ఎంత వసూలు అయితే అందులోనుండి 75% వారికి యివ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే మోటార్ వెహికల్స్ టాక్సుగా వసూలు అయ్యేదానిలో 50%, సేల్సుటాక్సుగా వసూలయ్యే దానిలోనుండి కూడా కొంత యివ్వాలి. ఇనకంటాక్సు, సేల్సుటాక్సు వసూళ్ళ విషయంలో సెంట్రల్ గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వాలకు యిస్తున్నట్లుగానే, రాష్ట్ర ప్రభుత్వంకూడా మునిసిపాలిటీలకు యివ్వడం అవసరమని మనవి చేస్తున్నాను. ఈ రోజున ప్రజలకు పన్ను కట్టుకునే శక్తి లేదు. వారిపై పన్నుల భారాన్ని యింకా పెంచుకుంటూపోవడం ఎంత మాత్రం వరిపైన పద్ధతికాదు. మునిలిపల్ ఫండ్సును పెంచడానికి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరగా ఒక విషయం చెపుతాను. అది అప్పిలేట్ కాడీ. పన్నులు, యితర లైసెన్సుల విషయంలో అప్పీలు చేసుకొవడానికి ఎవరికి అధికారం వుండాలి ; దీనిని ప్రభుత్వం చెప్పవలసిన అవసరమున్నది.

సెక్రటరీగాని, వాల్యుయేషను ఆఫీసరుగాని ప్రజలతో ఏలాంటి సంబంధమూ లేకుండా తనముందు చట్టాలు, రూల్సు పెట్టుకొని వాటి ఆధారంతో చూస్తాడు. మునిసిపాలిటీకి, ఎన్ని పన్నులువేసి ఏవిధంగా ఆదాయం ఎక్కువ చేద్దామా అనే వుద్దేశంతో ఆ పనికి పూనుకుంటాడు. ప్రజల స్థితిగతుల వర్ణము చేసుకోకుండా వేసిన పన్నులను ప్రజలు కట్టవలసిందేనా? వారు కట్టలేరు, బకాయిలు పడిపోతాయి. పూర్వం మునిసిపాలిటీలు ఏర్పాటు చేసిన రోజులలో టాక్సులు వేస్తే ప్రజలంతా - ఊళ్ళేవదలిపెట్టి వెళ్ళిపోయారు. ఆ పన్నులు రద్దుచేసేవరకు ఊరిలోకి రామని ప్రకటించి ఆ పన్నులు లేకుండా చేసుకున్నారు. ఇప్పుడు ప్రజలకు అటువంటి పద్ధతేదైనా చూచుకోవలసిన అవసరం కలుగుతుంది. అటువంటి దానికి దారి తీయకుండా ప్రభుత్వం ముఖ్యంగా మంత్రిగారు యోచనచేసి— అపెలెట్ అధారిటీవి పక్రమంగా నిర్ణయించవలసిన అవసరం వుంటుంది. ప్రజలకు దగ్గరవాళ్ళు, వారి అభిప్రాయాలను, పరిస్థితులను చక్కగా అర్థంచేసుకోగలిగిన

కౌన్సిల్‌లర్సు వున్నారు. వారు ప్రజలచేత ఎన్నుకోబడినవారు. వారికి ప్రజల కష్టనిష్టూరాలు బాగా తెలుసు. అటువంటి వారిని అపెలెట్ అథారిటీగా పెట్టితే బాగుంటుంది. కౌన్సిలర్సును పెట్టితే ప్రజలకు, ఆఫీసర్సుకు మధ్య సమన్వయం చేసి సరైన పద్ధతిలో పెట్టడానికి అవకాశం వుంటుంది. అపెలెట్ కమిషనర్‌ను పెట్టి— అది ఆఫీసరులకు వదిలితే ఇదివరకు వాల్యుయేషన్ ఆఫీసరుగాని, సెక్రటరీగాని నిర్ణయించిన పన్నునే ఖాయం చేసే పరిస్థితిలో వుంటారు. కాని, ప్రజలమాట వినే మనస్థత్వంలో వుండరు. ఆఫీసరులు విధించారు కాబట్టి ఖాయం చేయాలని చూస్తాడు. అపెలెట్ కమిషనర్‌ను Consultation with chairman అని పెట్టారు అతను చెప్పిన సలహాలు వింటారు కాని, కూర్చుని యిష్టానుసారం చేస్తాడు. ప్రజలు నాకు యీ కష్టం వుంది, కట్టలేను అంచే నీవు కష్టే తీరాలి లేకపోతే రూల్సు ఒప్పుకోవు అంటారు అటువంటి పరిస్థితులలో ప్రజలకు న్యాయం కలుగదు కాబట్టి అపెలెట్ అథారిటీగా కౌన్సిలర్సునే పెట్టి—కౌన్సిలుచేత నియమింపబడిన ఒక చిన్న కమిటీ అని పెట్టుకుంటే బాగుంటుంది. నో కాన్ఫిడెన్సు మోషను విషయంలో ఇదివరకున్న బిల్లుకంటె యింకా దూరానికిపోయాము. 2/3 కు పెంచబడింది. ఆ విధంగా చేస్తే యీ చైర్మన్ కౌన్సిలర్సు అందుబాటులో వుంటాడా? ఎగ్జిక్యూటివ్ కమిటీని వేశారు ఎగ్జిక్యూటివ్ కమిటీని ఆధారంగా పెట్టుకొని అన్ని పనులు తమ యిష్టానుసారం చేసుకోడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఈ కౌన్సిలర్సును గుర్తించడానికే అవకాశం వుండదు. యాబ్సల్యూట్ మెజారిటీ అని పెట్టండి. కౌన్సిలర్సును చైర్మను, ఎక్జిక్యూటివ్ కమిటీ, వైస్—చైర్మను—అందరూకూడ గుర్తిస్తారు. కౌన్సిలర్సు ప్రజలను, ఎక్జిక్యూటివ్ కమిటీని, చైర్మనును—సమన్వయం చేయడానికి వీలుంటుంది. చైర్మను కౌన్సిలర్సు అందుబాటులో వుంటాడు. యాబ్సల్యూట్ మెజారిటీ పెట్టండి లేకపోతే ఒకటి ఎక్కువ చేయండి గాని 2/3 పెట్టితే ప్రజాస్వామ్యానికి చాల దూరం అవుతుందని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri P. Anthony Reddy (*Anantapur*) : Mr. Speaker, the Minister for Municipal Administration, in the words of some members who have spoken just now, deserves some congratulations for bringing in a comprehensive Bill. He has also been congratulated for his tenacity and preseverance in bringing in such a comprehensive Bill. I am sure, Sir, in this Bill there are a number of clauses which have made the

Municipalities more democratic than they were hitherto. There seems to be some sort of analogy if we compare the present Bill with the Zilla Parishads and Panchayat Bills. And now to make the powers of the municipal council more democratic they have constituted an executive council which is given lot of powers to carry on their regular development activities of the municipality. And, similarly, too, the Chairman of the Municipality is given certain emergency powers where he could act in times of emergency and see that certain works are immediately executed which are for the benefit of the municpality and the people of that particular municipality. And also, Sir, the powers of the Commissioner to a great extent have been reduced and he is more made like an elder brother of a Headclerk of an office. I think all these measures really show that this Bill is more democratic and it is more than the existing municipal administration. However, clauses 56, 60, 61 and 62 have been the targets of criticism. I can understand the hon. members of the opposition do not agreeing with these clauses. But unfortunately, Sir, some of the hon. members of the Treasury Benches -- I think they have been rather very severe in condemning these clauses. I can only say that they have failed to understand the spirit of these clauses. If we just go through these clauses, the Government has taken certain powers to supersede or to cancel a resolution of the municipality or to supersede a municipality or remove the Chairman, under certain circumstances. Unfortunately all those who criticised these clauses failed to understand the circumstances and the provisos that were mentioned thereunder. The Government can exercise these controls only when the municipality or the municipal council or the executive committee fail to follow the spirit of the Act or mis-use their powers or abuse their powers or act in such a way that is detrimental to certain part of the municipality or even detrimental to the life of certain people of the municipality. If we study the controls exercised by the Government with reference to these clauses, I am sure no

body will have any quarrel with the controls that have been taken by the government. However, one aspect, I do not agree with the government in the sense that they can supersede a municipality for two years. I think two years' period is rather too much. If the hon. Minister reduces it to one year, I am sure it will be more democratic, because in one year a superseded municipality can be rectified and once it is rectified it can again bring in re-elections in that particular municipality and carry on the municipal administration, with an elected body. I think in the dissent note of the Opposition it is suggested that instead of this control the recall principal can be introduced. If we just study the Constitutions there is recall in U.S.A, and the principle of recall is most prominent in the Constitution of Switzerland. But if we study the history of these two countries for the last 50 or 60 years, I think they have used the power to recall only once or twice. And to have a recall, it means almost re-election ; to remove a president, a councillor or executive council. So the amount of expense you will have to meet if we have such a thing and after recall we will have again elections and all those expenses will go to the account of the municipality. And the municipalities which have now very little income, how can they manage with such extra expenditure ? As a matter of fact, Sir, our municipalities have got very poor finances. Their only power of taxation is property tax, profession tax and a few minor taxes. They are scarcely enough for these municipalities to carry on their developmental activities. They have education, they have sanitation, betterment of communications. This consumes a lot of their finances. If some of our municipalities are full of slums, if the roads are with lot of ruts and if the standard in our educational schools are so low, it is because of the poor finances of these municipalities. Now our point should be how we can augment the finances of our municipalities. I think the present principle of property tax on rental value is really good. But some of the hon. members were suggesting

that the power of appeal should go to the municipal councillors and not to some officials. I think the municipal councillors are to a great extent bound to their constituents or to their voters and if a powerful voter goes to them to get a particular tax reduced, what can the poor municipal councillor do than to see that the tax for his particular property is reduced? If, on the other hand, an official is there in the appellate body, I am sure he will be more reasonable and he will go according to the rules. Here a poor man and a rich man will be treated on a par. If the municipal councillor is there, naturally he is more led by the powerful voter than by the poor voter who really does not get jnstice. Therefore, Sir, to have an appellate body which is independent of the Council and there also, Sir, the appellate body is given certain powers to consult the Chairman. If there are particular cases where a particular individual really deserves some rebate in the tax, I think the Municipal Chairman can always recommend it and I am sure any decent officer will surely consider it and accept it.

Secondly, Sir, we must find out ways and means of augmenting the income of the municipalities. After all the compensation after the abolition of these tolls was fixed some where 20 or 30 years back when probably the number of vehicles that used to come to a municipality were 10 or 15. If we consider now that number would have been increased by 10 times. But unfortunately the Government have not increased the compensation for this loss of the toll income. Therefore, the Government, I suggest, should see that the compensation given after the abolition of the tolls should be increased to a great extent.

Secondly, Sir, this tax on motor vehicles : as a matter of fact if the roads are bad, it is mainly due to these heavy vehicles. And I do not think Government gives any compensation or any grant from this particular motor vehicles tax. Here too, the Government should see that a percentage

of collection of the motor vehicles tax is also given as some grant or compensation to these municipalities. And entertainment tax, too. No doubt people who come to the cinemas and so on need not necessarily be people who live in municipalities. A number of villagere also come Over 40 to 50 per cent of the mofussil people who go to the cinemas are villagers. Still, Sir, the municipality has to maintain so many things for the convenience of those people who come from outside the municipal areas. Therefore, they must give a greater share of this entertainment tax. If these suggestions are taken, I think to some extent we can augment the finances of the municipalities.

Thirdly, Sir, the Government in their educational policy should give the net costs to all their institutions -- to the various schools -- whether it is zilla parishad or private aided schools. Why not they follow the very same principal of the municipalities ? I think hereafter the Education Minister will see that the grants given to the various schools in the State are on the same principle -- whether they are zilla parishad schools or aided managed schools or municipal schools.

But here, Sir, when the finances of the municipalities are so low, is it wise to give monthly allowances to these municipal councillors? Here you have fixed certain monthly fixed allowances to every municipal councillor in every municipality. Is it wise I ask? Especially we have municipalities which are very small and whose income may be only between Rs. 1 lakh or 2 lakhs. If out of these Rs. 2 lakhs, we spend Rs. 10 to 15 thousands as monthly allowances to municipal councillors, I think it is a great burden on the finances of these small municipalities. Therefore, Sir, I request the hon. Minister to see whether he can drop this clause. Instead he can pay some sort of sitting fees to these municipal councillors whenever they attend the municipal council or the executive committee meetings. If that is done, Sir, I think the munici-

pal finances will not be much burdened and at the same time more money will be available for developmental activities of the municipalities.

The fourth point I would like to mention : There has been a lot of criticism, rather difference of opinion about M.L.As. and M.L.Cs. to be ex-officio members of the municipalities. I think, Sir, their presence will be of great help to municipalities. After all every municipal councillor — his whole out look will be to develop his particular ward. He does not think of the whole municipality as one unit. Normally he looks to his particular ward and he tries to see that his own ward develops and in municipalities if you just observe only those wards where you have powerful municipal councillors are developed and where you have weak municipal councillors, those wards are rarely developed If we have legislators there they will think of the whole municipality as one unit. I think they will have a broader outlook to develop the municipality and they will at least fight or represent to the municipality and see that these areas which are neglected also will get some sort of improvement.

Therefore, Sir, this Bill which has come out of the labour and experience of the hon. Minister for Municipal Administration is really democratic and I am sure once this Bill is made into law and it is implemented in our municipalities, our municipalities will be better and the development of our municipalities will be more and we will have better and healthier municipalities and also we will have better roads in our municipalities.

I thank you, Sir, for giving me this opportunity.

శ్రీ వి. గున్నయ్య:— అధ్యక్షా, ఈ బిల్లు చాలా ప్రయోజనకరమైన బిల్లు. దానిని తెచ్చినందుకు మంత్రిగారికి హృదయపూర్వక వందనాలు అర్పిస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. అన్ని మునిసిపాలి

టీలలోను మురికి ఇండ్లలోను ఎందుకు పనికిమాలిన జాగాలో గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలకంటె ముందంజవేసిన మనరాష్ట్రంలో కనీసం మునిసిపల్ ఏరియాలలోనైనా వేదజనానికి కావలసిన సదుపాయాలు చేయడానికి ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకోలేదని నేను తమద్వారా చెప్పక తప్పదు. మద్రాసులో మనం ఉండేటపుడు ఏ 20 కోట్ల ఆదాయమో ఉన్నపుడే ప్రకాశంగారి మంత్రివర్గం కోటిరూపాయలు హరిజనులకు ఇచ్చారు. అలాంటి time లో హరిజనుల అభివృద్ధికి ఎన్నోవిధాల తోడ్పాటు జరిగింది. హైదరాబాదు వచ్చినప్పటినుంచి 112 కోట్లవరకు ఆదాయాన్ని పెంపొందింపజేసాము. వేదవారి పరిస్థితులు ఆవిధంగానే ఉన్నాయి. హైదరాబాదు, సికింద్రాబాదు మొదలైన పట్టణాలలోను విజయవాడ, విశాఖపట్నం మొదలైన I గ్రేడు మునిసిపాలిటీలలోను హరిజనుల మురికివాడల నిర్మూలనకు ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకుని కనీసం కోటిరూపాయలైనా ఖర్చుచేసి మురికివాడలు లేకుండా ప్రజానీకానికి సదుపాయం కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను దీనికి కారణం ఒకటి అనుకుంటున్నాను,అధ్యక్షా ఏమిటంటే మ్యునిసిపల్ చైర్మను మెంబర్సుతో ఎలక్టుఅయినందువల్ల వేదవారి సంక్షేమాన్ని కోరలేదని చెప్పకతప్పదు.అందుచేత చైర్మనుని ప్రజలందరు ఎన్నుకునే పద్ధతి అవలంబిస్తే బీదవారియొక్క సంక్షేమం పట్టణాలలోని వారికి కలుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వం చైర్మనును ప్రజలందరు ఎన్నుకొనేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. మ్యునిసిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులకు, ప్రభుత్వోద్యోగస్థులకు తేడా ఏమిఉందో నాకు తెలియదు ప్రభుత్వోద్యోగస్థులకు రిటైర్డు కాలంలో పెన్షను ఏర్పాటుచేశారు. మ్యునిసిపాలిటీలలో ఉద్యోగం చేసేవారికి ఆ పద్ధతి లేదని చాలా మ్యునిసిపలు ఉద్యోగస్థులవల్ల వింటున్నాను. ఒకప్పుడు మా ప్రియతమ వాయకులు పూజ్యులు సంజీవరెడ్డిగారు శాసనసభలోనే చెప్పారు. ఒక ముఖ్యమంత్రి పదవి చేయవచ్చునుగాని మ్యునిసిపలు చైర్మన్ చేయడం చాలకష్టం అన్నారు. అలాగే మ్యునిసిపాలిటీలలో ఉద్యోగస్థులకు అనేకమైన యిబ్బందులు ఉంటున్నాయి. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వోద్యోగస్థులకు ఒక పద్ధతిన్ను మ్యునిసిపాలిటీలలో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు ఒకపద్ధతి పెట్టకూడదు. కాబట్టి పూజ్యులు మంత్రిగారు చట్టంతోనే సవరించి మ్యునిసిపాలిటీ ఉద్యోగస్థులకు తప్పని సరిగా ప్రభుత్వోద్యోగస్థులలాగే రిటైర్డుకాలం వచ్చేటప్పటికి పెన్షను వచ్చేలాగ చేస్తారని వినయపూర్వకంగా తమద్వారా కోరుచున్నాను. తరగతితో లెక్క లేకుండా నీటిపారుదల సదుపాయాలు మ్యునిసిపలు డ్రైయినేజి స్కీములు అమలు పరచాలి. లేకుంటే ప్రజలు ఆనారోగ్యమువకు గురి అవుతారు. అందుచేత నీటిని

ఎప్పుడు సప్లయిచేశారో వెంటనే డ్రెయినేజీస్కీమును ఏర్పాటుచేసి ప్రజలయొక్క ఆరోగ్యమును కాపాడే బాధ్యత ప్రభుత్వముమీద ఉంది. కాబట్టి ఈరెండూ దగ్గిరలోనే చేసే ఏర్పాటు చేస్తారని ప్రార్థిస్తున్నాను కొంతమంది సభ్యులు చెప్పినట్టు పొల్టు డిపార్టుమెంటు పొల్టు ఆఫీసరు చేస్తున్నట్లు పైవేసు డిపార్టుమెంటువారు రోడ్సు చేస్తున్నారు. ఎలక్ట్రిసిటివారు కూడా అలాగే చేస్తున్నారు. ఈ మూడు డిపార్టుమెంట్లను కూడా కమిషనరుతోకాని రూఢిగా కలిపే ఏర్పాటు ప్రభుత్వం తప్పనిసరిగా చేయాలని ప్రార్థిస్తున్నాను దృష్టాంతం చెబుతున్నాను. మా జిల్లాలో సాలూరు మ్యునిసిపాలిటి ఉంది. మక్కువ పోయేరోడ్డు 15 మైళ్ళదూరం ఉంది. సాలూరునుంచి మూడుమైళ్ళదూరం మ్యునిసిపలురోడ్డు ఉంది. ఆ రోడ్డులో ఒక నాడు మక్కువ వెళ్ళితే మూడుమైళ్ళదూరం నిలువుడేసి గోతులున్నాయి. బస్సు క్రిందపడి చస్తామేమోనని భయంవేసింది అలాంటివి ఎంతకాలంనుండో బాగు చేయించాలని మ్యునిసిపాలిటీవారిని అక్కడఉన్న ప్రజలు కోరుతున్నారు. పైవేట్ వారికి యిచ్చేయండి లేకపోతే బాగుచేయండి అని అడుగుతున్నారు. అయినప్పటికీ బాగుచేయకుండా ఉన్నారు. ఇప్పుడైనా ప్రభుత్వదృష్టికి తమద్వారా తీసుకు వచ్చాను. కాబట్టి ఆ మూడుమైళ్ళ రోడ్డును ప్రజల ఉపయోగంకోరకు పైవేట్ వారికి యిచ్చేసి ఆ రోడ్డును మరమ్మత్తులు చేయాలని ప్రార్థిస్తున్నాను. పార్వతీపురం మ్యునిసిపాలిటీలో పైవేట్ రోడ్డు ఉంది, ఆ పట్టణం మధ్యలో. శ్రీకాకుళం జిల్లాలో ఒక ముఖ్యమైన పట్టణం పార్వతీపురం. వారిమధ్య ఉన్నరోడ్డును బాగు చేయాలంటే పైవేట్ ఇంజనీరుగారు డబ్బులేదంటారు. ఊరిమధ్య ఉన్న ఆ రోడ్డు మీద అనేక ప్రయాణసౌకర్యాలు జరుగుతున్నాయి. మ్యునిసిపాలిటీ వేయరు. పైవేట్ వారు వేయరు. మ్యునిసిపాలిటీవారు పైవేట్ వారిని అడుగుతున్నారు గాని వేయలేదు. కాబట్టి ఇలాంటి difficulties మన గవర్నమెంటు డైరక్టరు ఆలోచించి రోడ్లను తప్పనిసరిగా మ్యునిసిపాలిటీకి అప్పజెప్పడమో ప్రభుత్వము వారు బాగుచేయించడమో చేసి ప్రజాసౌకర్యం చేస్తారని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వం తప్పకుండా మ్యునిసిపలు పరిపాలనా విధానంలో నేను చెప్పినటువంటి మార్పును తీసుకువచ్చి తప్పకుండా అక్కడఉన్న బీదవారికి న్యాయంకలుగజేస్తారని ప్రార్థిస్తున్నాను. ఇండ్లపట్టా విషయంలో పూరికొంపలున్నాయి పార్వతీపురంలో ఎన్నాళ్ళనుంచో హరిజనులకు నివేశన స్థలాలులేవు సోషలు వెల్ఫేరు డిపార్టుమెంటు ఎనిమిది ఎకరాలు కొనియిచ్చారు. మ్యునిసిపాలిటీ అయిపోయిందని మ్యునిసిపాలిటీకి సోషల్ వెల్ఫేరుకి ఏమీలేదన్నారు. మ్యునిసిపాలిటీవారు తమది కాదంటున్నారు. ఏదో మొత్తం తంటాలుపడితే జిల్లాకలెక్టరువచ్చి పంచిపెట్టారు.

పాత ఊరు కాలిపోయింది. ఇండ్లు కట్టడానికి బిల్డింగు ఇనస్పెక్టరు, శానిటరీ ఇనస్పెక్టరు ప్లాను లేకపోతే కట్టడానికి వీలులేదని లాక్కుంటున్నారని ఈమధ్య నాకు నాలుగైదు ఉత్తరాలు వచ్చాయి. వారు తిండిలేక చస్తూ ఉంటే ప్లానుకోసం ఏడురూపాయలు గుమాస్తాకు ఇచ్చి ప్లాను గీయించగలరా? బిల్డింగు ఇనస్పెక్టరు శానిటరీ ఇనస్పెక్టరుగారికి ఎమకు తెలిసేఉంటుంది, కూరఖర్చు యివ్వాలి,అధ్యక్షా. ఇలాంటి పరిస్థితులలో ఇచ్చుకోలేరుకదా. బిల్డింగు ఇనస్పెక్టరు, శానిటరీ ఇనస్పెక్టరు తప్పనిసరిగా డబ్బు తింటున్నారు కాబట్టి వీలయినంతవరకు ప్లానులు వాళ్లే తయారుచేసి యిచ్చి తొందరగా గుడిసెలు కట్టుకునే ఏర్పాట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. గుడిసెలకు ఆరణాలనుంచి ఆరు రూపాయలవరకు పన్ను వేస్తున్నారు కొంతమంది పన్ను కట్టుకోలేక బట్టలు తనఖా పెడుతున్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా పెద్ద పెద్ద సాహుకార్లు మేడలు కట్టినవారి దగ్గరనుండి పన్ను తీసుకుంటున్నారు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి కాబట్టి వీరివారికికూడా Low Income Group క్రింద కొన్ని ఇండ్లు 500రూపాయలు వేయిరూపాయలు ఖరీదుచేసేవి కట్టించియిచ్చి వారివద్ద కావలసిన పన్నులుతీసుకోవలసినదని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వం ఎక్కడ పుండువుంటే అక్కడ మందువేయదు. పుండులేనిదే మందువేస్తే వళ్లుపెడిపోతుంది అలాంటిపరిస్థితులలో పుండుఉన్నచోట వైద్యంచక్కగా ఇచ్చేబాధ్యత ప్రభుత్వానిది. ఈకొత్తబిల్లులోనైనా ప్రభుత్వం అలాంటి ఏర్పాటుచేసి వీరివారికి సౌకర్యం కలిగించడానికి తోడ్పడాలని ప్రార్థిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు వా హృదయపూర్వక వందనములు చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వి. రాఘవులు:— అధ్యక్షా, సమగ్రమైన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. ఈ బిల్లు తేవడంలో ఇటు తెలంగాణమును అటు ఆంధ్రప్రాంతములు జాగ్రత్తగా పరిశీలనచేసి ఎగుడుదిగుడుగా అభివృద్ధి పొందుతూవచ్చిన వ్యవహారం అంతా సమగ్రంగా ఆలోచించినమీద సమగ్రమైన బిల్లును రూపొందించారు. అది చాలా సంతోషం. ఈ బిల్లు సందర్భంలో కొన్నికొన్ని విషయాలు మనవిచేయాలని అనుకుంటున్నాను. ఇప్పుడే గౌరవసభ్యులు శ్రీ గున్నయ్యగారు హరిజనుల ఇండ్లస్థలాల గురించి ప్రస్తావించారు. జిల్లాలో అన్నిపార్శాలలో హరిజనులకు వేదవారికి ఇండ్లస్థలాలు ఇచ్చే అవకాశం ఉంది. కాని మ్యునిసిపల్ లిమిట్సులో ఉన్నంతమాత్రంచేత వారు కాకుండారని గ్రామంలో

ఉన్నవారి స్థితికంటె మెరుగైనదని ఎందుకనుకుంటున్నారో కారణం తెలియదు. మ్యూనిసిపాలిటీలలో ఉన్న హరిజనులకు వెల్ఫేరు డిపార్టుమెంటుద్వారా ఇండ్లస్థలాలు కొనడానికి అవకాశం లేదనే విధానం రూపొందించారు తత్ఫలితంగా హరిజనులకు ఇండ్లస్థలాలు లేకపోవడం జనరలు ఫండ్సులోంచి మ్యూనిసిపాలిటీ యిస్తే అభ్యంతరం లేదని చెప్పడం జరుగుతున్నది. మ్యూనిసిపాలటీవారి ఆర్థిక స్థోమతు గురించి పలువురు సభ్యులు చెప్పారు. ఆ సంగతి తెలిసినదే అటువంటి పరిస్థితులలో ప్రభుత్వమువారు హరిజనులకు ఇండ్లస్థలాలు కొని ఎంత డబ్బయితే ఖర్చుపెడతారు ఆ డబ్బు జనరలు ఫండ్సులోంచి అయినా యిచ్చి మ్యూనిసిపాలిటీద్వారా కార్యక్రమం నెరవేర్చడానికి వారికి అటువంటి సదుపాయం చేస్తే చాలా బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. వైద్యం, ప్రాథమికవిద్య, పారిశుద్ధ్యం, వాటి మీద ఎంతో శ్రద్ధవహించవలసి ఉన్నది దానికి కావలసిన ఖర్చు అంతా కూడా మ్యూనిసిపాలిటీ భరించగలిగిన స్థోమత లేదు. ఆదాయం పెంచడానికి కూడా ఏదయినా ఆలోచన చేయాలి, గౌరవసభ్యులు ఇంతకు ముందు మనవిచేశారు. పేల్సు టాక్సులోనుంచి భాగం ఏదయినా 25% అయినాసరే యిస్తే బాగుంటుందేమో నన్నారు. ఆ సూచన చాలాబాగుంది. అలాగే Toll gates విషయంలో కూడా చెప్పారు. అటువంటి ఆలోచనలు ఏవయినాచేసి ఇంకా పన్ను వేయడానికి వీలుందా లేదా అనేసంగతి గురించి మాత్రం భేదాభిప్రాయం ఎవరికీ లేదు

చాల మునిసిపాలిటీలలో ఇప్పటికి maximum taxes వేయడము జరిగిందనే సంగతి మనవి చేస్తున్నాను. ఇంక ప్రజల మీద పన్నుల భారము వేయడానికి వీలుపడదు అనే సంగతి కూడ గమనిస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. అందుచేత మునిసిపాలిటీల అభివృద్ధి కొరకు సమగ్రముగా ఏదయినా మరొక దృష్టితో ఆలోచించి ప్లానులో వున్నగ్రాంట్సు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తెప్పడము కాని లేక మనకు వచ్చే ఆదాయములో కొంతభాగము ఇచ్చే ఆలోచనగావి చేస్తే బాగుంటుంది. లేకపోతే శాసనము చేసినంతమాత్రాన వాటిస్థితి గతులు మార్పు చెందవుఅని మనవి చేస్తున్నాను. ఇప్పుడు కొత్తగా ఒక సంగతి ప్రవేశపెట్టారు. Alderman Selection Executive Council. చక్కగా ఆలోచన చేసిన తరువాత ప్రవేశపెట్టారు చాల సంతోషము. మనకువున్న అనుభవము దృష్ట్యా కొత్తసదుపాయాలు చేశారు. మునిసిపాలిటీ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రిగా

రికి చక్కని అనుభవము వుంది కనుక దానిని ఈ విధముగా అమలు చేశారు దానిని ఆ విధముగా ఉపయోగ పరిచారు అని సంతోషపడుతున్నాను. No Confidence motion pass చేయాలన్నట్లయితే 2/3rds majority ఎందుకు single majority వు చే సరిపోతుంది కదా అని కొంతమంది చెప్పారు. కాని ఎన్నికలలో single majority సరిపోతుంది తప్ప no confidence pass చేయాలన్నపుడు 2/3rds అని వుండకపోతే stability వుండదు. అందుచేత న్యాయశాస్త్ర వేత్తలు ఒప్పుకొన్న విషయము ఇది అనుభవములో ధృవపడిన విషయము. దీనిని కూడ ఏదో ప్రభుత్వము చేస్తుందనే మాదిరిగా మాట్లాడు కొనడము న్యాయము కాదని మనవి చేస్తున్నాను.

విద్య విషయములో 1, 2 సంగతులు ప్రస్తావించాలి. ఇటీవల ప్రభుత్వము ఒక G. O. ని పంపించారు మునిసిపాలిటీలలో వున్న హరిజన బాలుర వసతిగృహాలు ఆ ప్రక్కన వున్న సమితుల మేనేజిమెంటుకు transfer చేయుమని అన్నారు సమితుల మేనేజిమెంటులోకి వెళ్లినవి కాబోలు అనుకొన్నాము మా జిల్లాలో జిల్లాకు అంతకు సంబంధించిన కైలరింగ్ సెంటరు ఒకటివుంది. 20 మంది బాలురు ఒక సంవత్సరము తరువాత 20 మంది బాలికలు కుట్టుపని నేర్చుకొనడము జరుగుతున్నది .ఈ సెంటరు తాడేపల్లి గూడెములోవుంది. దీనిని నల్లజర్ల సమితికి transfer చేశారు. మునిసిపాలిటీ కూడ local body అనుకోవాలి. ఇదికూడ ఒక సంస్థ దగ్గర వున్న సంస్థ చేతినుంచి తీసి, దూరముగా వున్న సంస్థ పర్యవేక్షణకు ఇవ్వడములో వున్న మంచితనము ఏమిటో అర్థము చేసుకోలేక పోతున్నాను. అందువల్ల ప్రజోపయోగకర సంస్థల నిర్వహణ అక్కడున్న మునిసిపాలిటీలకు ఇస్తే బాగుంటుంది. అక్కడ కూడ ఎన్నికల ద్వారా వచ్చిన ప్రజా ప్రతినిధులే. ఎవరో వచ్చి చేసే పనికాదు. కనుక వాటికి కూడ ఆహుంచా తనము గౌరవము ఇస్తే బాగుంటుంది. శాసన సభ్యులు ex-officio members గా వుండవచ్చునని అన్నారు ఇప్పుడు జిల్లా పరిషత్తుల్లో మెంబర్సుగా వుంటున్నాము పంచాయతీ సమితుల్లో మెంబర్సుగా వుంటున్నాము ఆ limitsలో వున్న వారికి ఓటు వంటి అధికారము ఇవ్వడము వల్ల సలహాదారుగా వారి అనుభవము చెప్పడానికి, మంచి చెడ్డ చూడడానికి బాగుంటుంది ఇందులో తప్పుఏమీలేదు. సమగ్రముగా.

చక్కగా ఆలోచించి తెచ్చినబిల్లు ఇది అనుభవము లోకి వెల్లినకొద్దిచిన్న పొరపాట్లు వుంటే దిద్దుకొనడములో తప్పులేదు. శాసనము చేసేవారు మానవులే శాసనమును ఉల్లంఘించేవారు మానవులే ఎవరికి సమగ్రమైన బుద్ధికుశలతవుందని చెప్పలేము. అనుభవములో చిన్నతప్పులుంటే దిద్దుకోడానికి వీలుంటుంది. ఈ బిల్లు బాగావుందని మరొకసారి చెబుతూ ఈ అవకాశము ఇచ్చిన తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

1-30 P M. The House then adjourned till Half past Eight of the clock on Wednesday, the 8th July' 64.